8801





నేడు మీరు **మెక్లీన్‌తో** పళ్లు తోముకున్నారా?



నేడే మెక్లీన్స్‌ను కొనండి!

MACLEANS PEROXIDE TOOTH PASTE

MTY 2 TEL

భారతి

[సచిత్ర మాసపత్రిక]

సంపాదకుడు

శివలెంక శంభుప్రసాద్



ఆంధ్రపత్రికా ముద్రాలయము

మదరాసు

సంపుటము 30 జనవరి, 1953 సంచిక 1

విడిప్రతి వెల ఒకరూపాయి

D F R

సంక్రాంతి కానుక



చమ్రియా రిలీజు



విషయానుక్రమణిక

జనవరి

త్రివర్ణ చిత్రము—"వ్యధిత హృదయాలు" చిత్రకారుడు: శ్రీ ఆర్ కె. దేవడిగర్.





ఖర పుష్యము | భారతి | సంపుటము 29 సంచిక 1

స్వవిషయము

భారతి పత్రిక తన సాహిత్యజీవితమున ఇరువది తొమ్మిదవ ఏట ప్రవేశించి నది. ఉత్తమ పత్రికలు, ఏ జాతికి, ఏ భాషకు చెందినవైనగాని, ఆ జాతికి, ఆ భాషకు గల సంస్కృతి వయఃపాకము తోనే జన్మించును. ఆంత్రిక జీవితము గడుపుకొన్నన్ని నాళ్ళు, ఆ భాష, ఆ జాతి, సంతరింపజేసుకొనుచున్న నవ్యాంకారములన్నీ ప్రతిఫలించుకొనుచు, వాటి పురోభివృద్ధికి నిత్య చిహ్నములుగ నిలుచును. ప్రపంచ ఉత్తమ సాహిత్యపత్రికలెల్ల ఆయా సంస్కృతుల కాలాకాలము లకు కొలమానములుగ నట్లే చిరస్థాయి నందుకొన్నవి. శ్రీ నాగేశ్వరరావుగారు భారతిని ప్రారంభించుటలో ఈ ఆదర్శమునే మనమునందుంచుకొని ఉత్తమ సాహిత్య పత్రికల శ్రేణిలో భారతిని నడుపుచూ తమ కృషిని ఫలవంతము చేసికొనిరి. ఆ అడుగు జాడలలో ఈ ఇరువది ఎన్మిది ఏడులుగా నడచుచూ వచ్చి భారతి తెలుగు రసజ్ఞ లోక ఆదరాభిమానములు నిరంతరము చూరగొనగలుగుచూ వచ్చినది.

భారతి జన్మించిననాటి సాహిత్య ప్రపంచమునకు, ఈ నాటి సాహిత్య ప్రపంచమునకు కాలగతమూ, ప్రగతియుతము నైన భేద మెంతయో అంతయూ గలదు. ఆ రోజుల భారతి నలంకరించిన యువక రచయితలు నేడు పరిణతులై తెలుగు సాహిత్యమున వివిధశాఖలలో గురుతుల్యులుగ నున్నారు. ఆ నాటి యుత్సాహమూ, దీక్షా, శక్తులు ఈ నాటి యువక రచయితలలో నున్నవా యని దేశము ప్రశ్నించుచున్నది.

సాహిత్య మేయొక్క తరము వారి సొత్తు గాని మాట నిజమే. కాని నిన్నటి పల్కునకు ఈడైన పలుకుమాత్రమే నేడునూ పలికిన రసికలోకము హర్షించదు.

ఒకనాడొక యుక్తను కవి యందుకొన్న స్థాయి ఆనాటి తర్వాతి సాహితీ లోకమున కంతటికీ సామాన్య స్థాయియైపోవును. ఆ కవి కన్న ఎక్కువ శ్రద్ధ, దీక్షా, ఉత్సాహములతో కృషి చేసిన కాని తర్వాత కవి తన నాటి ప్రజా సంస్కృతికి మేలుబంతి యైన పలుకు పలుకలేడు అనగా సీ సాహిత్య కృషిలో కాలాని నిలుచుటకైన కష్టనష్టములు దినదినాభివృద్ధములు. ఈ శ్రద్ధా పటుత్వములు నూతన రచయితలలో నిత్య నియమములైన కొ్ర, ఒక స్థాయినందు కొన్న సాహిత్యములో, పురోగమన చిహ్నములు నిత్యమూ స్ఫుటముగా కొట్టవచ్చినటుల కన్పడుట కష్టము.

కాని సూక్ష్మముగ పరికించు కొనుచూ పర్వ్రన, తెలుగు సాహిత్యమున పురోభివృద్ధి కల్పించుచున్నమాట నిజమే. ఆ నాటి కన్న ఈ నాడు కథానికా ప్రక్రియ చాల పురోగమించినది. కథానికకు వస్తు సంపద కూడ ఆ నాటి కన్న ఈ నాడు రచయితలకు పిరివిగా కన్పడుచున్నది. కథకులలో వాస్తవిక దృష్టి నాటికన్న నేడు గాఢతమమైనది. మన స్వత్వము నాకళించుకోవలెనను జిజ్ఞాస, అనుభవైక వేద్య మొనరించుకొని పలువర్పవలెనన్న తృష్ణ, నేటి రచయితలలో పెక్కురలో గన్పించుచున్నది. కాని జీవితము యథాతథముగ పరిశీలించినంత మాత్రమున సాహిత్య సృష్టి జరుగదు. వాక్యము రసాత్మకమై కావ్య గౌరవమందు కొనుటకు మన భాషా సంస్కృతితో ఎడతెగని పరిచయమున్నగాని ప్రతిభా వ్యుత్పత్తులతో రచన బైటపడుట కాస్కారము గల్గదు. నేటి యువ సాహితీ పరులు ఈ పరిచయము నభివృద్ధి చేసికొనుటపై దృష్టి సారించుట శుభసూచకము.

ఇతరత్రా గూడ- నాటి రచయితల కున్న సౌకర్యములు కొన్ని, ఈ నాటి రచయితలకు లేవు. ఆనాడు స్వాతంత్ర్య దాహము, స్వదేశ గౌరవము, ఇత్యాది భావములు ప్రజలలో నూతన చైతన్యమందు కొన్నవి. ఆ తరంగములపై తేలిపోయి, ప్రజాదరణము చూరగొనుట రచయితలకు కూడ తేలికైనది. పాశ్చాత్య ప్రభావము వలని రాగల నూతన చైతన్యములు తెలుగు భాషలో అప్పటప్పటికే కొత్తగా రామొదలిడినవి. నేడు స్వాతంత్ర్యమును మించిన జీవితావసరములు సంఘము నాక్రమించుచున్నవి.

పెల్లువవలె ముంచెత్తు చున్న పాశ్చాత్య ప్రభావములలో మన సంస్కృతికి, సాహిత్యమునకు, నైసర్గికమైన అభ్యుదయమెటున్నదో తెలుసుకొనుటకై సంఘము నెమకులాడుచున్నది. సంఘ కర్తవ్యమును ప్రబోధింపగల్గిన వారు సాహితీ పరులే! ఈ తీవ్రతరమైన కృషి తెలుగు రచయితలలో నూత్న వికాసమందుకొనవలెననియు, నిత్య నూతన వికాసముతో, తెనుగు ప్రజానీకమునకీ కృషిఫలముల నందింపవలయుననియు, శుభాశయములతో భారతి తన నూత్న వత్సర జీవితమును ప్రారంభించుకొనుచున్నది. సాహితీపరులందరును భారతి నభిమానించి మా ఆశయములకు చేదోడు వాదోడుగా నిలిచి భారతిని తమ నవోత్సాహముల ప్రతిబింబముగా నొనర్చి ఆదరించ నాహ్వానించుచున్నాము. నూత్నవత్సరారంభవేళ ఉత్తమ సాహిత్య పత్రికగా భారతి నభిమానించి ఆదరించు తెలుగువారి కెల్లరకు ఇదే మా స్వాగతము.

కాశ్మీరు సమస్య ప్రాధాన్యం

★

శ్రీ [illegible]చితాలాఖ్యుల నాగేశ్వరరావు

'రష్యా [illegible] ఆధీనం లో వుంటే యూరప్ [illegible] చయి [illegible] ప్రాంతం కావలసిం[illegible]" అని [illegible] ప్రపంచాధిపత్యం [illegible] చేసిన ప్రతి ఒక్కరు [illegible] [illegible] ద్వారా నెపోలియన్ రష్యా ఆక్రమణ [illegible] చేసిన ప్రయత్నాలు విఫలమై, [illegible] విచ్ఛిన్నమై పోయింది హిట్లర్ రష్యాను [illegible] [illegible] హిట్లర్ [illegible] పరిణామాలు, [illegible] [illegible] ప్రపంచ [illegible] [illegible] పోయి [illegible] [illegible] [illegible] రష్యా [illegible] [illegible] [illegible] ప్రపంచ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వచ్చింది [illegible] [illegible] ప్రపంచం [illegible] [illegible] [illegible] వుం[illegible]

[illegible] కాశ్మీరు కూడా [illegible] మించు అ[illegible]స్థానం [illegible] వుంది 8[illegible] వేల చదరపు మైళ్ళ విస్తీర్ణం గల ఈ [illegible] స్థానం అయిదు ప్రధాన రాజ్యాలను ఆనుకొని వుంది. ఉత్తరాన [illegible] కమ్యూనిస్టు రాజ్యాలు రష్యా, చైనా, తూర్పున [illegible] ప్రభుత్వ ఆధీనమై కమ్యూనిస్టు చైనా వలన [illegible] పోయిన టిబెట్, దక్షిణాన భారతదేశం, పాకిస్తాన్, పశ్చిమాన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లు వున్నవి. కాశ్మీరుకు ఈ అయిదు రాజ్యాలూ అంటుబాటులో వున్నట్టే ఈ అయిదు రాజ్యాలకూ కాశ్మీరు అందుబాటులో వుంది. కీటన్నింటి ప్రభావమూ కాశ్మీర్‌పై ఎంతో, ఇంతో కనిపిస్తూనే వుంటున్నది.

[illegible] [illegible] [illegible] [illegible] స్వీకరించిన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కాశ్మీర్‌పై [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కాశ్మీరీల [illegible] [illegible] కాశ్మీరు [illegible] [illegible] కాశ్మీరీలు తమ [illegible] కాశ్మీరు ఈ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అనుభవించవలసి [illegible]

[illegible] [illegible] పాకిస్తాన్ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పాకిస్తాన్ [illegible] [illegible] కాశ్మీరు [illegible] [illegible] [illegible] [illegible] కాశ్మీరుకు [illegible] [illegible] [illegible] [illegible] ప్రకటించారు

పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధంగా వుండాలంటే కాశ్మీరు పాకిస్తాన్ ఆధీనంలో వుండక తప్పదని [illegible] మహమ్మద్ జాఫ్రుల్లాఖాన్ భద్రతామండలిలోనే ప్రకటించి వున్నారు. అవిధంగా పశ్చిమ రాజ్యాల సాయంతో [illegible] పాకిస్తాన్ సంపాదించకలిగింది. పాకిస్తాన్ కాశ్మీరు, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లు ఒకే సహాయ్యంగా వుంటే—యూరప్‌లోని జెనిల్స్

దేశాల మాదిరి—సోవియట్ రష్యా తూర్పు, దక్షిణావ, పశ్చిమ రాష్ట్రాలకు చక్కని సైనిక స్థావరాలు [illegible] అమెరికా బ్రిటన్–పర్షియా [illegible] గాదానూ, పాకిస్తాన్—ఆఫ్ఘనిస్తాన్ లగాయితు పరిష్కరించ డానికి చేస్తున్న బ్రహ్మాండమైన ప్రయత్నాలకు గమనిస్తే ఈ విషయం స్పష్టమైపోతుంది

[illegible] సమస్యపరిష్కారం [illegible] అమెరికాలు [illegible] కోసం [illegible] ప్రజల [illegible] [illegible] ఏర్పడకాల [illegible] కాశ్మీరు [illegible] పాకిస్తాన్‌కు కట్టబెట్టి ఒక [illegible] చరకాలం [illegible] [illegible] [illegible] [illegible] చిన [illegible]

[illegible] [illegible] అన్న [illegible] బ్రిటన్ [illegible] అమెరికాలు [illegible] [illegible] కాశ్మీరు [illegible] [illegible]

[illegible] బ్రిటన్, అమెరికాలు 1948 [illegible] విధానమే కారణం [illegible] కాలం [illegible] పరిష్కారం కానే కాకుండా కొంతకాలం ఈ [illegible] కాశ్మీర్ ప్రభుత్వం [illegible] [illegible] [illegible] [illegible] పోతుంది

ఈ విభజన వల్ల [illegible] స్థానకు [illegible] చను కాని అమెరికా [illegible] కావలసిన [illegible] ప్రాంతాలు మాత్రం [illegible] పై [illegible] దెబ్బ తీయడానికి [illegible] సైనిక స్థావరాలు మాత్రం లభిస్తవి ఉత్తర కాశ్మీరు [illegible] గిల్గిత్ ప్రాంతం ఐక్యరాజ్యసమితి కాశ్మీరు మిషన్ భారత దేశానికి ఇచ్చిన వాగ్దానానికి విరుద్ధంగా [illegible] స్తాన్‌లో కలిసిపోతుంది. బ్రిటన్, అమెరికాలు ఆ పరిస్థితితో తృప్తిపడగలవు [illegible] ఇండియన్ కిక్సన్ సంస్థాన విభజనే సమస్య పరిష్కారాని [illegible] ఏకైక మార్గం అని ఖచ్చితంగా చెప్పినప్పుడు ఎవరూ మనస్ఫూర్తిగా [illegible] [illegible] [illegible] వేరుగా ఎవ్వరూ నిరాకరించ [illegible]

[illegible] [illegible] కాశ్మీరు [illegible] [illegible] ప్రాంతం ఎవరి [illegible] ఆ ప్రాంతం వారి [illegible] ఉండిపోవాలని, [illegible] [illegible] [illegible] [illegible] ప్రాంతాలపై [illegible] [illegible] కాశ్మీరు ప్రభుత్వానికే అధికారం [illegible] వుండాలని [illegible] [illegible] [illegible] 1948 ఆగష్టు 13, 1949 జనవరి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

1947 [illegible] 15కు పూర్వం [illegible] [illegible] [illegible] [illegible] ప్రభుత్వం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దాదాపు సంవత్సరంపాటు [illegible] [illegible] సాధించడానికి [illegible] ఏమిటి? [illegible] అంగీకరించి [illegible] కూడా [illegible] నష్టాన్ని కష్టాన్ని భరించిన [illegible] ప్రభుత్వం [illegible] [illegible] [illegible] ప్రతిపాదనలను ఎందుకు అంగీకరించింది? పంజాబ్, బెంగాల్ [illegible] [illegible] పాకిస్తాన్ [illegible] [illegible] ప్రభుత్వం ఈ 85 వేల [illegible] సంస్థానం [illegible] నాలుగోవంతు [illegible] పడడానికి కారణం ఏమిటి?

కాశ్మీరు భవిష్యత్తు [illegible] భారత [illegible] [illegible] ఆధారపడివుంది [illegible] ప్రభుత్వ [illegible] విధానం, [illegible] విధానం కాశ్మీరు సంస్థానాన్ని మనస్సులో పెట్టుకునే నిర్ణయం కావలసివుంటుంది క్రిందటి సంవత్సరం పండిత్ నెహ్రూ అధ్యక్షతను ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ మహాసభ ప్రత్యేక సమావేశంలో పండిత్ నెహ్రూ, కాశ్మీరు ప్రధాని షేక్

అప్పట్లోకూడా ఈ విషయాన్ని ప్రస్తావించేవారు. కాశ్మీరు భారతదేశంలో చేరివుండాలంటే భారతదేశం సెక్యులర్ రాజ్యంగా ప్రవర్తించాలని భారత ప్రధానమంత్రీ, కాశ్మీరు ముఖ్యమంత్రికూడా స్పష్టం చేశారు. కాంగ్రెస్ సంస్థలో వచ్చిన మార్పులకు, భారతప్రభుత్వ విధానానికి కాశ్మీరు సమస్యకు ఎంత సంబంధం వుందో గ్రహించడానికి ఇంతకంటే ఎక్కువ ఆధారాలు అవసరంలేదు. భారతదేశంలో "హిందూరాజ్యాన్ని" ఏర్పరిస్తే కాశ్మీరు ముస్లింలు పాకిస్తాన్‌లో చేరిపోతామని ప్రకటించడం తథ్యం. అంతే గాదు, అందువల్ల కాంగ్రెస్, గాంధీ నెహ్రూలు ప్రతిఘటించిన ద్విజాతి సిద్ధాంతం భారతదేశంలో ఎక్కువ ప్రాబల్యాన్ని సంపాదిస్తుంది. పాకిస్తాన్ స్థాపన అన్ని విధాల సమర్థనీయమని అందుకు బాధ్యులైనవారు చెప్పటానికి దానివల్ల మంచి ఉదాహరణ లభిస్తుంది.

కాశ్మీరు ద్విజాతి సిద్ధాంతం [illegible] అని రుజువు చేసిందని ఆ సంస్థానానికి వెళ్లివచ్చిన [illegible] విలేకరులందరూ, ప్రత్యేకంగా పాకిస్తాన్ [illegible] నప్పుడు ప్రకటించారు. ఈ యుద్ధ సమయంలో కాశ్మీరు [illegible] ప్రాంతాల్లో [illegible] పరిస్థితులను పరిశీలించివచ్చిన "మాంచెస్టర్ గార్డియన్" పత్రికవిలేకరి కాశ్మీరు ప్రజల మనస్తత్వాన్ని వివరిస్తూ వారి మతం ప్రధానం కాదనీ, వి దేశంతో చేరటం [illegible]గా వుంటే ఆ దేశంతోనే చేరాలని ప్రకటించారు. అయితే కాశ్మీర్లో ఇంకా [illegible] వున్న కాశ్మీరులో ప్రజాస్వామ్యం తృప్తికరంగా వున్నందువల్ల కాశ్మీరు ప్రజానాయకులు [illegible] చెప్పినట్లు చేస్తారని కూడా ఈ విలేఖరి [illegible] తెలుపుతున్నారు. అబ్దుల్లా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూసంస్కరణ వల్ల కాశ్మీరు రైతాంగం ఎక్కువ ప్రయోజనాలను పొందింది. [illegible] రైతులకు అబ్దుల్లా ఆర్థికవిధానం వల్ల ఇంత [illegible] ఏర్పడింది. భారత ప్రధాని [illegible] కాశ్మీరుకు, షేక్ అబ్దుల్లా అడిగినంత [illegible] అంగీకరించిన విషయం. షేక్ అబ్దుల్లా శక్తి, సామర్థ్యాలను, వ్యక్తిత్వాన్ని గ్రహించిన జిన్నా కాశ్మీరు ప్రజలతో గాక కాశ్మీరు మహారాజుతో వ్యవహారం చేయ నిశ్చయించుకున్నారు. కాశ్మీరు మహారాజు కాంగ్రెస్ విధానాలను తెలుసుకున్నవారవటంవల్ల కాంగ్రెస్ పాలించే భారతదేశంలో చేరటంవల్ల తమ స్థితి, స్థాయిలో రాగల మార్పులను గ్రహించినవారవటంవల్ల ఇటు భారతదేశంలో గాని, అటు పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను ఏర్పాటుచేయుటకోసం దానికి ప్రయత్నించారు. [illegible] పాకిస్తాన్‌లో [illegible] చేరిపోవటానికి నిరాకరించారు. 1947 ఆగస్టు 15 [illegible] ప్రభుత్వం [illegible] హరిసింగ్ [illegible] పంపి [illegible] కాశ్మీరు పాకిస్తాన్‌లో చేరాలని [illegible] జనరల్‌గా వున్న [illegible] కాశ్మీరు [illegible] ఇవ్వలేకపోయినా పైగా కాశ్మీరు మహారాజు [illegible] కాశ్మీరు ప్రజల [illegible] వుంటుం[illegible] హరిసింగ్ [illegible] లభించాయి.

[illegible] సింగ్, [illegible] కాశ్మీరు [illegible] 1947 [illegible] పాకిస్తాన్‌లో చేరక [illegible] కాశ్మీరు [illegible] కాశ్మీరు [illegible] వుండేది [illegible] హరిసింగ్ [illegible] ప్రధాన మంత్రిగా వున్న [illegible] కాశ్మీరు [illegible] వ్యవహరించలేమని హరిసింగ్‌కు తెలియకపోలేదు. [illegible] షేక్ అబ్దుల్లా ప్రధానమంత్రిగా [illegible] ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయక తప్పదని [illegible] సింగ్ కంటే బాగా గ్రహించినవారు మరొకరు వుండరు. కాశ్మీరు జాతీయ మహాసభను కాదని పాకిస్తాన్‌లో చేరితే సంస్థానంలో అంతర్యుద్ధం తప్పదని కూడా కాశ్మీరు మహారాజుకు తెలుసు. కాని 1846 లో తమ పూర్వీకులు 50 లక్షల రూపాయలకు సంపాదించినంత సులభంగా తను ఈ కాశ్మీరును

సంరక్షించుకోలేవని కూడా ఆయన గ్రహించాడు 'హామ్లెట్' పడిన అవస్థలో పడి, తుదకు అట్టి ఫలితాలను అనుభవించాడు.

అయితే జిన్నా పాకిస్తాన్ అవతరించిన అరువారాలకే తన దృష్టిని కాశ్మీరుపై కేంద్రీకరించడానికి గల కారణం ఏమిటి? పాకిస్తాన్ సంపాదనకు 1940 నుంచీ 1946 వరకూ ఓపిగ్గా, అతి జాగ్రత్తగా, అత్యంత ప్రతిభతో వ్యవహారం చేసుకు వచ్చిన వ్యాయిదే ఆహాం కాశ్మీర్‌ను సంపాదించడానికి అంత త్వరపడ డానికి కారణం ఏమిటి? పాకిస్తాన్ పరిష్కరించుకోవలసిన ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యలు అసంఖ్యాకంగా ఉండగా పాకిస్తాన్ గవర్నరు జనరలు ఈ సంస్థాన ఆక్రమణకు ఇంత ప్రాధాన్యం ఇచ్చి స్వయంగా యుద్ధాన్ని నడిపడానికి గల కారణం ఏమిటి?

కాశ్మీరుసమస్య శీఘ్రంగా పరిష్కారం కావాలని పాకిస్తాన్ గవర్నరు జనరలు అభిప్రాయపడ్డాడు సర్ హరిసింగ్ యథాతథపు ఒడంబడిక స్థానే పాకిస్తాన్‌లో చేరికపత్రాన్ని సమర్పించాలని జిన్నా పట్టుబట్టాడు ఎటూ తేల్చుకోలేని కాశ్మీర్ మహారాజా ఒక నిర్ణయానికి వచ్చేటట్లు చేయాలని ఆర్థిక దిగ్బంధనం ప్రయోగించాడు మూడువారాలు నిదానించి చూచాడు ప్రయోజనం లేకపోయింది కాశ్మీర్‌పై దండెత్తమని కొండజాతుల వారికీ, పాకిస్తాన్ సైనికులకు ఉత్తరువు చేశాడు వారికి కాశ్మీర్‌ను జయించేందుకు అవసరమైన సహాయం చేయవలసిందని పాకిస్తాన్ సర్వసేనాని ఆజ్ఞాపించాడు సరిహద్దు దాడులుగా ప్రారంభమైన సైనిక చర్యలు కాశ్మీరు యుద్ధంగా పరిణమించినది యుద్ధం ప్రారంభమైన ఇరవై రోజుల్లో పాకిస్తాన్ సేనలు కాశ్మీరు రాజధాని శ్రీనగర్‌కు 7000 గజాల సమీపంలోకి చేరినవి అక్టోబరు 26న భారత ప్రభుత్వం కాశ్మీరు మహారాజా ఆర్తనాదాన్ని వినిపించుకొని సైన్యాలను పంపడంలో రెండు రోజులు కాలహరణం జరిగితే పాకిస్తాన్ కాశ్మీరును ఆక్రమించుకొని తూర్పు పంజాబును కలుపుకోడానికి సన్నద్ధమై వుండేది. తూర్పు బెంగాల్ పాకిస్తాన్‌కు రాకపోయినా సింధు, తూర్పు పశ్చిమ పంజాబు, కాశ్మీరులు లభించివుంటే పాకిస్తాన్ నాయకులు తృప్తి చెందివుండే వారే

అటు కాశ్మీరు సంస్థానం ఇటు తూర్పు పంజాబు పాకిస్తాన్ వశమై వుంటే పాకిస్తాన్ వ్యావసాయికంగా ఎంతో అభివృద్ధి చెందివుండేది కాశ్మీరు పాకిస్తాన్‌లో చేరాలని కరాచీ ప్రముఖులు వాదించడానికి పాకిస్తాన్‌కు కావలసిన నదీ జలం అంతా కాశ్మీరునుంచే రావాల్సి వుండడమే కాశ్మీరు భారతదేశంలో చేరితే భారత ప్రభుత్వం పాకిస్తాన్‌లోకి ప్రవహిస్తున్న నదుల నన్నిటి గతిని మార్చి పాకిస్తాన్‌కు నీరు లేకుండా చేస్తుందని కూడా పాకిస్తాన్ రాజకీయజ్ఞులు ప్రచారం చేశారు అలా చేయాలనే వుద్దేశ్యం భారత దేశానికి వున్నప్పటికీ అది సాధ్యం గాదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది పాకిస్తాన్ — భారతదేశాలకున్న కాలవ నీటి తగాయిదా పరిష్కారమైతే మిగతా సమస్యలు సులభంగా పరిష్కారం కాగలవని రెండుదేశాల్లోనూ పర్యటించి, అక్కడి పరిస్థితులను పరిశీలించి, స్థానిక నాయకులతో చర్చలు జరిపిన డేవిడ్ లిలియన్థాల్ సూచించారు

పాకిస్తాన్ కాశ్మీరు విషయంలో అనుసరిస్తున్న విధానానికి సూడాన్ విషయంలో ఈజిప్టు అనుసరిస్తున్న విధానానికీ ఏమీ తేడా లేదు ఈజిప్టు బ్రతుకుకు అత్యంతావశ్యకమైన నైల్ నది సూడాన్‌నుంచే రావలసివుంది ఈజిప్టు ఆర్థికంగా స్వయంసమృద్ధం కావాలంటే సూడాన్ ఈజిప్టు ఆధీనంలో వుండక తప్పదు ఈ విషయాన్ని ఈజిప్టియన్లు, పాకిస్తానీల మాదిరే ఎంతమాత్రం కప్పిపుచ్చలేదు కాని ఈజిప్టు సుడాన్‌ను స్వాధీనం చేయడానికి నిరాకరించి, సుడాన్ స్వతంత్ర్యరాజ్యంగా ఏర్పాటు చేయడానికి యావచ్ఛక్తినీ వినియోగిస్తున్న బ్రిటన్ కాశ్మీరును మాత్రం పాకిస్తాన్‌కు కట్టబెట్టడానికి సంకోచించడం లేదు కాశ్మీరు ప్రజల అభిమతాన్ని తెలుసుకోవడం అవసరం అని అయినా భావించడంలేదు.

వీటన్నింటివల్లా కాశ్మీరు సమస్యకు ఎంతో ప్రాధాన్యం వుందనీ అది కేవలం భారత పాకిస్తాన్‌లకు మాత్రమే సంబంధించింది గాదనీ, అగ్రరాజ్యాలన్నీ కాశ్మీరు భవిష్యత్తులో ఆసక్తి కలిగివున్నవని స్పష్టమౌతున్నది

ఈసమస్యాపరిష్కారానికి భద్రతామండలి ఇప్పటికి నాలుగు సంవత్సరాలుగా మార్గాన్వేషణ చేస్తున్నది. భారతప్రభుత్వం పాకిస్తాన్ కాశ్మీరు సంస్థానంపై దురాక్రమణ జరిపిందని భద్రతామండలికి ఫిర్యాదు చేసి నాలుగు సంవత్సరాలైంది. యుద్ధచర్యల విరమణజరిగి మూడు సంవత్సరాలైంది. యీ నాలుగేళ్లలోనూ ఎందరో ఎన్నో పరిష్కారమార్గాలను సూచించారు. మొట్టమొదట భద్రతామండలికి అధ్యక్షుడుగా వున్న చైనా ప్రతినిధి డాక్టర్ ట్సియాంగ్ భారతప్రభుత్వ ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి కొన్ని ప్రతిపాదనలను చేశారు. భారతప్రభుత్వం ఈ ప్రతిపాదనలను అంగీకరించింది. పాకిస్తాన్ నిరాకరించింది. ఆ తరువాత ఈ కాశ్మీరు తగాయిదాలను భారత-పాకిస్తాన్ తగాదా విస్తరింపచేయడానికి తద్వారా పాకిస్తాన్ దురాక్రమణను కప్పిపుచ్చడానికి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఐక్యరాజ్యసమితి కాశ్మీరు కమీషను ఏర్పడింది. ఆ కమీషన్ జరిపిన విచారణ ఫలితంగా కాశ్మీరుపై పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందని ఋజువైంది. భద్రతామండలి గ్రీసు విషయంలో ఆల్బేనియా, యూగస్లావియా, బల్గేరియా, రుమేనియా దేశాలను హెచ్చరించినట్లు కాశ్మీరువిషయంలో పాకిస్తాన్‌ను హెచ్చరించడానికి బదులు, కాశ్మీర్‌పై దురాక్రమణ జరుపుతున్నవారికి ఏ విధంగానూ సహాయపడరాదని పాకిస్తాన్‌ను ఆదేశించడానికి బదులు కాశ్మీరును భారత-పాకిస్తాన్ దేశాలకు ఏ విధంగా పంపకం చేద్దామనే ఆలోచించడం ప్రారంభించింది. కాశ్మీరు కమీషన్ ప్రతిపాదనలను భద్రతా మండలి అమలుజరుపగల్గివుంటే, లేదా తరువాత కాశ్మీరుమధ్యవర్తిగా వచ్చిన సర్ ఓయిన్ డిక్సన్ ప్రతిపాదనలను అమలుజరుపకల్గివుంటే, కాశ్మీరు సమస్య ఈనాడింత క్లిష్టమైవుండేది గాదు. మొదట కాశ్మీరు కమీషను పాకిస్తాన్‌సేనలు కాశ్మీరు సంస్థానం భూభాగంపై వున్నట్లు వెల్లడించింది. సర్ ఓవన్ డిక్సన్ కాశ్మీరులో పాకిస్తాన్ సేనల ఉనికి అంతర్జాతీయ ధర్మసూత్రాలకు విరుద్ధం అని ప్రకటించారు. ఈవిధంగా తీర్పులివ్వడంతోనే వీరు తృప్తి పడ్డారు గాని ఆ తీర్పులను అమలుచేయడానికి అసలు ప్రయత్నించనే లేదు.

ఇప్పుడు డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం కాశ్మీరు సమస్యా పరిష్కారానికి ఆఖరు ప్రయత్నం చేస్తున్నారు. అనేక చిల్లర విషయాలపై వీరు భారత-పాకిస్తాన్ సమాధానాన్ని సాధించగలిగారు, కాని అసలు సంస్థానభవిష్యత్తు నిర్ధారణకు సంబంధించిన రెండు ప్రధాన విషయాలమీదా 1948 లో ఎంతటి భేదాభిప్రాయం వుందో 1952లోనూ అంతటి భేదాభిప్రాయము వుంది.

కాశ్మీరు నుంచి భారత, పాకిస్తాన్ సేనల ఉపసంహరణ విషయంలో మెక్నాటన్ ప్రతిపాదనలతో ప్రారంభమైన అన్యాయం ఇప్పటివరకూ అలా వస్తూనే వుంది. కాశ్మీరు కమీషన్ సంస్థాన శాంతిభద్రతలరక్షణకు అవసరమైన సేనను భారతప్రభుత్వం స్థావరంగా వుంచవచ్చునని, పాకిస్తాన్ సేనల ఉపసంహారం మాత్రం జరగాలనీ సూచించింది. అంతేగాక గిల్గిట్ ప్రాంతంపై పరిపాలనాధికారం షేక్ అబ్దుల్లా ప్రభుత్వపరం కావాలన్న సూచనను కూడా కాశ్మీరు కమీషన్ హర్షించింది. ఇప్పుడు డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం ఇరువైపుల సేనలబలం ఒక్కటిగానే వుండాలని సూచిస్తున్నారు. భారతప్రభుత్వం ఈ సూచనను ఎప్పటికీ అంగీకరించదు. ఇక రెండవది-జనవాక్యనిర్ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడకముందుగానే జనవాక్య నిర్ధారణాధికారిని నియమించాలని గ్రాహం ప్రతిపాదించాడు. ఈ రెండూ పాకిస్తాన్‌కు అనుకూలమైనవే. భారతదేశం ఈ ప్రతిపాదననూ అంగీకరించదు.

హైద్రాబాదు సమస్య సమితి చర్చనీయాంశాల జాబితాలో వుంటూవుండగానే శాశ్వతంగా పరిష్కారమైపోయినట్లుగానే ఈ కాశ్మీరుసమస్య పరిష్కారం కావాలి. అందుకు ప్రస్తుతం సంస్థానంలో ఏర్పడిన రాజ్యాంగపరిషత్తు దోహదం చేస్తుంది. కాబట్టి ఈ పరిషత్తుకు ఎన్నికలు జరక్కుండా చేయాలని, పరిషత్తుసమావేశం కాకుండా చేయాలని పాకిస్తాన్ ప్రభుత్వం స్వయంగానూ, భద్రతామండలి ద్వారానూ శాయశక్తులా ప్రయత్నించింది. సరిహద్దులలో తిరిగి సైనిక చర్యలు జరపడానికి సమాయత్తమైంది. భారతప్రభుత్వం ముందుగానే గ్రహించి అవసరమైన చర్యలు తీసుకున్నది. పాకిస్తాన్ కొత్త

పథకం ఈవిధంగా నిరుపయోగమైంది. షేక్ అబ్దుల్లాను అపహరించడానికి కుట్రలుపన్నింది. అదీ లాభంలేకపోయింది. కాశ్మీరు అభ్యుదయమార్గాన పురోగమిస్తున్నది. ప్రక్కనవున్న ఆజాద్ కాశ్మీర్లో అరాచకం ప్రారంభమైంది. తిండి, బట్టకోసరం ప్రజలు, అధికారంకోసరం ఆజాద్ కాశ్మీర్ నాయకులు తిరుగుబాటుచేశారు. సర్దార్ ఇబ్రహింఖాన్ తిరిగి ఆజాద్ కాశ్మీరు అధిపతికావడానికి కుట్రలు పన్నాడు. తత్ఫలితంగా కలనల్ అహమ్మద్‌షా పదభ్రష్టుడైనాడు. అంతటితో మహమ్మద్ అబ్బాస్ ప్రాబల్యం అంతరించింది. ఆజాద్ కాశ్మీర్ వ్యవహారాల్లో స్థానిక నాయకులకు ప్రమేయంలేకుండా చేసి ఆజాద్ కాశ్మీరు కొంతభాగాన్ని అటు పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రానికి, కొంతభాగాన్ని పశ్చిమ పంజాబుకు కలిపివేయడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డవి. ఇవాళ ఆజాద్ కాశ్మీరు అధిపతిగా ఖాజీ ముద్దీన్చే ప్రతిష్ఠింపబడిన సైద్ మహమ్మద్ యూసఫ్ అవకాశవాది. షేక్ అబ్దుల్లాను దూషించడానికి కాశ్మీరు మహారాజా ఒకప్పుడు ఇతన్ని తన ప్రక్కన వుంచుకున్నాడు. పాకిస్తాన్ కాశ్మీరుపై దురాక్రమణ జరపగానే ఈయన పాకిస్తాన్కు పారిపోయి పాకిస్తాన్ నాయకుల అడుగులకు మడుగులొత్తుతూ కాలక్షేపం చేస్తున్నాడు.

వీలైనంత తీవ్రంగా పాకిస్తాన్లో ఆజాద్ కాశ్మీరుప్రాంతాన్ని కేంద్రపరిపాలిత రాష్ట్రంగా గాని లేక ఉత్తరప్రాంతాన్ని సరిహద్దు రాష్ట్రంలోనూ దక్షిణప్రాంతాన్ని పశ్చిమ పంజాబులోనూ కలిపివేయడంగాని చేయకపోతే డాక్టర్ గ్రాహంతో పాకిస్తాన్తో జరుపుతున్న సంప్రతింపులలో తనకూ స్థానంకావాలని ఆందోళనచేసిన సర్దార్ ఇబ్రహిం చివరికి పాకిస్తాన్కే 'ఎసరు' పెట్టి అబ్దుల్లాతో చేతులు కలిపినా కలపవచ్చు. ఆ ప్రమాదాన్ని నివారించడానికే పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది. ఆ వుద్దేశ్యంతోనే ఆజాద్ కాశ్మీరుప్రభుత్వాన్ని పునర్నిర్మించింది. ఆ వుద్దేశ్యంతోనే అటు సరిహద్దురాష్ట్రంలోనూ, ఇటు పశ్చిమ పంజాబులోనూ ప్రతీపవర్గాలకు అధికారంలో ప్రతిష్ఠించడం జరిగింది.

కాశ్మీరు సమస్య ఇంతలో పరిష్కారంగాదు. కాని కాశ్మీరు భారతదేశాంతర్భాగమనే విషయాన్ని గమనించే భారత రాజకీయపక్షాలు, అధికారంలో వున్నా లేకపోయినా తమ విధానాలను, ప్రణాళికలను నిర్ణయించుకోవలసివుంటుంది. కాబట్టే పండిట్ నెహ్రూ మతకుల తత్వాలను పనిగట్టుకొని ఖండిస్తున్నారు. మతసంఘాలను విమర్శిస్తున్నారు.

"కాశ్మీరు భారతదేశానికి చెందినదే" అని షేక్ అబ్దుల్లా అనేక పర్యాయములు ప్రకటించారు. ఆ ప్రకారంగానే కాశ్మీరు రాజ్యాంగపరిషత్తు తీర్మానిస్తుంది. అంతమాత్రంచేత కాశ్మీరు భారతదేశంతో కలిసిపోవడం జరగదు. హైద్రాబాద్ సమస్యను పరిష్కరించినట్లుగా కాశ్మీరుసమస్యను పరిష్కరించడం సాధ్యంకాదు.

భారతదేశ ఉత్తర సరిహద్దుల రక్షణకు కాశ్మీరు మనకు అవసరం. సరిహద్దుల్లోవున్న కాశ్మీరీలు సంతుష్టులై భారతదేశం అంటే ప్రాణాలర్పించేట్లు వుండాలి. అది మతాధారరాజ్యాన్ని స్థాపించడం ద్వారా సాధ్యంగాదు. పండిట్ నెహ్రూ విధానాలను అవగతం చేసుకోవడానికి ఈ కాశ్మీరుసమస్య ప్రాధాన్యాన్ని తెలుసుకోవడం అవసరం.

బసవని పూజ



శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రి

సంక్రాంతి పండుగకు బసవడు తెనుగువారి యింటింట నిలిచి తన కడగంటిచూపుల దయారసము ప్రసరింప జేయును. వాని ముద్దుల తలపోతకు రాగా నై పలికిన యెదలోని పులకరింతలు

రావోసీ! సుకుమారి యీ మనగృహారామమ్ము నర్తనంది తా
నై వేంచేసె, పదార్పణం బిడితి మాహాభాగ్య తేజస్సులా
శావాల్లభ్యములంద, రాచనడకల్ సౌందర్యముం జింద, చే
తోవాటీగత భావసూనములు గ్రుచ్చెన్ మాలగా స్వామికిన్.

బసవని శీతల దృక్సుమ ప్రసరణములె యిప్పటి మనపాలిటి పంటల్
వెసఁ దేతేవే ప్రభువకు పసుపును గుంకుమము పూజఁ బచరింపవలెన్

అదె! యిందీవరమాలికా వితతిఁ దారాధ్యమ్ము నందన్నలై, స్వా
మి, దయాపాంగములన్ విదిర్చి, యపురే! మేల్మేలు! మీ రోంకారుల్
గదియన్ జేసిన మందహాసమ్ము దు లీలాలోకముల్, యామునా
భ్యుదితోత్తుంగ తరంగపంక్తికిని సొంపుల్ వచ్చులే నచ్చెలీ!

ఆనందము వెల్లువలై యీ నందీశ్వరుని సేవ కెద త్వరపడెదన్
గానీ! నీ వింక బాగును పోనీ ప్రభు విటు నిలుచుట ముదమా నీకున్-

స్వామి కనుదోయిచిగురుల శాంతరసము నొలుకఁ బోసెడు నీవేళ నొదుగనేల
ఎలుగవే యాతఁడిపుడు కన్నెఱఁజేసి కొమ్ముల వదల్ప సర్వలోకమ్ములగలు.

హుమ్మని యార్చినంతటన యొత్తిగిలన్ వలె సైరి, లేనిచో
హొమ్ము పెటిల్లునన్ బగులు రోసములేని యొడన్, మరింత శాం
తమ్ము వహించు సాదు వెగనంబడ డింకొకఁ డెందు క్రోధ శాం
తమ్ముల కీతఁ డొక్కఁడెగదా! పరమావధి యై నిలంబడున్.

హారతి బట్టు మీరతని కనారతసౌఖ్యము, గ్రుమ్మరించు వా
చాదమణీయతల్ నిగుడి చక్కని గీతిక నాలపింపు మే
దీ! రదనాంచలచ్ఛవి నొకింత విలాస్యము, సామి నీ దెపన్
దోరగ కర్ణముల్ నిగిడ దోసమువచ్చును కావకుండినన్.

ఏదీ నీ వాక పరి మర్యాదను బాటించి స్వీయహస్తాంగుళులఁ
పాదవశి గంగడోలును సాధుత్వము బసవని స్పృశనన్నత, దెలియన్.

(పూజానంతరంము)


సేవా స్వీకృతి చేసిన యీవృషభస్వామి కరుణ యోజించి మముఁ
గావుము మాకై యనిగా శ్రీ విశ్వేశ్వరునిచెంత సెలవిత్తుగదే!.

ఘల ఘల ఘల్లుల, ఘలఘల్ ఘలం ఘల రవముల కాలిగంటలు మ్రోసెఁ
ఘల ఘల ఘల్లుల ఘలఘల్ ఘలం ఘలం ఘలల నెడఁద గంతులువైచెఁ

తన శిరమిటు నటు గదలించెనో లేదో వృషభరాజు చెలి వింటి వలె
ఘణ ఘణ ఘణ ఘణ ఘణ!ఘణ ఘణం ఘణం ఘణముల మెడ గంటలు మ్రోగెఁ

(శిడోక్కలం)

తన విషాణాగ్రముల్ తరుణేందు శృంగభాగములకు శృంగభంగమ్ములుగను
తన మూపురమ్ము సౌందర్యనిలయమై, సకల దేవతల కలశాపురముగ
తనపాదనూపుర ధణఘణ ధ్వానముల్ గంగానదీ తరంగ ధ్వనులుగ
తనయూర్పు బుస్సల తహ తహల్, శివగళ స్థానేక భుజగ ఫూత్కారములుగ
బసవఁడపుడిలు వెడలె సంబరముతోడ శాంతమధురస్వభావవశంవదాఖి
లాంతరప్రకృతి, శివపదధ్యానసుకృతి, కదలి నడచెను హిమవన్నగమ్ముపోలె



దక్షిణాంధ్ర వాఙ్మయము—

రెడ్డిరాజుల ఆంధ్రవాఙ్మయ పోషణ



శ్రీ విడదవోలు వెంకటరావు

తుఱైయూరు:—

దక్షిణదేశమున నేను తిరుచనాపల్లికి (త్రిశిరఃపురము) నిరుతదేశునైశృ దూరమున 'తుఱైయూరు' అను సంస్థానము గలదు దీని పూర్వనామము 'తీర్థపురి' ఈ సంస్థానికులైన రెడ్డిరాజులు శ్రీకృష్ణరాయల కాలమున నా ప్రాంతములకు పాలకులై వెలసిరి వారిలో వేంకటాచలరెడ్డి అను నాయకుని ప్రోత్సాహమువలన కుందుర్తి వేంకటాచల కవి "కార్తికమాహాత్మ్యము" అను నాలాశ్వాసముల పద్యప్రబంధము రచియించెను వేంకటాచలకవి యీవరకే యాంధ్రకవుల చరిత్రములను సుపరిచితుడు ఈతని వేఱొక కృతి "మిత్రవిందాపరిణయము" క్రీ శ 1888 సంవత్సరమున 'అముద్రిత గ్రంథ చింతామణి' అను పత్రికయందు ప్రకటితమైనది ఈతడు క్రీ శ 1704–1733 వఱకును మధురను పరిపాలించిన ప్రసిద్ధభాషాపోషకుడు విజయరంగ చొక్కనాథ నాయకుని యాస్థాని

ఈతడు కార్తికమాహాత్మ్యమున తీర్థపురిని తత్పురిపాలకుని నిట్లు వర్ణించియున్నాడు

"ఏ రాజధానికి నిరుచక్కి గోపాల
వేంకటాచలపతుల్ వెలయుచుందు
రే పురిమధ్య సందీపితుం డగుచు నం
దీశ్వరుండు వసించు కృపను మనుప
నే పట్టణం బయోధ్యాపురంబునకు జో
డై పరాభేద్యమై యలరుచుండు
నే పుటభేదనం బాప్తార్థరుచిరాష్ట
లక్ష్మీనివాసమై యలరి చెలంగు
నట్టి తీర్థపురీపాలనాతిలోల
ధర్మపథవర్తి చంద్రికాధవళకీర్తి
కార్తవీర్యాఖ్య ఖడ్గవాద్యాఖిల వినుత
విదిత చక్రాయుధార్జున విభవు డతడు."

వ పాండ్యక్షత్ర గజకేసరి విరుదాంకుండు రాయవేశ్యాభుజంగుడు పంటకుల కలశపాథోధి రాకాశశిమైన బలిగోలలింగ నృపపుంగవ కులపాలికా పేర్మింబిరా నిర్భరగర్వకు త్రిముక్తాయమానుండును నగు వేంకటాచల మహీమహేంద్రుడు నన్ను విలిపించి యిట్లనుచు బలికె"

మెకంజీ దొరవారి సంగ్రహములందును స్థానిక చరిత్రలయందును నీ తుఱైయూరు సంస్థానచరిత్ర చక్కగా తెలియవచ్చుచున్నది ఆ చరిత్ర ననుసరించి తుఱయూరురెడ్డిరాజుల వంశవృక్షమును, వారు పాలించిన కాలపరిమితిని యీ క్రింద చూపుచున్నాను

ఈ రెడ్డిరాజులు పంటరెడ్లు—నెల్లూరి మండలమున పల్లవోలుసీమ వీరి కాపురము శ్రీ కృష్ణరాయల కాలమున, అన్నారెడ్డి, మూరారెడ్డి అను నిరువురు సోదరు లాతనిసేన నాయకులైయుండిరి కృష్ణదేవరాయలు దక్షిణదేశము జయించిన కాలమున కొల్లడమున కుత్తరముగ నుండు మలైనాడుతీర్థగిరి ప్రదేశములలో దోపిడిగాండ్ర యుపద్రవ మధికముగ నుండుటచే నీ యన్నదమ్ము లిరువురిని వారి నణచుటకు పంపెను వీరా ప్రదేశమున నిశ్శేషముగ దొంగలభయము లేకుండ చేసినందున యీ తీర్థగిరి ప్రదేశమును వీరికి సర్వమాన్యముగా రాయలవా రొసగిరి సోదరు లిరువురు నా ప్రదేశము నభివృద్ధిపరచి సంస్థానముగా నేర్పఱచిరి సోదరు లిరువురిలో మూరారెడ్డి వంశమువారు యీ క్రింది వారు రా సంస్థానమును పాలించిరి

(1) కుమార రొట్టమురెడ్డి క్రీ శ. 1647–1682

(2) పాపిరెడ్డి క్రీ శ 1682–1697

(3) ఎఱ్ఱమరెడ్డి క్రీ శ. 1697–1682

(4) లింగారెడ్డి క్రీ. శ. 1632-1667
|
(5) నల్లపరెడ్డి క్రీ. శ. 1667-1696
|
(6) లింగారెడ్డి (భార్య పేరము) క్రీ. శ. 1696-1708
|
(7) వెంకటాచలరెడ్డి క్రీ. శ. 1708-1740

పై వంశవృక్షమున నాలవవాడగు లింగారెడ్డియే వేంకటాచల కవిని ప్రోత్సహించిన వేంకటాచలరెడ్డి తండ్రి వేంకటాచలరెడ్డి కుమారుడు—కుమార వేంకటాచలరెడ్డి క్రీ. శ. 1740 లో రాజ్యపాలన ప్రారంభించినాడు ఈతడు క్రీ. శ. 1772 వరకు రాజ్యము చేసిన పిమ్మట నీతని కుమారుడు విజయ వెంకటాచలరెడ్డి క్రీ. శ. 1820 లో మెకంజీ దొరవారికి తమ సంస్థాన చరిత్రము[1] రచియించి పంపినాడు అది తమిళ భాషలో నున్నది దానినుండియే పై విషయములను గ్రహించితిని

వేంకటాచలరెడ్డియు విజయరంగ చొక్కనాథుడును సమకాలికులని స్పష్టపడుచున్నది కార్తిక మాహాత్మ్యము ముద్రితమైన యెడల విశేషములు తెలియగలవు ఇందు నీతిదాయకములును భక్తిప్రదములు నగు నుపాఖ్యానములు కార్తిక మాహాత్మ్యముతో గూడి ధారాళశైలితో వర్ణితములైనవి

వెంగనూరు —

పై వంశీయులలో క్రీ. శ. 1632—1667 వరకు తురయూరు పాలించిన లింగారెడ్డి తిరుచనాపల్లి మండలమున పెరంబలూరు తాలూకాయందలి వంగనూరు గ్రామమున నొక ప్రత్యేక సంస్థానము నెలకొల్పెను లింగారెడ్డి భార్య యొక్కాంబిక ఈ వె. వృద్ధాచలేశ్వరాలయము కట్టించెను 2 'గాథేయోపాఖ్యానము' అను శృంగార రసవత్ప్రబంధమును రచించిన బాలకవి బిరుదాంకితుడు ప్రసిద్ధ విద్వత్కవి శేషపూరి అనంతయజ్వ 'వృద్ధాచల మాహాత్మ్యము' అను శైవాఖ్యానముల ప్రబంధము రచించి యీ లింగారెడ్డికి కృతి నొసగెను. అందు కృతినాయకుడు బల్లకోల్ శాసకుడు, జగదగోపాళ, రాయవేశ్యా భుజంగుడు, పాండ్యగజకేసరి, విరుద్ధపంట వంశపావనుడు" అని వర్ణితుడైనాడు కావున నీతడు తురయూరి పాలకవంశీయుడనుట స్పష్టము

లింగారెడ్డి కుమారుడు వరదరాజరెడ్డి—ఈతని కుమారుడు కృష్ణారెడ్డి ఈ కృష్ణారెడ్డికి, పై శేషపూరి అనంతయజ్వ పౌత్రుడు, బాలకవి అనంతయజ్వ 'శ్రీముష్ణమాహాత్మ్యము' అను శైవాఖ్యానముల ప్రబంధము కృతి నిచ్చియున్నాడు అందు వంశకర్తను గూర్చి కృతిపతిగూర్చి గ్రంథావతారికలో నిట్లు గలదు

"ఏ ఓట నిరవొందు నే ప్రొద్దు ధారాపు
రీశ్వరనాముడై విశ్వవిభుడు
ఏ పురంబున నుండు కాపురంబుగ గౌరి
సౌందరనాయికొ సముచితాఖ్య
ఏప్రోలు పాలించు నెలవి వెట్టని కోట
యనుచు నూత్తండారు జగ మెఱుంగ
నే నగరంబున నింపు వసంత
విద్వత్కవిస్తోమ వికదఫణితి
అట్టి వఙుళ మూర్త్యయమైన రాజ
ధానిగా మీఱు నా చంద్రతారకముగ
ధరిత్రి జగనొబ్బగండాది బిరుదశాలి
వరదరాజేంద్రు కృష్ణభూపాలమౌళి"
"శ్రీముష్ణమహాత్మ్యం బఖి
రామం బది తెనుగు చేసి రహి కెక్క జగత్
క్షేమంకర కృతిముచ్చృధి
నామాంకితముగ నొనర్చి నైపుణి గనుమా"

శ్రీముష్ణమాహాత్మ్యము నాస్యయందున గల ప్రశస్తక్షేత్ర మాహాత్మ్యములలో నొకటి

ఈ వరదరాజరెడ్డి విజయరంగ చొక్కనాథుని సమకాలికుడు కావున అనంతకవియు నాకాలపు వాడే అనంతయజ్వ వేరొకకృతి శివరహస్యఖండము

తలమల :—

తిరుచనాపల్లి మండలమున నామక్కల్లు తాలూకాయందలి తలమలయను కొండక్రింద ప్రదేశమున పై లింగారెడ్డికి తాతయగు పాపిరెడ్డి తలమల కొండపై శ్రీ వెంకటేశ్వరస్వామి యాలయము కట్టిం

---

1 *Mackenzie Collectars 17-6-10 Section 5 Account of Turayur Samastanam*

2. *Trichinopoly District Gazetter Chapter XV. Page 308*

చూ. ఈ వంశీయులకు తలములవారని యింటిపేరు వచ్చినది వీరిలో క్రీ. శ. 1690-1700 ప్రాంతముల విలసిల్లిన తలముల రామచంద్రారెడ్డికి, విశ్వేశ్వర పండితుడను విద్వత్కవి 'కృష్ణవిలాసము' అను షైదాశ్వాసముల శృంగార రసోత్తర ప్రబంధము నంకితము గావించెను ఇం దవతారికలో కృతిపతి విషయము విపులముగా గలదు

కృష్ణవిలాస కృతికర్త విశ్వేశ్వరకవి కవితార్కిక శిరోమణి బిరుదాంకితుడు గీర్వాణసాహితీ వేత్త. కాని తెలుగునమాత్రము భాషానుగుణ్యముగ మృదుపదరచన గావించియున్నాడు మచ్చునకు రెండు పద్యములు.

"తలపున నమ్మ నిల్పు నెల
తా నెలతాపము హెచ్చినచ్చటే
యాలరుల తేనె చిల్కు నవ
లా నవలాలిత మూర్తినల్కచే
తలపులు సందడింప తెలు వా
తెలువానగ గాగలింపచే
తలిరుల కావి సుల్కు నవితా
నవితావుల నన్ను గూడకే"

"సుదతి రదాళి పేర మను
జాక్కల బల్కుల పేర నాటునన్
జదురుగ నవ్వు పేర నవ
చంద్రికలన్ నిటలంబు పేర దా
ల్పాదలగ నుండు మంచెలను
లోనగ ముత్తుల పేర గల్వలన్
గుదువుగ నుంచె హొమునకు
గోము సుధాకరు డప్పుడీయగన్"

పై గ్రంథములన్నియు నాంధ్రసాహిత్య పరిమళము గలవు దక్షిణాంధ్రవాఙ్మయమునకు సంబంధించిన కృతు లెన్నో యపరిశీలితముగానం దున్నవి శుద్ధద్రావిడదేశమున సాహిత్యకళాపోషకులగు రెడ్డిరాజు లెట్లు తెలుగుభాషను కవులను నాదరించిరో దిఙ్మాత్రముగ తెలుపుటయే యీ వ్యాసముయొక్క యుద్దేశము

నేడు ప్రభుత్వసాహాయ్యమున ప్రాచీనాంధ్ర కృతు లనేకములు ప్రకటితము లగుచున్నవి. అట్టి రుచి మనకు భాగ్యముగ వెలుగురాని దక్షిణాంధ్ర వాఙ్మయమునకు సంబంధించిన యిట్టి గ్రంథములు ముద్రితములగుచో పరిశోధకుల పరిశ్రమ ఫలవంతమగును తెలుగువాఙ్మయవైశాల్యము తెలుగువారికి గోచరమగును



కొత్తకోడలు

★

శ్రీ వేలూరి సహజానందం

"అమ్మా "

"ఏమిటే "

" . "

"ఏమిటే 'అమ్మా' అని మళ్లీ మాట్లాడటం మానేశావు?"

"అ!"

"ఏమిటో చెప్పు."

"ఏం లేదులే"

"అదేమిటే నాతో చెప్పటానికి సంకోచిస్తావు?"

"ఎబ్బే ఏం లేదు "

"సరేలే మీ ఆయన దగ్గఱనుంచి ఉత్తరం రాలేదనా. వస్తుందిలే ఇవ్వాళ రాకపోతే, రేపు రాదేమిటి?"

" , "

"మొన్ననేగా వ్రాశాను అయినా మా కాలంలో ఈ ఉత్తరాలు ప్రాణాలన్నీ పోస్టు బంట్రోతు మీద పెట్టుకోటం ఇది మా కాలంలో ఎరగం "

"అది కాదే ఇప్పుడు ఉత్తరం సంగతి కే ఎత్తావేం?" అని నిట్టూర్చింది కొత్తగా కాపురానికి వెళ్లి వచ్చిన కమల

కూతురి ముఖంకేసి చూసింది తల్లి. అంత నిర్లిప్తంగా ఉన్న ముఖాన్ని ఇది వరకు తాను చూడ లేదు

"ఏమిటే అమ్మాయి రాత్రి ఏమైనా కల వచ్చిందా?"

"ఛా. పిచ్చికలలు.. పీడకలలు. కలలు నిజాలేమిటి? ఛా వాటికి భయపడ కూడదు."

పిచ్చికలలు, పీడకలలు ఏటి సంగతి కాదు కమల మనస్సును పట్టింది.

"కలలేమిటే?. కల వచ్చిందని నే చెప్పానా?" అంది కమల

రాత్రి తెల్లవార్లు క్షణం కూడా కునుకు పట్టక పోతే, ఇంకా కలేమిటి! కలల భయం ఏమైనా ఇప్పుడు నిజమే భయంకరంగా ఉంది

"మరేమిటే కల ఏ మన్నా నేమో అనుకున్నా."

"సరే కాని మరే. అల్లుడు చదువుకున్న వాడని చెప్పావేమే?"

తల్లి నిర్ఘాంత పోయింది ఈ అనుకోని ప్రశ్న బాణంలా హృదయంలోకి దూసుకుపోయింది చెవులు చిల్లులు పడేట్టు ప్రతిధ్వనించిన మంగళ వాద్యాల మధ్య ఆ రాత్రి ఒంటరిగా గదిలో కూర్చొని, ఏడ్చిన కమల దుఃఖావేశం శరీరమంతా మళ్లీ ఒక్క మాటు మారు మోగింది

తమాయించుకొని, జవాబు చెప్పింది

"అతనికేం? కాలేజీలో చదువుకుంటేనేనా చదువు తెలివి గలవాడు తల్లి అంటె ఎంతో భక్తి శ్రద్ధలు పొలం పుట్ట చూసుకొని, కాలు మీద కాలు వేసుకుంటె హాయిగా గడచి పోతుంది కాలం.."

"హాయిగా గడచిపోతుంది కాలం"

"అదేమిటే అమ్మాయి ఇవ్వాళ అలా మాట్లాడుతున్నావు" తెల్లపోయి చూసింది తల్లి

కూతురు ఎక్కువగా మాట్లాడే పిల్ల కాదు. మొదటి నుంచీ మౌనం ఎక్కువ.

పెళ్లినాటి రాత్రి ఏడుపు విని తాను ముందు భయపడ్డది. ఏడుపు ఎవరికి వినబడి పోతుందో అని, ఎప్పుడో కూతురు అనుకుందో, అగదో అని, ముక్కు మూడూ పడ్డాక .. అనుకోకూడదుగాని ఏ అఘాయిత్యమైనా చేస్తుందేమోనని తాను చాలా భయపడింది.

కాని కూతురు అలాంటిదేమీ చేయ లేదు. గుణవంతురాలు. తన బిడ్డ కాదూ!

"మేమందరమూ మా కాలంలో ఇలా ఏడ్చాము" అనితను గుండు కళ్లనిండా అశ్రువర్షం కురిపించగానే, మళ్లీ కమల నోరు తెరిచి ఏమన లేదు పాపం

ఇన్నాళ్లకి కిట్టాళ్ళకి మళ్లీ కమల కంఠ వీణలో ఈ అపశ్రుతి వినబడింది

"కళమ —కి?"

"ఏమిటే అమ్మా చెప్పు నాతో మళ్లీ మాట్లాడేం "

"ఏం లేదు నువ్వు ఉత్తరాలు ఉత్తరాలు అంటున్నావే ఆ ఉత్తరాలు మాస్తే నవ్వాలో, ఏడవాలో తెలియట్లేదు ఎవరుచెప్పారమ్మానీకు ఆయనకు ఒక్క వాక్యం వ్రాయటం కూడా చాత కాదు "

"అ! ఏదో తోచింది వ్రాశాను నువ్వంటే అతనికిబాగా ప్రేమ పొంగు అదే ఆ అనురాగమే కావాలి "

అని అంది స్వరంలో ముఖంలో ఉత్సాహాన్ని, సంతృప్తిని ప్రదర్శిస్తూ

కమలముఖం చిన్న బుచ్చుకొంది ప్రేమ పొంగు అన్న మాటలకు సిగ్గుపడ్డది

కళ్లు మరీ కాంతి హీనంగా ఉన్నాయ్.

తల్లి ఏదో పని ఉన్నట్టు అక్కడనుంచి వెళ్లిపోయింది ఆమె ముఖంలోని వ్యాకులత కమల గ్రహించింది ఈ వృథా చర్చలవల్ల తను మనస్సును వ్యథపెట్టుకోవటమే అని కమలకు తెలుసు కాని కిందటి ఉత్తరం చదివినప్పటినుంచీ, ఆమెలో నిగ్రహశక్తి సన్నగిల్లిపోతోంది వాక్యానికి నాలుగు తప్పులు. అర్థంలేని, తెలివి తక్కువ వ్రాత. అహా! సుత్తి తెచ్చుకోకుండా ఉండాలనుకున్నా ఆ ఉత్తరం, ఆ వాక్యాలు, ఆ మాటలు పదేపదే మనస్సులో స్ఫురించి, తన గుండెపై రాయి పెట్టినట్లుంది. ఉత్తరమే కాదు. కాపురం చేసివచ్చిన నెల్లాళ్లు . ఎలా ఉండబోతుంది?

ఆ మూర్ఖత్వం.. ఆ పోకాపోకలు.. ఆ రాక్షస ఆవేశం! కుహూములు వచ్చి చుట్టుచేయు పాశాల్లో పోతుందంటారు. కాని ఒక్కొక్క రాక్షస ఆవేశం హృదయంలో, శరీరంలో చేసే నాశనమంతా ఈ కురూప నాశనం ఎంత? కురూప మృత్యువు స్పర్శ సోకినపోటుకూడా వద్దచెట్లు మళ్ళీ చిగురిస్తయ్. కాని ఇక్కడ కేవలం వ్యక్తియొక్క ధారా ధూమమే సర్వాన్నీ దహించి వేస్తుంది పురుష సాంగత్యం స్త్రీకి ధర్మమనీ, అవసరమనీ అంటారు. కాని తను మళ్ళీ ఆ అభిప్రాయాన్ని నమ్మకుండా! భయం అంటే ఏమిటో ఇదివరకు తెలియదు కాని ఇప్పుడు భయం తన అణువు అణువున పెరుగుతోంది చిన్న పిల్లలకు దొంగ, బూచాడు వస్తున్నాడని చెప్పి, బెదిరిస్తారు తన లాంటి వాళ్ళకు, అదిగో మీ ఆయన వస్తున్నా డంటే చాలు అంతే అంతే

అహా! ఎలా గడచిపోయినయ్ ఆ నెల్లాళ్లు మాధుర్యపు కాళ్ళకు సంకెళ్లు అడ్డపడ్డట్టు కదిలే వాడు కన్నీరెండిన కన్నులా ఉన్న ఆకాశంలో.. పదిహేనురోజులు ప్రవాసం ఉండి, చంద్రుడు కూష్మగృహానికి వచ్చేవాడు చిన్నప్పుడు వెన్నెల మాసి తాను గంతులు వేసేది పాడేది అల్లరిచేసేది గోలచేసేది నిజం చెప్పాలంటే మూగవాడికి నోరు వచ్చినట్టుండేది—వెన్నెల చూడంగానే! పిచ్చి. ఏమిటో అంత ఉల్లాసంగా ఉండేది

కాని ఇప్పుడు ఇప్పుడు ఈ పౌర్ణమి రాత్రుల్లోకే తనకు వెన్నెల చీకటి ఒక మాదిరిగానే ఉన్నాయ్ చెవిటివానికి కోకిలపాటలా, తనకి వెన్నెల!

ఆయన నిద్రపోయేవారు పగ్గకూడా బాగా కొట్టేవారు తాను మాడిన కళ్ళతోనే ఆ కేశ ఆకాశాల శూన్యాన్ని, చీకటిని మాస్తూ, నిశీధంయొక్క నిష్క్రమణంకోసం వేచేది. రాత్రి వస్తోందంటే వణకులయే యాతనలు లేకపోలేదు కాని తను తనూ వణకటమూతుంది వణ—కటమూతుంది అంతే!

భగ! లోకంయొక్క అగ్ని ప్రవాహం కాని ఎంతేని చూడు! నీ హృదయం భస్మీభూతమౌతుంది కాని నీకంటి బిందువులోకి నువ్వే మాడు! అగ్ని కణంలా విస్ఫులింగాలను విరజిమ్ముతుంది ఆ పాద

మస్తకం దెబ్బతిన్న పాములా చుట్టలు చుట్టుకుని, తీవ్రబాధలో తన్ను తానే కాటువేసుకుంటుంది

* * * *

2

"అమ్మాయి"

"అమ్మాయి"

"ఆఁ!"

"ఇదుగో చూ మీ ఆయనగారు ఉత్తరం వ్రాశారు"

తల్లి ఎంతో సంతోషంతో ఆ ఉత్తరాన్ని లోపలకు తీసుకొచ్చింది కమల అందుకుంది

పతిని చూస్తే పత్నికి సిగ్గు! తొలినాడు, మలినాడే కాదు తుదినాటిదాకా అంతేకాదు పతి లేని ముందు కూడా సిగ్గుపడటం సహజం అని తల్లికి తెలుసు. ఆమె వంటచేసే వసారాలోకి వెళ్లిపోయింది

అక్కడనుంచి కొడ్లోకి వెళ్లి ఆవుకు మేత వేసింది పాదులకేసి చూసిం తీగెలను పందిరికి పాకించాలనుకుంది కాని ఉండాలో తోచలేదు కిందటి ఉత్తరం కూతురికి తృప్తిగా లేదు ఈ ఉత్తరం తృప్తిగా వ్రాశాడేమో.

తీగెలను అలాగే గాలిలో వదిలేసి, గబగబా లోపలకు వచ్చింది కమల సావట్లోనే కూచుంది ఉత్తరం చదివేసింది చేతుల మధ్య ఉంది

"అల్లుడు, వాళ్లు కులాసాయా?" అని అడిగింది తల్లి

"ఆఁ!" అంది కమల

కూతురి ముఖంలో తాను ఊహించిన తృప్తి లక్షణాలు గోచరించలేదు

"మరింకేమి వ్రాశాడే?"

"ఏం కోపంగా వ్రాశాడా?"

"ఏమీ"

"మరి"

"ఆయన వ్రాయలేదు ఈ ఉత్తరం"

"మామయ్య వ్రాశాడా?"

"ఏమీ"

"మరెవరు?"

తమకు ఈ ఉత్తరం వ్రాసేవారెవరింకా అని ఆలోచిస్తోంది తల్లి

"దస్తూరి ఆయనదే సంతకమూ ఆయనదే"

"మరి"

"మరి మరి ఏముంది అమ్మా ఆ పాపాన గాళ్లలో ఎవరిచేతో"

కమల గొంతుక బిగుసుకుపోయింది ముఖంలోకి ఒక్కసారి నల్లని రక్తం చిమ్మి, మళ్లీ వెంటనే పాలిపోయింది పెదవులను దూసుకుంటూ వెలువడింది నిట్టూర్పు తల్లి ఇంకేమీ అడగలేదు లోపలనుంచి సముద్రంలా పొంగి వస్తున్న అయోమయ దుఃఖాన్ని అణుచుకో లేక, లోపలింట్లోకి వెళ్లిపోయింది

ఒక్కగానొక్క కూతురు కొడుకూ, కూతురూ కూడా కమలే పొట్టలో పెట్టుకొని పెంచుకుంది. తన దౌర్భాగ్య వైధవ్య జీవితానికి పిల్ల పెరిగి, ఒక ఇంటిదై సుఖపడటమే నోముగా తలచింది కాని కాని.

భోజనాలముందు కమల ముక్తసరిగా చెప్పింది

"ఎల్లుండి వస్తారుట. అల్లుడు"

"మరి ఇంతా చెప్పవేమే!" అంది తల్లి, ఉత్సుకతతో

లోతవుతున్న వైరాగ్య విచారాల్లోంచి తల్లికి దారి చిక్కినట్టైంది అల్లుడు వస్తున్నాడు! ఇల్లు వాకిట్లు దులిపించాలి అలికించాలి ముగ్గులు వేయాలి పక్క ఇల్లాలినడిగి మినప్పప్పు అల్లుడికి గారెలంటే మహా ఇష్టం పెరుగు తెప్పించాలి

చేతినిండా పని మనసు నిండా ఆలోచనలు ఇంతకు ముందే ఆమెకంతా అగమ్య గోచరంగా, విచారంగా ఉంది కూతురికేమి ఏంకావాలి? ఎక్కడ మాట్లాడక పోయినా, మనస్సు గల పిల్ల కూతురు అని తెలుసు ఇలా ప్రశ్నించి తర్కించుకొనే కొత్తకోడలు కాపురం ఏలా చేసుకుంటుంది? ఏమవుతుంది? ఈ యథార్థ, నిష్ఠుర ప్రశ్నలతో ఆమె తల మునకలైంది.

అల్లుడు వస్తున్నాడనే విషయంలో ఈ చీకట్లు అన్నీ తొలగిపోయాయి. ఈ దైనందిన, జీవిత వ్యాపారా

రాలు జీవికి ప్రాణం. ఈ స్వర్ణకిరణాలు కలలు పన్నక, జీవిని జీవితే వదలి వేస్తే, ఉరిస్తంభాలమున్న ఊగిస లాడుతూ ఉన్నట్టుంటుంది

భయంకరమైన జీవిత రంగస్థలంపై ఈ తెర లేకపోతే, ఎప్పుడో నాటకం ఆఖరి అంకానికి వచ్చేది ఏటి చాటునే జీవి జీవితానికి, కంటపడ కుండా తప్పుకుంటాడు జీవితం మరోకతుగం దుర్భరం, అనర్థం అనిపిస్తుంది కాని ఏదో ఒక పని ఒక విషయం. తెరెత్తి చేతులుచాచుతున్న ఆ అగాధ ప్రుటంచుమంచె, ఆ భయంకర మానంనుండి మళ్లీ సమ్మర్దంలోకి, కోలాహలంలోకి లాక్కుపోతాయ్. నిర్విచారంగా మళ్ళీ కొత్త ఉద్రేకంలో, కొత్త సంరంభంలో లీనమైపోతాం అవి క్షుద్రంగా కన్పించవచ్చు లెక్కలేనివి కావచ్చు. కాని మృత్యుపాశాలనుంచి విడదీసి జీవితానికి పాశబద్ధం చేసే పటుత్వం వాటికుంది అందుకనే జీవి ఎప్పుడూ కొత్తకొత్త జ్ఞాపకంకోసం చేతులు చాస్తూ ఉంటాడు

ఇప్పుడు కమల తల్లికి అల్లునిరాకతో మళ్ళీ ప్రాణం వచ్చింది అగాధమనుకున్న చోట మళ్ళీ దారి దొరికింది

కాని కమల సరిగా భోజనం చెయ్యలేదు అసలు కొన్నాళ్ళనుండి, ఏదో అలవాటుగా తప్ప, కావాలని తినటంలేదు

* * * *

3

అల్లుడు వచ్చాడు కమల తల్లి అందల మెక్కింది ఇల్లంతా అలికించి, సింగారించింది పడి పంతులుగారిని బతిమాలి, బామాలి కూసాలూడు తున్న పాత కుర్చీ ఒకటి తెచ్చింది

ఇంట్లో పని అంతా తాను నిర్వహించుకుంటా నని కూతురికి భావార్థంగా చెప్పింది

అతను వచ్చేటప్పటికి పొద్దు వాలిపోతోంది

కమల అతని వనక బండిలోంచి ఇంకో వ్యక్తి ఎవరైనా కూడా దిగుతున్నారేమో ననుకుంది. కాని భర్త ఒక్కడే వచ్చాడు. వాడేం ఏ స్నేహితుణ్ణి వెంటపెట్టుకొని తీసుకొరాలేదు.

ఒక సంచిలోంచి కూరలు తీశాడు ఇంట్లోనుంచి. కొట్టు అడది మూకంలో, బేరంలో దగా చేయాలని ఎంతో ప్రయత్నిస్తే, ఆ పద్మ వ్యూహాన్ని ఛిన్నాభిన్నం చేసి, ఆ కూరలకి కనుబడకుండా నాలుగు రెండుకాయలు కొసరు తీసుకొన్నట్టు సగర్వంగా చెప్పాడు

కమల కూరలతో వెళ్ళబోగా ఆమె చేతులు పట్టుకొని "ఇదిగో మాకాదా మల్లెపూలు.. బొడ్డు మల్లెపూలు" అన్నాడు, చేటంత ముఖం చేసు కొని అతని కళ్లలో కాంక్ష సర్పం తోక పడగలు విప్పుకొని తనకేసి చూస్తోంది బుసకొడుతోంది.

కమల తల్లి అన్నం వడ్డించి అల్లుడిని సంగ తులు అడిగింది. పంటలు ఎలా ఉంది, ధరాతెలా ఉంది అన్నీ వివరంగా అడిగింది.

ఇటీవలనే ఒక గది కూలినట్టు, ఇంకో కొల్లాక్షలో ఇంక రెండు గదులు కూ లేట్టున్నవని చెప్పి అత్తగారిని కూడా రమ్మని ఆహ్వానించాడు

అల్లుని ఆదరంతో అత్తగారు కొండెక్కింది "అమ్మాయి ఎక్కడే నెయ్యి వడ్డించు"

అని పిలిచింది తల్లి

కమల పెరట్లో గోడకానుకునే కూర్చున్నా, జవాబు చెప్పలేదు భోజనం ముందు జరుగుతున్న చర్చ ఆమెకు వినబడ్డలేదు హఠాత్తుగా జ్వరం వచ్చి నట్టుంది

అల్లుడు భోజనం ముగించి గదిలోకి వెళ్లాడు

"ఏమే అమ్మాయి. అతను భోంచేస్తు న్నంతసేపూ ఇటు రానేలేదేమే " అంది తల్లి

"పక్క వేస్తున్నానే" అంది కూతురు.

ఈ జవాబుకి తల్లి సంతోషించింది. పగటి పని లన్నీ రాత్రికయ్యాక మటుమాయమవుతాయ్. చీకట్లోని ఈ ముహూర్తంలో ఆమెకు ఎక్కువ వయ్యారం తన భర్త పగలల్లా ధూం ధాం చేసి, కాని రాత్రి వంటింటి తలు పులు వేసిన వసారలోకి వచ్చేటప్పటికి ఎంతో ప్రస న్నంగా ఉండేవాడు.

కమల భోంచేసి వసారలో కూర్చుంది.

"అల్లుడి కేకున్నా కావాలేమో గదిలోకి వెళ్లు" అంది తల్లి. కమల ఏమీ మాట్లాడ లేదు.

గదిలోంచి ఒకటి రెండు పాటలు భావయుతంగా దగ్గ వినబడింది అయినా కమల కదల లేదు.

"కమలా" అని పిలిచాడు

ఆ బర్రె గొంతుక విని అత్తగారు, "అమ్మాయి, పిలుస్తున్నాడే" అని హెచ్చరించింది

కమల ఇంకా కదలలేదు

తల్లి వడపలో దీపం తగ్గించి, కుక్కి మంచం వేసుకోటం గమనించి, కమల మెల్లగా లేచింది

"ఇందాకటినుంచి ఏమి చేస్తున్నావు?" అని, భర్త "ఇదిగో పూలింకా ఇలానే ఉంచావేం పెట్టుకో" అన్నాడు

కమల కిటికీలోనుంచి నక్షత్రాల కేసి చూస్తోంది చల్లని గాలికి ఆమెకు మళ్లీ ప్రాణం వస్తోంది కిటికీ చువ్వలు నుదురుకు ఒత్తుకుంటున్నాయ్

అతను పూల పొట్లం తీసి, కమల ఒళ్లో పెట్టాడు తన బరువైన రెండు చేతులను ఆమె భుజాల మీద ఆన్చి, "ఏమే, అలా చూస్తున్నావేమిటి" అన్నాడు

ఆమె జవాబేమీ చెప్పలేదు

అతను "ఇదిగో ఓ తమాషా తెచ్చా" అంటూ పెట్టెలోంచి ఏవో రెండు పుస్తకాలు తీసి, దీపం ఆమె దగ్గరకు తెచ్చి పుస్తకాలు తెరిచాడు

అతని ముఖం మళ్లీ సంతోషంతో చాటంత అయింది

"పెట్టుకో మరి పూలు "

.. ..

"దబ్బున పెట్టుకో..."

"నేను వస్తానని వ్రాసినా తలంటిపోసుకో లేదేం? పోనీలే దబ్బున పూలు పెట్టుకో" అని పెట్టెలోంచి అగరు వత్తులు, ఏదో సెంటు బుడ్డి తీశాడు.

అతను దీపం తగ్గించాడు కమల ఆకాశంలోకి చూసింది విశ్వమంతా వెన్నెల వరదై ప్రవహిస్తోంది లేచి కిటికీ తలుపులు వేసింది తగ్గించిన దీపం వెల్తురులో భర్త నీడ భయంకరంగా కన్పించింది

"ఇదిగో పుస్తకాలు చూడు బొమ్మలు"

" . "

"ఇదిగో ఈ సెంటురాసుకో "

" , "

"ఇంకా పూలు పెట్టుకోలేదూ ?"

" . "

"నా ఉత్తరాలకు జవాబే వ్రాయలేదేం ?"

" . "

"మరి పూలు "

ఇంతవరకూ మూగగానే ఉన్న కమల లేచి, "అలా ఉండనీయండి పూలు " అని, దీపం ఇంచుమించు పాంతం తగ్గించింది.



శ్రీ అవనీంద్రనాథటాగూరుతో నా పరిచయం

శ్రీ శేషోమూర్తుల
కేశవరావు




భారతీయ చిత్రకళాధికా మహుడు అవనీంద్ర నాథ టాగూరు అస్తమించాడు అతనితో నే భారతీయ చిత్రకళా ప్రపంచంలో ఒక నూతన శకం ఆరంభమైంది మనదేశం లో ఆధునికచిత్రకళకు అతనే త్రష్టా దిశేశాడు

బ్రిటిషుప్రభుత్వం వచ్చిన తరువాత మన జాతీయకళలన్నీ నశించగా మన దేశీయులు పాశ్చాత్యచిత్రాలనే అనుక రించే సమయంలో అవనీం ద్రుడు మన ప్రాచీనకళా సౌం దర్యాన్ని అవగాహన చేసికొని వాటిద్వారా చిత్రకళలో మార్పును ప్రవేశపెట్టినాడు

ఇతని ఉద్యమానికి చేయూ తనిచ్చి విదేశాలలో మన కళల ఔన్నత్యాన్ని గురించి చాటిం చినవాళ్లు ఆనంద కుమారస్వామి, ఇ బి హావెలు

ఒకసారి శ్రీ రవీంద్రుడు అవ నీంద్రునిగురించి ఇట్లన్నాడు *'This one man has chang- -ed the world of art He has revolutionised the taste of the country. His countrymen were strictly against him but he bravely faced all the difficulties and changed the at- -mosphere.'*

అవనీంద్రుడు పాశ్చాత్యశైలిలో నే చిత్రకళను ఒక ఇటాలియన్ శిల్పియొద్ద అభ్యసించాడు. విద్యార్థి దశలో నే తన ప్రతిభకు తార్కాణంగా మనిషి సైజు రూపచిత్రం (*Life size portrait*) ఒకటి మూడు రంగులలో ఒక గంటలో నే పూర్తిగావించాడు



కలకత్తా ఆర్టుస్కూలు ముఖ్యోపాధ్యాయులుగా ఉన్నప్పుడు.

ఆది చేతికి అతడు చిత్రించిన రూపచిత్రాలలో గొప్పదిగా ఎంచబడుతూంది తరువాత చాలా కాలం అతడు కలకత్తా చిత్రకళా విద్యాలయానికి వైస్‌ప్రిన్సిపాల్ పదవి వహించాడు ఆ కాలంలో నే అతనికి ఒకరు కొన్ని ప్రాచీన రాజపుత్రచిత్రాలు బహూకరించారు. అవి చూచిన తరువాత, అతనిలో స్వతస్సిద్ధం కలిగి రాజపుత్ర మొగలాయి చిత్రాలు, అజంతా, బాగ్ చిత్రాలు, భారత్, సాంచీ, అమరా

జపాన్ శిల్పాల సాంప్రదాయాన్ని అనుసరించి చిత్రాలు చిత్రిస్తూవచ్చాడు.

సుప్రసిద్ధ జపాను కళావిమర్శకుడు ఒకాకురా (*Okakura*) మనదేశం వచ్చినప్పుడు అవనీంద్రుని అతనిశిష్యుల చిత్రరచనాశైలిని మెచ్చుకొంటూ, తాను విదేశాలలో ప్రచారానికై తెచ్చినవైనా జపాను చిత్రాలు చూపించి అతనిని ప్రోత్సహించాడు. అతడు అవనీంద్రునితో మాట్లాడుతూ '*We in Japan have mastered the brush, but We look to India for ideas*' అన్నాడు

ప్రాచ్య చిత్రకళయొక్క అభివృద్ధిని చూచిన తరువాత అవనీంద్రుడు అతని శిష్యులు అనేక నూతన మార్గాలలో చిత్రించడం మొదలుపెట్టారు. అవనీంద్రునికి శిష్యులనేకులున్నారు. వారిలో ముఖ్యులు శ్రీ నందలాల్ బోసు, అసిత్ కుమార హాల్దారు, వెంకటప్ప మొదలైనవారు శ్రీ నందలాల్ బోసు వారికి అత్యంత ప్రియులు వారిద్దరికి శ్రీ రామకృష్ణ పరమహంస, వివేకానందుల సంబంధం వుంటేది

చిత్రకళావ్యాపనకై ఇండియన్ సొసయిటీ ఆఫ్ ఓరియంటల్ ఆర్టు అను సంస్థను నెలకొల్పి దాని ద్వారా చిత్రకళా ప్రదర్శనాలు జరుపుతూ వచ్చారు. ఆ సంస్థద్వారా ప్రసిద్ధ కళా విమర్శకుడు శ్రీ ఓ. సి. గంగూలీ "రూపం" అను లలిత కళావిషయక పత్రికను కొన్ని సంవత్సరాలు ప్రచురించినాడు

1918 లో శ్రీ రవీంద్రుడు విశ్వభారతిలో కళాభవనం స్థాపించినప్పుడు అవనీంద్రులు నందలాల్ బోసును దానికి ప్రిన్సిపాల్ గా పంపారు **1922** లో మచిలీపట్టణంలో ఆంధ్రజాతీయ కళాశాలలో భారతీయ చిత్రకళాశాఖను నెలకొల్పినప్పుడు శ్రీ ప్రమోదకుమార చటర్జీని పంపారు. శ్రీ చటర్జీగారు జాతీయకళాశాలలోని వున్న నాలుగు సంవత్సరాలలో అవనీంద్రులు కళాశాలలోని చిత్రకళావిద్యార్థుల కృషిని ప్రోత్సహిస్తూ వచ్చారు. తరువాత ఆయన కళాశాల అధికారుల అనాదరణవల్ల కళాశాలలోని చిత్రకళాశాఖ ఎత్తివేయబడిందని విని చాలా విచారించారు.

1941 లో రవీంద్రుని తుదికోరిక ననుసరించి శాంతినికేతనంలో అవనీంద్రుని డెబ్బదవ జన్మదినోత్సవం అతి వైభవంగా జరిగింది. అతని చిత్రాలు కథా రచనలు ప్రదర్శించారు.

శ్రీ రవీంద్రుని అనంతరం అతనిని విశ్వభారతికి అధ్యక్షునిగా నియమించిరి. క్రమేణ అనారోగ్య కారణాలవల్ల ఆ పదవినవదిలి అతడు కలకత్తా సమీప గ్రామంలో విశ్రాంతి తీసికొంటూ వచ్చెను

ఆ వార్ధక్యంలో అతడు దృష్టి లోపించినా కూడా కొయ్యలు, పేకులు, అగ్గిపుల్లలు మొదలైన వాటితో అద్భుతమైన బొమ్మలు (*toys*) తయారు చేస్తూ వచ్చెను. ఆ బొమ్మలను ఏదైనా అంతర్జాతీయ ప్రదర్శనంలో ప్రదర్శించినట్లయితే నవీనతకు హాస్యానికి, ఉన్నత భావాలకు అగ్రస్థానం లభిస్తుందంటారు. అవనీంద్రుడు పురాణగాథలే కాక జీవిత సమస్యలు, ప్రకృతి దృశ్యాలు యింకా మేఘదూత, ఉమరుఖయ్యాం రవీంద్రుని కథలకు చాలా చిత్రాలు, చిత్రించారు. అతను గొప్ప కథకుడుకూడాను. కథలు చిన్నవి, పెద్దవి, బాలసాహిత్యం, *prose-poetry* మొదలైనవి చాలా రచించారు. ఇటీవల కొన్ని ఇంగ్లీషులోనికి అనువాదింపబడినవి

"హనుమంతుని డైరీ" అనే పేరుతో హాస్యయుతంగా రామాయణగాథను, "జోరాశంకర్ ధారో", "ఘరోగల్ప" అనేవాటిలో స్వీయచరిత్రను వ్రాసుకొన్నారు

వాటిలో తాను చిన్నప్పుడు శ్రీ రవీంద్రునితో కలిసి ఆడిన నాటకాలు, ప్రారంభించిన ఉద్యమాలు గురించి పేర్కొన్నారు. భారతీయ చిత్రకళను గురించికూడా కొన్ని పుస్తకాలు రచించారు. విద్యార్థులు చిత్రకళను ఎట్లు ప్రారంభించవలెనో తెలుపుతూ "సహజ్‌చిత్రశిక్ష" అనే ఒక చిన్న పుస్తకం 5, 6 సంవత్సరాలక్రితం అచ్చువేసిరి. నేను శాంతినికేతనంలో వున్నప్పుడు ఒకసారి ఆయన అక్కడికి వచ్చి మూడురోజు లున్నారు. అంతకుపూర్వం ఆయన అక్కడికువచ్చి ఏడెనిమిది సంవత్సరా లయినదట. గొప్పగా సన్మానం జరిగింది. మనదేశంలోనే గాక ప్రపంచంలో ఏయేదేశాలలో చిత్రకళలు ఎట్లు వృద్ధిఅయిందీ వాటి మార్పుగురించీ చాలా విషయాలు మాట్లాడారు

మొదటిదినం ఉదయం కళాభవనంలో విద్యార్థులు చిత్రాలువేసే గదులు ఒక్కొక్కటే చూస్తూ

నా గదికి వచ్చారు. అప్పుడు నేను ఒక సంతాల్ కుటుంబం బొమ్మ ఒకటి పూర్తి చేస్తున్నాను. అది చూచి వెంటనే కూర్చొని 'ఇన్ని రంగులు కలిపావ్, బొమ్మలో ఒకటీ కనబడదే, చూడు నీవు కలిపినరంగులన్నీ ఇప్పుడే ఖాళీచేస్తా'నంటూ కుంచె తీసికొని బొమ్మమీద కొన్ని రంగులు వేసినారు వేస్తూ నా వంక తిరిగి "*What do you think of Colouring? It is like cooking*" అని అంటూ వంటలో ఒక కమ్మనిపదార్థం చెయ్యాలంటే అన్ని దినుసులు దానిలో సరిగా వేస్తేనే అది రుచిగా వుంటుంది అట్లే బొమ్మకు రంగులు వేయవలెనన్నా అన్నారు

గదులన్నీ చూచి బయటికి వస్తూంటే కలకత్తా చిత్రకళా విద్యాలయంనుంచి ఇద్దరు విద్యార్థులు ఎదురుగా వచ్చి నమస్కరించారు

ఆయన మీరెవరని అడుగగా *Still life class students* మని అన్నారు వెంటనే ఆయన *What do you mean by still life? Life is not still Life is moving Are you studying dead life?* అని అంటూ ప్రకృతినుంచి ప్రత్యక్షంగా నేర్చుకోవడానికి క్లాసు గదులలో కోసిన పుష్పాలు కాయలు వ్రాయడానికి తేడా తెలుపుతూ చాలా సేపు మాట్లాడారు

ఆ సాయంత్రం చిన్నపిల్లలకు కథ చెప్పారు. అది వినుటకు శాంతినికేతనంలోని ఉపాధ్యాయులు చాలామంది వచ్చారు. ఆ కథ ఆదినం పూర్తికాలేదు మరునాడు సాయంత్రం కూడా చెప్పిరి

అప్పటికప్పుడు కథ సృష్టించి పిల్లలకు ఎంతో ఉత్సాహకరంగాను హాస్యకరంగానూ చెప్పడంలో ఆయన చాలా సమర్థుడు ఆ కథను శ్రీ రవీంద్రుడు కూడా రెండవదినం వచ్చి విని 'అబనీ'వలె ఇంత చక్కగా కథ చెప్పగల సమర్థత నాకు లేదనిరి

ఒకసారి నేను కలకత్తాలో శ్రీ అవనీంద్రుని దర్శించుటకు వెళ్లితిని సామాన్యంగా అవనీంద్రుని వద్దకు పోయినప్పుడు ఎవ్వరుకాని చిత్రకళా విద్యార్థులు తాము వేసినబొమ్మలు కొన్ని తీసికొని వెళ్ళకుండా వుండరు. ఆ బొమ్మలు చూపించినప్పుడే చిత్రకళావిషయమై ఆయన ఎన్నో విషయాలు తెల్పుతారు.

నేను వెళ్లినప్పుడు ఆయన తన పూర్వభవనంలో (రవీంద్రుని జోరాసాంకోభవనానికి ఎదురుగా) వుండే వారు. పైన మేడమీద హాలు అలంకరించిన ప్రాచీన రాజపుత్ర మొగలాయిచిత్రాలు, చీనా జపానుదేశపు ప్రఖ్యాత చిత్రకారుల చిత్రాలు, కొన్ని ఆధునిక చిత్రాలు యింకా కొంత ప్రాచీన వస్తుసామగ్రితో అలంకరింపబడివుంది.

హాలు వెనుక వరండాలో వరుసగా అవనీంద్రుడు అతని ఇద్దరి సోదరులు సమరేంద్ర, గగనేంద్రనాథ టాగూరుగార్లు కూర్చొనే సోఫాలు, వాటిప్రక్క మేజాలు అమర్చబడివున్నాయి అవనీంద్రుడు, అతని అన్న గగనేంద్రుడు మాత్రమే చిత్రకారులు వారిద్దరి సోఫాలప్రక్క దంతపు పెట్టెలలో రంగులు, కుంచెలు వగైరా వున్నాయి.

ఆ దినం అవనీంద్రులు ఒక్కరుమాత్రం కూర్చొని కొన్ని ఎండుటాకులు ప్రోగుచేసుకొని ఒక్కొక్కటే చూచి వ్రాస్తూవున్నారు ఆయన నన్ను చూచి "ఎండిపోయిన ఆకులలో ఏమి అందం వుందని అలక్ష్యం చేస్తాం వాటిలో ఎన్ని కొత్త స్వరూపాలు గోచరిస్తున్నాయో చూడు' అన్నారు.

ఒక పుస్తకంనిండా వారు వ్రాసినవి కొన్ని జంతువులు పక్షులమొదలైనవి చూపారు. తరువాత ఆయన నేను వేసిన బొమ్మలు చూస్తూ ఒక నలుపురంగులో (*black and white*) వేసిన ప్రకృతిదృశ్యాన్ని తీసి ఇట్లన్నారు. "రంగులలో బొమ్మలు వేయడంకన్న ఒకే రంగులో బొమ్మవేయడం చాలా కష్టం మన దేశంలో మా అన్న గగనేంద్రనాథ టాగూరు తప్ప యింకెవ్వరు ఈ పద్ధతిలో ఇప్పటివరకు కృతార్థులు కాలేదు"

మరొకసారి వారిని దర్శించుటకు పోయినప్పుడు ఒక ప్రకృతిదృశ్యం (*Landscape*) వేస్తున్నారు. నేను అది పూర్తి అయ్యేవరకు వుండి చూడాలనివుందన్నాను ఆయన సరేనని మధ్య మధ్య రంగులు అరగ తీస్తు వుండమన్నారు

రంగుల సమ్మేళనం చెయ్యడంలోను *texture* తీసికొని రావడంలోను అవనీంద్రుని మించినవారు లేరు. వారితో సమానులు ప్రపంచంలోనే ఏ ఇద్దరో ముగ్గురో వుంటారు ఎటువంటి *effect* వయినా రంగులలో అతి సులభంగా తేగలరు. బొమ్మ పూర్తి అయింది.

నేను ఏదైనా బొమ్మ ప్రారంభిస్తే అది అనుకొన్నట్లు రాదని నన్ను గురించి చెప్పుకొన్నారు

ఆయన పాశ్చాత్యులు రంగులలో ప్రకృతిని ఎట్లా చూసేది మన పూర్వులు ఎట్లు చూచిందీ తెలుపుతూ ఇట్లన్నారు. "చాలకాలం క్రితం నేను ఒకసారి ఇక్కడి జంతుప్రదర్శనశాలకు (*Zoo*) వెళ్లాను అక్కడ గర్జిస్తూవుంటే ఒక సింహాన్ని చూస్తూ చాల సేపు నిలబడ్డాను. ఆ తరువాత ఎర్రగా భయంకరమైన సూర్యాస్తమయంలో బంధింపబడి గర్జిస్తూవుంటే సింహాన్ని చిత్రించాలని నాకు బుద్ధి పుట్టింది ఆ రాత్రంతా నాకు సరిగా నిద్ర పట్టలేదు. సింహగర్జనలు నాలో ప్రతిధ్వనిస్తూ వున్నాయి ఉదయం బొమ్మ రంగులలో ప్రారంభించాను చివరకు ఆ బొమ్మ నా పాడిపోయిన బొమ్మలలో జమకట్టి పారవేశాను అది ఎప్పటికైనా సరిగా వేయాలనే కోరిక మాత్రం నిలిచిపోయింది" అన్నారు

తరువాత మాట్లాడుతూ ప్రస్తావనలో మైకేలంజలో జీవితం చదివినావా అని నన్ను అడిగినారు. లేదన్నాను "అతడు ఒక మహా కళాతపస్వి పాశ్చాత్యదేశాలలో అంతటివాడు తిరిగి జన్మించలేదు" అని అతని గురించి చెప్పుతూ ఆయన ఆవేశంతో "*you must be like hungry wolves and tigers for Art Devour what ever you see* అంటూ ప్రారంభించారు

ఎంతసేపు మాట్లాడారో ఎప్పుడు చీకటి పడిందో తెలియదు ఆయన తమ్ముడు సమరేంద్రనాథ టాగూరు వచ్చి "అబనీదా, టైం ఎంతయిందో తెలుసా? ఈ అబ్బాయి చాలా దూరం పోవాలి కాబోలు" నన్నారు

ఆ గంభీరమైన ఉపదేశంనుంచి ఉన్మత్తునివలె లేచి వారికి నమస్కరించి శలవు తీసికొన్నాను

అవనీంద్రులు స్మరణకు వచ్చినప్పుడంతా ఆనాడు అతను ఇచ్చిన ఉత్తేజకరమైన బోధ నాలో ప్రతిధ్వనిస్తూ వుంటుంది



అవనీంద్రులు గీచిన ఒక స్కెచ్.

శి థి లా శ్ర మ ము

★

శ్రీ దిగుమర్తి సీతారామస్వామి

అది మిథిలా మార్గమున గౌతముని శిథిలా శ్రమము-పూర్వగాథ నెరుగకయే రామచంద్రుని హృదయము ఆ స్థలమునం దడుగుంపగ నేకాలి కలతల నాందోళించినది. అప్పటి రాఘవ విశ్వామిత్రుల సంవాదము ఈ ఘట్టమునందలి విషయము

రా ఘ వుఁ డు

ఈ శిథిలాశ్రమమ్మున ననేక వసంతము లేచి పూచియా
శైశిరపింపఁ బడ్డవో-విపన్నము లీద్రుమముల్ హిమాగమ
శ్రీశయనించియున్ మధువశీకృతముల్ బలె నామతించు-ది
వ్యాళల నెవ్వ రీయెడల నాగ్రహముఖంబులు కొల్లవెట్టిరో!

సుభగములైన యేత్రిదివసుందరు పాద పయోజ ముద్రలో
విభవము కోలుపోయిన పవిత్ర ధరిత్రికి రక్తరేఖలై
యుభయముసంగ నేటి కిసుమంతయుఁ గగ్గవు నిట్టివాని రా
క భరిత మోదముల్ జడిమగాంచిన వేతను భావమంజిమల్.

ఇటనేదో యొకప్రేమగాథ తొలినాడే భగ్నతంత్రీ గుణా
స్ఫుట నాదమ్ముల మూగవోయినదిశాఁ బోలున్-శిలావేదికల్
రటదంతఃకరణమ్ములట్లు పథికవ్రాతమ్ము నాందోళన
త్రుటితశ్వాసులఁ జేయుఁ - బాద్వదిన దేదో స్వర్గమే యీ యెడన్॥

ఎవఁడో భగ్నమనస్వి క్రోధవశుఁడై యిచ్చోఁ దపఃస్వాపతే
య వినాశమ్మునకోర్చి ధాత్రృసృజనాహ్లాదప్రదైకైక వా
స్తవతాఘస్మర వాక్ప్రవక్తృతన ద్రష్టంగా దనున్ మెచ్చఁ బో
లు-వణంకున్ లతలిక్కడ తధ్వనికళల్ పోషించు శాశ్వర్భటిన్॥

వి శ్వా మి త్రు డు

తగునోయీ రఘువంశ వర్ధన! యథార్థం బూహాలందందుకొం
టి గత స్పందనముల్ ధ్వనించుకొను నీ డెందంబు నిస్సంతయుం
బగటున్ గారణజమ్మగా-శిథిల రమ్యాంకైన యిచ్చోఁ బురా
తనగాథాంబులు గౌతమాశ్రమముగా నవ్యాసక్తిన్ సొంపిలున్।

అతఁడు జ్ఞాని - చూపరుల కాతని దర్శన మాత్మశాంతిదం
బై తనరున్-దనీయమగు ఖ్యాతికి మాత్రము ధర్మదారమే
హేతువు-రూపరేఖగల యింతిని దానిని గాంచు కోర్కెఁగా
మాతురుఁ డెవ్వఁడో యొకఁ డహర్నిశ మొందెడు నాతిథేయమున్

అది దుర్మేధ-గృహాశ్రమోత్సవము లందాహూతుఁడౌ దేవరాఁ
జుఁదత ప్రౌఢరత క్రతుప్రియునిగాఁ జూపెంపఁగా నెంచు న
ట్టిది వేంద్రుండును లెన్నవాఁడగుట యూరింబోయెఁ దత్సంగమ
ప్రదకాలజ్ఞత-గొమ్మలూడలుగనై వ్యాపించె నీ దుష్కృతుల్

గౌతముం డుచితయోగ బలిష్ఠ దేహుండు బ్రహ్మవర్చస్వి భార్యా విధేయుఁ;
డమరేంద్రుఁ డప్సరః ప్రమదోపభుక్తనీరస దేహుఁడయ్యె నీ రమణి కతఁడ
ప్రియుఁడు-శచీదేవి పెండ్లాడి వీనిని హాయిగా సుగపడిపోయె నేమొ!
అందుకాటుగ లేనియట్టి కాయము మనోహరము నిత్యవసంత సురుచిరమ్ము—
కవుల కిది నాటినుండియు వివిధచిత్ర కల్పనాశక్తి దమ్ముక్కు కవుల కనఁగ
నేల-ఆ బ్రహ్మదేవునకే లకాంగి కలల కళ్యాణి-వలపు రెక్కల పటాణి॥

ఒక్క యతిరాజతపము దురూహ్యమైన యొక్క ఋషికాంతరూప మీయుర్వియందె
భ్రష్టతంగాంచ నాసురేశ్వరున కొదవె వేయికనులు పరాంగనావీక్షకొరకు॥

ఆమెడ నల్లదేనతి శిలాకృతి! ధూర్త నిలింప భర్తయున్
కాయక ధూపదీప కుసుమస్రగుపాస్తి భజించుదీని-భా
ర్యాయుతుఁ జేసి గౌతము గృహాస్థిత నిల్పెను రాజపుత్ర! కు
న్నాయతి శాపమోచన రహస్యము నిల్పెఁ ద్వదంఘ్రి ధూళులన్॥

తారకములో భవత్పదతామరసపరాగముల్ మేల్కొలుపు క్రొత్త బ్రదుకువంతు
పతనహేతువులగు స్వర్గపతి భుజాఢ్యమృగమదామోదముల్ విస్మరింపఁ బడుత!
స్వర్గసీమలు దిగి పారిజాతవీథులందు వాసించు మృదుహిమబిందువులయి
జాలువాఱెడు కలికి కపోలఫలక బాష్పముల్ హానిశాపము బాపుఁగాత!



విమలకోసం



శ్రీ వజ్ఝల రామనరసింహం

రఘు పిల్లని చూసుకోవడమూ అయింది, పిల్ల రఘుని చూడడమూ అయింది. పెళ్ళి మాటలు అయిపోయాయి.

అయిదేళ్లవరకూ పెళ్ళి చేసుకోనని భీష్మించు కున్న రఘు ఆ పెళ్ళిమాటలకెలా వప్పుకున్నాడో తనకే తెలియదు. కాని, తండ్రి అయిన కేశవగారు కొంత బలవంతం చేయకపోలేదని అతనెరుగును.

రఘు ఒక వింతవ్యక్తి. చిన్నతనంనుంచీ అతని మనస్సులో పెళ్లి, పిల్లని చూసుకోవడం, కట్నాలు, మొదలైనవాటిగురించి ఒక విచిత్రమైన అసహ్యభావాలు అల్లుకొని వుండిపోయాయి. చాలాకాలంనుండి తన తలిదండ్రులు పెళ్ళి చేసుకోమని తనని బలవంతం చేస్తున్నారు. తన కెన్నో సంబంధాలు వచ్చాయి. ఎందరో కట్నాలు ఇస్తామన్నారు. తను మరి అయిదేళ్లవరకూ పెళ్లిచేసుకో నన్నాడు. తల్లి ప్రాధేయపడింది. పిల్లతండ్రి అయిన మూర్తిగారు వత్తిడిచేశారు. తను మౌనంగా వూరుకొని తన విముఖత తెలియచేశాడు. వివాహంగురించి తనకి విచిత్రమైన భావాలు సందేహాలు కల్గుతున్నవి. పెళ్లి అంటే, ఒక పిల్లని ఒక పిల్లవాడి మెడకి కట్టడం, సంసారభారం వారిద్దరి శక్తినీ వదలేసం! అయితే, ఈ కట్నాలు, పురోహితులు, లాంఛనాలు, ఇవన్నీ ఏమిటి? ఎందుకు? మిగతా దేశాలలో పెళ్లిళ్లు ఎట్లా జరుగుతాయి? పెళ్ళి అయాక సంసారాన్ని ఎట్లా పోషించడమేం? తమ పిల్లలకి పెళ్లిళ్లు చేయడానికి తలిదండ్రులకి తొందర, ఆతురము, పట్టుదల, బలగంతము, ఎందుకో

రఘులో వున్న ఈ వింతవింత భావాలన్నీ తను పిల్లని చూసేటప్పటికి మటుమాయమైపోయి వున్నవి. తన మనస్సులో ఇన్నాళ్ళ యీ వివాహానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న మహాశక్తులన్నీ ఒక్కమాటు ఓడిపోయా యనిపించింది... కళ్లముందు పేరు విమల.. రఘుకి ఎదురుగా, నాపరాతి నీలంలో కూడో పెట్టేరు విమల 18 ఏళ్ళ పిల్ల. కాఫీ కలరు చాట పరికిణీ, సన్నని పిల్ల.. జాకెట్టు తొడుక్కుంది. తామర రేకుల్లా వున్న ఆమె కళ్లకి కాటుక పెట్టుకుంది. రఘు ఆమెవైపు చూశాడు. ఆమె కొద్దిగా తల వంచుకొని కూచుంది. ఆమె తండ్రి అయిన మూర్తిగారు కూడా రఘుతో అన్నారు.

"అమ్మా! విమలా! కొంచెం తలఎత్తమ్మా" అదురుతూవున్న రేకుల్లా, ఆమె కళ్లు ఇటూ అటూ తిరిగినవి. చక్కని పెదిమలు రెండూ కొంచెం చలించాయి. ఆమె ముక్కుపుటాలు లేసులాటి భావాలను దిద్దుకొన్నవి. ఆమె కళ్ళలో ఒక వింతకాంతి వెలిగింది.

రఘు ముగ్ధుడయాడు. కనీసం అట్లా అనుకున్నాడు. ఏదో మధురమైన వింతవస్తువని, తను ఎన్నడూ ఎరుగనిదానిని, అకస్మాత్తుగా కనుక్కొని ఆశ్చర్యపడుతూన్నట్లు విమలవైపు చూశాడు. గదిలో, తనచుట్టూ ఎవరున్నదీ అతనికి కనిపించలేదు. ఆ గది వెల్తురులో, కోమలి, కోమలమైన ముఖాన్ని కొద్దిగా ఎత్తి తనకు చూపిస్తూ, సిగ్గుతో ముడుచుకుపోయిన కలువపూవులావున్న విమలని మాత్రమే చూశాడు. ఆకాశంలో మెరుపు మెరిసి, మాయమవకుండా వుండిపోతే, దిగ్భ్రమచెందే మానవునిలా, రఘు ఆమెవైపు చూస్తున్నాడు. విమలది సామాన్యమైన అందము. ముఖంలో ఒక కాంతివుంది. ఆమె పెదకళ్ళలో చంటిపిల్లల అమాయకత్వం, లోకులు తెలియని భావసంపద వున్నవి. ఆమె సన్నటి, పొడుగాటి విగ్రహం గాలిలో వూగులాడే తామరతూడులా వుంది.

ఆమె సౌందర్యవతి కాదు, అనుకున్నాడు రఘు. తెలుగు సినితారలెవరూ, అతనికి జ్ఞాపకం రాలేదు. ప్రపంచంలో చాలామంది స్త్రీలు వున్నారని రఘుకి తెలుసు—అందమైనవాళ్ళు, కురూపులు, ధామన్లతో తిరిగా నడిచేవాళ్ళు, సీతాకోక చిలుకల్లా

చీరలు సింగారించుకొని వీధంటపోయే కాలేజీ పడతులు—ఇంకా ఎందరో! కాని, వా రందరిలోను లేని ఒక ప్రత్యేకత విమలలో వుందనుకున్నాడు వారందరికీ దూరంగా, ఓ ప్రత్యేకస్థానంలో విమల అతనికి గోచరించింది విమలలోవున్న ఏదో తెలియని ఒక గొప్ప ఆకర్షణశక్తివచ్చి తనను, తన భావాలను ఓడించి వశపరుచుకొంటున్నా దనుకొన్నాడు రఘు

విమలకు పాటవచ్చును ఆమెను వీణమీద పాడమన్నారు విమల వీణవాయిస్తూ, సన్నని మధురమైన గొంతుతో "రామ నీ సమానమెవరురా" పాడింది వీణా తంత్రులమీద ఆమె లేతవేళ్లు కదలుతూ సృష్టించిన నినాదాలు గది అంతటా ప్రతిధ్వనించాయి. ఆమె మధురమైన కంఠస్వరం అందరినీ మంత్రముగ్ధులను చేసింది—పాట వినడానికి వచ్చిన పొరుగింటి బామ్మగారినోరు అమాంతంగా తెరుచుకుపోయింది రఘు హృదయంలో వేయి వాద్యాల మేళాలు మ్రోగినవి ఒక చక్కనిపాటలో తనను వశపరచుకొనే శక్తి ఇంతలా వుంటుందని రఘు ఎన్నడూ అనుకోలేదు విమల రఘువైపు ఒక్కమారు చూసింది వారిద్దరి కళ్లూ ఒక్క నిముషమాత్రం కలుసుకొని వుండిపోయినవి పాట పూర్తయింది విమల లేచి ఇంట్లోకి వెళ్లిపోతూ రఘువైపు మరోమారు చూసి, గిరుక్కున తిరిగిపోయింది ఆమె పెదవులమీద నవ్వు నాట్యంచేసింది ఏదో దివ్యమైన కాంతి ఒకటి ఆ గదిలోంచి కదలి వెళ్లిపోయిన ట్లయింది రఘుకి

—రఘు, విమల, ఒకరినొకరు చూడుకోవడం అయింది, పెళ్లిచూపులు అయిపోయినవి—విమల, మూర్తిగారు, వెళ్లిపోయారు

"ఏంరా నాయనా? ఏమంటావు" అని శర్మ గారు కొడుకుని అడిగారు.

"నాకు నాకు ఏమీ అభ్యంతరం లేదు నాన్నా" అన్నాడు రఘు, సిగ్గుపడుతూ

శర్మ గారు ఆశ్చర్యపోయారు పెళ్లిచేసుకోనని ఇంకా ఏం తంటాలు పెడతాడో అనుకుంటూవుంటే రఘు నెమ్మదిగా, తనకే అభ్యంతరమూ లేదనడం, ఆయనకి అపరిమితాశ్చర్యాన్ని కలుగజేసింది. పూర్తిగా తన సందేహం నివృత్తిచేసుకోడానికి శర్మ గారు మళ్లీ కొడుకుని అడిగేరు

"అంటే నీ ఉద్దేశం ఏదేనా, నాయనా! నీకు పిల్ల నచ్చిందన్నమాటేకదూ? కట్నాలగురించి, ముహూర్తంగురించి, ఇంక వారికి రాయవచ్చు నన్న మాటేనా?"

రఘుని ఒక్కమారు సునుసిగ్గు ఆవరించింది "ఔను అలాగే నాన్నా" అన్నాడు, రఘు, తడబడుతూన్న మాటలతో

వారంరోజులు గడిచాయి

కట్నాల విషయంలో శర్మగారికీ, మూర్తి గారికీ భేదాభిప్రాయాలు వచ్చాయి శర్మగారు రెండువేలకట్నం అడిగేరు మూర్తిగారు అయిదు వందలుమాత్రమే ఇవ్వగలనని, తమ బీదస్థితిని తెలియజేశారు ఇంత తక్కువ మొత్తం ఇస్తారన్నందుకు శర్మగారు, భార్యా, ఎగిరిపడ్డారు

వెంటనే ఈ సంబంధం వదిలి, తమ కొడుక్కి మరోక సంబంధంకోసం వెతక నిశ్చయించుకున్నారు

రఘు ఆశ్చర్యపోయాడు! ఇదంతా అతనికి మహా విచిత్రంగా కన్పట్టింది ప్రపంచమంతా అసహ్యం వేసినట్లయింది ఈ పెళ్లిచూపులకి తనెందుకు అంగీకరించాడు? "కట్నం పుచ్చుకోవటానికి అవసరం ఏమిటి నాన్నా?" అని తండ్రిని అడగాలనుకున్నాడు కాని, ఎట్లా అడగడం? తన తండ్రి కెప్పుడూ ఎదురుప్రశ్న వేసి ఎరుగడు చిన్నతనంనించీ తండ్రి అంటే అతనికి మహా భయభక్తులు వున్నవి మొత్తానికి ఏమీ అడగలేకపోయాడు ఒకరోజున తల్లితోమాత్రం ఈ విషయమై అన్నాడు

"అమ్మా! వారు అంతకట్నం ఇవ్వలేనప్పుడు మనం పీడించడం ఎందుకమ్మా" అని

"అయిదువందలకి మనం ఏమంత కనికష్టం అయిపోయాంరా? పోనీపోనీ—చాలాదూరపు సంబంధంకూడాను వాళ్ళ ముక్కూ మొగమూ మన మెరుగనే ఎరుగము" అంది తల్లి

రోజులు గడిచిపోతున్నవి

రఘు ఓనాడు పార్కులో కూచుని, చుట్టూ వున్న పూలమొక్కల్ని చూస్తున్నాడు. మళ్లీ,

గులాబీ, పారిజాతం, వానవలు వెదజల్లుతున్నవి. రఘుకి ఎన్నడూ పార్కు ఇంత అందంగా కన్పించలేదు. అతని మనస్సులో, ఈనాడు, విచిత్రమైన భావాలు దొర్లుతున్నవి. పార్కు ఇవాళ ఎందుకింత, అందంగా కనిపిస్తున్నది? అనుకున్నాడు రఘు. సౌందర్యం అంటేమిటి? సౌందర్యాన్ని రఘు అనేక రూపాల్లో—అనగా, ప్రకృతిలో, మానవులలో, గుణాలలో, ఇంకా అనేక వస్తువుల్లో—మాకాదు, అందరూ చూచినట్లే. ఆ విషయంగురించి అతడెప్పుడూ ఇంత తీవ్రంగా ఆలోచించలేదు. ఇవాళ అతని మనస్సు పరిపరివిధాల పోతూవున్నది. సౌందర్యంలో ఆకర్షణశక్తి ఎందుకుండాలి? సౌందర్యానికి విలువ ఏమిటి? ప్రపంచంలో, వస్తువుల మంచి చెడ్డలను కేవలం సౌందర్యంమీదనే ఆధారపడి నిర్ణయించవచ్చునా? ఏమో ఏమో.

పార్కు రేడియోలో ఎవరో "రామనీసమాన మెవరురా" పాడుతున్నారు. రఘుకి అప్రయత్నంగా విమల కంఠస్వరం జ్ఞాపకం వచ్చింది. అతని కళ్ళ ఎదుట ఆమె వీణమీద పాడుతున్నట్లయింది. ఆమె ముగ్ధత్వము, అమాయకత్వము, సిగ్గు, అతిడిని ముగ్ధుని చేశాయి—పాట ఆగిపోయింది. విమల అతనివేపు క్రీగంటచూసి ఇంట్లోకి వెళ్ళిపోతూవుంది. ఆమె పిరుదులమీద జడ నాట్యంచేసింది. ఏదో గొప్ప కాంతి తన కళ్లెదుటనించి కదలి వెళ్ళిపోతూన్నట్లయింది. రఘు త్రుళ్ళిపడ్డాడు. చుట్టూ చూశాడు. పూలమొక్కలు, బెంచీలు, మనుష్యులు, ప్రపంచం. రఘు గిరుక్కున తిరిగి ఇంటికి పోయాడు.

రాత్రి, రఘు భోజనంచేస్తూ వుండగా, తల్లి అంది "గుంటూరులో ఎవరో పిల్లని యిస్తామన్నారురా నాయనా! పిల్లని చూపించడానికి రమ్మనమని రాయమన్నారా?"

"వాళ్లు 3 వేల రూపాయలు కట్నం యియ్యగలరో లేదో కనుక్కుని మరీ రమ్మంటే మంచిదేమో నమ్మా" అన్నాడు రఘు.

"ఆ వూసెందుకురా నాయనా? పిల్ల నచ్చితే, ఆ తర్వాత కట్నంవూసు అడగొచ్చు."

"పిల్ల నచ్చితే, తప్పక కట్నానికి వప్పుకుంటావా అమ్మా?"

"కట్నంవూసు నీ కెందుకు? ఆ విషయం పెద్దలు, పెద్దలూ కలిసి ఆలోచించుకుంటారు."

"అమ్మా! నేను కట్నాలు పుచ్చుకోవద్దని చెప్పే సంఘ సంస్కర్తని కాను. నా విద్యకల్గినంత కట్నం పుచ్చుకోవచ్చు. ఎక్కువ ఇమ్మని బలవంతం చేయడ మెందుకు? అదీ కాక, నేనింత త్వరలో పెళ్లి చేసుకో నంటూవుంటే, నన్నెందుకు నిర్బంధిస్తారో నా కర్థంకాకుండా వుందమ్మా. ఇంత వేగిరం చేసుకోవాలని నాకు లేదు. ఏదో, ఈ వుద్యోగప్రయత్నం అయేవరకూ ఆగరాదూ?"

"వుద్యోగం కోసం పెళ్లి ఆపడం ఏమిట్రా నాయనా?"

రఘు కొంచెంసేపాలోచించి అన్నాడు.

"అమ్మా! మీ యిష్టమయిందేదో చెయ్యండి. అన్నట్లు, నేను రేపు విశాఖపట్నం వెళ్లాలనుకుంటున్నాను. పోర్టులో ఏవో కాళీలు వున్నాయట. కొద్దికాలుండి వచ్చేస్తాను."

"సరే నాయనా! ఈ పెళ్లివిషయం ఏమీ తేలకుండా వుంది."

రఘు మర్నాడు విశాఖపట్నం వెళ్లేడు. ఒక చిన్నగది అద్దెకు తీసుకున్నాడు. హోటలులో భోజనం మొదలుపెట్టేడు.

మొదటి రెండురోజులు రఘు వుద్యోగ ప్రయత్నమేమీ చేయలేదు. ఏమీ తోచనివాడిలా, వూరల్లా తిరిగేడు. బీచి షికార్లు పోయాడు. ఒక్కొక్కమారు బీచిలో రాత్రి 10 గంటలవరకు, ఆ చల్లని కుసాలవాయువుల మధ్య కూచుని, తన భావికాలాన్ని గురించి ఆలోచించుకొనేవాడు. భోజనం, నిద్ర, కంటె, ఈ ఆలోచనలే అతని కెక్కువ ముఖ్యంగా కనిపిస్తున్నవీ మధ్య! తను కేవలం ఆలోచనల్లోనూ, భావనాలోకాల్లోను ఎక్కువగా విహరించే మనిషని రఘుకి తెలుసు.

ఓనాడు—సాయంత్రం 5-80 అయింది. రఘు బీచిలో పచార్లు చేస్తున్నాడు. బీచికి ఎందరో స్త్రీలు, పురుషులు, పిల్లలు, వచ్చారు. సాయంత్రమయేసరికి విశాఖపట్నమల్లా ఈ బీచివొద్దునే వుంటుందా అనిపిస్తున్నది. రేడియో సంగీతం వినిపిస్తున్నది. రఘుకి ఏమీతోచక, సినీమాహాలువైపు

పడిలేదు. ముందటి ఆట కింకా కొంచెం టైముంది. రఘు టిక్కట్టు కొనుక్కొని, పైన పచార్లు చేస్తున్నాడు.

కొంచందూరంలో, ఆడవాళ్ళ గేటుదగ్గ ఒక 18 ఏళ్ళ అమ్మాయి నించునివుంది. ఆమెపక్కనే ఏడెనిమిదేళ్ళ పిల్లవుంది. పచారు చేస్తూన్న రఘు అప్రయత్నంగా ఆగిపోయాడు. రఘు పరిశుద్ధమైన అంతరాత్మకలవాడు, నీతిమంతుడు; అత డే స్త్రీని కామభావంతో ఇంతవరకూ చూడలేదు. స్త్రీలు వుండే స్థలంవేపు అత డెప్పుడూ తిరిగిచూడడు.

కాని, రఘు ఈనాడు తను ఎన్నడూ చేయని పనిచేశాడు—నిలబడిపోయి, ఆడవాళ్ళ గేటుదగ్గరున్న ఆ అమ్మాయివైపు చూస్తున్నాడు! ఆమె వెను తిరిగివుంది. ఆమె పొడుగాటి జడకు కట్టిన రిబ్బను ఆమె పిరుదలమీద మెల్లిగా వూగుతూ, నాట్యం చేస్తున్నది. ఆమె పక్కకి తిరిగింది. రఘు ఆమె ముఖాన్ని చూశాడు, ఒక్క నిమిషంపాటు ఆశ్చర్యపోయాడు—ఆమె ముమ్మూర్తులా విమలలాగే వున్నది! ఆమె విమలేనా? ఆమె ఎవరు?? ఆమె విమలేనా???

—రఘు తను ఎన్నడూ చేయని వింతపని చేస్తున్నా ననుకున్నాడు. అట్లానించుని ఆమెకేసే—ఆమె విమలఅయితే నేమిటి?—ఎందుకు చూస్తున్నాడో, ఎందుకు చూడాలనిపించిందో, అలా ఒక స్త్రీవైపు చూడడం మంచిదా కాదో ఏదీ అతనికి అర్థం కాలేదు. కాని, అట్లాగే చూస్తున్నాడింకా—సినీమా హాల్లో మొదటిగంట వినిపించింది. ఆమె టిక్కెట్లు తీసి, హాలువేపు నడిచింది, తన పక్కనున్న పిల్లతోసహా. రఘు కదలలేదు. అలాగే చూస్తున్నాడు. ఆమె హంసగమనంతో వెనుతిరిగి నడిచిపోతున్నది. బుసలుకొడుతూన్న నల్లతాచు వలె ఆమె జడ మహావేగంతో కదిలింది. ఆమె లోనికిపోయింది. మరి కనిపించలేదు. ఏదో గొప్ప కాంతి తన కళ్ళఎదుటనించి మాయమైపోయి నట్టయింది రఘుకి. ఒక్కసారుగా రఘుకి తెలివి వచ్చింది—ఇంతసేపూ తనేంపని చేశాడు! ఛీ! ఛీ! ఆమె విమల అయితేమాత్రం తనెందుకట్లా చూశాడు? అలా చూడ్డానికి కవసరం ఏమిటి? ఆమెవరు, తనెవరు?—అనుకున్నాడు రఘు. అందరూ హాల్లోకి యారు. ప్రదేశమంతా నిర్జనంగా వుంది.. రఘు మాత్రం, ఒక్కడూ, అలా నిల్చుండిపోయాడు.. కొంతసేపయాక, ఇటూ, అటూ, పచారుచేశాడు. ఆ తర్వాత, తన చేతిలోని టిక్కట్టును రెండు ముక్కలుగా చింపివేసి, ఇంటివైపు దారితీశాడు.

మర్నాడు వుదయం, రఘు హార్బరుకి వెళ్లేడు. పోర్టు సూపరింటెండెంటుగారి దర్శనం కాలేదు. "పోనీ! రేపు మళ్ళీ వచ్చిచూస్తాను!" అను కున్నాడు. ఒంటిగంటవరకు ఎండలో వూరంతా తిరిగి, భోంచేసి, తనగది చేరుకున్నాడు. ఎండదెబ్బ బాగా కనిపించింది. తలనొప్పి ప్రారంభించింది. దానికితోడు, మధ్యాహ్నం శివశంకర విలాసులో బాగా టిఫిను తిన్నాడు. తత్ఫలితంగా, సాయంత్రానికి చిన్నజ్వరం తగిలింది. రఘు రాత్రి హోటలుకి వెళ్ళలేదు, నీరసంగా పడుకున్నాడు. మర్నాటి వుదయానికి జ్వరం బాగా హెచ్చిపోయింది. మంచంమీంచి కదలలేకపోయాడు. రోజల్లా కాఫీ అయినా తాగలేదు. సాయంకాలం చిన్ననిద్ర పడుతూవుండగా, గదిద్వారందగ్గ ఎవరో పిల్చినట్లయింది—రఘు కళ్లుతెరిచి చూశాడు. ద్వారంలో ఎవరో ముసలాయన నిల్చున్నారు.

"ఏం నాయనా! నిన్నటినుంచీ నువ్వు పడుకున్నట్లే వుందే? జ్వరంగా వుందా? పాపం! ఒక్కడివే వున్నావా ఏమిటి?" అన్నారు.

"ఔనండీ తాతగారూ! కొంచం జ్వరం వచ్చింది. రేపటికి తగ్గిపోతుందిలెండి."

"మేము ఈ పక్కవాటాలోకి మొన్ననే దిగేము నాయనా! అన్నట్లు—కొంచం కాఫీ తాగుతావా? ఇంట్లో చెప్పేనులే, నీకు కాఫీపంపమని. మొహమాటపడకు. పాపం, చాలా నీరసంగా కనిపిస్తున్నావు! సరే—నేను హాస్పిటలుకి వెళ్ళాలి వస్తాను."

"అయ్యో! మీకి శ్రమఎందుకు తాతగారూ?"

"కాఫీ నీళ్ళకి శ్రమఏమిటి నాయనా! పాపం, చిన్నవాడివి, కష్టపడుతున్నావు" రఘు దీనికి జవాబు చెప్పకముందే తాతగారు వెళ్ళిపోయారు. రఘు సిగ్గుపడిపోయాడు. తను ఎంత అసహాయస్థితిలో వున్నాడు? ఇప్పుడు తనను చూసేదిక్కెవరు? తల్లిదండ్రులకి వ్రాసి, వారినిక్కడకు రప్పించడం తనకిష్టంలేదు. వుత్తుత్తినే తను

తన్మయుడై పోతున్నాడు. తనను తానే మరిచిపోతున్నాడు—

ద్వారంవద్ద గాజుల ఘల్ ఘల్ రవమూ, మల్లె పూవుల పరిమళమూ, ఒకేమారు వచ్చాయి. చేతిలో వెండిగిన్నె పట్టుకొని ఎవరో అమ్మాయి వచ్చింది రఘు ఒక్కనిముషంపాటు నివ్వెరపోయి ఆమెవైపు చూశాడు. తను ఆనాటి సాయంత్రం సినిమాహాలు వద్ద చూచిన అమ్మాయే! ఆమె ముమ్మూర్తులా విమల వలె వుంది ఆమె విమలేనా ?!—ఆమె విమలే అని గ్రహించడానికి అతనికట్టేసేపు పట్టలేదు కాని, విమల ఇక్కడికి ఎలా వచ్చింది ఇది కలా, నిజమా? అసలు విషయాన్ని రఘు నిర్ణయించలేక పోయాడు ఆమె వెండిగిన్నెను మంచంపక్కనే వుంచి, గిరుక్కున తిరిగి, మహావేగంతో వెళ్లిపోయింది బ్రహ్మాండమైన పెనుగాలిలో ఎగిరిపోయే పుష్పంలాగ ఆమె వెడలిపోయింది మహాక్రోధంలో వున్న క్రౌంచపాము వలె ఆమె జడ, మీదికి ఎగిరిపడి ఆమె నితంబములను ముద్దుకొంది ఆమె గాజులు సంగీతాన్ని పాడేయి

—రఘుని ఆవరించుకొనివున్న ఆశ్చర్యం ఇంకా అతన్ని వదలలేదు తను ఎక్కడ వున్నాడు? ఎందుకు వున్నాడు? విమల ఇక్కడికెలా వచ్చింది? ఇది స్వప్నమా, యథార్థమా? ఆమె విమలేనా? ఆమె విమలే అన్న విషయంలో అతని కెటువంటి సందేహమూ లేదు తన కళ్ళని తాను నమ్మగలడు ఔను! ఆమె విమలే ఆ కాటుకకళ్లు, ఆ లేతమోము, సిగ్గు దొంతరలచే కెంపువారిన ఆమను చెక్కులు, నాట్యంచేస్తూన్న ఆ జడ ఆమె విమలే, ఆమె విమలే

వెండిగిన్నెలోని కాఫీ ఆవిరులను వదులుతున్నది రఘు గిన్నె అందుకొని, కాఫీ తాగేడు

“ఏ—మండోయ్! ”

ద్వారంవద్ద చిన్న పిల్లనించునివుంది సినిమా హాలువద్ద ఆనాడు తను చూసిన అమ్మాయే అని రఘు గ్రహించాడు

“ఏమమ్మా!”

“కాఫీలో పంచదార వేయటం మా అక్కయ్య మరిచిపోయిందిటండీ మరంటే. బా. ”

“ఫర్వాలేదు. బాగానేవుంది.. బాగానేవుంది”

పిల్ల పకపకా నవ్వింది.

పక్కగదిలోంచి “చిట్టీ” అని కేక వినిపించింది—అది విమలకంఠం

పిల్ల వెండిగిన్నె తీసుకుని, తుర్రున పారిపోయింది

—రఘు మెదడులో వేయివేల ఆలోచనలు పరుగెత్తినాయి ఆ ఆలోచనలకి అంతం లేదు ఏమేమో ఆలోచిస్తున్నాడు ఏమీ ఆలోచించ లేదు. ఏవేవో భావాలు అతడి మెదడుకి అందకుండా పారిపోతున్నవి తా నేమిటి ఆలోచిస్తున్నాడో తనకే తెలియదు బ్రహ్మాండమైన కెరటాల వలె, ఒక్కొక్క విషయమే అతని దృష్టిలో గోచరించి మాయమైపోతున్నది తన జీవితం, తన వుద్యోగం, తన వూరు, తలిదండ్రులు, విశాఖపట్నం, బీచిలు, సినిమాలు, విమల! అన్నీ తెరమీద బొమ్మలవలె దొర్లిపోతూవున్నవి తనెన్నడూ ఇంతలా ఆలోచించలేదు, తన మెదడు ఎప్పుడూ ఇంతలా అలిసిపోలేదు

నాడు, పెళ్లిచూపులలో విమలని చూసినది మొదలు తన మనస్సు పరిపరివిధాల పోతున్నది నాటినుంచి తన మనస్సులో అనేక జగద్రహస్య సిద్ధాంతాలను గురించి చర్చించుకుంటూన్నాడు పెళ్లి అంటే ఏమిటి? హిందూ ధర్మశాస్త్ర ప్రకారం పెళ్లి ఒక మహాపవిత్రమైన కార్యం దేవతల, జీవుల్ల, సాక్ష్యాలతో, అగ్ని మీద ప్రమాణాలతో, పురోహితుల పవిత్ర మంత్రోచ్చారణాధ్వనులమధ్య, హిందూ వివాహానికి ఒక దైవత్వం ఏర్పరిచారు ప్రపంచంలో మరే జాతి వివాహాలు ఇంత మహా తతంగంతో జరగవని తను విన్నాడు అయితే, ఈ కట్నాల విధానం ఎవరు, ఎందుకు కనిపెట్టేరు? దాని భావం ఏమిటి?—ఇదేమిటి, తను మరి ౩ ఏళ్ల వరకూ పెళ్లిచేసుకోనని నిర్ణయించుకున్నాడు, తనకి అనవసరపు ఆలోచనలన్నీ ఎందుకు?? అనుకున్నాడు రఘు తను ఎందుకిలా మనస్సు పాడుచేసుకుంటున్నాడు? విమలని చూసేసరికి, తన హృదయ తంత్రులన్నీ ఒక్కమారు మీటినట్లయి, తన మనస్సులో వుప్పెన కెరటాలవలె ఏవేవో భావాలు చెలరేగుతున్నవి తన

మనస్సు అంత నీరసమైనదా? అయ్యో! అవాడు తన ఆప్యాయచూపులకి ఎందుకు తప్పుకున్నాడు!

మర్నాడు ఉదయమే, విమల గ్లాసుతో జావ తెచ్చింది. రఘు గ్లాసు అందుకున్నాడు. విమల తల వంచుకుని నిల్చుంది. ఆమె స్నానం చేసి, పరిశుభ్రంగా కడిగిన ముత్యంలాగే వున్నది. ఆమె జడ వేసుకోలేదు. జుత్తును కెరటాలలాగే విరియబోసుకుంది.

రఘు తన భావాలను సరిచేసుకుని, మెల్లిగా అన్నాడు

"నీ కెందుకమ్మా, ఈ శ్రమ అంతను?"

విమల తలవంచుకునే, మెల్లిగా, "వు వుహుఁ!" అంది

"ఆ తాతగారు నీకే మవుతారు?"

"మా తాతగారికి అన్నగారు"

"మీరు మొన్ననే ఈవూరు వచ్చినట్లుంది?"

"వూఁ! మా బామ్మని హాస్పిటలులో చేర్పడానికి వచ్చేము"

"చిట్టి మీ చెల్లెలా?"

"వూ! ఎక్కడికో వెళ్ళింది"

"పాపం! వారించి తాతగారు ఎంతో జాలి పడ్డారు"

విమల మాట్లాడలేదు

రఘు జావ తాగడం పూర్తిచేశాడు "వుండమ్మా! గ్లాసు కడిగని యిస్తాను"

"వు వుహుఁ! అక్కర్లేదు ఇచ్చేయండి" అంది విమల సిగ్గుతో

"పరేలే, తీసుకో! వృత్తికి మొహమాటానికి అన్నాను లేకపోతే, నే నిప్పుడు నిజంగా లేచి కడగగలనా ఏమిటి?"

విమలకి నవ్వొచ్చింది. నవ్వింది కూడా. కాని, ఆమెనవ్వు పైకి వినిపించలేదు. ఆమె బుగ్గలలో చిన్నలొత్తులు పడ్డాయి. ఆమె కళ్లు నవ్వాయి.

విమల వెళ్ళిపోయాక, రఘు సిగ్గుతో, అవమానంతో, క్రుంగిపోయాడు. ఇంతదయ చూపిస్తున్న వీరి కేనా, ఈ అమ్మాయి కేనా, తన తండ్రి కట్నం చాలదని నిరాకరించాడు?? తను ఏ మొహంతో వీరి సేవలను అంగీకరిస్తున్నాడు? పాపం, ఆ తాతగారి కింకా తనెవరో తెలియదు!

మర్నాటికి రఘు లేస్తున్నాడు. రెండో నాటికి పూర్తిగా లేచి తిరగగలిగాడు. తన వుద్యోగ ప్రయత్నాలు సాగుతున్నవని తండ్రిగారికి వుత్తరం రాసేడు.

విమల యిప్పుడు తరుచుగా కనిపిస్తున్నది. తాతగారు అప్పుడూ అప్పుడూ, రఘుతో మాటా మంతీ ఆడుతున్నారు. కాని, ఆయన సాధారణంగా హాస్పిటలులో బామ్మగారివద్దనే వుంటూవుంటారు. ఇంట్లో వంటపని విమల చూసుకుంటుంది. అల్లరి పను లన్నిటినీ చిట్టి నిర్వహిస్తుంది.

రెండురోజులు గడిచాయి. రాత్రి 9 అయింది. రఘు చదువుకుంటున్నాడు. ఇంతలో తాతగారువచ్చి ద్వారంవద్ద నించుని "అబ్బాయీ! అని పిలిచారు

"రండి తాతగారూ" అని రఘు లేచాడు

"నాయనా! నువ్వు ఒక పనిచెయ్యాలి నా కోసం, శ్రమ అనుకోకుండావుంటే!"

"ఏమిటో చెప్పండి, శ్రమేమీ ఉండదు"

"హాస్పిటలులో ముసిలి దానికి ఆపరేషను జరిగింది పొద్దుట. ఇప్పుడు కొంచెం చికాకుగా వుందని కబురువచ్చింది. నేను వెంటనే వెళ్లాలి. అయితే, ఇంతకీ, మా మనవరాళ్ళిద్దరూ మొదటి ఆట సినీమాకు వెళ్ళేరు. సినీమా అయిపోగానే నేనువచ్చి వాళ్ళని యింటికి తీసుకువస్తానని చెప్పేను. వాళ్లు నాకోసం చూస్తూవుంటారు. నువ్వు వెళ్ళి వాళ్ళిద్దరినీ ఇంటికి తీసుకురా నాయనా! వాళ్ళ నెరుగుదువు కదా?"

"అట్లాగేలెండి తాతగారూ!"

"నాయనా! నీమేలు మరిచిపోను. అన్నట్లు లక్ష్మీటాకీసు సుమా" అంటూ తాతగారు రివ్వున వెళ్ళిపోయారు

రఘు గదికి తాళంవేసి, సినీమాహాలువైపు వచ్చాడు. అప్పటికి మొదటిఆట అయిపోయింది. జనం అందరూ వెళ్ళిపోయారు. విమల, చిట్టి, రోడ్డు పక్కని ఓమూల నించుని నిరీక్షిస్తున్నారు. రఘు వారివద్దకువెళ్లి, చిట్టితో అన్నాడు

"చిట్టీ! మీ తాతగారు హాస్పిటలుకి వెళ్ళేరు. మీ యిద్దరినీ ఇంటికి తీసుకు రమ్మని నాతో చెప్పేరు. రామ్మా పోదాం"

విమల తలవంచుకొని మెల్లిగా అంది
"తాతయ్య! మరేం చికాకు చేయలేదుకదా?"
"మరేం భయపడవలసిన పనిలేదు కొంచెం చికాగ్గానే వుందని తెలిసింది" అన్నాడు రఘు

రివ్వుమని చల్లటిగాలి వీచింది ఆకాశం మేఘావృతమైపోయింది రెండు అడుగులు వేశాడో లేదో, టపటపమని చినుకులు ప్రారంభించి, పెద్దవర్షంగా పడింది పక్క వెళ్తున్న ఒక్క బండిని పిలిచి, రఘు "మీ రిద్దరూ వేగిరం బండిలో కూచోండి" అన్నాడు విమల, చిట్టి, బండి ఎక్కారు వర్షం ఇంకా ఎక్కువయింది రఘు బండి వెనకాలే తడుస్తూ, నడిచివస్తున్నాడు.

"చిట్టీ! ఆయన తడిసిపోతున్నారు బండిలో కూచోమని చెప్పవే" అంది విమల

"మరేం ఫరవాలేదులే అమ్మాయీ! ఇంటికి ఇంక రెండు నిముషాల్లో వెళ్ళిపోతాం" అన్నాడు రఘు, ఇంకా తడుస్తూ. ఈమారు విమల సూటిగా చెప్పవలసి వచ్చింది

"అయ్యోరామా! బండిలోకి వచ్చెయ్యండి తడిసిపోతున్నారు లేకపోతే, మేమిద్దరమూ కూడా నడుస్తాము"

విమల కంఠస్వరంలో అభిమానంతో కూడిన ఆజ్ఞ వుంది రఘు బండి ఎక్కి, కొసని కూచున్నాడు

మర్నాడు వుదయం, బామ్మగారికి కులాసాగా వున్నట్లు తాతగారు చెప్పేరు సాయంత్రం రఘు తాతగారితో కలిసి హాస్పిటలుకి వెళ్లి బామ్మగారిని చూసివచ్చాడు

రెండు రోజులు గడిచేయి. ఓనాటి వుదయం రఘు హోటలుకి వెళ్లబోయే సమయంలో చిట్టి వచ్చి, "ఏమండీ! తెలుగు పుస్తకాలు ఏవేనా వుంటే ఇయ్యరూ? మా అక్క చదువుకుంటుందిట" అంది

రఘు చిట్టి బుగ్గలు రెండూ మెల్లిగా గిల్లి, "నువ్వు చాలా అల్లరి పిల్లవని మీ తాతగారు చెప్పేరు" అన్నాడు నవ్వుతూ

"ఛీ! నువ్వే అల్లరి పిల్లాడివి" అంది చిట్టి

"చిట్టీ! ఏమిటా పిచ్చి మాటలూ [illegible]? దెబ్బలు కావాలా ఏమిటి?" అని పక్క గదిలోంచి విమల కంఠం వినిపించింది.

రఘు తన సంచిలోంచి, "ధర్మచక్రం" తీసి చిట్టి కిచ్చి, "ఇందమ్మా" అన్నాడు. చిట్టి ఒంగి [illegible] పెట్టి వెళ్లిపోయింది, పుస్తకం తీసుకొని!

ఆనాడు సాయంత్రం, రఘు గదికి తాళంవేసి, పార్కుకి వెళ్లబోతూ వుండగా, చిట్టి వరండాలోకి వచ్చింది

"ఏమండీ! ఈ పదిరూపాయల నోటు మీరిచ్చిన పుస్తకంలో వుందని మా అక్క చెప్పింది. మీకు ఇచ్చి మన్నది" అంది ఓ నోటు అందిస్తూ

"జాను సుమా! పోయిందనుకున్నాను! ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది పుస్తకంలో వుంచానని!" అన్నాడు రఘు

"నోట్లు పుస్తకాలలో దాచడం ఏమీ మంచి పని కాదు—అంత అజాగ్రత్తగా వుంటే డబ్బు నిలవదని చెప్పే చిట్టీ" అని విమలగొంతుక వినిపించింది రఘు పక్కకి తిరిగిచూశాడు పక్క గదిలో కిటికీవద్ద తలవంచుకొని విమల నించుని వుంది

రఘు బీచిలో, ఇసుకమీద కూచుని, రేడియో సంగీతం వింటున్నాడు సముద్రముమీంచి చల్లని గాలి వీస్తున్నది బీచంతా మనుషులతో కలకల లాడుతూ వుంది "ఈ మహాసముద్రం ఎందుకు ఎప్పుడూ హోరు పెడుతూ వుంటుంది?" అనుకున్నాడు రఘు ఆతర్వాత, మళ్ళీ "ఈ ప్రపంచమంతా కేవలం ఆనందంకోసమే సృష్టింపబడ్డదా?" అనుకున్నాడు! అట్లా ఆలోచించుకుంటూనే, రాత్రి 9 వరకూ బీచిలో కూచుని, ఆ తర్వాతలేచి, హోటలుకి వెళ్ళేడు

ఓనాడు రఘు పార్కునించి లావుగా గులాబీ పువ్వులు కోసుకొనివచ్చాడు చీడీమెట్లు ఎక్కుతూ వుండగా, చిట్టి కనిపించింది
"ఏమండోయ్! ఏమిటా పొట్లాం?"
"ఏమిటో నువ్వే చెప్పుకోవాలి!"
"మిఠాయిలు—కాదు, పకోడీలు!"
"అంతకంటె మాంచివి"
"ఛాఁ! మరికంటే గులాబీలు."
"ఎప్పుడూ తిండిధ్యాసేనా!—ఇవిగులాబీ—"

మాట పూర్తిచేయకముందే, చిట్టి నువ్వుల పొట్లాన్ని లాక్కొని ఇంట్లోకి పరుగెత్తింది.

ఆవేళ చీకటి పడుతూవుండగా, విమల చీడీలోకి వచ్చింది. రఘు ఆమెను చూశాడు. గాఢాంధకారమయమైన వనంలో, తోవతప్పిపోయిన దేవకన్యకలా వుంది విమల. గాలికి ఆమెచీర కుచ్చెళ్లు మెల్లిగా కదులుతున్నవి.

ఆమె తలలో గుప్పెడు గులాబీపూలు ముడుచుకొన్నది—రఘు హృదయం ఒక్కసారి గాఢంగా కొట్టుకుంది—విమల ఇంట్లోకి వెళ్ళిపోయింది. ఆమె తలలోంచి ఒక గులాబీపూవు రాలి, కిందని పడ్డది. రఘు చీడీలోకి నడిచాడు. మెల్లిగా, ఆ రాలిన గులాబీని తీశాడు. తన గదిలోకి వచ్చి, ఆ గులాబీపూవుని ఆఘ్రాణించాడు. పరిమళం గుప్పున వచ్చింది—హృదయంలో, అప్రయత్నంగా, ఏదో మధురమైన భావం తళుక్కున మెరిసింది—తనకి విమలమీద అనురాగం వుదయించిందా? రఘు ఒక్కసారి వులికిపడ్డాడు. ఆభావం ఎందుకు కల్గిందో తనకే తెలియదు—కాని కల్గింది! తనచేతో మత్తు ఆవరించి నట్లయింది. తను ఏదో మహోత్తరమైన, మధురమైన దివ్యశక్తికి, తనకు తెలియకుండానే, లొంగిపోతున్నట్లయింది. ప్రతీ మానవుడు, శాస్త్ర ఆదర్శాలు, నీతి, సద్వర్తనం, అన్నీ ఇటువంటి ఒక్కక్షణంకోసం విరక్షించి, ఆ క్షణంలో తన్నావరించుకొనివున్న శక్తికి లొంగిపోతాడని పించింది రఘుకి. తనుకూడా ఆ శక్తికి లొంగిపోవడానికి నిశ్చయించుకున్నాడు—రఘు గబగబా డ్రెస్సు వేసుకుని హోటలువైపు నడిచాడు.

రఘు ఇప్పుడు విమలతో అవసరం అయినప్పుడల్లా మాట్లాడుతున్నాడు. చిట్టి సాధారణంగా రఘు గదిలోనే వుంటుంది. అల్లరి చేస్తుంది. అతనిపుస్తకాలు, కలాలు దాచివేస్తుంది. వారిద్దరు ఒక్కొక్కమారు అరుచుకుంటారు. ఒక్కొక్కమారు తిట్టుకుంటారు. రఘు ఆమె బుగ్గలను గట్టిగా చిదిమేస్తాడు. ఆమె ఏడుస్తూ వెళ్లిపోతుంది. మళ్లీ పది నిముషాలలో కాగా, అల్లరికి తయారై వస్తుంది. ...

ఓనాడురాత్రి టౌను హాలులోని గానసభకి రఘు వెళ్లేడు. గానసభ పూర్తయ్యేసరికి రాత్రి 12 అయింది. ఇంటికివచ్చి పడుకున్నేసరికి ఒంటిగంట దాటింది. మర్నాడు వుదయం లేచి టైముచూస్తే 9-30 అయింది. గబగబా ముఖం కడుక్కుని, బట్టలు వేసుకుని తలదువ్వుకుంటున్నాడు. విమల గ్లాసుతో కాఫీతెచ్చి చాపమీద వుంచింది. రఘు ఆశ్చర్యపోయి, అన్నాడు.

"ఎందుకమ్మా నీకీశ్రమ!—పోనీ, చిట్టిని పంపలేకపోయావా?"

"అది ఆడుకుందికి పోయింది. తాతగారూ లేరు. మీరు ఆలస్యంగా లేచారని."

"బాగా చేశావు!" అని రఘు తీక్షణంగా చూస్తూ, "కాని, ఈ సేవలన్నిటికీ నేను పాత్రుడిని కాను తెలుసా?" అన్నాడు.

విమల క్రుళ్లిపడింది. ఆమె మాట్లాడలేదు. తల వంచుకుని అట్లానే యింకా నిల్చునివుంది.

రఘు మళ్ళీ అన్నాడు.

"కారణం తెలుసా?"

విమల తలవూపింది. మాట్లాడలేదు.

"తనాకు మళ్ళీ పెళ్ళిమాటలకి మా వూరు వచ్చావు. ఆ తర్వాతి సంగతి నీకు తెలుసును."

రఘు కంఠం గద్గదికమయింది. విమల వెళ్ళబోయింది.

"విమలా! ఒక్క నిముషం ఆగు" అన్నాడు రఘు. ఆమెను పేరుతో పిలవడం ఇదే మొదటిసారి. విమల ద్వారంవద్దకివచ్చి నించుంది. ఆమె ముఖంలో ఏదో అశాంతి కన్పిస్తున్నది.

రఘు ఇంతవరకూ విమలని పరిశీలనగా చూడ లేదు. ఇప్పుడు తలఎత్తి ఆమెవేపు సూటిగా చూశాడు. ఆమె ఒక బంగరు బొమ్మ! లోకంలోని అమాయకత్వమంతా ఆమె ముఖంలోనే వున్నట్లుంది! చిరుగాలికి చలిస్తూవున్న లతవలె ఆమె నించుంది.

"విమలా!"

విమల కొద్దిగా తలెత్తి చూసింది.

"విమలా! నిన్ను నేను ప్రేమిస్తున్నాను!"

విమల టక్కున తలవంచేసుకుంది. ఆ తర్వాత రిప్పున యింట్లోకి పారిపోయింది. ఎప్పుడు వెళ్ళిందో

ఎలా వెళ్ళిందో రఘు గమనించలేదు. ఆమె ఇక కదలికను అతను చూడలేదు. కాని, ఆమె వెళ్ళిపోయాక, రఘు తను చేసిన పనిని తెలుసుకున్నాడు. ఆ నాటల్లా చాపమీద అట్లాగే కూచుని తనను తాను నిందించుకున్నాడు.

రెండురోజులు గడిచాయి. ఈ రెండురోజులూ విమల కన్పించలేదు. రఘు మనస్సు సంక్షోభంతో కృంగిపోతున్నది. తను ఎటువంటి పనిచేశాడు! ఒక కాముకుడిలా ఎక్కువ అన్యాయంగా తను ప్రవర్తించాననుకున్నాడు. ఆ నిముషంలో తనకట్లా అనాలని ఎందుకనిపించిందో?

ఓనాడు తాతగారు రఘుగదికి వచ్చారు.

"అబ్బాయీ! నీ ఫౌంటెన్ పెన్ ఒక్కమారు యియ్యి నాయనా! చిన్న ఎడ్రసు రాయాలి" అన్నారు చాపమీద కూచుంటూ.

రఘు పెన్ యిచ్చాడు.

"మరేంలేదు నాయనా! మా మనవరాలు విమలకి పెళ్ళి నిశ్చయమయిందని వాళ్ళ నాన్న రాశాడు. వాడికో జవాబురాసి పడేస్తే మన పూచీ తీరిపోతుందికదా!" అన్నారు తాతగారు ఎడ్రసు రాస్తూ.

"సంతోషం" అన్నాడు రఘు.

తాతగారు లేచి వెళ్ళిపోతూ, రఘువేపు ఓమారు చూసి, "అదేమిటి నాయనా! అంత నీరసంగా కనిపిస్తున్నావూ?" అన్నారు.

"అబ్బే! ఏం లేదు! రాత్రి నిద్రలేదు"

"ఏమో నాయనా! వారం రోజుల్లో మేము వెళ్ళిపోతాం. ఆరోగ్యం మాత్రం జాగ్రత్త!"

తాతగారు వెళ్ళిపోయారు. రఘు ఒక్కమారు చాపమీద కూలబడి "ఉష్!" అని నిట్టూర్పు విడిచాడు.

ఆనాడు సాయంత్రం, పెరట్లో నూతి దగ్గర రఘు ముఖం కడుక్కుంటూ వుండగా, విమల బిందితో నూతికి వచ్చింది. రఘు మనస్సులో ఏదో ఆలోచన మెరసింది.

"విమలా!"

"ఏమిటి? చెప్పండి" అంది విమల మెల్లగా.

"విమలా! నన్ను క్షమించు"

"మీరేం తప్పు చేయలేదు"

"చేశాను! ఆనాడు నా ప్రవర్తన ఏమీ బాగు లేదని నా ఉద్దేశం"

విమల ఒక్క నిముషం వూరుకొని మెల్లిగా అంది "మీ ప్రవర్తన ఎప్పుడూ బాగానే వుంది. ఆ విషయంలో నాకే సందేహమూ లేదు. మీ మనస్సులోని విషయం మీరు వెలిబుచ్చారు. అందులో తప్పేమీ లేదు"

"విమలా! నేనో ప్రశ్న అడుగుతున్నాను. నీ యిష్టమైతేనే జవాబియ్యి! జవాబీయకపోయినా నేనేమీ అనుకోను. ఎందుకంటే, నీకు పెళ్లి నిశ్చయమైపోయిందని తెలిసింది"

"ఔను! ఏమిటి ప్రశ్న?"

"నువ్వు నన్ను ప్రేమించావా విమలా?"

"నాకు తెలియదు. నాకేమీ తెలియదు. నాకు ప్రేమ అంటే సరియైన అర్థం తెలియదేమో! కాని, స్త్రీలందరికీ సాధారణంగా, ఇటువంటి విషయాల్లో, ఒకే రకమైన హృదయం వుంటుంది. ఏమిటంటే — మిమ్మల్ని ఆ నాడు పెళ్లివారింట్లో చూసినప్పుడు మన వివాహం నిశ్చయమయితే బావుండుననిపించింది. కాని, అది కుదరలేదు. అందువల్ల నేను కొంచెం విచారించిన మాట నిజం. ఆతర్వాత, ఇక్కడికి వచ్చాక మనిద్దరికీ పరిచయమైంది. ఇదంతా ఒక స్వప్నంగా వుంది. నాలో ఎటువంటి భావముందో నాకు తెలియదు. తెలిసినా, అది చెప్పలేనేమో! నా మనస్సింకా పరిపక్వానికి రాలేదు. విధికి, తలిదండ్రులకి, లొంగిపోయే స్త్రీని నేను. నాలో అనేక కోరికలు వుండవచ్చు. ప్రపంచంలో ఎందరికి కోరికలు లేవు! అవన్నీ తీరుతాయా? ఇక్కడికి వచ్చాక, మీమీద నాకు జాలి, అభిమానం, కలిగాయి. అది ప్రేమో కాదో నాకు తెలియదు. ఇది ఒక అనుకోని సంఘటన! ఒక కల. మీతో ఓ విషయం చెప్పాలనుకున్నాను. మీరు రెండురోజులయి ఏదో మనోవేదనలో కృశించి బాధపడుతున్నట్లుంది — నిజమేనా?"

"నిజమే! కాని, నీకట్లా తెలిసిందమ్మా?"

"మీ ముఖమే చెప్తున్నది! దానికి కారణం?"

"కారణం నీకు చెప్పాలా?"

విమల చిన్నగా నవ్వు నవ్వి అంది "సరే! ఇక పైనా మనస్సు పాడుచేసుకోకుండా వుండండి. నాకు పెళ్ళి నిశ్చయమైంది. మీకు కూడా నేడో రేపో అవకతప్పదు. విధివశాన మనిద్దరం ఇక్కడ ఇలా కలుసుకొన్నాము. మీలోని ఏదో ఒక గొప్ప విశాలహృదయత్వం, సద్వర్తనం, నన్ను ఆకర్షించేయి — అంతే! మరికొన్ని ఏళ్ళకి బహుశః మనిద్దరం ఒకరికొకరం జ్ఞాపకం వుంటామో వుండమో? ఇది ప్రపంచచక్రం. ఈ మన కలయిక మధ్యలో ఎట్లా వచ్చిందో, అలాగే మధ్యలోనే పోతుంది." విమల ఆగి, ఒక నిట్టూర్పు విడిచింది. రఘు మాట్లాడలేదు. కొద్ది సేపటివరకూ, ఇద్దరూ మౌనంగా వున్నారు. ఆ తర్వాత రఘు వెళ్ళిపోబోతూ వుండగా, విమల అంది

"మేము వాల్తేరులో జిల్లాలో గానే మావూరు వెళ్లి పోతాం. వెళ్ళేముందర మీతో ఒకమాట చెప్పాల నుంది."

"ఏమిటి?"

"మీరు విషయమై మీరు మీ మనస్సు పాడుచేసుకోకుండా వుంటానని మాటయివ్వండి!"

"అట్లాగే" అన్నాడు రఘు.

విమల చిరునవ్వునవ్వి వెళ్ళిపోతున్నది. ఆమె పొడుగాటి జడ ఆమె నితంబములమీద నాట్యం చేస్తూవుండడం, రఘు అట్లాగే నిలుచుని చూస్తున్నాడు. విమల ఎంత అందంగా వుంది!

రఘు గదిలో పడకకుర్చీలో కూలబడ్డాడు. అతని కళ్ళముందర ఏదో జ్ఞానజ్యోతి వెలుగుతున్నట్లయింది. ప్రపంచచరిత్ర అతని కళ్ళకికట్టినట్లయింది.

మర్నాటి పుదయం రఘుకి తండ్రిదగ్గరనుంచి వుత్తరం వచ్చింది. ఎవరో పెళ్ళి సంబంధంవారు వచ్చారని, వారు 3 వేల కట్నం ఇస్తారని, వెంటనే వచ్చి పిల్లను చూసుకోమని ఆయన రాశారు.

రఘు సామాను సర్దుకున్నాడు. విమలతో చెప్పి, రఘు బండిఎక్కుతూ వుండగా, ఆమె వీధి చీడీలోకివచ్చి నించుంది. బండి మెల్లిగా కదుల్తున్నది. రఘు తన భావిజీవితంగురించి ఆలోచించుకుంటున్నాడు. మళ్ళీ తనకి పెళ్ళిసంబంధం వచ్చింది. ఆ పిల్లకి తను నచ్చుతాడు. తన తలిదండ్రులు సంతోషిస్తారు. ఇంకా ఇంకా ఏవో ఆలోచనలు వస్తున్నవి.

బండి మెల్లిగా కదుస్తున్నది. చిన్న చురు గాలివచ్చి రఘు క్రాపింగును చెదర్చింది. చీడీలో ఇంకా విమలనుంచుని తనవేపే చూస్తున్నది. బండి మలుపు తిరుగుతున్నది. దూరంగా, చీడీలో విమల నించుని ఇంకా చూస్తున్నది. కారు మబ్బులు కమ్మిన ఆకాశంలో కనిపించీ కనపడని చిన్న నక్షత్రంలా అగుపించి అదృశ్యమైంది విమల!



త్యాగరాజ!

★

శ్రీ దండిపలి వేంకటసుబ్బాశాస్త్రి

శ్రీసీతా వదనారవింద విలసత్ శృంగార మందస్మిత
వ్యాసంగమ్ముల తృప్తిజెందు సుజన ప్రార్థ్యుండు శ్రీరాముడే
నీ సంగీత కళానువాత్తునకు మున్నే కారణంబయ్యె-రా
దీ సామర్థ్యము త్యాగరాజ! ఒరులం దేమాత్ర మూహింపగన్

నాదబ్రహ్మకళల్ త్వదాస్యమున విన్నాణించె, నీలో రస
ప్రాదుర్భావము శ్రోత్రపోకడల నాస్వాదించి లోకైక తే
జోదార్ఢ్యంబున వెల్గనున్నది ఉషస్సుల్ నిండునందాక నీ
కానివ్యక్త్వము ప్రాప్తమయ్యెడిని త్యాగయ్యా! నమోవాకముల్.

వెలల్లేని తెలుగువాక్కులకు నూత్నత్వము తీయదనము దిద్దితీర్చినావు,
ప్రాణుల నెల్లను రక్తి నాకర్షించు గానకళకు ముద్దు గరపినావు,
దాక్షిణాత్యుల రసతత్పరతకు మున్ను కొరవడ్డ యశము చేకూర్చినావు,
తమి ళాంధ్ర జాతులు తారసిల్లగ మైత్రి ఎంచి సేతువును నిర్మించినావు,
నీదు తంబుర శ్రుతులలో పాదుకొనియె
మార్దవము సర్వజన మనోమంజులముగ,-
అట్టి ఘనుఁ, నిన్ను స్మరియింప నాంధ్రజాతి
వార్షికోత్సవము లొనర్చి వరలుగాత!

కవి - మానవుడు



శ్రీ చిరుమామిళ్ల శివరామకృష్ణప్రసాద్

మానవులందరు కవులు గాలేరరు, కాని కవులందరు మానవులె! ప్రయత్నించి కవియగుట దుర్లభము, అప్రయత్నముగ కవియగుట సులభము! కవిత్వము, చిత్రలేఖనము, సంగీతము లలితకళల వరుసలోనివని ప్రాజ్ఞులు నిర్ణయించి యున్నారు. ఏనియం దభిరుచి, పుట్టుకతోనే కలుగవలయును—కలిగిన యభిరుచిని, సంస్కరించుకొని, ఎక్కుడు ప్రజ్ఞను సంతరించుకొని, వన్నె గాంచుట సుజనుని లక్షణము. ఈ లలితకళలయం దభిరుచి కలుగుటకు, పూర్వపుణ్య ముండవలయును. అందులకే, ఇవి, అప్రయత్నముగ లభియించు ననుటలోని యర్థము.

దానము, కరుణ, నిరాడంబర జీవనము, ఎల్ల సంతత, మానవీయమగు మానవునకుండు లక్షణములు. హననము, క్రోధము, అసహనము, మానవునియందు పశుత్వమును బురికొల్పుచున్నవి. అందులకే మానవ చరిత్రమునందు విపరీతఘట్టములు, కానుపించుచున్నవి. అనపహార్యము, తేజోమయము, అమూల్యము, ఆనందదాయకము, అగు, సత్యమును, ధర్మమును, మానవుని మనసునకు మఱపురాకుండ చేయుటకు, ఎన్నియో విధముల కవి ప్రయత్నించినాడు, ప్రయత్నించుచున్నాడు. కాని కాలము గడచినకొలది, ఈ యంత్రయుగమున కవి యొసంగు సందేశము మానవాళికి మఱపునకు వచ్చుచున్నది, కవి మానవునకు దూరమై పోవుచున్నాడు.

సత్యము, సహనము, మొదలగు సుగుణములు, తృప్త మానవహృదయమునం దుద్భవించును. సంతృప్తి లేని మానవునియం దివి గోచరించుటయు కల్లగాని, సంఖ్యయందట్టి మానవు లతి స్వల్పముగ నున్నారు. కడుపునిండ నాహారము, కట్టుకొన వస్త్రము కలిగినచో గాని మానవునకు హృదయసంబంధముగ, దేహసంబంధముగ, శాంతి, సుఖము, కలుగవు. శాంతి, సుఖముగల మానవున కసత్యము, అసహనము దూరములగును. కావున, కవుల రచనములు కేవల మూహాగానము గాకుండ, మానవుని కష్టనిష్ఠురములను వ్యక్తపరచునవిగా నుండి, ధాత్రి పాలములను త్రొక్కక, నిత్యము, సత్యయుతమై యున్నచో, కవి, మానవున కీయంత్రయుగమున సహితము దూరము గా లేరడు. ఆకటిపాటతో మానవసంఘమును మరులుగొల్పగల కాలమిది, సంగీతపూవుల సౌరభములను, అగరువత్తుల సుగంధ ధూమములను, గుబాళించు కవిత్వరచనమున కిది యదను కాదు. తృప్తి, శాంతి, సహనము, సంఘమున నెలకొనినతరువాత మానవుని హృదయ మూహాగానము నాలించును. అంతవఱక, కవులు యుగధర్మము ననుసరించి, గాన మొనరింపవలసియున్నది. ప్రాతికూలనే ప్రస్తరింపజేయుచు, ఇంకను, 'రమణీ ప్రియదూతిక తెచ్చి యిచ్చు కప్పురవిడెము'ను, 'ఊరుల మంచమును,' స్మరించుచు, అభిలషించుచు, కవి కాలమును బుచ్చినచో, మానవ సంఘమునకు దూరము కాబడుటయేగాక, విస్మృత వారాసిలో తన రచనములతో పాటు, తానును కలసిపోవలసి వచ్చును. ఇది యంత్రయుగమని, సత్య దయా శౌచములు రూపుమాసిపోయినవని, పరించి ప్రయోజన ముండదు. తానును సంఘమునందు మేళవించి, పతనోన్ముఖమైన జాతి నుద్ధరించి, తన రచనములు శాశ్వతములై, తన పలుకులు కొంగ బంగారమై, సంఘమున కన్నివేళల సంబరమును గూర్చునవిగా నుండునట్లొనరించుట పాడి. తనయందున్న మానవాతీతమైన ప్రతిభావ్యుత్పత్త్యాది లక్షణములను సంఘాభ్యుదయమునకే కవి వినియోగించుట యుచితము.

ఆలోచనమునందు, ఆశయమునందు, ప్రకృతి పరిశీలనమునందు, విషయ విమర్శనమునందు, మానవునకు, కవియైన మానవునకు తారతమ్యము, కరతలా

మంగళమయములై మనకు గానవచ్చుచున్నది. సాధారణ మగు కవితాశక్తి గలవానియందు, కొన్ని పవిత్రాశయములను మనము కనుగొనగల్గుచున్నాము. కాలమున కనుకూలముగ నా యాశయములు మారుచుండుటను మనము కవుల రచనములయం దిప్పు డిప్పుడు గుర్తింప గల్గుచున్నాము. ఏ మార్పు వచ్చినను, ఆశయములు లోక కళ్యాణాత్మకములై, సర్వజనాదరణీయములై యున్నవి. అట్లుగానిచో, కవి కలమునుండి వెలువడవు. ఎచ్చటనైన వెలువడినను, అవి, కాల మహా ప్రవంతిలో కలసిపోవును. ఒక వస్తువును తిలకించినపుడు, ప్రక్కనున్న మానవులకన్న కవియగు మానవునకు కొన్ని క్రొత్త యాలోచనలు కలుగుట సహజము. ఆ యాలోచన లపురూపమై, ఒక నూతన వికాసమును హృదయపద్మమునకు కల్గించును. హృదయమున కా వికాసము, ఒక్క కవియగువానికే కాదు, ఆ యాలోచనమును వినిన ప్రతివానికిని కలిగినచోగాని, కవి సంఘమున కుపయుక్తముగు మానిసి కానేరడు.

పున్నమరేయి వెన్నెలను గాంచి, అనిర్వచనీయమైన, అనల్పమైన, ఆనందము ననుభవించుచు, వివరింప సమర్థమైన భాష లేక, తమలో దాగు నవ్వుకొనుచు, తీయనిఘుసియాలను గనవుచు, జొన్నచేలయందు రాత్రి కావలికై మంచెలపై పరుండియుండు నిరక్షరాస్యులను,— తుష్టిగ భుజియించి, రేగుల పాకుల నములుచు, మేడపై వెన్నెలయందు పట్టు పాన్పులపై పవళించి, మేల్కొనియున్నంత కాలము, తనూలు కావలసియున్న వస్తులెన్నో స్మరించుచు, జలుజల్లు మనిపించు చలువ వెన్నెలను జెలార్చుచు, పదునారుకళలతో పకపక లాడుచున్న జాబిల్లివంక తల త్రిప్పరాని జానిక, కాలదిలో పాముబుసలతో నిద్దురయందు మునుంగు సాక్షరాస్యులను, మనము జూచుచున్నాము — కావున కవికి భావము ప్రధానము. ఒరుల కా మనుర భావమును పంచిపెట్టుటకు భాష, అక్షరము, కావలసి వచ్చుచున్నవి. కవులందరకు భాస్యులే కానక్కరలేదు, అక్షర మెరుంగనివారియం దెందరు కవులు లేరు! అక్షర మెరింగి, గ్రంథపరిచయమున్నతో, హృదయమునం దుద్భవించిన భావము, సంస్కరింపబడి, కుటుంబడినదియు, భాషాభాగ్యమును, అలవరచుకొని, పెక్కుర కుపయోగకారియై వెలుగొందును. అక్షర రూపమును పొందని, కొంత భాషా సంస్కారమును పొందదగియున్న, రచనంతములను గేయములను, మన మెన్నింటినో వినుచున్నాము

'నీవు పోయే దారిలోపల
ఉన్నదీ యొక చిన్నది,
వయసు పన్నము, నాగరీకము
నడకలో సౌయ్యారము
నీవు పోయే దారిలోపల !

ఈపై గేయమునకు కర్త లెవరు? అక్షరము నెరుంగని నిరక్షర హృదయులగు కృషీవల కవి కుమారులు! ఇందు, యతి యున్నదో లేదో, గణవిభజనము సరిపడునో లేదో, ఎవరికి కావలయును? ఒక సుకుమారము భావము ఇందు ద్యోతకమగుచున్నది, మనసున కొకవింత 'చక్కలిగింత' శ్రోతల యనుభవములోనికి వచ్చినది

భావము నొరులకు వ్యక్తపరచుటకు భాష కావలయును ఆ భావము దూర ప్రదేశమునందున్న వారి కెరుకపరచుట కక్షరము కావలయును కావున ఎవరికి వారే యానందము ననుభవించుటకు, అక్షరముతో గాని, భాషతో గాని, పనిలేదు. వస్తుసందర్శనమువలన, శబ్దగ్రహణమువలన, భావ ముత్పన్నమగును అక్షరము నెరిగినవానికే, భాష నెరిగినవానికే, భావ ముత్పన్నమగు ననుట సత్యదూరము భాష నెరుగని పసిబాలునియందు, అక్షర మెరుంగని ఒనపడునియందు, భావ ముత్పన్నమగుటయు, ఉత్పన్నమైన భావమును, కనులతోను, హస్త విన్యాసముతోను, హాసమొనరించియు, దుఃఖించియు, వెలువరించుటను మనము చూచుచున్నాము ఒరుల హృదయమునకు హత్తుకొనునట్లు, లేక కన్నులకు గట్టినట్లు భావమును వెలువరించుటకు, సమర్థమైన శబ్దములను, భాషనుండి సంతరించుకొని, కట్టుబాట్లయందు వాని నమర్చి, ప్రశంసల నందువాడే కవి. అనగా, తన యానందమును లోకమునకు పంచిపెట్టి, తనతో పాటు, లోకము నొకింత కాల మానందమునం దుయ్యాలలూగించుట కవికి ధర్మము

భావములేని మానవు డున్నాడా? వస్తుసందర్శనమువలన ప్రతి మానవునకు భావ ముత్పన్నమగు

చుండగా, ప్రతి మానవుడును కవుల వరుసలో జేర దలచిన వాడేకద! అటులైన కవులందరు మానవులే, మానవులందరు కవులుగారనుట సత్యసమ్మతమైన విషయము కాగలదా?—భావము, రేఖ, ఊహ, లేని మానవుడు సాధారణముగ గానరాడు, కాని వాని భావము లెంత దనుక లలితములో, ఎంతదనుక లోక కల్యాణాత్మకములో, సర్వజనాదరణీయములో, శాశ్వతానంద సంధాయకములో నిర్ణయించి, శబ్ద సౌభాగ్యమునందు, కవితాశిల్పమునం దాతడు ప్రకటించిన నేర్పును, అతనియందు ప్రదర్శితములైన ప్రతిభావ్యుత్పత్తులను, పరికించి, యొక మానవుని, 'కవి' యనుట న్యాయము, భావమునం దొక విశిష్టత, భాషయం దొకవిన్యాసము, ప్రాజ్ఞులకు గన్పింప వలయును. ఇవి యందరకు సాధనము విషయములు కావు, అందులకే మానవులందరు కవులు గానేరరనుట లోని భావము

పలుకరింపబడిన భావ మధురరూపమైయున్నచో, ఆ భావమెవనియందు దోచినదో యాతడక్షరాస్యుడు గాకున్నను, కవుల వరుసలోనివాడె! పండితుడైన కవిభావములు శాశ్వతములై యుప్పును, పండితుడుగాక, భావయుతుడైనవాని కవిత, యొకింత సంస్కార యోగ్యమై, ఒరుల రసనాగ్రములపై బ్రతికి, తుదిని విస్మృత వారాశిలో లీనమగును మొత్తముమీద నిలువుగు కవులె, ఇటువంటి యత్న మొనర్చెదరు, ఇటువుడు, సామాన్యము నవ్వున కలితురె!

కవి మానవాతీతుడనుట కొందరకు హాస్యాస్పదముగ దోపవచ్చును ఒకింత యోచికతో కవి రచనములను పరిశీలించినచో నిందలి సత్యమును గ్రహించుట కవకాశము లభియించును ధనమునందు, దేహబలమునందు, చక్కదనమునందు, వ్యవహారసరళియందు కాదు, కవి, మానవున కతీతుడు, బుద్ధిబలమునందు, ప్రకృతి పరిశీలనమునందు, విషయ విమర్శనమునందు, ఆదర్శమునందు, అనిదితానందానుభవమునందు, కవి, మానవుని కన్న మిన్నయనక తప్పదు!

పూర్వకవి యమోఘవచనుడని నిరూపించుటకు, అనుశ్రుతముగ వచ్చుచున్న కథలెన్నియో గలవు, బాటవెంట నెదురుగా పల్లకిపై వచ్చుచున్న రాజావలోకపద్యమైన, వ్రాసి కానుకగా సమర్పింప దలచిన కవికి, సమయమునకు తాటియాకు దొరకనందున, సమీపమునందున్న తాటిచెట్టుకడ కేగి, 'తాళమ! తుత్తునియలగుచు ధరపై బడుమా' అని కోరినంతనె తాటి చెట్టు విరిగి నేల గూలినదట! ఆతాటి యాకుపై పద్యము వ్రాసి కవి రాజునకు సమర్పించెనట!

నట్ట మధ్యాహ్నమునం దొక యెడారియందు ప్రయాణ మొనరించుచున్న యొక కవికి యాకస్మికముగ దాహము కాగా—

'సిరిగలవానికి జెల్లును
తరుణులు పదియారువేలు తగ పెండ్లాడన్,
తిరిపెమున కిద్దఱాండ్రా!
పరమేశా! గంగ విడుము, పార్వతి చాలున్'

అని శంకరునిగూర్చి ప్రార్థింప నాకాశము నుండి నీటిధార వచ్చి పడినదట

తన సుత్తమును తిరస్కరించినవానిపై గినిసి, మరియొక కవి,

'హాయి మది సీత, పోతవసు
దాధిపుడారయ రావణుండు, ని
శ్చయముగ జేను రఘుపు

తిరస్కరుని చావును, వీసెవవాసు చూడుడీ'

అని, అరవ స్థానమునందు 'తి' ను ప్రయోగించి, 'ఆరింటను తావచ్చిన వానింటను పీను గెగరయు' అను పలుకులలోని సత్యమును నిరూపించెనట

ఈ పైకథల సాధారముగా గొని, మానవుని కన్న కవి యతీతుడని నిర్ణయింప ఈవ్యాస ముద్దిష్టము కాలేదు కేవలము, మానవసంఘమునందు, పూర్వకాలము కవినిగురించి గల తలంపుల నొకింత సూచించుట కివి యిచ్చట పొందుపరుపబడినవి

కవి యనినచో కేవలము భగవంతు డనియే, పూర్వ యుగమున మానవులు నమ్మియున్నట్లు, పై కథలు సూచించుచున్నవి కాలము గడచిన కొలది, సంఘమునం దొక గౌరవింపదగిన వ్యక్తిగా, కవిని, మానవులు గుర్తించియున్నారు. సామాన్యులే గాదు రారాజులు సహితము, కవి యొసంగు సందేశమునకు చెవి యొసంగి, తమ యభిప్రాయములను మార్చుకొని యున్నట్లు మనకు, చరిత్ర విశదముచేయుచున్నది.

'రాయరాహుతు గండ రాచయేనుగు వచ్చి
    అరట్లకోట కొల్లాడునాడు,
పమ్మెట నరపాల సార్వభౌముడు కంచు
    తలుపుల కరుల ఢీకొలుపునాడు,
. . .

తెరచి నిలు కుక్క జొచ్చిన తెరంగాను
    కన్నడంబేల జొచ్చితో గజపతీంద్ర!'

మొదలగు పద్యముల మూలమున, కవులు చరిత్రయొక్క గమనమునే మార్చియున్నట్లు తెలిసికొనగల్గుచున్నాము. మానాభిమానములకు మాన్యత యొసంగి, జనులు భగవంతునే నమ్మియున్న ఆ దినములలో, కన్నడరాజ్యముపై కటారిదూసి దండెత్తి వచ్చిన గజపతి, తాటియాకుపై వ్రాయబడి, తన కడకు పంపబడిన పై పద్యమును చదువుకొని సిగ్గుపడి తిరిగి వెడలిపోయెనట! ఇట్టి విషయములను చరిత్రమునుండి మరికొన్నింటిని చూపి, నాటి సంఘము కవి కొసంగిన యపార గౌరవమును నిరూపింపవచ్చును.

సంఘమునందు కవికి గౌరవ మొసంగబడుటచే, కవి మానవాతీతుడనుట సరికాదు. కవియే గాదు నాల్గు రూకలున్న ప్రతివానిని సంఘము గౌరవించును. చలనచిత్రమునం దుజ్జ్వలముగ ప్రజ్వలించు తారల కీనాడు సంఘము జోహారుచేయుచున్నది! సరియైన కావ్యమును గాని, పద్యమును గాని యోపికతో పఠియించి, శబ్దగతార్థము నాలించి, శబ్దప్రయోగమునందలి పనివానితనమును గుర్తించి, సామాన్యుని దృక్పథమునకును, కవియొక్క దృక్పథమునకును గల యంతర మరసి, ఆనందించు భాగ్యమునకు సంఘమీనాడు సిద్ధపడి యుండలేదు.

సంఘ మొసంగు గౌరవమువలన గాక, పూర్వకథలయందు ప్రస్తరింపబడిన విషయసందోహమువలన గాక, చారిత్రిక విషయములవలన గాక, కవి, మానవుడై, మానవునికన్న మిన్నయని గుర్తింపబడుట కాతని బుద్ధి వైశారద్యమును, ప్రకటించు రచనమే యాధారము.

'కనీనికల వికసితోత్పల పంక్తుల—గ్రుమ్మరింపగా' అని యొకచో నొక కవి యొక లేజవరాలి చూపులను వర్ణించియున్నాడు. ఇదెట్లు పొసగును? ఉత్పల పంక్తులు, అందును వికసితోత్పల పంక్తులను, కనీనికలు గ్రుమ్మరించుచున్నవట! ఇది ప్రకృతివిరుద్ధము కాదా? కనీనిక లెంత లేవి, వికసించిన కలువ లెంతలేవి! వానినుండివి గ్రుమ్మరింపబడుటెట్లు? సామాన్య మానవుని కవగత మగుటలేదు. ఇచ్చట కావలసి యున్నది, యథాతథముగు భావము. కలువల యాకారమునకును, కన్నుల యాకృతికిని, కొంత సన్నిహితత్వ మున్నది. సుందరములగు కన్నులు వికసించిన కలువలవలె నున్నవనుట, ఒక యందముగు భావన, కనీనికలనుండి వికసించిన కలువలు గ్రుమ్మరింపబడుచున్నవనుట, ఒక యందమగు భావన కొయ్యార మాపాదించుట! ఉత్పల పంక్తులు, వాని సౌందర్య, సౌకుమార్య, సౌరభ్య, సంపద లీ లేజవరాలి, విలాస, విభ్రమ, వీక్షణ సంపత్తులతో సమన్వయించుకొని సంతసింపవలసిన బాధ్యత, రసజ్ఞుడగు పాఠకునియం దున్నది. అతడు రసజ్ఞుడైనంత మాత్రమున నిది యవగాహనమగు విషయము కాజేరదు. అందుచేత, కవి మానవునికన్న మిన్నయగుచున్నాడు. ప్రతి పదార్థమును తెలిసికొనినంతమాత్రమున నిట్టి స్థలములయందు కవి హృదయము మన కందుబాటులోనికి రాజేరదు. ఒక యపురూపమైన భావన శ్రోతల యనుభూతిలోనికి వచ్చిననేగాని, యిందలి పసయు లక్ష్యమంతయు నైనట్లు తెలిసికొనజాలము.

'ప్రోవులుకట్టి వలంది నవ్వులే పూచినపూవులై,
    తరగ మొత్తములన్ వెలిగించు వెన్నెలలై' అని

యొక కవి, 'స్నానసుందరిని' వర్ణించుచున్నాడు.

నవ్వులు ప్రోవులు కట్టుటేమి? అవి పువ్వులై, తరంగముల కలంకారమును గూర్చు వెన్నెల వెలుగులై, యలరారుటేమి? కేవలము శబ్దగతార్థమును గాంచి కలవరపడవలసిన పనిలేదు. శబ్దములయందలి ధ్వనిని, భావశబలతను, గుర్తించుటకు ప్రయత్నించుట యుక్తము. ఆ సుందరి నదియందు ప్రవేశించి, వెలువరించిన చిఱునవ్వులే పూవులవలె కనువిందు గూర్చి, వెన్నెలవలె కాంతిని గలిగించి, ఒక వినూత్న శోభను పరిసరప్రదేశముల కాపాదింపజేసినదను భావ మిందు ప్రస్ఫుటమగుచున్నది. నవ్వులే పూవులై, వెన్నెల వెలుగులైనచో, ఆ సుందరి తనూ లావణ్యము,

వర్ణనము కతీతముగదా! సాధారణ పాఠకునియందు సహితము క్రొంగొత్త భావములను రేకెత్తించు కవి, యసాధారణుడు కాడా?

'ఎందరో తాజమహలును సందర్శించి యున్నారు, నిర్మాణకౌశలమును ప్రదర్శించి యున్నారు, అందరితో పాటు తానును ఆ సుందర మందిరమును చూచిపోయినకవి, యేమనుచున్నాడు?

'ఒక్కొక రాతిలో నిమిడియున్నవి నేటికి
షాజహాను భూ
భుక్కునెడందలో నుడికిపోయిన నా
సులలోని రక్తపుంజాక్కులు,'

మరియు

'మొగలాయిరాజు తెలిగన్నులరాల్చిన బాష్ప
ధారలే పాదలి ఘనీభవించినవి,
ముద్దుల తాజమహాలు పోలికన్'

అని యూహాగాన మొనరించి యున్నాడు

మానవుని దృష్టియందు గన్పించినది, శిల్ప సౌందర్యము, కవిదృష్టియందు గన్పించినది, శిల్ప సౌందర్యమేకాదు, అంతకు మిన్నయగు, ఈ సుందర భవన నిర్మాణాశయమగు ప్రేమసౌందర్యము. ఆభవనము నందు చెక్కబడియున్న లతను, అపురూప లావణ్యమును చిందు విగ్రహములను, గాంచి, మన మానందించుచున్నాము. అధిక సౌందర్యవతియైన ప్రాణేశ్వరీ పరిరంభసుఖమున కాలము గడిపి, ఆకస్మికముగ నామెను గోల్పోయి, తొడిమ వదలిన పూవు వలె నిరాధారుడైన సులతానుని హృదయావేదనమును గుర్తించి, ఆ యావేదనమునందు తానును, ఒక భాగస్వామియై, కవి, బాధ ననుభవించుచున్నాడు. అందులకే, 'ఉడికిపోయిన నాడులలోని రక్తపుంజాక్కులు' నేటికిని తాజమహలు కట్టడమునందలి ఒక్కొక రాతిలో గానుపించుచున్నవని, కవి, కంటనీరొల్కుచున్నాడు. కోట్లకొలది ధనమును వెచ్చించి, పరరాజ్యములనుండి పనివారల రావించి, పదుల కొలది వత్సరములవరకు చూచువారి కానందము గొలుపు సుందరభవనమును భార్యసమాధిపై నిర్మించిన సులతానుని ప్రవిమల ప్రేమప్రభావమునకు కవి, పరమ్ముదితాంతరంగుడగుచున్నాడు. సులతానుని కంటి బాష్పములే తాజమహాలు పోలికతో పాదలి ఘనీభవించిన వనుటలో కవిహృదయమునం దెంత యావేదన మీ దృశ్యము కలిగించెనో విదితమగుచున్నది. కేవలము బాహ్యసౌందర్యమునే గాక, ఒక కట్టడమునందే కాదు, ఒక కావ్యమునందే కాదు, ఒక మానవునియందే కాదు, పరమేశ్వరుని సృష్టియందంతటను నిండియున్న యనిర్వచనీయమగు ప్రేమ సౌందర్యమును గూడ కవి, తాను రసార్ద్ర హృదయుడగుటచే, సామాన్యమానవునికన్న మిన్నగా గుర్తించి మానవాళికి పంచుచున్నాడు

ఎచ్చట ప్రేమ యవ్యాజమో, ఎచ్చట సత్యమఖండితమో, ఎచ్చట నీతి నిశ్చలమో, అచ్చట తన కావ్య వస్తువును, కవి, తిలకించును. తిలకించి, హృదయము పులకింప, మానవున కతీతమైన భావములతో తన రచనావైభవమును ప్రకటించును

ఒక ధనవంతుని యలరింప, ఒక సంఘమును సంతోషపరుప, ఒక ప్రత్యేక విషయమునకు ప్రచారము గావింప, వ్రాసిన కావ్యమునందు, మానవుని కన్న యున్నవిషయము తక్కువవాడై, కవి తన హృదయమును గోల్పోయి విహరించును. హృదయము లేని పద్యరచన రసవిహీనమైన ఫలము, సౌరభరహితమైన కుసుమము, వ్యర్థములు. అట్టి రచనను గావించువారు కవులు గారు, స్తోత్రపాఠకు లగుదురు!

అన్ని వేళల ప్రజాదరణను పొంది, జాతియొక్క నింపుగౌరవమును నిలిపి, విజ్ఞానమును ప్రకటించు రచనలు, భాషకే గాదు, మానవజాతికే యలంకారములు. తెనుగువాని భాగవత, భారతములు, వాని భాషను, వాని జాతివైభవమును, నాగరికతను, విజ్ఞానమును, నేటివరకు మరచిపోనీక నిలిపియుంచినవి. కవి మానవాళికొసంగుచేతి యీ రచనములను వెలయింప సమర్థులైనారు, అందులకే, చిరంజీవులై యలరుచున్నారు

అరిజననియంతలై యుగాల సామ్రాజ్యము నేలిన మహారాజులు మాయమైపోయినారు. సామ్రాజ్యములు సమసిపోయినవి. కోట్లకొలది ద్రవ్యమును వెచ్చించి, నిర్మించిన రమ్యహర్మ్యములు కాలపురుషుని దండాభిఘాతములచే విరిగి, విస్మృతివారాశిలో, విలీనమైపోయినవి. కాని—

'ఒరు లేయవి యొనరించిన
నరవర! యప్రియము తన మనంబునకగు తా
నొరులకు నవి చేయకునికి,
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్'

అను నీలమువంటి నీతిని ప్రకటించు, కవిరచనములు, కాలమును ధిక్కరించి, మానవజాతి నిలచి యుండువరకు వారి రసనాగ్రములపై ప్రబలి యుండి, మానవజీవితపథ నిర్దేశమున కనుకూలముగు విజ్ఞానకాంతిని, వెలార్చుచునే యున్నవి!

కవి చిరంజీవి, వాని రచన లనపహార్యములు

రక్తమాల



శ్రీ కోట సుందరరామశర్మ

"ఈ నాటికి మా అమ్మాయి సంబంధం నిశ్చయమైనట్లే, వదినా నిజంగా రెండు సంవత్సరాలబట్టీ తిరిగి తిరిగి, కాళ్ళకి వేళ్ళకి ప్రాణం వేసారి పోయిందంటే నమ్మండి. ఏమో పక్క వీధులలో వాళ్ళున్నారు. అమ్మాయిని తీసుకురావాలన్నా చెయ్యాలన్నా రైళ్ళకు డబ్బు పొయ్యక్కర్లేదు దొడ్డి వాకిట్లోంచి కేక వేస్తే వినపడేటంత దూరము—" అంటూ తన ఆనందాన్ని వెలిబుచ్చుతోంది పిచ్చమ్మగారు

"నారాయణరావు గారి కొడుక్కి గా—పిల్లాడికేమమ్మా నిక్షేపంలాంటి కుర్ర ఓ సిగరెట్టూ అదీ లేవు—దారే పోయి దారే వచ్చేవాడు ఈ మధ్య కొత్త పెద్దవాడయినవాడని పలకరించడం మానేశాడు గాని మొన్న మొన్నటి దాకా మా యింట్లో ఆడుకొంటూ ఉండేవాడే కొడుకమ్మా—ఏమో, పాపారావును చూసినప్పుడల్లా మా గోపాలుడే జ్ఞాపకానికి వస్తాడు. బ్రతికుంటే వాడూ యీ పాటికి యీ పాపారావుతో పాటు డాక్టరీ మూడో సంవత్సరం చదువుతూ ఉండే వాడు అయినా పెళ్ళి సంబంధపు మాటల్లో యీ ప్రస్తావన దేనికిలే—" అని కళ్ళు తుడుచుకొంటూ వెంకాయమ్మగారన్నది

సరోజకు పదహారేళ్ళు నిండినాయి. చిన్నప్పటినుంచీ కళ్ళు కొంచెం చిన్నవని వాళ్ళ చుట్టాలంతా ఆక్షేపించే వాళ్ళట గానీ యీడు వచ్చిం తర్వాత కాటుకరేఖల్లాగా విచ్చుకున్నాయి వాళ్ళ మేనమామ ఓసారి కోరిమురిపించి—ఏదో కాలాన్ని బట్టి హైస్కూలు ఫైనలు దాకా సుబ్బారావుగారు కూతురికి చదువు చెప్పించాడు గాని ఆపైన తన తల్లి రామాయమ్మగారు ఆడపిల్లలకు, పెద్ద చదువులు చదివించడం దేనికని అనడంచేత మాన్పించి యింట్లోనే తెలుగూ, సంస్కృతం, హిందీ బాగా చదివిస్తున్నాడు. నాయనమ్మ చచ్చిపోయి సంవత్సరంన్నరయింది—సంవత్సర మాసికం కాబట్టి పెళ్ళి చెయ్యడానికి వీల్లేదన్నారు కాని సంబంధాలేవో చూస్తూనే ఉన్నారు సుబ్బారావుగారూ పెద్ద స్థితిపరుడు కాడు. ఏదో బ్యాంకులో ఇచ్చే ఎనభై రూపాయల జీతంతోనూ, తండ్రి ఇచ్చి వెళ్ళిన రెండెకరాల పంటతోనూ, కుదిమట్టంగా సంసారం చేస్తున్నాడు నిజంగా సరోజను కాలేజీలో చేర్పిస్తే మాత్రం జీతం నాతం కట్టేటప్పటికి తట్టుకో లేకపోయేవాడే

సుమారు వందపై చిల్లరదాకా కూతురు సంబంధం పరిశీలనం క్రింద ఖర్చుపెట్టి ఉంటాడు, సుబ్బారావుగారు రెండు సంబంధాలు కుదిరినట్టే కుదిరాయి కాని తాంబూలాలు పుచ్చుకోవడానికి వస్తామని ఎందుకో ఎగగొట్టారు ఎందుకో ఏమిటి అంతకంటె కట్నం ఎవరో ఎక్కువిస్తామంటే, ఏదో పాత కొప్పాలవారి ఆశపడి మూడు వందలు ఇస్తేకాని పెళ్ళికి రానంటున్నదని ఒక పెళ్ళి కొడుకు వారన్నారు అసలు కట్నమే యివ్వనా మాట పడిపోగా— అసలు కంటె వడ్డీ ప్రియమైనట్లుంది—పాపము— పాప మేమిటి లెండి—ఆ అబ్బాయికింకా ఏ సంబంధం కుదరలేదుట నత అలాగు అంటారేగు, ఎక్కడి కక్కడికి ఎక్కువ కాబట్టాలనే ప్రతిఘటనదూరము— వరపక్షం వాళ్ళన్న మాట—సరే ఇంకో, రెండవ వాళ్ళు సుబ్బారావుగారు విదకరాల పొలం పిల్లాడి పేర పెట్టాలనీ, రెండు వేలయినా ఒంటికి పోగే లాభం లేదని ఎవరో మధ్య పుల్లలు పెట్టడం మూలాన వదులు కొన్నారు వాళ్ళు వదులుకొనే ముందిదయింది లెండి—సంబంధం వదులుకొన్న కలకల్లా మళ్ళీ చీకం తిరిగి వాళ్ళు పోయినాక

సరోజ అడిగింది "నాన్నా, అమ్మకేదో ఉంది. అర ఎకరం పొలమేనా" అని. అప్పుడమ్మ, మా కొరి

మీ అమ్మ పెళ్ళినాటే పసుపుకుంకం క్రింద అరఎకరం రాసిచ్చాడు మీ పెద్దమ్మకు అంతే, పిన్నికి కూడా అంతే—సరోజ అంది "ఐతే ఐదెకరాలున్నదని పుకారు ఎవరు పుట్టించారు" అని అంతా వట్టి మాయ అనుకో అమ్మా, లోపల పలుగాకులున్నాడు సుబ్బారావు

సరోజకు నిజంగా పెళ్ళి కొడుకులు ఈ కట్నాల కోసం చేసే బేరాలు, తిరిగి పోవడాలు చూస్తే ఆశ్చర్యం కల్గిస్తోంది—ఒకనాడు సావిత్రీ ఉపాఖ్యానం చదువుతూ "అమ్మా, మా నాన్నగారూ, సత్యవంతుని తండ్రేమో రాజ్యం పోగొట్టుకొన్నవాడు—సావిత్రి తల్లిదండ్రులు మహారాజులైనా సత్యవంతునికిచ్చి పెళ్ళి చేశారు సత్యవంతుడు ఏం కట్న మడిగాడు?" పిచ్చమ్మ అంది

'తల్లీ, అవన్నీ సత్యకాలపు రోజులు ఇది కలియుగం కనకనే, బుద్ధు లిట్లా ఉన్నాయి గనుకనే కరువు లిట్లా మండిపోతున్నాయని'

ఉండడానికైతే పట్నవాసమేగాని సుబ్బారావుగారిది సామాన్యపు సంసారం కావడంవల్ల ఇంట్లో అందరిమాటలూ, నడవడీకూడా తెలుగుమీరినట్టుండవు. పాపారావుతండ్రి నారాయణరావుకీ సుబ్బారావుగారికీ ఎంతో స్నేహం నారాయణరావుగారు రోజూ ఇంగ్లీషుపత్రికా, తెలుగుపత్రికా కూడా తెప్పిస్తాడు సుబ్బారావుగారు రోజూ ఉదయం వెళ్లి వాళ్ల వరండాలో కూర్చొని ఒక అరగంట పత్రికలు చదివివస్తాడు.

నారాయణరావు "ఏమండీ సుబ్బారావుగారూ, మీ అమ్మాయిని కాలేజిలో చేర్పలేదేమో, మంచి పని చేశారు ఈ పెద్దచదువులు చదివిన అమ్మాయిలకు పెళ్లిళ్లు కావడం కష్టంగా ఉందండి ఈమధ్య హిందీరాష్ట్రపరీక్షో ఏదో ప్యాసయిందటగా.

ప్రక్క గదిలో ఉదయమే కాలేజికి పోవలసిన "మెడికో" పాపారావు బూటువేసికొంటూ ఈ మాటలు విన్నాడు పరధ్యాన్నంగా ఉండి ఫౌంటెన్ కలము మర్చిపోయి వీధులోకి వచ్చాడు సుబ్బారావుగారన్నారూ, "ఏమోయి, పాపారావు, చదువు హడావుడి ఎక్కువగా ఉన్నట్లుంది. బాగా చదువుతున్నావా! ఎక్కడా కనపడటంలేదు?" పాపారావు నమ్రతతో అన్నాడు "ఏమిటోనండీ, ఇంటర్ చదువుతున్నంతకాలం చాలా విశ్రాంతి ఉండేది కానివ్వండి, ఈ మెడికల్ కాలేజికి వచ్చాక కోర్సులన్నీ ఒక్కసారిగా పెరిగిపోవడంచేతా, దానిచేతా, బాగా చదువకపోతే లాభంలేదని ప్రొఫెసర్లు చెప్పడంచేతా, ఎప్పుడూ కాలేజీ, ఆసుపత్రి, ఈగోడతో సరిపోతోందండి" అంటూ చేతిగడియారం వంక చూచాడు "పాపం టైమయినట్లుంది, వెళ్లిరా నాయనా" అని సుబ్బారావుగారన్నాడు వస్తానండీ అని గబగబా బూట్లుచప్పుడవుతూ, పాపారావు వీధులోకి వచ్చాడు అప్పుడే దొడ్డివాకిలి తీసి సరోజ వంకాయలు అమ్మేవాడెటుపోయాడో చూస్తోంది పాపారావును చూసి కొంచెం సిగ్గుపడి తలుపు వెనక్కు వచ్చింది పాపారావు కూడా సరోజను చూశాడు గాని జేబు తడువుకొని ఫౌంటెన్ కలము లేకపోవడం మూలాన వెనక్కు ఇంటివైపు తిరిగాడు బూట్ల చప్పుడు ఆగిపోవడంచేత కుతూహలంతో సరోజ మళ్లా దొడ్డిగుమ్మంలోంచి వీధిలోకి తొంగిచూచింది. పాపారావును నిజంగా ఈమధ్య సరోజ చూడడం పడనేలేదు నాయనమ్మ పోయిన నక్షత్రం మంచిది కాకపోవడంచేత దొడ్డి వాకిలి తీసుకువెళ్లడమూ అందుచేత ఆ వాకిళ్ని అర్నెల్లు కట్టిపెయ్యడమూ జరిగింది ఇంతలోకే వానకాలంలో వచ్చిన ఉప్పెన గాలికి దొడ్డిగుమ్మం కూలిపోవడమూ, అది బాగు చేయించడానికి ఇదిగో అదిగో అంటూ ఆలస్యం చెయ్యడమూ జరిగింది పాపం సుబ్బారావుగారు నిత్యమూ పత్రిక చదువుకోడానికి వీధి అంతా తిరిగి వెళుతున్నాడు బాగుపడ్డదాకా దొడ్డిగుమ్మంలో నాపాలుపాతి మూసిపెట్టుకున్నారు కొత్త పంటలో డబ్బు మాడుకొని ఏదో మళ్లా నిలబెట్టాను గుమ్మము సుబ్బారావుగారి కోరిక పదిహేనురోజుల క్రితమే. పెళ్లి సంబంధాలవాళ్లెవరైనా వచ్చి చూస్తే దొడ్డి గుమ్మము పడిపోతే, ఇంకా పెట్టించడానికి కూడా గతిలేదనుకొని పోతారేమోనని పిచ్చమ్మ నాలుగు వెల్లబట్టి పాపం అంటూనే ఉంది ఇప్పటికిగాని పడలేదు గుమ్మం బాగుచేయించడం

"ఎంత పాడు గదిగాదు, పాపారావ్, కొంచెం లావుకూడా ఎక్కువట్లున్నావే" అను

వుంది అయోమయంగా సరోజ. ఎందుకనో అభిమానం కూడా ఉదయించింది పాపారావంటే ఆమె మనస్సులో నిజంగా పాపారావు ఆమె అనుకొన్నంత పొడుగూ ఎదగలేదూ, లావూ ఎక్కలేదూ మాటూ, బూటూలో ఉన్నమాదిట్ట మనకనించి చూస్తే అలా అనిపించింది సరోజకు, అంతే— పాకెట్ పెట్ తీసుకొని రెండు నిముషాల్లో పాపారావు మళ్ళా వీధిలోకి వచ్చాడు. సరోజ ఇంకా అక్కడే ఉండడం చూశాడు చిరునవ్వు అతని పెదవులమీద తొంగిచూచింది సరోజ పమిట సర్దుకొంటూ ఏం పాపారావూ అని నోటిదాకా వచ్చిన మాటలూ మింగుకొంది ఇంకా కాస్సేపు పాపారావు లేన వంకచూస్తే ఏమైనా అనేదో ఏమో మనకు తెలీదుగాని, పాపారావు గడియారంవంక చూచుకొంటూ, తలవంచుకు చరచరా నడచిపోయినాడు—

ఈడవచ్చిన పిల్లవు, అటూ ఇటూ తిరక్కూడదమ్మా అని తల్లి అంటూఉండడంచేత సరోజ ఎప్పుడూ సాధారణంగా ఇల్లుకదలి వెళ్ళదు పాపారావు మ్యునిసిపల్ స్కూల్లో ఐదో క్లాసు చదువుకొనేటప్పుడు తానక్కడ రెండో క్లాసో మూడో క్లాసో చదువుకొంది అప్పుడింతోకలిసి ఆడుకొన్నారేమో కాని అతడు మగపిల్లల బళ్ళోనూ, నాలుగో క్లాసునుంచీ తాను ఆడపిల్లల బళ్ళోనూ చేరి చెరో ప్రక్కకు బళ్ళకి నడుస్తూ ఉండేవారు పైగా ఇంటర్ అతడు సొంతఊళ్ళో సీటుదొరకని కారణంచేత మేనమామల ఊళ్ళో చదివాడు—

పాపారావు ఒకనాటి సాయంత్రం ఇంటికి వచ్చాడు నారాయణరావు భార్యతో అన్నాడు— సుబ్బారావుగారికి కూతురు సరోజను మన పాపారావుకి ఇద్దామని ఉందట. తాను అడగడానికి ఏడియపడి బాగుండదు కూడాగా మరి—వెంకట్రామయ్యచేత అడిగించాడు ఏమంటావు? కట్నం ఏం పెట్టగలడూ, పాపం పైగా మన అబ్బాయి ఏమంటాడో" అన్నాడు—పాపారావు కాలేజీలో మీటింగుఉండి చీకటిపడి ఇంటికివచ్చి వరండాలో నిలబడ్డాడు. తలుపువేసుంది. నిలబడ్డా మనుకొంటూంటే లోపల్నుంచి యీ మాటలు వినిపించాయి. ఉత్కంఠంతో తల్లి ఏమంటుందోనని తలుపుదగ్గరే నిలబడి వింటున్నాడు. తల్లి అంటున్నది తండ్రితో, ఏమో, మనం ఇచ్చేశ ఏ నాలుగువేలో ఎవరిదగ్గర్నా పుచ్చుకొంగానే, సరా, లేవు మన లేకను ఇచ్చుకోవద్దూ, ఇస్తారనుకోండి ఎవరు పడితే వాళ్ళే అయినా అబ్బాయికి యీ నాడీ వడిసారం పండొమ్మిదివెళ్లాయో లేదోను" అంది. "అదేమిటే ఇరవైయొకటి వచ్చిందే" అన్నాడు తండ్రి మరి కట్నం ఏం ఇవ్వగలరని అన్నాడు వెంకటరామయ్య "పిల్లవాడికి పిల్లా, పిల్లకు పిల్లవాడు కట్నమూనూ మన సుబ్బారావు ఏమివ్వగలడూ పాపం ఏదో వెయ్యి వరకు కనుక ఇస్తామన్నాడు ఒకరికి మహా ఐతే ఇప్పుడు ఇంకో అయిదువందల ఇవ్వగలడేమో అన్నాడు వెంకట్రామయ్య" అని తండ్రి

తల్లి రెండైనా ఇవ్వడుటండీ?

తండ్రి అసలు సంబంధం నీకు నచ్చిందా, ముందు?

తల్లి సరోజ కేమి, చక్కని చుక్క మెట్రిక్కు ప్యాసయిందట—

రాష్ట్రహిందీ కూడా అయిందట

ఇంతకూ అబ్బాయి ఏమంటాడో?

తండ్రి అన్నట్టు వీడింకా రాలేదు?

తల్లి కాలేజీలో ఏదో మీటింగుంది అన్నాడు ఈపాటికి రావలసిందే చూడండి, వస్తూఉంటాడు

తండ్రి తలుపుతియ్యబోతుండగానే పాపారావు వీధిలోంచి అప్పుడే వస్తున్నట్లు నటించి, ఏం నాన్నా ఎక్కడికి అన్నాడు ఎక్కడికి లేదురా, నాయనా నీ వింకా రాలేదని మీ అమ్మ ఇదవుతూంటే, వస్తున్నావేమో అని తలుపుతీసి చూస్తున్నా నూరేళ్లు ఆయుస్సు అంటూ తల్లి కూడా వచ్చింది

* * * * *

"వరే, అబ్బాయ్, సుబ్బారావుగారమ్మాయి సరోజను ఎరుగున్నావురా" అన్నాడు నారాయణరావు ముందు పాపారావు సిగ్గువచ్చి తల వంచుకొని మాట్లాడకుండా కూర్చొన్నాడు గానీ, తండ్రి "ఏం రా, ఎరగవూ" అనేసరికి "ఎరక్కేం" అన్నాడు పక్కలు వేస్తూఉన్న తల్లి వచ్చి "సరోజను పెళ్ళిచేసుకొంటావుట్రా, అబ్బాయీ" అని అడి

గింది. "ఏమిటా, మీ యిష్టం" అన్నాడు అమాయకుడు పాపారావు కట్న మెంతనలేదు అంతకంటే చదువు కొన్నది కావా లనలేదు తండ్రి అన్నాడు "ఏమిటా నాయనా, ఈ కాలేజి చదువులు చదివిన పిల్లల్ని ఇష్టామని వస్తున్నారు గాని మీ అమ్మ అంత చదువు కొన్న కోడళ్లు వద్దంటోంది" తల్లి అందుకొంది "సరోజమాత్రం చక్కనిది కాదా, చదువుకోలేదా! ఇంగ్లీషూ, హిందీ, సంస్కృతమూ వచ్చుట తల్లి పిచ్చమ్మ అన్ని పనులూ నేర్పింది ఎప్పుడయినా పనిలేక—అలా వెళ్లటమే లేదు ఈమధ్య వాళ్ల దొడ్డి వాకిలి పడిపోయినదగ్గర్నించి—చుట్టుతిరిగి వెళ్లలేక "రా, అత్తా, కొత్తగా రావటం మానేశావు" అని చాప పట్టుకొని వచ్చి వేస్తుంది కుట్టిన అల్లిక రుమాలు చూపించింది మల్లెపూలదండ ఇచ్చింది, ఓనాడు ఏం చక్కగా ఉందని చెప్పనూ,"

"పాపం, చక్రపాణయ్యతో ఏ సంగతీ లేపు ఎయ్యం చెప్తావన్నాను ఏం, ర అబ్బాయి మరి నీ అభిప్రాయం చెప్పు" అన్నాడు తండ్రి "వాడొప్ప కున్నట్టే, చిన్నవాడు వాడికేం తెలుసు" అంది తల్లి తండ్రి అన్నాడు "అలా కాదు, వాడి నోటివెంట కూడా విందామని పోనీ సరోజను సావిత్రీవ్రత ఓనాటు ఆ ముక్క కూడా అడగమన్నాడు చక్రపాణయ్య" అన్నాడు తండ్రి. తలవంచుకొని నేల చూస్తూ అక్క ర్లేదు" అన్నాడు పాపారావు నిజంగా పాపారావు పాత కాలం వాడు, మరి ఒప్పుకొన్నట్టేనా అన్నాడు తండ్రి "వివాహమైతే సరే" అని పుస్తకం వంక చూస్తూ, పేజిలు తిరగవేస్తూ అన్నాడు పాపారావు "రండి వాణ్ణి చదువుకోనివ్వండి, ఇంకో నెలకు పరీక్షలుట" అంది తల్లి

*   *   *   *

పైన చెప్పినట్లు పాపారావుకీ సరోజకూ సంబంధం నిశ్చయమైంది—పరీక్షలయిన తర్వాత వైశాఖ శుద్ధంలో ముహూర్తం పెట్టారు జాతకాలు చూపించాలని పిచ్చమ్మ అంటే సుబ్బారావుగారు సిద్ధాంతి గారింటి చుట్టూ నాలుగు మాట్లు తిరిగి, చాలా బాగుం దన్నారు, సిద్ధాంతిగారన్నాడు పిచ్చమ్మతో

పెళ్ళి నాటికి గులాబి పూలదండ స్వయంగా గుచ్చి పాపారావు మెడలో వెయ్యాలని సరోజ నిశ్చ పోస్తూ మొక్కలు పెంచుతోంది చక్కగా. సరోజ మంచి ఉత్సాహంతో సంస్కృతమూ, హిందీ చదువుతోంది

సావిత్రీవ్రత వ్యాఖ్యానం అంటే ఎందుకో సరో జకు మొదటినుంచీ ఇష్టం సత్యవంతునితో బాటు సావిత్రి కూడా అడవికి వెళ్ళింది సత్యవంతునికి తలో నొప్పి వచ్చింది కట్టెలు కొట్టటం ఆపి తేని సావిత్రి తొడమీద తలపెట్టి పడుకున్నాడనే ఘట్టం చదివి ఎంతో పిఛ్ మనస్సులో ఇదయింది పాపం.

*   *   *   *

పాపారావుకు ఎందువల్లనో సన్నిపాత జ్వరం తగ్గ ముఖమే లేదు ఇంకా ముహూర్తం పది రోజు లుంది పోనీ ప్రాణంలో నెయ్యవచ్చునను కొన్నారు పెద్దవాళ్ళు, సాక్ష్యం కూడాను సరోజకు ఎంతో దిగ లుగా ఉంది మూడో వారంలో తగ్గుతుందని డాక్టర్లు ఆశలు పెడుతున్నారు సుబ్బారావుగారు రోజూ ఉదయమూ, సాయంత్రమూ ఎలా ఉందో అని కను క్కొని వస్తూనే ఉన్నారు

మూడవవారం తగ్గినట్లే తగ్గి రేపు ముహూర్త మన్న రోజుకు క్రితం రోజు సాయంత్రం సంధి పుట్టిందిట పాపారావుకు ఏముందీ, తెల్లవారలేదు ఆయింది

*   *   *   *

పురోహితుడు మన ఆచారాలను పనికిరావన్నా తోటి మెడికల్ విద్యార్థులు గులాబిదండలు తెచ్చి శవానికి వేశారు సాయంత్రం మూడుగంటలకు గాని శవము ఎత్తటం జరగలేదు "ఇంకా నయము పెళ్ళ యింది కాదు—సరోజ గొంతుకోసినవాళ్ళ మయ్యే వాళ్ళం" అంది పిచ్చమ్మ వెంకాయమ్మ వీధివాకిట్లో సుబ్బారావుమాత్రం శవం కదలిందాకా ఉండి, నూతిదగ్గర స్నానంచేసి గదిలోకివచ్చి బట్టలు కట్టు కొంటున్నాడు

కొంచెంసేపటికి ప్రక్క ఇంటి రామారావు, చంద్రశేఖర్ పరుగెత్తుకు వచ్చి సుబ్బారావుగారూ, సుబ్బారావుగారూ మీ సరోజ గులాబిపువ్వులదండ పుచ్చుకొని వీధిలో పరుగెత్తుతోందండోయ్" అని కేక వేశాడు

సుబ్బారావుగారింకా బనీను తొడుక్కుం టున్నాడు అల్లాగే వీధిలోకి వచ్చారు కంగారు

పడి పిచ్చపువ్వు సరోజ శవంలో ఉంటేనా అని వణుకుతోంది—అదు వీధిలో కాదండీ, బిసెంటు రోడ్డు మీద. పాపారావును ఆ దారినే తీసుకువెళ్లారు" అన్నాడు రామారావు.

సుబ్బారావుగారు వచ్చేసరికి బిసెంటురోడ్డు చివర మలుపులో జనమంతా గుంపుగా ఉన్నారు పోలీసువాళ్ళిద్దరు జనాన్ని చెదురుతున్నారు పాపారావు శవానికి తానూ ఒక దండ వేద్దామని సరోజ ఉత్సాహం ఏ మెడికల్ విద్యార్థికైనా ఇచ్చి శవంమీద వేయిద్దామనుకొంది మెడికల్ విద్యార్థులంతా పాపారావు శవంతో బాటు వెళ్లుతున్నారు శవం ఒక వంద గజాల దూరంలో ఉంది

మలుపులో పరుగెత్తుతున్న సరోజను ఒక లారీ ఢీకొంది సరోజ దెబ్బకు మూర్ఛపడిపోయింది. చేయిమాత్రం ఆ గులాబిదండను విడవలేదు. ముఖం అంతా కొట్టుకుపోయింది లారీచక్రం పరుగెత్తించి వెళ్ళిందన్నారు కొందరు. ఏమైనా ముఖం, వక్షఃస్థలం, అంతా రక్తమయమైపోయింది. లారీచక్రం ఆమె మీంచిపోలేదని పోలీసు అన్నాడు చల్లనినీరు దెచ్చి ముఖంమీద చల్లారు కొద్ది కళ్లువిప్పి "పాపారావు ఈ దండ" అంది సరోజల సుబ్బారావుగారి మాటలంటూంటే అక్కడికి వచ్చి చేరుకొన్నారు బండిలో వేసి ఆస్పత్రికి తీసుకొనిపోవాలని ఒక రిక్షా తీసుకువచ్చారు ఇంతలో కొ మెడికల్ విద్యార్థులు ఆ గలభా విని వెనుకకు వచ్చారు ఒకడు సరోజ స్థితిచూచి పెదవి విరిచాడు ప్రక్కనున్న మరొక మెడికోవంక చూచాడు అప్పటప్పటికే సరోజ శ్వాస తగ్గింది-కాని చేయిమాత్రం గులాబి రక్తంతో తడిసిన పూలమాలను వదలలేదు

శవం అక్కడ నిలిచిఉంది. రిక్షా ఆ దారినే ఆసుపత్రికి పోవాలి అందాకా వచ్చేసరికి సరోజ ఊపిరి అనంతాకాశంలో కలిసిపోయింది ఒక మెడికో ఆమె చేతిని పాపారావు శవంమీదకి లాగి, చేతిని విదల్చగా, రక్తమాల పాపారావు శవాన్ని అలంకరించింది



సముద్ర ఘోష



శ్రీ బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి

ఈ యావేదన కంతులేద ఒకనాడేని! తమోధూమ మా
లాయంత్రంబున నామనస్సు కొనలెల్లన్ బట్టి బంధించి నా
రోయీ! ఓయి దయామయా! కృపణులేరో;—మాటలే పైకిరా
నాయానంబగు! పాటలెక్కడిక! దృశ్యాదృశ్య భావాళిలో!!

ఏవో అందని క్రమాని పండులకు అర్రెత్తన్ వృథాయాసముల్
గావా! ఎందుకు ప్రాకులాడెదరొ! ఏకగ్రీవ రావస్రవ
ద్ద్యావా భూములు కాహళం బులిటు లూదన్ బాధిరోద్బోధనే
నా!? విద్యున్నయనాల శోణితపు సాయంసంధ్యలేనా!? నిశల్.

ప్రాతర్ముగ్ధనవారుణాగ్రకిరణ ప్రత్యుద్గమాంభోజకే
ళీస్రావాంతర వేదనా మధుశలాకల్ నన్ను కవ్వించునా!!
చేతస్స్యంది మ్రదుప్రకాశసుమమాస్నేహాంతదృక్కోణ వీ
ణా తంత్రీవిధురోజ్జ్వలస్వరములేనా! నన్ను నవ్వించునా!!

గుండెను విప్పి, గొంతుకను కొంచెము కొంచెముగా విదల్చి, నే
కండగలట్టి గీతములు గానముజేయగ వద్దటంచు నై
దండను బట్టి ఆపిరిగదా! మథితోగ్ర సముద్రతాండవో
చ్ఛందము నామనోంతరము సాగరగర్జలు సల్పదా ప్రభూ!

పీడితమానవావసుమియిది! భూతదయార్ద్రభావ మా
మ్రేడితమై స్వతంత్ర మధురీకృతరాజన ముర్విపండునో!
కూడికలేని లెక్కలను కూడుడమన్న మహాశలో, నిరా
శాడమరంబు రెక్కలను చాచిన శాంతికి ప్రాంత మెప్పుడో!!

నాకంఠంబున ఈవిషాదరుతులే నగ్నంబులై—భగ్నముల్
నై—కాంతాప్రియసమ్మితంబులయి, ఏలా పొంగునో! నాకు నా
కేకాదర్శము! అంతులేని అదయాకాశంబుపై కోపము
నో! కారుణ్యమొ! తేలుదారికృతులన్ దోసిళ్లతోతున్ విభూ!

నాకు తలంపు గల్గు, కవనప్రవణాశ్వగతిస్సపత్నని
ర్వ్యాకమునన్, విఘాతశబలాతి దిగంత తరంగభావకృ
న్నాకములన్; పయోదరఘృణా నవహాసపరిరంభగుంభనో
త్సేకమునన్, స్వతంత్ర పరిణాహ జనాభ్యుదయాశయంబులన్

ప్రాణసుధ

★

క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును, కండపుష్టి నిచ్చును

మెదడుతో పని చేయువారికి ఆత్మమిత్రము.

పక్షవాతమునకు అమోఘమయిన ఔషధము

క్షీరబల (101 సార్లు ఆవర్తితము)

ఆయువీరము

వాడిచూడుడు, తృప్తిచెందుడు.

★

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు

నెం. 107-108, బ్రాడ్వే, మదరాసు.

లోకప్రసిద్ధిపొందిన

పి. వి. రాజన్ అండ్ కంపెనివారి



శ్రేష్ఠమైన మదరాసు నశ్యం

R. S. సుగంధ ముక్కుపొడి

అన్నిటిలో సాటిలేనిది.

ధర వివరములకు వ్రాయుము.

తయారు చేయువారు —

పి. వి. రాజన్ & కంపెని,

అరక్కోణం, Arkonam, N A Dt

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహ మచ్చలు, సెగ. నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితము.

జి. ఎ. రెడ్డి అండ్ కో

(రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము"

గోపాలపురం, తూ. గో. జిల్లా.

[illegible]రామేశ్వర లేహ్యం

ఇది రక్తవృద్ధిని చేయు విలువ గల వస్తువులచే తయారు చేయబడినది. మేహములు, నిస్సార నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగు వాటిని ఖండించి, మంచిబలమును వీర్యపటుత్వమును కలిగించుటలో అద్భుతమయినది. అనేక సర్టిఫికెట్లు గలవు. 2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 2/-

పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెని

ఆయుర్వేదసమాజం

[illegible] (గుంటూరు జిల్లా)

హిందుస్తాన్ కో-ఆపరేటివ్

ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

(హెడ్డాఫీసు—కలకత్తా)

నమ్మకమునకు, స్నేహపూర్వకమైన లావాదేవీలకు పేరొందిన కంపెనీ. గత 44 సం॥ల ప్రజా సేవలో సొసైటీ సంపాదించిన గొప్ప ప్రజాదరణకు యీ అంకెలే ప్రబల తార్కాణము.

1950 లో పూర్తి చేసిన వ్యాపారం—	రు	**13,75,00,000**
1949 లో అమలులో వున్న మొత్తం భీమా	రు.	**69,73,23,218**

ఆంధ్ర జిల్లాలలో సొసైటీ యేజంట్లుగా పనిచేయుదలచి సమర్థత గౌరవముగలవారు విజయవాడలోని సొసైటీ బ్రాంచి ఆఫీసుకు వ్రాయగోరెదము.

హిందుస్తాన్ బిల్డింగ్సు, ★ **ఐ. కె. రాయ్,** బ్రాంచి సెక్రటరీ,

పో శా నెం 12, బకింగ్ హాంపేట పోస్టు, **విజయవాడ**

బాధపడు సహోదరీ మణులకు బుద్ధిమతి



స్త్రీల ఆనందానికి

స్త్రీసుధ

ఒక సీసాకు
1 రూపాయి 4 అణాలు

చంటిపిల్లలకు— లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను 'ఉదరాంతకి' అతిశీఘ్రముగా నివారణ చేయును మరియు సమస్త అనాసలు అనగా విరేచనము కాకపోవుట, బద్ధముగాను అగుట, అజీర్ణము, ఆసనమునందు పుండ్లు నివారించును

గర్భిణీస్త్రీలు— సుఖ ప్రసవముగా ప్రసవించుటకు, ఆరోగ్యసంతానము కలుగుటకు 'అమృతసంజీవిని మాత్రలు' ప్రఖ్యాతిగాంచినవి కాళ్లు, వికారములు, సోమరితనము, నిస్సత్తువ తగ్గించి ఉత్సాహము కలుగచేయును.

స్త్రీల బుతుశూలలను మా శతమూలికాది లేహ్యము తాంబోందు ఘంటాపథముగా నివారించి సంతానమును కలిగించును.

శ్రీ భుజంగ రాయ వైద్యశాల, 18

ప్రొప్రయిటర్సు: పి. పేరయ్య & సన్సు

తాళ్ళరేవు, తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రకవులు - ఏకకథావృత్తగ్రహీతలు



శ్రీ శిష్టా రామకృష్ణశాస్త్రి

ప్రతి భాషయందును వివిధకాలములలో నాయా దేశజనుల యాదరాభిరుచులనుబట్టి వివిధరూపముల వాఙ్మయము నిలచును. సంఘమున శ్రవణాసక్తి యున్నప్పుడు పురాణ ప్రబంధాది శ్రవ్యకావ్యములను కవులు రచింతురు. మఱియొక కాలమున నా జాతియే గానముపై నభిమానము చూపుచో నా కథావస్తువునే యొక ద్విపదరూపమున రచించి కవులు రాగాభిరుచినిగూడ వృద్ధిచేయుదురు. ఇంకొక కాలమున నా సంఘమే దృశ్యవాభిలాష గలిగియున్నచో నా కథావృత్తమునే కవులు నాటకములు, యక్షగానములుగా రచించి ప్రజల మెప్పు నాకర్షింతురు. ఒక్కొక్కప్పుడు ఆ కథనే దండకరూపమునగూడ కవులు రచించుట గలదు. ప్రస్తుత కాలమునవలె పత్రికోత్సాహము పెరిగినప్పుడా కథావిషయమే నవల, కథానిక రూపములు తాల్చును. ఈ విధముగ కవిగూడ నా సంఘమున నొక వ్యక్తి యగుటచే, నా సంఘమందలి సారస్వతాభిరుచులు తనయందుగూడ సమానముగా నుండును గాన, నా యభిరుచులకు ప్రతినిధియై యా యభిరుచులనే ప్రతిపాదించును. ఇట్లు సాంఘిక పరిసరములకు, వాతావరణమునకు వశ్యుడై కవి తదనుగుణముగ నొక్కొక్కప్పుడు పురాణ రచయితగను, ప్రబంధ కవిగను, నాటక కర్తగను, కథకుడుగను మారిపోవుచుండును. ఈ రీతి కవి సంఘమునకు వశ్యుడై, సంఘమునకు ప్రతినిధియు, మార్గదర్శకుడు, నుపదేష్టయు గూడ నగుచున్నాడు. ఇందుచే కవికి దేశకాలాభిరుచులను బహు జాగ్రత్తతో పరిశీలింపవలసిన యావశ్యకత యుండును.

సామాన్యముగ నొకదేశమున నొక్కొక్క కాలమున ప్రాముఖ్యమునొందిన వాఙ్మయశాఖ మఱియొక కాలమున గౌరవము నొందదు. ఎందుకన నా కాలమందలి సారస్వతాభిరుచులు సంఘమున నీ కాలమున మారిపోవుటయే. ఇదియొక గొప్ప విచిత్రము. సంఘముతోపాటు, సంఘమందలి యితరాభిరుచులవలె, సారస్వతాభిరుచులకు జననము, వభివృద్ధి, పతనము గూడ నుండును. ఒక యభిరుచి మహోత్సాహముతో విజృంభించుచున్న కాలమున సామాన్యముగ మఱియొకవిధమైన యభిరుచికి గౌరవముండదు. ఒక రుచిని సంపూర్ణముగ, సంతృప్తికరముగ ననుభవించిన తర్వాత సంఘమునకు దానిపై నిరాదరణయును విరక్తియు క్రమముగా నసహ్యతయు దోచును. ఇదియే యభిరుచికి పతనము. ఇట్టితఱి నూతనాభిరుచులపై నాశలు ప్రాకును. క్రొత్తయొక వింత, ప్రాతయొక రోత కదా! నూతనాభిరుచులు విదేశసంఘముల తోడి సంపర్క ప్రభావముననైన బయలుదేరవచ్చును లేదా కవి ప్రతిభవలననైన గావచ్చును. ప్రతిభావంతుడైన కవి వితయ లనుసరింతురు. ఈ సందర్భములో నొకరి నొకరనుకరింతురు. మఱికొందఱు స్పర్థచే నొకరు సృష్టించినదానినే మఱియొకరు మరల రచింతురు. ఆంధ్రవాఙ్మయమున కావ్యరచన చంపూమార్గమున నుండగా, సర్వజన సామాన్యముగా నుండుటకై యపూర్వపద్ధతిని ద్విపదలో కావ్యరచనను ప్రారంభించిన పాల్కురికి సోమనాథుని వైఖరి ప్రతిభావంతమైనదే. ఈతని ననుకరించియే రంగనాథ రామాయణాదులు ద్విపదలో వ్రాయబడినవి. భాస్కర యొజ్జా ప్రెగ్గడలు రామాయణమును రచించుటయు, వాచన యొజ్జా ప్రెగ్గడలు హరివంశమును వ్రాయుటయు, సమీపకాలవర్తులగుటచే, సారస్వతస్పర్థవలన నని భావింపవచ్చును. అద్యతనకాలమున సంస్కృత నాటకములను పలువు రాంధ్రీకరించుట లేదా! అప్పు యేక కథావస్తు పరిగృహీతలైన కవుల రచనలలో దమ ప్రతిభావ్యక్తి భేదమునుబట్టి కొంతకొంత భేదము గనబడును. అందుచే వివిధ రూపములతోడను, భిన్నకవులచేతను రచింపబడిన యేక కథావృత్తమునే సంఘము చదివి యందందుగల సుగుణముల నభినందించును. ఇది వాఙ్మయాభివృద్ధికి కారణమగుచున్నది.

ఒక్కొక్క మరియు విశేష జనాదరపాత్రమై నట్టి అత్యధిక ప్రతిపాదితములైన కథావస్తువు నాశ్రయించి పలువురు కృతిపతుల కోరి కవులచే కావ్యములను వ్రాయించుటయూ, వివిధ మండలములలో వివిధ కవులు, వివిధ రూపములలో నభిమానపాత్రమైన యేక కథావస్తువు నాశ్రయించి కావ్యముల రచించుటయు గలదు. ఏక కథావృత్తము గల బహు కావ్యములవలన సంఘమున కా కథయందెట్టి యాదరాభిమానములు గలవో స్పష్టమగుటయే కాక, యా కాలసంఘమందలి నైతికదృష్టియు, రసజ్ఞతయు విశదమగును. సంస్కృతమున వాల్మీకిమహర్షి రామాయణమును రచింపగ సంస్కృతకవు లనేకులు చంపువులుగ, మహాకావ్యములుగ, నాటకములుగ వ్రాసిరి. రామకథావృత్తమును గ్రహించి భాస మహాకవి ప్రతిమాభిషేకములను, భవభూతి మహావీరచరిత్రము, మురారి అనర్ఘరాఘవమును, జయదేవుడు ప్రసన్నరాఘవమును, రాజశేఖరుడు బాలరామాయణమును, శక్తిభద్రుడు ఆశ్చర్యచూడామణిని నాటకరూపములుగనే రచించి సాధించిన పరమార్థము తమ వ్యక్తిగత విశేష లక్షణముల ప్రదర్శించి సంఘము నానందపెట్టుటయే కదా! ఇట్లే ప్రతి దేశభాషయందును నితర కథావృత్తములకు పట్టినవి. మఱియు నన్యదేశములలో దమ భాషావాఙ్మయములను వ్యాపింపజేయ దలచినపుడు విదేశీయులకు సౌకర్యమై సులభగ్రాహ్యముగానుండి యాకర్షించుటకు వచనమునను, దృశ్యకావ్యరూపమునను, గేయములుగను కావ్యరచనకు గావింపవలసియుండును. తంజావూరు, మధుర, పుదుక్కోట మొదలైన ప్రదేశములందు వెలసిన ఆంధ్రకావ్యములు కొంతవరకు నిట్టివే.

అసలాంధ్ర ప్రబంధములన్నియు నొకే యచ్చున పోసినవానివలె నున్నవనియూ, నందలి పాత్రల నామముల భేదము తప్ప, యందలి కథయూ, వర్ణనలు మొదలైనవన్నియు సమానములేయనియూ, నొకదానిని చదివిన నితర ప్రబంధముల చదువ నవసరములేదనియు నొక బలమైన యపప్రథగలదు. అట్టిచో నొకే యితివృత్తమును గ్రహించి పలువురు కవులు రచించిన కావ్యములలో నింక విశేషము చెప్పవలయునా! కాని కవుల శక్తిసామర్థ్యములు, ప్రతిభావిశేషములు, దృష్టిభేదములు, వ్యక్తిత్వము పట్టి, యట్టి కావ్యములలో గూడ విశిష్టలక్షణములుండుటచే వాని తారతమ్యమరయుటకును ఆంధ్రవాఙ్మయమునకున్న యట్టి గ్రంథముల క్రింద దెలుపుచున్నాను. ఈ సందర్భమున గ్రంథనామమున నీషద్భేదమున్నను కథావృత్తి యేకముగ నున్నచో చేర్చితిని. కవుల కాలములను సుమారుగా నుండునట్లిచ్చితిని. నిశ్చయముగాని కొందరర్వాచీన కవుల కాలముల నివ్వలేదు. అద్యతన కాలపువారిని గూడ వదలితిని.

I భారత భాగవత రామాయణములు —

(1) భారతము —

(*a*) చంపువు (౧) కవిత్రయము (2) త్రిపాద కృష్ణమూర్తిశాస్త్రి (3) అధర్వణుడు—(నష్టం)

సంగ్రహములు (౧) కోకమాని గంగాధరుడు—(నష్టం) (౨) ఆకుంది వ్యాసమూర్తి

(*b*) ద్విపద ఆత్మకూరి తిమ్మన — సోమన, బాలసరస్వతీశ్వరుడు—౧౬౫౦-౧౭౫౦

(*c*) వచనము (౧) ప్రోలుగంటి చెన్నశౌరి—౧౪౫౦ (౨) కటికి వీరరాజు—౧౬౩౩-౧౭౦౪ (3) కుందుర్తి వెంకటాచలపతి—౧౭౦౦-౧౭౩౪ (౪) కుమారకుల అనంత భూపాలుడు—౧౭౪౦ (౫) కతిఘంటం వెంకటరంగశాస్త్రి (౬) తంజనగరం తేవప్పెరుమాళ్లయ్య

(*d*) యక్షగానము విరాటపర్వము—కవి పేరు లేదు

(*e*) నాటకము తిరుపతి వెంకటకవులు

(2) జైమిని భారతము పిల్లలమర్రి పినవీరన—౧౪౫౦-౮౦

వచనము (౧) సముఖము వెంకటకృష్ణప్పనాయుడు ౧౭౪౦ (౨) మాలిపాటి యజ్ఞనారాయణ

(2) భాగవతము —

(*a*) చంపువు (1) బమ్మెర పోతన—స్కం 1-4 అండ్ 7-10 (1460)

(2) బొప్పరాజు గంగన్న—స్కం 5

(3) ఏర్చూరి సింగన్న—స్కం-6

(4) నంది మల్లయ — ఘంట సింగన—స్కం-6 (1440-1490)

(5) మలయమారుతము సర్వన్న—స్కం-6(నష్టం)

(6) వెలిగందల నారయ—స్కం-11, 12.

(7) చంద్రాభట్ల హరిభట్టు—స్కం 7, 11, 12
(8) కోవూరి పట్టాభిరామశర్మ—స్కం-11 అం 12
(9) ముడుంబ సింగరాచార్యులు—స్కం-1,2,5, 11, 12
(10) వంకీవరాయకవి-స్కం-7 8, 10
సంగ్రహము దోనూరు కోనేరుకవి—(1530-1550)
అచ్చ తెనుగు అల్లమరాజు రామకృష్ణకవి—1845.
(b) ద్విపద (1) మడికి సింగన-స్కం-10-(1420)
(2) రత్నాకరము గోపాలకవి-స్కం-10
(3) దోనూరు కోనేరుకవి-(సంగ్రహము)
(4) తరిగొండ వెంకమాంబ-1840
(5) పేరుమళ్ల రంగశాయి-స్కం-1-4 (ఛిద్రప్రతి)
(c) వచనము (1) కుందుర్తి వెంకటాచల కవి— (నష్టము)
(2) పుష్పగిరి తిమ్మన-(సంగ్రహము)-1775-1800
(3) శతఘంటం వెంకటరంగశాస్త్రి
(d) యక్షగానము (1) వెంకటాచలదాసు, (2) చిలకమఱ్ఱి నారాయణాచార్యులు-స్కం 10 పూ. భా (3) ఎల్లయ
(e) నాటకములు భాగములు—పలువురు—ఆధునికులు—
(4) రామాయణము
(a) చంపువు (1) హులక్కి భాస్కరాదులు—1295-1325
(2) ఎఱ్ఱాప్రెగడ—1350 (నష్టము)
(3) కోఅవి సత్యనారాయణ—1880—
(4) గోపీనాధ వెంకటకవి—1820-95
(5) ఘనగిరి రామకవి—
(6) వావిలకొలను సుబ్బారావు
(7) జనమంచి శేషాద్రిశర్మ
(8) శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
సంగ్రహములు (1) అయ్యలరాజు రామభద్రుడు-1530-1550, (2) ఆతుకూరి మొల్ల-1530-1550, (3) రఘునాథనాయకుడు-1614-1633,(4) అనంత రాజా జన్నయ, (5) కె వంకటరమణ కవి, (6) మిక్కిలి మల్లికార్జునుడు 1855
చంపూ రామాయణము (1) ఉలుగు సీతారామకవి, (2) ఋగ్వేదం వెంకటాచలపతి, (3) ప్రాసపాటి రంగయ్యనాయకుడు, (4) జయంతి రామయ్య

విచిత్ర రామాయణము (1) సోమనాథ శిల్పాచారి, (2) కేల్బూరి వెంకటేశ్వరకవి-1800-1851, (3) నరసింహదేవర వెంకటశాస్త్రి-1850-1915
శతముఖ రామాయణము (1) మద్దనకవి, (2) లింగకవి — రంగకవి-1700, (3) పెనుమళ్ళ బాపనామాత్యుడు-1800, (4) కృష్ణమాచార్యుడు
వాసిష్ఠ రామాయణము (1) మడికి సింగన, (2) కృష్ణగిరి వెంకటరమణ కవి
ఆధ్యాత్మ రామాయణము (1) కాణాద పెద్దన సోమయాజి-1775-1800, (2) కోటంరాజు నాగయ్య-1860, (3) రావ. రామామాత్యుడు, (4) కంచర్ల శరభన
పట్టాభి రామాయణము (1) ఘట్టు వెంకటరామకవి, (2) శతగోపాచారి
అచ్చ తెనుగు రామాయణము కూచిమంచి తిమ్మన-1700-1736
తత్త్వసంగ్రహ రామాయణము అకుండి వెంకటకవి-1820
ధర్మసార రామాయణము జనమంచి శేషాద్రిశర్మ
నిరోష్ఠ్య రామాయణము మరింగంటి సింగరాచారి-1760
సకలవర్ణశాప్రార్థ రామాయణము చిత్రకవి రమణకవి—1630
(b) ద్విపదలు (1) గోన బుద్ధారెడ్డి-1295-1325, (2) కట్టా వరదరాజు-1600-1650, (3) తాళ్ళపాక అన్నమాచార్యులు-1408-1503 (నష్టం), (4) భోసల ఏకోజీ-1735.
వాసిష్ఠ రామాయణము తరిగొండ వెంకమాంబ
ఆధ్యాత్మ రామాయణము మామిపల్లం సుభద్రమ్మ
(c) వచనము (1) ప్రోలుగంట చెన్నకవి, (2) కుందుర్తి వెంకటాచలకవి, (3) శ్యామరాయకవి-1740, (4) తుపాకుల అనంతభూపాలుడు, (5) సింగరాజు దత్తాత్రేయులు, (6) డొంకా గోపీనాథుడు-(విచిత్ర రామాయణము)
(d) యక్షగానములు (1) శేషగిరిదాసు, (2) రాఘవదాసు-సుత్రైవద్వి రామాయణము, (3) శత గోపాలాచార్యులు, (4) కృ. శేషాచలదాసు-ధర్మపురి రామాయణము, (5) వెంకటరాయకవి-శేషాద్రి రామాయణము, (6) రాపాక శ్రీరామకవి-ఆధ్యాత్మ రామాయణము.

(e) నాటకములు : ఆధునికులు కొందరు

(f) గేయము (1) సుబ్రహ్మణ్యకవి—అధ్యాత్మ రామాయణము, (2) కర్తపేరు తెలియనివి-లక్ష్మణ మూర్ఛ, ఇంద్రజిత్తు యుద్ధము, ఊర్మిళాదేవి నిద్ర మొదలైనవి

(5) ఉత్తర రామాయణము —
(1) తిక్కన-(1250), (2) జయంతి రామభట్టు, (3) కంకంటి పాపరాజు-1775-1800, (4) చిరుమూరి గంగాధరుడు-(నష్టము), (5) రామనాయుడు, (6) కందుకూరి వీరేశలింగం (అచ్చతెలుగు)

(b) ద్విపద గోనబుద్ధ విభుడు — విఠలరాజు-1340.

(c) యక్షగానము (1) ఆనందదాసు, (2) ముష్టి రాజ్యలక్ష్మమ్మ-(హరికథ)

(d) నాటకము ఆధునికులు కొందరు

(6) మైరావణ చరిత్ర —

(a) చంపువు మాయకవి-1800

(b) ద్విపద (1) కొచెర, (2) పాకూరి తిరుమల కవి, (3) బసవప్పకవి

(c) యక్షగానము (కవిపేరు తెలియదు)

II పురాణములు —

(7) కూర్మ పురాణము (1) రాజలింగకవి-1600, (2) మంన కామేశ్వరకవి-1900, (3) తిమ్మరాజు లక్ష్మీనారాయణ-(వచనము)

(8) నారసింహ పురాణము (1) ఎఱ్ఱాప్రెగడ-1350, (2) చంద్రాభట్ల హరిభట్టు-1600, (3) కొటికలపూడి కోదండరామకవి, (4) (ద్విపద) ప్రోలుగంటి చెన్నకవి

(9) పద్మపురాణము కమలనాభామాత్యుడు-(నష్టం) 1350, (2) మడికి సింగన-ఈ భా-1420, (3) మల్లారెడ్డి-1580-1600

(10) బ్రహ్మాండ పురాణము (1) కొప్పూరి మల్లయ్య -(17 శతాబ్దం), (2) సోమనాథ సోమయాజి, (3) ప్రాతకోట పుల్లయ్య, (4) వెంకటరామకవి, (5) జనమంచి శేషాద్రిశర్మ

(11) మార్కండేయ పురాణము (1) మారన-1325, (2) మండపాక కామేశ్వరకవి-19 శ. (3) ఎల్లకర నరసింహకవి-ద్విపద, (4) తిమ్మరాజు లక్ష్మీనారాయణ-(వచనం)

(12) వరాహ పురాణము (1) నందిమల్లయ్య-ఘంట సింగన్న-1440-90, (2) చంద్రాభట్ల హరిభట్టు-17 శ

(13) వామన పురాణము (1) పొన్నకోట కొంబకవి-15. శ, (2) ఎలకూచి బాలసరస్వతి-1600-1640, (3) లింగముగుంట రామకవి-17 శతా

(14) విష్ణు పురాణము (1) నాచెలకంటి మారన-1500, (2) కలిదిండి భావనారాయణకవి, (3) పసుపతి నాగనాథుడు-(నష్టం), (4) తాళ్లపల్లి సీతారామస్వామి (వచ్చి) (5) పొందూరి అచ్యుతామాత్యుడు, (6) వచనము-కుప్పాకుల అనంత భూపాలుడు-1740

(15) హరివంశము (1) ఎఱ్ఱాప్రెగడ-1350, (2) నాచన సోమన-1375

(16) మత్స్యపురాణము (1) చంద్రాభట్ల హరిభట్టు, (2) లింగముగుంట రామకవి-17 శ

(17) బ్రహ్మాండ్యగద్యము (1) వాసిరాజు రామన్న-1550, (2) అల్లాడి నరసింహకవి-1660, (3) శ్రీ త్రిలింక మృత్యుంజయుడు-1800, (4) పిల్లలమర్రి పినవీరన-(నష్టం)

(18) దేవీ భాగవతము (1) ములుగు పాపయారాధ్యుడు, (2) దాసు శ్రీరాములు, (3) తిరుపతి వెంకటకవులు, (4) త్రిపురాన తిమ్మదొర, (5) వచనము-పురాణం సూర్యనారాయణ తీర్థులు

(19) స్కాంద్ఖండము వణుకురుబల్లి విశ్వనాథుడు 1600, (2) కొడిచర్ల శ్రీనివాసకవి-1650-1700, (3) కూరుపల్లి భవానీశంకరుడు-1700-1750, (4) కొవాల నరసింహకవి-1750-1800, (5) తామరపల్లి తిమ్మయ్య, (6) గురురాజకవి-1870, (7) కురుమెళ్ళ రామన్న

(20) నాగరఖండము (1) అయ్యంకి బాలసరస్వతి దుర్గారాజకవి, (2) పుల్లంభట్ల నరసింహశాస్త్రి, (3) కురగా రామకవి

(21) బ్రహ్మోత్తర ఖండము (1) పాతకోట పుల్లయ్య, (2) ముత్తరాజు వెంకటకృష్ణకవి, (3) పట్టపెట్ట సరస్వతీ సోమయాజి-1800, (4) శ్రీ ధర

పెల్లి వెంకటస్వామి-1815, (5) వెంకటరామా ర్యుడు, (6) పిడుపర్తి బసవన్న-(ద్విపద)-1415-75

(22) శివరహస్య ఖండము (1) కోడూరు వెంకటాచలకవి-1700, (2) కేసూరి అనంతయజ్వ-1800, (3) తంగేళ్ల వీరభద్రకవి, (4) ముదిగొండ బ్రహ్మయ లింగారాధ్యుడు-(వచనము) (5) వింటి జొంబళకవి-(ద్విపద)

(23) సేతుఖండము (1) పాపయామాత్యుడు, (2) దామెర వెంకటరాయకవి

(24) బసవ పురాణము (1) పాల్కురికి సోమనాథుడు-(ద్విపద)-1295-1325, (2) పిడుపర్తి సోమనాథుడు-1509-1530, (3) మహాదేవకవి

(25) పండితారాధ్య చరిత్రము పాల్కురికి సోమనాథుడు-(ద్విపద), (2) శ్రీనాథుడు (నష్టం)

(26) ప్రభులింగ లీలలు పిడుపర్తి సోమనాథుడు (ద్విపద), (2) పిడుపర్తి బసవన్న-1550, (3) కొచ్చెర్లకోట రామకవి, (4) నడకుదిటి రామకవి-1821-87, (5) తలగాన నీలకంఠకవి, (6) యక్షగానము బాల పాపాంబ (అక్కమహాదేవి చరిత్ర)

(27) దేవాంగ పురాణము (1) రొబ్బి వీరభద్రకవి, (2) భద్రకవి లింగకవి-(ద్విపద)

(28) కన్యకా పురాణము (1) భాస్కర పంతులు, (2) ఇటికల తిమ్మయ్య-యక్షగానము

III మాహాత్మ్యములు —

(29) కాంచీపుర మాహాత్మ్యము (1) కుడిచెర్ల తిప్పరాజు-(నష్టం), (2) దగ్గుపల్లి దుగ్గన-(నష్టం), (3) ఆంధ్రకవి రామయ్య-(నష్టం) (4) మండపాక పార్వతీశకవి-1833-97, (5) వచనము కావలి వెంకట బొజ్జయ్య

(30) కాళహస్తి మాహాత్మ్యము (1) ధూర్జటి-1505-80, (2) ధూర్జటి లింగకవి-1675.

(31) జగన్నాథ మాహాత్మ్యము (1) వెంకటాచార్యుడు-1700, (2) చెరుకువాడ నారయ్య, (3) కొండ భద్రాద్రి రామశాస్త్రి-1856-1915

(32) తారకబ్రహ్మ మాహాత్మ్యము (1) అనుమంచి జగన్నాథకవి, (2) కోటికలపూడి కోదండరామకవి

(33) మాఘ మాహాత్మ్యము పిల్లలమర్రి పినవీరన-(నష్టం), (2) ఐద్దెపూడి పెద్దయ్య-1600, (3) వచనము విజయరంగ చొక్కనాథుడు-1700-1734

(34) గౌతమీ మాహాత్మ్యము (1) అల్లమరాజు బాపకవి, (2) కాదూరి కృష్ణశాస్త్రి

(35) రుద్రాక్ష మాహాత్మ్యము (1) అమలాపురపు సన్యాసికవి-1700-60, (2) పోచిరాజు వీరన-(ద్విపద)-1790, (3) పర్వతమంత్రి లింగన

(36) వెంకటాచల మాహాత్మ్యము (1) తరిగొప్పుల నరసకవి-1750, (2) ములపాక బుచ్చన్నశాస్త్రి-1800, (3) తరిగొండ వెంకమాంబ-1840, (4) కిష్టు కృష్ణమూర్తి-1800-1870, (5) యక్షగానము సూర్యకవి, (6) వచనము యతిరాజదాసు

(37) వృద్ధాచల మాహాత్మ్యము (1) కేసూరి అనంతయజ్వ-1800, (2) లింగారెడ్డి

(38) శివరాత్రి మాహాత్మ్యము (1) శ్రీనాథుడు-1430, (2) అక్కనార్యుడు

(39) శ్రీరంగ మాహాత్మ్యము (1) పోతరాజు భైరవకవి-1425-75, (2) కట్టా వరదరాజు-1600-1650, (3) చెన్నమల్లు శ్రీగిరన్న-(నష్టం), (4) భాగవతుల రామకవి, (5) ముకుందయోగి-(ద్విపద) (6) వచనము విజయరంగ చొక్కనాథుడు, (7) కుంటపల్లి జగన్నాథకవి-(వచనము)

(40) శ్రీశైల మాహాత్మ్యము (1) నాగలూరి శేషనాయుడు-1750, (2) అత్తలూరి పాపకవి-1800, (3) చాగంటి వీరమల్లికార్జునలింగం అయ్యవార్లు, (4) వచనము యస్ వి రఘునయ్య

(41) సోమవార మాహాత్మ్యము (1) కుమ్మలపల్లి నాగభూషణకవి, (2) మల్లికార్జునకవి-(ద్విపద), (3) ఈశని వీరభద్రకవి-(ద్విపద), (4) యక్షగానము వీరభద్రకవి-(చిత్రాంగద చరిత్ర)

(42) హాలాస్య మాహాత్మ్యము (1) శ్రీపతి రామభద్రకవి-1700-1734, (2) మల్లంపల్లి బుచ్చకవి, (3) కానుకొల్లు వెంకటనారాయణ, (4) జనమంచి శేషాద్రిశర్మ, (5) వచనము నంజరాజు-1724

(43) కార్తిక మాహాత్మ్యము (1) అనిసెట్టి జగన్నాథశాస్త్రి, (2) అప్పల నరసింహకవి, (3)

కుందుర్తి వెంకటాచలకవి

ప్రబంధములు :—

(44) అష్టమహిషీ కల్యాణము (1) తాళ్లపాక తిరువెంగళనాథుడు-(ద్విపద)-1490-1520, (2) రెడ్డిపల్లి ముద్దరాజు-(నష్టము)

(45) కాళిందీ కల్యాణము (1) అహోబలపతి-1700, (2) చామర్తి సుందరశేషయ్య-1795, (3) కుమురాషి పాపకవి, (4) కొంతిరాజు అచ్చయ్య, (5) కొంతి భద్రాద్రి రామశాస్త్రి-1856-1915.

(46) గారీకల్యాణము (1) చెంగల్వ కాళయ-1688-73, (2) కక్కులంక వీరభద్రకవి-1700-1750, (3) ఏనుగు ఆనంతకవి

(b) యక్షగానము (1) కూరపాటి అమరలింగామాత్యుడు, (2) గురుసిద్ధలింగము, (3) పెద్దామాత్యుడు, (4) నాగభూషణకవి, (5) మంగలపల్లి సూర్యనారాయణకవి, (6) మహాజీ, (7) నుదురపాటి వెంకనకవి

(c) నాటకము చిలకమర్తి లక్ష్మీనరసింహం

(d) గేయము రొంప్చి వీరభద్రయ్య

(47) సీతాకల్యాణము (1) కూచిమంచి జగ్గకవి-1700-1750 (2) వెన్నవరమంత్రి, (3) రామకవి, (4) పశ్చిమార్య ప్రజ్ఞాచార్యులు, (5) పాలరుంకరి మల్లభూపాలుడు, (6) అగస్త్యరామన-(యక్షగానము)

నాటకము (1) ధర్మవరం కృష్ణమాచార్యులు, (2) కోలాచలం శ్రీనివాసరావు

(48) ఇందుమతీ పరిణయము (1) తెనాలి రామభద్రకవి-1590, (2) చిత్రకవి అనంతకవి-1620 (3) కుమారధూర్జటి-1650, (4) కామసూరి కృష్ణావధాని-1750, (5) తిమ్మకవి, (6) ఆలూరి కుప్పనకవి-1650-80, (7) పంతుల బ్రహ్మదేవకవి, (8) అంగరసు బసువయ్య-(నష్టము)

(49) ఉషా పరిణయము (1) దామెర అంకభూపాలుడు-1600-30, (2) కైపా మాయనకవి-1800, (3) తాళ్లపాక తిరువెంగళనాథుడు-(ద్విపద)

(b) యక్షగానము (1) విరిపాటి నృసింహరాజు, (2) శ్రీనివాసుడు, (3) అనంతకవి, (4) పసుపులేటి రంగాజమ్మ-1688-78, (5) విజయరాఘవనాయకుడు-1638-78, (6) వేములపల్లి వెంకటసుబ్బకవి, (7) ఆనందదాసు, (8) జూళగిరి, (9) పోతుల వెంకటరామకవి

(c) నాటకములు (1) వేదం వెంకటరాయశాస్త్రి, (2) ధర్మవరం కృష్ణమాచారి

(d) గేయము నడిమింట రామయోగి

(50) చంద్రికా పరిణయము (1) ఎలకూచి బాలసరస్వతి-1600-1640, (2) రేచెర్ల మాధవరాయకవి-1630-1660

(51) జాంబవతీ పరిణయము (1) సేతుపతి, (2) పులకంకం వెంకటకృష్ణకవి

(52) ద్రౌపదీ పరిణయము (1) ఏనుగు పెదలక్ష్మణకవి, (2) సూరపరాజు తిరుమలరాజు

(53) భానుమతీ పరిణయము (1) కొట్టూరి రంగరాజు, (2) ఆలుపుండి కృష్ణయ్య

(54) మిత్రవిందా పరిణయము (1) కుందుర్తి వెంకటాచలకవి-1700-34, (2) రజారవు వెంకట జనార్దనరావు (3) రంగనాయకుడు-(నష్టము)

(55) రుక్మవతీ పరిణయము (1) రేకపల్లి సోమనాథకవి, (2) కోదండరామకవి

(56) రుక్మిణీ పరిణయము (1) లింగన మఖి కామేశ్వరకవి-1650-75, (2) కూచిమంచి తిమ్మకవి-1700-56, (3) ఎర్రవోలు భారతక్కవి-1750, (4) గురురాజకవి-1850, (5) కొప్పర్తి నరసన్న, (6) రావూరి సంజీవకవి

(b) ద్విపద (1) చౌదరి రామదాసు, (2) పాటూరి చిన్నయ్య

(c) యక్షగానము (1) రాజా లక్ష్మిణీ, (2) పోలుగంటి వెంకటకృష్ణయ్య, (3) రఘునాథనాయకుడు

(57) లక్షణా పరిణయము (1) సింహాద్రి వెంకటాచార్యులు-1680, (2) దానపాల నరసింహరాజు, (3) మద్దికాయల మల్లయ్య-(నష్టము), (4) తిరుపతి వెంకటకవులు, (5) యక్షగానము సోమన్న

(58) వాసవదత్తా పరిణయము (1) కక్కులంక వీరభద్రకవి-1775, (2) నారన సూరన-(15 వ శతాబ్దము), (3) మద్దికాయల మల్లయ్య-(నష్టము)

(59) శశిరేఖా పరిణయము (1) వీణె లక్ష్మీపతి-

1800, (2) కొకరపర్తి కృష్ణకవి–1820, (3) కోనపల్లి వెంకటరంగకవి, (4) అప్పకవి

(b) ద్విపద శేషము వెన్నభట్టారకుడు

(c) యక్షగానము రంగాచార్యులు

(d) గేయము పి. సుబ్బుస్వామి మొదలియారు

(e) నాటకము మంత్రిప్రగడ భుజంగరావు

(60) సుకుమారీ పరిణయము (1) నరసింహకవి, (2) పోడూరి వెంకటదాసకవి

(61) సుదంతా పరిణయము (1) అలిభురికవి, (2) జలివంస్లె బుద్దులగిరి

(62) సుభద్రా పరిణయము (1) చేమకూరి వెంకటకవి–1650 (2) కూచిమంచి జగ్గకవి–1750

(b) ద్విపద తాళ్లపాక తిమ్మక్క–1500

(c) యక్షగానము వెంకటాద్రి

(d) వచనము పాటూరి రంగశాస్త్రి

(e) నాటకము వావిలకొలను సుబ్బారావు

(63) అనిరుద్ధ చరిత్ర (1) కనుపర్తి అబ్బయామాత్యుడు–1750-80, (2) భావన పెమ్మన–(నష్టం), యక్షగానము ఒరురాజకవి

(64) అంబరీష చరిత్ర (1) హరిభక్తపరాయణ గంగరాయి, (2) తిరుమలార్యుడు, (3) ఏ. రామారావు శే. రామకృష్ణయ్య, (4) వచనము శృంగారకవి సర్వారాయుడు

(65) ఒసతునంది చరిత్ర అజ్జరపు పేరయలింగము–1775, యక్షగానము (కవి పేరు తెలియదు)

(66) ఏకవీర చరిత్ర చిరువూరి రంగారావు, యక్షగానము దశపూరి అప్పలాచార్యులు

(67) కువలయాశ్వ చరిత్ర (1) సవరము చినవారాయణ నాయకుడు–1640-50, (2) బుక్కపట్టణం రాఘవాచార్యులు, (3) ఏర్చూరి సింగన–(నష్టం) (5 కేతన–(నష్టం)

(68) పురూరవశ్చరిత్ర (1) కనుపర్తి అబ్బన, (2) అఖండ సచ్చిదానందావధూత

(69) ధర్మాంగద చరిత్ర (1) బొమ్మకంటి నరసింహకవి–(ద్విపద), (2) వెంకటదాసు యక్షగానము, (3) నరసింహకవి

(70) బలరామ చరిత్ర (1) నుదురు వెంకటదాసకవి–1750, (2) లోకరాజు సోమన–(ద్విపద)

(71) బహుళాశ్వ చరిత్ర (1) దామెర వెంగళ నాయకుడు–1600-25, (2) కొకరూవి మూర్తికవి–1870

(72) భల్లాణ చరిత్ర (1) మల్లవరపు విశ్వేశ్వరుడు–1700, (2) కూచిమంచి తిమ్మకవి–1700-56, (3) కోలకలూరి వీరన–1790, (4) ఏనుగు పెదలక్ష్మణకవి

(b) ద్విపద (1) చిత్తూరు గంగాధరుడు, (2) బసవన్న, (3) నింబాద్రిదాసు

(c) యక్షగానము (1) ముక్కాము సాంబయ్య, (2) అలపాక పెద్ది

(d) దండకము (కవిపేరు తెలియదు)

(73) మార్కండేయ చరిత్ర (1) పోచిరాజు (కోలకలూరి) వీరన, (2) మారెళ్ళ సుబ్బరాయదాసు, (3) కాళిదాసు యక్షగానము

(74) నలచరిత్ర (1) శ్రీనాథుడు–1375-1450, (2) సిరిప్రెగడ గరన్నామాత్యుడు, (3) శంకరా రామకృష్ణకవి, (4) రుద్రరాజు తిరుమలరాజు, (5) కొత్తలంక మృత్యుంజయుడు–(నిరోష్ఠ్యము)–1800, (6) రామరాజభూషణుడు–(ద్వ్యర్థి) 1560, (7) పెద్దపాటి ఎఱ్ఱన (నష్టం), (8) కందుకూరి వీరేశలింగము, (9) అకుంఠి వ్యాసమూర్తి శాస్త్రి, (10) కృష్ణాధ్వరి–1614-48 (ద్వ్యర్థి)

(b) ద్విపద చక్రపురి రాఘవాచార్యులు–1750, (2) రఘునాథ నాయకుడు

(c) యక్షగానము కోదండరామకవి

(d) నాటకము ధర్మవరం కృష్ణమాచార్యులు

(75) యయాతి చరిత్ర (1) పొన్నిగంటి తెలగన్న–1550 81 (అచ్చతెలుగు) (2) అకుంఠి వ్యాసమూర్తిశాస్త్రి

యక్షగానము (1) యాదవరాజు, (2) వెంకటదాసు

(76) చంద్రహాస చరిత్ర (1) గాదవామాత్యుడు, (2) వెంకట సూర్యప్రకాశ ప్రధాని, (3) ధర్మవరం కృష్ణమాచారి (నాటకము)

(77) యాజ్ఞవల్క్య చరిత్ర (1) గట్టు ప్రభువు, (2) పల్లా సురవయ్య–(ద్విపద)

(78) రామానుజాచార్య చరిత్ర (1) ముకుంద సింగ

రాచార్యులు-1800, (2) వేంకట కృష్ణమాచార్యులు

(79) రుక్మాంగద చరిత్ర (1) ప్రౌఢకవి మల్లన 1425-75

(b) ద్విపద (1) దామయభాస్కరుడు, (2) దరువు కవికిరి

(c) యక్షగానములు (1) రాజలింగకవి, (2) పాపారాయ సుధి, (3) కేశవస్వామి వేంకట్రామశాస్త్రి

(d) నాటకము (1) ధర్మవరం కృష్ణమాచార్యులు, (2) కోలాచలం శ్రీనివాసరావు

(80) వసుచరిత్ర రామరాజ భూషణుడు, (2) గోత్రమాగుల శేషాచార్యులు (యక్ష)

(81) విఘ్నేశ్వర చరిత్ర (1) నందూరి బాపిరాజు, (2) సాంబశివకవి

(b) యక్షగానము (1) శాహజీమహారాజు, (2) ఏకోజీ మహారాజా

(c) దండకము కవి పేరు తెలియదు

(82) విప్రనారాయణ చరిత్ర (1) చెదలవాడ మల్లన-1450, (2) సారంగు తమ్మయ-1580 1600, (3) పెనుగొండ వేంకటకవి-1750

యక్షగానము (1) విజయరాఘవ నాయకుడు, (2) ఉత్తరరంగకవి

నాటకము పానుగంటి లక్ష్మీనరసింహము

(83) వీరభోజప్ప చరిత్ర (1) పోతయ్య, (2) సాంబయ్య, (3) గుజ్జం చిన కపోతయ్య-(యక్షగానము)

(84) సారంగధర చరిత్ర చేమకూర వేంకటకవి-1650

(b) ద్విపద (1) కూచిమంచి తిమ్మకవి-1750, (2) శాకాల కంఠదాసకవి

(c) యక్షగానము (1) సుబ్బారాయుడు, (2) కోదండరామకవి

(d) నాటకము (1) ధర్మవరం కృష్ణమాచార్యులు, (2) పానుగంటి లక్ష్మీనరసింహం

(e) వచనము సముఖం వెంకట కృష్ణప్పనాయకుడు-1700-34

(f) గేయము వి కుప్పుస్వామి మొదలియారు

(85) సావిత్రి చరిత్ర (1) రఘునాథ నాయకుడు-1625, (2) కుమారధూర్జటి-1650, (3) కులశేఖర వయ్య-(నష్టం)

ద్విపద ముప్పిరాల సుబ్బరాయకవి-1800

నాటకము ధర్మవరం కృష్ణమాచార్యులు

(86) సిరియాల చరిత్ర (1) గరికిపాటి తమ్మయ్య, (2) చిదానంద గంగాధరుడు-(ద్విపద), (3) నాగేశ్వరాలయ్య-(యక్షగానము)

(87) చిత్రాంగద చరిత్ర (1) పైడిమర్రి వేంకటపతి-1700, (2) గోపాలుని రామకవి

యక్షగానము (1) ఆరికిరనయ, (2) అనగ్గగారి వీరకవి

(88) తపతీ సంవరణము (1) అద్దంకి గంగాధరుడు-1550, (2) కొట్ర నరసింహకవి

(89) కుచేలోపాఖ్యానము (1) గట్టు ప్రభువు, (2) లాముదూరి రామనార్యుడు-(ద్విపద), (3) సుబ్బలింగాచారి-(యక్షగానము)

(90) నాచికేతూపాఖ్యానము (1) దగ్గుపల్లి దుగ్గన-1450-1500, (2) ఎక్కిలి మల్లికార్జునుడు-1855, (3) తోకేటి వేంకటసుబ్బారావు, (4) చందలూరి చిక్కయ్య (నష్టము)

(91) రామకృష్ణోపాఖ్యానము (1) శ్రీపాద వేంకటాచలకవి, (2) వాకాటి లక్ష్మీపతి

(92) మానంబోపాఖ్యానము (1) కోట శివరామకవి-1525-110, (2) కొండెపుడి పురుషోత్తముడు-1800, (3) భద్రకవి లింగకవి-(ద్విపద)

(93) సాంబోపాఖ్యానము (1) మోచర్ల అన్నయ, (2, రామరాజ రంగప్పరాజు, (3) చిత్రకవి రమణకవి-1680, (4) ఘనగిరి రామకవి

(94) హరిశ్చంద్రోపాఖ్యానము (1) శంకరకవి-1581-1611, (2) కంచి వీరశరభకవి-1580-1610, (3) దేవరాజభట్టు-(నష్టం), (4) చంద్రమౌళి-(నష్టము), (5) రామరాజభూషణుడు-(ద్వ్యర్థి) (6) మారెళ్ల సుబ్బారాయదాసకవి

(b) ద్విపద గౌరన-1400-1450, (2) బండిగట్టయ్య

(c) వచనము పాటూరి నరసింహశాస్త్రి

(d) నాటకము (1) వడ్డాది సుబ్బారాయుడు, (2) కందుకూరి వీరేశలింగం, (3) కోలాచలం శ్రీని

హాసరాఘవ, (4) బలిజేపల్లి లక్ష్మీకాంతం, (5) ధర్మవరం కృష్ణమాచార్యులు

(95) ఉత్తర హరిశ్చంద్ర కథ (1) తక్కెళ్లపాటి లింగన-1775, (2) చంద్రశేఖరకవి ద్విపద.

(96) పరమయోగి విలాసము (1) తిమ్మరాజు-1550, (2) సిద్ధయోగీంద్రుడు

(b) ద్విపద తాళ్లపాక తిరువెంగళనాథుడు-1490-1530.

(97) రాజగోపాల విలాసము (1) చెంగల్వరాయ కవి-1648-1678, ( ) విజయరాఘవ నాయకుడు-(యక్షగానము), (3) దంపెటను రామభాట్లుడు

(98) రామకృష్ణ విలాసము (1) శేషయభట్టు అప్పలాచార్యులు, (2) తిరువెంగళదాసు

(99) శివలీలా విలాసము-గంగా వివాహము (1) నిశ్శంక కొమ్మన-1880-70, (2) కూచిమంచి తిమ్మన

(b) ద్విపద చిత్తారు గంగాధరుడు

(c) యక్షగానము (1) పెద కెంపరాయడు, (2) పాలంకి పిడకపోతి, (3) వెంకటకృష్ణయ్య, (4) లింగమూర్తి, (5) శాహమహారాజు-1680-1710

(100) బసవ విజయము (1) తుమ్మలపల్లి నాగభూషణకవి, (2) నల్లనగంట్ల నారవారాధ్యుడు-(ద్విపద)

(b) యక్షగానము (1) అనుకొండ సన్యాసి, (2) కొమ్మూరి వీరభద్రుడు

(101) లక్ష్మీవిజయము (1) శిహారా రామకృష్ణకవి (2) రాయసం వెంకటపతి, (3) అక్కినపల్లి నృసింహకవి-1820.

(102) వీరభద్ర విజయము (1) పోతన, (2) శివలెంక మల్లన-(యక్షగానము)

(103) శంకర విజయము (1) ఆలూరి కుప్పన-1770-80, (2) రాపాక లక్ష్మీపతి, (3) బొడ్డపాటి పేరయ

(104) సుగ్రీవ విజయము (1) పెదలింగనార్యుడు, (2) రుద్రకవి-1560-(యక్షగానము)

(104 ఎ) సమీరకుమార విజయము (1) పుష్పగిరి తిమ్మన, (2) పాతూరి తిరుమలకవి.

(105) అహల్యా సంక్రందనము (1) సముఖం వెంకటకృష్ణప్పనాయకుడు-1700-34, (2) శేషమారాధ్యుల సంగమేశ్వరారాధ్యులు-1800, (3) ములుగు పాపయారాధ్యులు, (4) యక్షగానము ఉదయాచలము

(106 కపోతకథ (1) కోలాచలం జగన్నాథదాసు (2) వేటూరి ప్రభాకరశాస్త్రి, (3) పిసుపాటి చిదంబరశాస్త్రి

(b) ద్విపద వెంకటగిరి ఓబలయ్య.

(c) యక్షగానము బలభద్రదాసి.

(107) కృష్ణాభ్యుదయము (1) ముక్కెరాల సుబ్బరాయకవి, (2) గోటేటి కూరన-1800, (3) ముంజపాక పార్వతీశ్వరశాస్త్రి

(108) కృష్ణార్జున సంవాదము (1) ఓబయామాత్యుడు, (2) పోచిరాజు వీరన, (3, కస్తూరి రంగకవి-1750-70, (4) వెలదేరు వెంకటరామ ప్రధాని.

ద్విపద నాదిండ్ల గోపన-1550

(109) తారాశశాంకము (1) శేషం వెంకటపతి-1706-34, (2) యక్షగానము కర్తపేరులేదు, నాటకము ఓలేటి పార్వతీశకవి.

(110) పారిజాతాపహరణము నంది తిమ్మన-1508-80, (2) కృష్ణాశ్వరి-(ద్వ్యర్థి)-1617-38, (3) రఘునాథ నాయకుడు-(అసవు)

(b) యక్షగానము (1) మాతృభూతకవి, (2) నందవరం సింగన, (3) పురిజాల లక్ష్మీనారాయణ, (4) చెంగల్వరాయడు, (5) చల్లా నారాయణకవి

(c) నాటకం చిలకమర్తి లక్ష్మీనరసింహం.

(111) ప్రభావతీ ప్రద్యుమ్నము (1) పింగళి సూరన-1550-80, (2) పొన్నాడ పెద్దిరాజు-(పద్యం) (3) ఫణిభట్ల మాధవుడు-(పద్యం), (4) ముక్కెరాల సుబ్బారాయకవి-1800.

యక్షగానము గోపాలుని సింగయ

(112) ప్రబోధ చంద్రోదయము (1) నంది మల్లయ్య-ఘంట సింగన్న-1450. (2) కొటికలపూడి వెంకటకృష్ణ సోమయాజి-1800-1880.

(b) ద్విపద రామూరి వెంకటలింగకవి

(c) యక్షగానము కొమూరి గంగాధరకవి

(d) నాటకము. (1) వడ్డాది సుబ్బారాయుడు, (2) కందుకూరి వీరేశలింగం, (3) అయంచి వ్యాసమూర్తిశాస్త్రి, (4) శిష్టా నరసింహశాస్త్రి.

(113) బిల్హణీయము (1) చిత్రకవి సింగరాచార్యులు-1750, (2) చెన్నూరి కొండసాద్రి-1800, (3) అక్క పిళ్ల నరసకవి-1750, (4) పొంబళిశకవి-1780-1810

నాటకము బలుసు వెంకటకవి

(114) భగవద్గీత (1) వేముగంటి దత్తోజి పండితుడు-1775, (2) మాదవమంత్రి-1800, (3) మిక్కిలి మల్లికార్జునుడు-1855, (4) గోపీనాథకవి-1850

వచనము కుసాకుల అనంతభూపాలుడు-1740

(115) భర్తృహరి సుభాషితములు —(1) ఎలకూచి బాలసరస్వతి 1600-1650 (2) ఏనుగు లక్ష్మణకవి 1760-'90 (3) పుష్పగిరి తిమ్మన-1775-1800 (4) కొలకలూరి వీరన-1780 (5) సురరాజకవి-1890

(116) మదనసాయక విలాసము —(1) చదువుల సోమలింగయ్య-1800 (2) ఫక్కి వెంకట నరసయ్య 1886

(117) (యాదవ) రాఘవ పాండవీయము — (1) భీమన కవి-(నష్టం) (2) పింగళి సూరన-1560 (3) ఎలకూచి బాలసరస్వతి-1600-1650 (4) నెల్లూరి వీరరాఘవకవి-1715 (5) అయ్యగారి వీరభద్ర కవి-1750, (6) చిత్రకవి సింగర చార్యులు 1750, (7) గుడుగుట్టూరి వెంకటకృష్ణకవి-1750.

(118) రాధికా సాంత్వనము —(1) ముద్దు పళని-1739-'60, (2) ముఖం వెంకటకృష్ణప్ప నాయకుడు-1700-1784, (3) పలిదంష్ట్ల వెంకటపతి-1750, (4) చింతలపూడి ఎల్లన-1580- (5) కృష్ణదాసు -(యక్ష గానం)

(119) విజ్ఞానేశ్వరీయము —(1) కేతన-1270, (2) కొటికలపూడి వెంకటకృష్ణ సోమయాజి-1800-1880, (3) రామకవి

(120) విష్ణుమాయా నాటకము — (1) చింతలపూడి ఎల్లన-1520, (2) ఎలుగుదిపాటి వెంకటకవి, (3) కోసనూరి వెంకటపతి-1690, (4) కంకంటి పాపరాజు-1775-1800-(యక్ష.గా), (5) కంకంటి నారసింహరాజు (ద్విపద)

(121) విష్ణుభక్త చరిత్రము —ద్విపదలు — (1) చక్రపురి రాఘవాచారి, (2) అనూరి శేషాచలం

(122) విశ్వగుణాదర్శము — (1) తిరుమల బుక్కపట్టణం తాతాచారి, (2) రామకృష్ణ కవులు

(123) శృంగార శాకుంతలము —(1) పిల్లలమర్రి పినవీరభద్రుడు-1420, (2) కేశనూరి వెంకట కృష్ణాచార్యులు-1750, (3) కృష్ణకవి-1800, (4) ఫక్కి వెంకటనరసయ్య-1886, (5) పెద్దాపు నాగరాజు, (6) సిద్దనమంత్రి-(నష్టము) (7) శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి

(B) యక్షగానము —నరసింహ కవి

(C) నాటకములు —(1) కందుకూరి వీరేశలింగము, (2) దాసు శ్రీరాములు, (3) వేదం వెంకటరాయ శాస్త్రి, (4) విస్సమూర్తి జలదుర్గప్రసాదరాయుడు, (5) వడ్డాది సుబ్బారాయుడు (6) రాయసదర్గం నరసయ్య, (7) వత్సవాయి వెంకట నీలాద్రిరాజు (8) మంత్రిప్రగడ భుజంగరావు, (9) కొండవపల్లి కనకమ్మ, (10) త్రిపురాన సూర్యప్రకాశ రావు, (11) కోరాడ రామచంద్రశాస్త్రి, (12) పరవస్తు వెంకటరంగాచార్యులు

(124) సురాభాండేశ్వరీయము —(1)గట్టు ప్రభువు 1800, (2) పులిగడ్డ సారనమంత్రి-(ద్విపద) ,(3) రావులపురంపు వరకయ్య-(ద్విపద), (4] కొండూరి అప్పనకవి

గేయము —యస్ బంగారురాజు

(125) సౌగంధికాపహరణము — రాయసం గంగయ్య (నష్టం), (2) రత్నాకరం గోపాలకవి (ద్విపద)

(126) కపిలగోసంవాదము —(1) రాజశేఖరుల కొండుభొట్టు, (2) కామరాజు

(127) త్రిపుర విజయము —(1) పెదపాటి సోమయ్య-నష్టం, (2) పోతరాజు వీరయ్య-నష్టం

యక్షగానం —కవి పేరు తెలియదు

VI కథలు —

(128) దశకుమార చరిత్రము —కేతన-1260,(2)వచనము — ఎనమంచింతల సంజీవరాయుడు

(129) కాదంబరి — (1) భాస్కరుని కేతన-నష్టం (2) చిలకలపూడి నరసింహశాస్త్రి, (3) భల్లె

తాళ్ల ప్రజ్ఞాచార్యులు, (4) వానపాటి కామేశ్వరరావు

వచనము —(1) పేరి సత్యనారాయణశాస్త్రి, (2) ముదిగొండ నాగలింగశాస్త్రి

(130) పంచతంత్రము —దూబగుంట నారాయణకవి -1500, (2) వైచరాజు వెంకటనాథకవి 1520 (3) భానుకవి-1535, (4) హరిభట్టు-1600–1650 (పద్యము), (5) కిష్టు కృష్ణమూర్తి-1800-1870, (6) వచనము —రావిపాటి గురుమూర్తి శాస్త్రి

(131) శుకసప్తతి —(1) పాలవేకరి కదిరీపతి-1650 (2) సింగన, (3) వచనము — పాటూరి రామస్వామిశాస్త్రి

(132) విక్రమార్క చరిత్ర —(1) పేరంరాజు జక్కన-1380-1440, (2) కొలని గోపరాజు-1430–90, (3) గూళిల్లు వెంకటరమణకవి-1800

(4) యాదవాచార్యుడు, (5) మిక్కిలి మల్లికార్జునుడు-1885, (6) వచనము —రావిపాటి గురుమూర్తి శాస్త్రి

(133) షట్చక్రవర్తి చరిత్ర —(1) మల్లారెడ్డి-1580 -1600, (2) రామచంద్రకవి,

(134) షోడశకుమార చరిత్ర —(1) వెన్నెలకంటి అన్నయ 1420-60, (2) అనుదూరి నరసింహభట్టు-(పద్యము), (3) ఎల్లన,

(135) సకలనీతిసమ్మతము (1) మడికి సింగన-1420 (2) అయ్యలరాజు రామభద్రుడు-1540, (3) కూచిరాజు ఎర్రన-1550

(136) హంస వింశతి (1) అవుదూరి పిచ్చయ్య-1775, (2) అయ్యలరాజు నారాయణకవి-1800.

(B) వచనము ధూర్జటి లక్ష్మీపతి

(137) భేతాళపంచవింశతి కవిభల్లటుడు-(పద్యము) (2) మిక్కిలి మల్లికార్జునుడు-1855

(138) కథాసరిత్సాగరము (1) వెంకటరామకృష్ణ కవులు, (2) వచనం వేదం వెంకటరాయశాస్త్రి,

VII సంస్కృత కావ్యములు ఆంధ్రీకరణము

(139) రఘువంశము (1) కాదూరి పిచ్చయ్య-1775 (2) అదిభట్ల సోమనాథరావు, (3) వావిలాల వాసుదేవశాస్త్రి, (4) వచనము (1) శ్రీపాద పిచ్చయ్యశాస్త్రి, (2) బండారు తమ్మయ్య

(140) కుమార సంభవము వక్కలంక వీరభద్రకవి, (2) విజయరాజ శేషాద్రిరాజు, (3) కూచిమంచి సాంబశివరావు

(141) మేఘసందేశము (1) కోటికలపూడి వెంకట కృష్ణకవి, (2) మతుకుపల్లి నరసింహశాస్త్రి-1816 -1878, (3) వద్దాది సుబ్బారాయుడు, (4) కల్లూరి వెంకటరామశాస్త్రి, (5) కాదూరి లక్ష్మీనరసింహారావు, (6) పన్నె ఆర్ద్రప్రజ్ఞాచార్యులు, (7) శిష్టా నరసింహశాస్త్రి, (8) శ్రీరం వెంకటసుబ్బరామయ్య, (9) మాడభూషి వెంకటాచారి

(142) కిరాతార్జునీయము (1) కోటిచింతల కృష్ణయామాత్యుడు, (2) గోపాలుని సింగయ

యక్షగానము (1) బొమ్మలాట సాంబయ్య,(2) సిద్ధ విధునందనుడు

(143) నైషధము శ్రీనాథుడు-1430, (2) ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రి, (3) పెదపాటి ఎర్రన, (4) కందుకూరి వీరేశలింగము

(144) భామినీ విలాసము (1) వద్దాది సుబ్బారాయుడు, (2) బులుసు పాపయ్యశాస్త్రి, (3) దంటు సుబ్బావధాని, (4) ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రి

(145) అమరుకము (1) తాళ్ళపాక తిరువేంగళప్ప, (2) కిష్టు సర్వశాస్త్రి, (3) జయంతి రామయ్య,

(146) హర్షచరిత్ర (1) కోమాండూరు కృష్ణమాచార్యులు, (2) వచనము మేడేపల్లి వెంకటరమణాచార్యులు, (3) తిరుపతి వెంకటకవులు.

VIII సంస్కృత నాటకములు ఆంధ్రీకరణము

(147) ఉత్తరరామచరిత్ర (1) వేదం వెంకటరాయ శాస్త్రి, (2) దాసు శ్రీరాములు, (3) ఆచంట సాంఖ్యాయన శర్మ. (4) కోరాడ రామచంద్ర శాస్త్రి, (5) వెంకటరామకృష్ణ కవులు, (6) మల్లాది సూర్యనారాయణశాస్త్రి, (7) వావిలాల వాసుదేవశాస్త్రి, (8) మంత్రిప్రగడ భుజంగరావు, (9) జయంతి రామయ్య, (10) బలిజేపల్లి లక్ష్మీకాంతం

(148) మాలతీ మాధవము: (1) ప్రబంధము- వెలగపూడి కృష్ణయ్య.
నాటకములు. (1) దాసు శ్రీరాములు, (2) జనమంచి వెంకటరామయ్య

(149) ముద్రారాక్షసము (1) తిరుపతి వెంకట కవులు, (2) పాశెపు గోపాలం, (3) దాసు శ్రీరాములు, (4) సుసర్ల అనంతరావు, (5) కోరాడ రామచంద్రశాస్త్రి

(150) విద్ధసాల భంజిక (1) మంచన-ప్రబంధము (2) నాటకము-జనమంచి వెంకటరామయ్య

(151) అనర్ఘ రాఘవము (1) తిమ్మభూపతి-ప్రబంధము, (2) నాటకము-(1) అకుండి వ్యాసమూర్తి శాస్త్రి, (3) పత్యవోలు కామేశ్వరరావు

(152) సంకల్ప సూర్యోదయము (1) ప్రబంధము-రాయడప్ప-రంగరాయకవి (2) నాటకము-తిరుక్కోవలూరు నుమ్మడి మహాస్వామి, శ్రీ కుమారి రాది వరాహాచారి

(153) మృచ్ఛకటికము (1) తిరుపతి వెంకటేశ్వరులు (2) వావిలాల వాసుదేవశాస్త్రి

(154) వేణీసంహారము (1) వడ్డాది సుబ్బారాయుడు (2) కోరాడ రామచంద్రశాస్త్రి, (3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, (4) బులుసు వెంకటేశ్వర్లు

(155) విక్రమోర్వశీయము (1) వేదం వెంకట్రాయ శాస్త్రి, (2) అదంట సాంఖ్యాయన శర్మ, (3) వడ్డాది సుబ్బారాయుడు

(156) మాళవికాగ్నిమిత్రము (1) వేదం వెంకట్రాయ శాస్త్రి, (2) దాసు శ్రీరాములు, (3) కందుకూరి వీరేశలింగము

(157) రత్నావళి (1) వేదం వెంకట్రాయ శాస్త్రి, (2) దాసు శ్రీరాములు, (3) కందుకూరి వీరేశలింగము

(158) ప్రియదర్శిక (1) వేదం వెంకట్రాయశాస్త్రి (2) చెన్నాప్రగడ భానుమూర్తి

(159) నాగానందము (1) వేదం వెంకట్రాయ శాస్త్రి, (2) పాశెం గోపాలం, (3) నరసింహాచారి

(160) స్వప్నవాసవదత్తము (1) చిలకమర్తి లక్ష్మీనరసింహం, (2) దివాకర్ల వెంకటావధాని, (3) కాటూరి వెంకటేశ్వరరావు

(161) ప్రతిమ: (1) చిలకమర్తి లక్ష్మీనరసింహం, (2) వేటూరి ప్రభాకరశాస్త్రి

(162) అభిషేకము (1) చిలకమర్తి లక్ష్మీనరసింహం (2) బులుసు వెంకటరమణయ్య, (3) బులుసు వెంకటేశ్వరులు

(164) అవిమారకము (1) చిలకమర్తి లక్ష్మీనరసింహం, (2) మానవల్లి రామకృష్ణకవి.

(165) బాలచరితము (1) చిలకమర్తి లక్ష్మీనరసింహము, (2) మానవల్లి రామకృష్ణకవి

(166) కర్ణభారము చిలకమర్తి లక్ష్మీనరసింహం, (2) వేటూరి ప్రభాకరశాస్త్రి

(167) కుందమాల (1) వడ్డాది సుబ్బారాయుడు (2) బులుసు వెంకటేశ్వర్లు

(168) ప్రసన్నరాఘవము (1) కొక్కొండ వెంకటరత్నం, (2) మంత్రిప్రగడ భుజంగరావు

IX ఆంధ్ర నాటకములు చరిత్ర

(169) రంగరాయ చరిత్ర (బొబ్బిలి యుద్ధము) (1) ప్రబంధము—దిట్టకవి నారాయణ కవి

(B) నాటకములు వేదం వెంకట్రాయశాస్త్రి, (2) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, (3) కాళ్ళకూరి సాంబశివరావు, (4) చెలికాని వెంకటసూర్యారావు

(170) పల్నాటి వీరచరిత్ర (1) ద్విపద-శ్రీనాథులు

(B) నాటకములు ప్రభులింగాచార్యులు, (2) పంగనామాల రామచంద్రరావు, (3) ఉన్నవ లక్ష్మీనారాయణ, (4) వావిలాల సోమయాజి

X శైవము

(171) వీరశైవాచార సంగ్రహము (1) శివరామలింగకవి, (2) కుంటముక్కల తిరుమలనాథుడు, (3) పర్వతమంత్రి లింగన-(ద్విపద) (4) నిశ్శంక కొమ్మన (నష్టము)

(172) శైవాగమ శిఖామణి (1) కొప్పెల్ల అప్పరాయుడు, (2) చెన్నాప్రెగ్గడ నాగేశ్వరకవి-ద్విపద

(173) షట్స్థలదర్పణము. (1) సిద్ధనాథుడు, (2) షట్స్థలనిర్ణయము-కవి పేరు తెలియదు (3) షట్స్థలజ్ఞానము-కవి పేరు తెలియదు.

XI యక్షగానములు

(174) ప్రహ్లాద. (1) చెళ్ళపిళ్ళ వెంకటరామశాస్త్రి (2) కాకర్ల త్యాగరాజు, (3) విజయరాఘవనాయకుడు, (4) లక్ష్మణదాసకవి, (5) రామానుజసూరి, (6) బొడ్డుచర్ల సుబ్బకవి, (7) తిరునారాయణాచారి

(B) నాటకములు (1) ధర్మవరం కృష్ణమాచార్యులు (2) కోలాచలం శ్రీనివాసరావు

(C) దండకము ముంగర అప్పన్న-(నృసింహ దండకం-ప్రహ్లాద కథ)

(175) గొల్లవేషము కథ (1) భారతి రామరాజు, (2) ఆత్రేయపురి తిమ్మయ్య, (3) చెంగల్వరాయుడు

(176) కాళీయమర్దనము (1) విజయరాఘవ నాయకుడు, (2) వెంకటపతి

(177) సముద్రమథనము (1) శేషాచలదాసు, (2) ఆత్రేయపు తిమ్మయ్య

(178) కృష్ణవిలాసము (1) తిమ్మయ్య, (2) నెక్కొ ముద్దరపతి పెద్దకవి

(179) జలక్రీడ (1) అకలంక కృష్ణకవి, (2) శేషనాద్రి, (3) రామరాజు, (4) రామాజీరావు

XII శతకములు (ఇందలి విషయము ముక్కుచే కొనిపోయినను శీర్షికను, మకుటమును బట్టి యొక్కటిగా చేర్చితిని.)

(180) నారాయణశతకము (1) బమ్మెరపోతన, (2) ఫక్కి వెంకటనరసయ్య, (3) ఆదూరి కృష్ణయ్య

(181) కాళహస్తి శతకము (1) ధూర్జటి కవి, (2) గొడ్డపాటి కొండయ్య, (3) కాళహస్తి విరూపాక్షుడు.

(182) వెంకటేశ్వర శతకము తాళపాక చిన్నన్న, (2) ఊరుమూరి వీరపరాజు

(183) ఆంజనేయ శతకము అయ్యలరాజు నారాయణ కవి, (2) వంగిపురం నరసింహాచారి

(184) కుక్కుటేశ్వర శతకము కూచిమంచి తిమ్మకవి, (2) పోతుల వెంకటరామకవి

(185) మార్గశతకము ఏనుగు లక్ష్మణకవి, (2) [illegible]పాటి పేరయ

(186) కృష్ణ శతకము మదిర సుభద్రమ్మ, (2) నృసింహాకవి, (3) విజయరాఘవాచారి

(187) దాశరథి శతకము కంచర్ల గోపన్న, (2) తిరుక్కుడయూరి కృష్ణదాసు

(188) నృసింహ శతకము (1) గోగులపాటి కూర్మనాథకవి, (2) శేషప్ప కవి, (3) కర్లపాలెం నృసింహ కవి, (4) ముద్దారి గురుస్వామి, (5) కొల్లాపురం బుచ్చిరామయ

(189) మానసబోధ శతకము (1) కాకుల పురుషోత్తం, (2) తిరుకడయూరి కృష్ణదాసు, (3) తాళ్ళపల్లి పానకాలరాయుడు.

(190) మదనగోపాల శతకము (1) వంకాయలపాటి వెంకటకవి, (2) విజయనగరపు చెంగల్వరాయ కవి

పై గ్రంథములను బట్టి ఆంధ్రవాఙ్మయమున కెంత చర్వితచర్వణము కలదో గ్రహింపవలయును



సనాతనగాయని 

మొక్కపాటి కృష్ణమూర్తి

గుత్తపు కంచుక మ్మూడిసి - కుఱ్ఱోడు తోరపు జిల్గువల్వతో,
బిత్తరి పిల్లచెంద్రుకల పెంచిన - వేసవి సొంపు పెంపుతో
క్రొత్తగ పూయు కెందొవ ల- క్రొన్నెల వెన్నెలగా మలంగి నా
చిత్తము చెంగుసన్ మెలచి - చెల్వయు చొక్కపు పాట విన్పెనో!

పల్లవపాణి సోయగము పాయక - మిచ్చిన కైవడిన్ కరం
బల్లగదల్చి తాళగతి పల్లక - శోణదళాయితాంగుళీ
వల్లరి యంటి యంట నటు వాసిగ - నూరు తలాన తాకు మం
పుల్లము రాగరంజిత విమోహన - డోలల నాచి యూచెడున్

ఆమని మావికొమ్మతుద - నందమునా చివురాకు పాటకున్
గోముగ నూహసేయు లల - నోత్కట యౌవన భాగ్యశాఖికా
శ్యామమనోహరాధర విచాలిత - రాగవినూతనాకృతుల్
యామునదీతరంగ రుచి - యాదవసూను కిశోరగీతులా!

కమ్మని పూలతోటల పికాంగన - కోరిన కంఠమాధురీ
సమ్మద భాగ్యవైభవ విసారిత - రాగమధూళి వొల్పుగా
సమ్ము రొండొంద నింపిన - సనాతనగాయని దివ్యనైర్మల్యకై
శ్యమ్ము కొనల్ చలించిన వ - యారి! మెఱుంగుల ముంపు క్రొమ్ముడిన్

కలకలరావముల్ పసిడి - గంటల వేకువ వందె మావికా
వుల హావణిల్లు కైవడి న - పూర్వ మనోహర గానమాధురుల్
చిలికెడువేళ తావిరుచి - చిప్పిలు చిక్కని మావి చిందుతో,
తొలిమలి సందెమంపు పస - తో జవరా లెద రాగవల్లియా!

మెఱుఁగులు దేర క్రొందళుకు - మీనులు దూసిన యేటిపాటలో
పరుగులువారు తేపసిడి - పాయల క్రొత్తరగల్ మలంగు ముం
గురులు తెలుంగు చెల్వ జిలు - గుం దెలిముర్వు తెలుంగు గొంతుతో
గరగరికల్ దొరంగు నుడి - తారపు సొంపుల కైగ నించుతన్

పాటల తేలు నా పలుకు - నాగరికన్ తుదలందు కోర్కులు
ల్లూటలు దేర చేదుకొన - నో, కదలాడకి మావితేనియల్
తేటులవోలె నావనొ, వి - తీర్ణ విమోహ మహార్ణవంబులై
తేటతెనుంగు పల్కునడి - దేరనొ లో నురియాడు భావనల్



కల్లకల్లోలాలు ★ 'శేషు'

హృదయ స్పందనం ఆగింది రక్త ప్రసరణం నిలచింది కళ్లు చీకట్లు కమ్మాయి. అవయవాలు పట్టు తప్పాయి చెమట చిమ్మింది అలసట వచ్చింది ఏవేవో పెదవులో మరల తిరుగుతున్నాయి కొన్ని—ఆగిపోతున్నాయి కొన్ని అంత అవస్థ ఎంత ప్రమాదిస్తే మానవునిలో ప్రతిక్రియ చూపుతుందో అతనికే తెల్సు ఆ తెల్సుకొనే శక్తి కూడివస్తోంది ఇంటి ప్రశాంతానికి హేతుభూతం పుటలు తిప్పుతుంటే కళ్లకు కనుపించిన ఒక్క ఉత్తరం చిరునామా రాయబడింది కాని బిళ్లమీద మాత్రం ముద్రలేదు ముద్రేఉంటే అసెదను కంత మతి కనిపించేది కాదు ఈ సంగతి వారిద్దరి స్నేహంలో ఏమార్పుల్ని కల్పిస్తుందో—పరిస్థితుల్ని ఎంత తలకిందు చేస్తుందో, వారి కలయిక చాల చిరకాలానిది కాకపోయినా పురాతన మైందిగా కనపిస్తుంది దానికి ఒక రూపాన్ని నిర్ణయించడం తేలిక కాదు అది భక్తి-శ్రద్ధలు కావు, వాత్సల్యం, వ్యాపారికాలు కావు ఉత్తరాన్ని వెంటనే పోస్టు చేశానంటే యితన్ని అతను చేయూలిగింపీ లేదు-చేసిందీ లేదు ఆమాట యితను చెప్పను ఇతన్ని అతను నమ్మకపోక వారి సంబంధాలు యి... ఉంటాయి అతని ప్రవర్తనమీద యితనికి పైపే అయినా యితన్ని, యితని కలహాల్ని అతను పాటించకపోయినా చిరునవ్వులోనే దివాల్ని దొర్లిస్తూ ఉంటాడు ఉత్తరం పుచ్చుకున్న సుందరానికి రాజాస్థితి బుర్రలో తిరుగుతోంది

ఆ రాజా గదిలో రవివర్మ లక్ష్మికి బూజుపట్టింది ఎదురుగనున్న గడియారం ఎప్పుడు ఆగిపోయిందో తెలియదు పుస్తకాలు దుమ్ముకింద ఉన్నాయి కలంలో సిరా ఎండిపోయింది వాతావరణం అంతా అతని రాజ్యవిచ్ఛిన్నాన్నే కళ్లకు కట్టుతోంది అప్పుడప్పుడు ఆ వాసుకరణం చెయ్యకపోయినా కొంత తిండి దొరికి ఉండేదేమో ననుకుంటూ ఉండేవాడు ఉపవాసాలకి అతను అలవాటు పడిపోయాడు అతని ఆశయాలు, ఆదర్శాలు క్రిందిస్థాయిలో ఉంటే ఇంత అధోగతి పాలుపడే అవసరం లేకపోయేదేమో కవితా ప్రవాహస్పృహ తగిలినప్పుడే అనుమానించాడు తను తిండికి, గుడ్డకీ దూరమై పోతున్నాడని కడుపు నింపుకునే, బట్ట కప్పుకునే యోగ్యత ఉంటే సరస్వతీ కటాక్షం అంత తేలిగా తనపై కురవదని అతనికి తెల్సినా అతను అతికేటే నమ్మకుకా లేకపోయాడు. అతని కవిత్వ మధురత్వాన్ని ఆస్వాదించే వాళ్ళేగాని అతన్ని సత్కరించేవారు మాత్రం లేకపోయారు.

లోకంలో అందరిలా తక్కువ పెట్టుబడితో హెచ్చు డబ్బు సంపాదించే సూత్రం కోసం అన్వేషిస్తున్నా అతని ఆదర్శ వ్యతిరేకంగా ఉండేసంకల్ప అతని అన్వేషణ అసంతమై పోయింది అతని కళ్లముందు ఎందరో సామాన్యులు అసామాన్యులై-ధనికులు మహాధనికులై పోయారు అమార్గాలన్నీ తెలిసే యితను ఆపంథాలో పురోగమించడు అది అతని ఆశయ విరుద్ధం ఆశయవిరుద్ధం, ఆదర్శ వ్యతిరిక్తం అనుకుంటూ కడుపు కాల్చుకుంటూ చందాలిదే బ్రతుకు గెల్లవాళ్ళకోవలసి వస్తుందేమోనని అనుమానించి కూడా యీ చందా జీవితాన్నే కోరుకుంటున్నాడు గాని దారి మారడంలేదు

సామాన్య సంసారైనా సుందరమే యితన్ని తరచు భరిస్తూ ఉంటాడు. ఈ అవకాశాన్ని పురస్కరించుకొని రాజా స్వతంత్రించి తనిగాని, వ్యక్తిత్వాన్ని గాని మల్కాన చేయడు రాజా చాల తరచుగా యీతన్ని బరించి ఆలోచిస్తూ ఉంటాడు అతనికి ప్రతిఫలాన్ని ఏరూపంలో సమర్పించాలో తెలియక చాల సమయాల్లో వ్యథ చెందిన రాజాని ఊరట కలిగించేందుకు సుందరం కొన్ని కొన్ని సమయాల్లో తప్పిబ్బయ్యే వాడు ఒక్క "క్రాస్‌వర్డ్ పజిల్స్" పూర్తిచేయడంలో మాత్రం రాజా సహకారాన్ని పొందేవాడు సుందరం ఇదికూడ వ్యాపారిక దృష్టితో కాదు క్రమ క్రమంగా వీరిద్దరూ కృషి చేస్తూండేవారు. ప్రతి పజిలుకూ చాల సన్నిహితంగానే సూచనలు సూచిస్తూండేవారు రాజా కాని ఏనాడూ కూపను మాత్రం పంపలేదు-యిద్దర్లో ఒకరు కూడ దీనికి కారణం వారికృషి పరిపక్వం కాలేదనే అనుమానమే నాలుగైదు తప్పులు తప్పకుండా వచ్చేవి ప్రతి "సొల్యూషను" తప్పని సరిగా చూచేవారు. ఫలితానికి సామీప్యాలు కావడం, ఫలితం అందుకోలేమే యీ బాధను కనుపించడం వీరిద్దర్లో ఆశాకిరణాలు పొడచూపు తున్నాయి ఆశకి ఆధారం దొరికింది ప్రోత్సాహం బలవత్తరం అయింది. రాజా ఎలా తెల్పాడో ఒకరూపాయి తెచ్చి ఆపారి పజిల్ పూర్తి చేసి పోస్టుచెయ్యవలసిందిగా సుందరానికిచ్చాడు ముగింపు తేదీ గడచిన యీ మూడురోజుల తరవాత ఉత్తరాన్ని పుస్తకంలో చూచాడు సుందరం అతనిలో స్థైర్యాన్ని రహితం చేసిందా ఉత్తరమే

ప్రతి పర్యాయంలా యీసారి నాలుగైదు తప్పులుంటే సుందరం-రాజా స్నేహితం ఎటుకు దిగుడు లేకుండా సవ్యంగానే సాగిపోతుంది. ఇది తప్పులే తప్పకుండా కొంత కలవరమే తీసుకొస్తుంది

అయినా కొంతసేపు ఆలోచించాడు. ఈమాత్రం విషయానికి రాజా సౌమ్యుడిని తన్ని సామాన్య మానవుల్లా నానామాటలూ అంటాడా అని నమ్మకం తోచక పోయినా అనుమానం హెచ్చయింది. దీనికే మొదటి బహుమతి వచ్చినట్లు ప్రకటించబడితే తను రాజాకు చెప్పవలసిన సమాధానం ఏమిటి? ఇదే తోచడం లేదు. కొద్ది మార్పుల్తో తను పంపినదానికి బహుమతి వస్తే దాన్ని రాజాకిచ్చేద్దామని నిర్ణయించుకున్నాడు. కాని ప్రథమ బహుమతి వచ్చిన సొల్యూషను తను పంపిన సొల్యూషను సరిజూచుకుని తన్ను ప్రశ్నిస్తే తను చెప్పగలిగిన జవాబులేనే లేదు. ఏది ఏమైనా ఫలితాలు ప్రకటింపబడేంతవరకూ ఎల్లకి చెయ్యదల్చుకోలేదు.

రాజా సుందరాలు కల్సుకొంటూనే ఉన్నారు. రాజా ఫలితాలకోసం నిరీక్షించడం లేదు. సుందరం మాత్రం నిశ్చింతంగా ఉండడం లేదు. రోజులు దగ్గరవుతున్నకొద్దీ కల్లోలం ఎక్కువైపోతోంది. చెప్పదగ్గ సమాధానం తోచడంలేదు. పరిస్థితులు విషమిస్తాయో, స్నేహం ఛేద్యమే ఔతుందోనని నిరీక్షణ నిర్ణీత క్షణాలు చేరుతోంది. సుందరం మనోవైకల్యాన్ని రాజాకు అభేద్యంగానే ఉంచగల్గుతున్నాడు.

అనుకోకుండానే "ప్రయిజ్ లిస్టు" వింపుకొని కవరు వచ్చింది. సుందరం తనకింత సంపద సంక్రమిస్తుందని ఆశించనైనా ఆశించలేదు. అతని ఆనందం మహదానంద మైంది. అతడు కూడా ధనిక వర్గంలో చేర్చబడి పోతాడు. సుందరం సుందర భవంతుల్లో, సిల్కు దుస్తుల్లో, రంగు రంగుల కార్లల్లో, బూజు పట్టిన బుర్రల్లో, ద్రవ్యాడంబర జీవితాల్లో, మునక జీవితాన్ని దొర్లించాలి. రు 20,000 తన అధీనమై పోతాయి. ఇంటినిండా వెండి బంగారు సామగ్రులు, సోఫాలు, రేడియోలు, చిత్ర విచిత్ర చిత్రాలు, వింత వింత విగ్రహాలు, టీసెట్లు, ఏపిల్సు, బిస్కట్లు, ప్లెయర్స్, కనుపాపల్లో దొర్లిపోతున్నాయి.

కొంత సేపటికి గాని సంతోషంలోంచి తేరుకోలేకపోయాడు. జాబితా చదివే అవకాశాన్ని ఇప్పటికి వినియోగించుకుంటున్నాడు. తప్పులేని సొల్యూషను రానందున ఒకరిద్దరితో వచ్చిన యీతని సొల్యూషనుకు రెండవ బహుమతి ప్రకటించ బడింది. దీనికూలం అంతా రాజేనని ఎప్పుడు సుందరం తెలుస్తూనే ఉంటాడు. రాజా సొల్యూషనుకీ సొల్యూషనుతో సరిజూడాలనే కుతూహలంతో దాన్ని పుస్తకం నుంచి తీసిచూచాడు.

పదం పదం పరవశం కల్గించింది, నీల్లు సొల్యూషనుతో సరిపోయింది. ఇది చేరితుంటే రాజా అంత దురదృష్ట వంతుడే కాకపోయేవాడు. సుందరం సంతోష ప్రవాహం అంతటితో ఆగిపోయింది. రాజాకు తనకు మధ్య భవిష్యత్తుని ఆలోచిస్తూ రాజా పజిల్ని ఎప్పటిచోటే చేర్చాడు.

రాజా వస్తూనే "సాధించావోయ్ సుందరం కష్టం ఫలించిం"దంటూ ఆనందం కలిబుచ్చాడు. ఉత్సాహంగా ఉండవల్సిన సమయంలో దిగాలు పడుతున్న సుందరాన్నర్థం చేసుకోవడం కోసం ప్రయత్నిస్తున్నాడు రాజా. తన స్నేహితుడికి రెండో బహుమతి వచ్చిందని మాత్రంతోనే తను సంతోషాన్ని పట్టలేక పోయాడే అతనిలో విషాదం ఏమాత్రం కనిపించదేమా నని అతను ఆలోచిస్తున్నాడు.

రాజా జుట్టు గాలిలో రేపుతోంది. సుందరం గదిలో బొమ్మల కేలండర్లు ఊగులాడుతున్నాయి. మంచంమీద దుప్పటీ లేచిపోయింది, బల్లమీద పుస్తకాల కాగితాలు ఓపక్కనుంచి మరో ప్రక్కకి విసురుగా లేచిపోయాయి. పుస్తకంలో పొందుపరచిన కాపన్లు ఎగిరి కిందపడ్డాయి. రాజా దృష్టిలోనూ పడ్డాయి. సుందరం సమస్య విచ్చిపోయింది. స్నేహితం ముడిఘడియల్లో పడింది. రాజా సందర్శనాలూ, మధుర సంభాషణలూ ముగుస్తాయి. సుందరం నరాల్లో రక్తపు పొంగుల్ని కూడా గాలి రెచ్చగొడుతోంది. పరిస్థితుల్ని పట్ట శక్యం కావడంలేదు.

"ఇవి యిక్కడే ఉండిపోయాయా?" అంటూ సహజంగా లేచాడు.

అనుకున్నంత కల్లోలం కోప ప్రవాహాలు సుందరానికేం కనుపించలేదు. ఇంత తేలిగ్గా తనతప్పు తుడుచుకు పోతుందనుకోలేదు. రాజానోట వచ్చిన మొదటి ఉచ్చారణతోనే భావి నూహించాడు సుందరం.

సామాన్య పరిస్థితుల్లోకి వస్తూనే - "దీన్ని గురించి నేను ఎంతో దిగాలు పడుతున్నా"

"ఎందుకింత వ్యసనపడ్డం అందుకే యింతవరకూ పూర్వపు సుందరంలా కనుపించడం లేదు. కారణం కోసం వెదుకుతే దొరకలేదు."

అంగులో ఒక 'కాపను' 'అలాకరక్తుతో సరిపోయింది' దీన్ని చెపుతూ కొంత అనుమానించాడు. ఇప్పుడైనా కొంతకోపం వస్తుందేమోనని మార్పులూ లేవు-రంగులూ మారడంలేదు.

"బావా! సరిపోతే నీకు బహుమతి వచ్చిందిగా చాలు" "ఇరవై వేలల్లో సగం నీకు" అన్నాడు నవ్వు తెచ్చుకుంటూ

"ఉహూ—"

సుందరం రాజా ముఖంలోకే చూస్తున్నాడు.

"నాకెందుకు? అది నీది" అంటూ చందా ప్రకటనకే కోరుకున్నాడు రాజా.

కళ్ల కల్లోలాల్ని కళ్లల్లోకి తెచ్చుకుంటూ శూన్యంలోకి చూస్తున్నాడు సుందరం.

సంచారి భావములు



శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

నిర్వేదము, గ్లాని, శంక, అసూయ, మదము, శ్రమము, ఆలస్యము, దైన్యము, చింత, మోహము, స్మృతి ధృతి, వ్రీడ, చపలత, హర్షము, ఆవేగము, జడత, గర్వము, విషాదము, ఔత్సుక్యము, నిద్ర, అపస్మారము, సుప్తి విబోధము, అమర్ష, అవహిత్థ, ఉగ్రత, మతి, వ్యాధి, ఉన్మాదము, మరణము, త్రాసము, వితర్కములనుముప్పదిమూడును వ్యభిచారిభావములని సాహిత్యమీమాంసకులచే చెప్పబడుచున్నవి. వ్యభిచారిభావములనే సంచారిభావము లందురు.

సంచారిభావమనగా నేమి? భయము, కోపము అసూయ అనువానిని సంచారిభావములుగా గ్రహించుము. వీటిని ఆంగ్లమున 'ఇమోషన్స్' (Emotions) అందురు. ప్రాణు లందరచేతను ఇవి దాదాపు ఒకే ఒకవిధమున అనుభవింపబడుచున్నవి. ఒక ఒక సంచారిభావము అనేక విషయముల ద్వారా పైకి ఉబుకగలదు. సన్నివేశము నాశ్రయించుకొని సంచారిభావ ముద్దీపితమగును. భావములవలనగాని, ప్రత్యక్ష దర్శనములవలనగాని, శారీరక పరిణామముల వలనగాని ఇది వచ్చుటగలదు. ప్రతి సంచారిభావము విశిష్టవస్తువు నాశ్రయించుకొని బయలుదేరునేగాని ఇది అవస్తుకముగా నుండనేరదు.

సంచారిభావములను స్థాయిభావములతోపాటు భావము లనుచున్నారు. భావమనగా చిత్తవృత్తి విశేషము, ప్రత్యక్షప్రతీతితో అవగతములగు మార్పుల నుండి బయలుదేరు సంచారిభావము ప్రవృత్తికి దోహద మొనగుచున్నది. అనగా అనుభూయమాన మగు సంచారిభావము ద్వారా తత్కారణమును తెలిసికొన వీలగును. సంచారిభావములకు కూడ కారణములు గలవని భావము. ఇతఃపూర్వమున్న ప్రవృత్తి నాశ్రయించుకొనియుండుటచే సంచారిభావము విశిష్ట చిత్తవృత్తులవలన జనించున దనవచ్చును. పిల్లవాని మనము తెలిసికొని బొమ్మనిచ్చిన పిల్లికి కలుగు కోపము సార్వత్రికములుగ కలుగుచున్నది, కాని మనము తెలిసికొనినట్టులేల కలుగునని కాదు. స్థాయిభావము దీనిని ప్రవృత్తము చేయుచున్నదని భావము. ఇంతే గాక స్థాయిభావములోవలె సంచారిభావములో కూడ ఇచ్ఛా, జ్ఞాన, ఆనందములు సంకలితములై యుండును. ఈ మూటిలో నేదిలేకున్నను సంచారి భావము సమగ్రము కాదు. ఈ మూటిలోను ఇచ్ఛా రూపమగు ప్రవృత్తి అతి ప్రధానమైనది. మిగిలిన రెండును దీని కంగములుగా వర్తించునవి.

విషయసంబంధము లేకుండా కలుగు సంచారి భావ మర్థరహితమైనది. ఒక వస్తువు భయంకరమైన దని మన మనుకొనుచు భయమును గొలుపు స్వభావము వస్తువులో నంతర్గతమై యున్నదని మనుకోరాదు. అనగా భయము మన మనుభవించునదైనను, వస్తువుయొక్క స్వభావనిష్ఠమని తాత్పర్యము. మంచుగడ్డ చల్లగా కన్పించుట మన వేదనయొక్కయును మంచుగడ్డలో చల్లదనము లేదనలేము. మంచుగడ్డలో చల్లదనము లేనిచో నితరులకు కూడ మనకు కల్గు అనుభవమే కలుగవలెను. వస్తువుయొక్క ప్రధాన స్వభావమును నిరూపించవలెనని సంచారిస్వభావము నిరర్థకము. కావుననే వ్యభిచారాదిభావములు శుద్ధతత్త్వరూపజ్ఞాన స్వభావములని అభినవుడనినాడు.

విశిష్ట భావాన్వితముగా సంచారిభావము ననుభవించుచున్నాము. ఈ వైశిష్ట్యమును జ్ఞానాకార మునదగు సందర్భానుసారముగా జ్ఞానము పొందు అనుభూతిరూపములే సంచారి భావములని సిద్ధమగుచున్నది. సంచారిభావ ముద్దీపితమైన దనగానే జ్ఞానము స్పష్టమై యుండునని మనము సామాన్యముగా అనుకొనుటగలదు. ఇది పొరపాటు. సంచారి భావోద్దీపనమునకే బుద్ధి ప్రబోధితమై, వికసితమై, త్వర త్వరగా ప్రసరించుచున్నది. సంచారిభావములో జ్ఞానముతోపాటు స్థాయిభావముకూడ ప్రబోధిత మగుచున్నది. జ్ఞానయుక్తమై, ప్రవృత్తిబోధకమై, ఉద్బుద్ధ ప్రాప్తి సంతరించునది సంచారిభావము. కాని మార్పులేక, సాత్త్వికముగానుండు స్థాయిభావము శాశ్వతముగా నుండునదికాదు, తత్కాలానుభవ

యోగ్యమై క్షణికమై యుండుదానిని సంచారిభావము
గాను మనము స్వీకరించుచున్నాము.

సమీక్షకులలో కొందరీ వైలక్షణ్యమును త్రోసివేసినారు. శక్తి, తీవ్రత, త్వరితగతిగల స్థాయిభావములు సుఖదుఃఖ ప్రబోధితములై మానవుని వీడక యుండునవి. ఈ స్థాయిభావములు పొందు ప్రవృత్తి ననుసరించి వ్యక్తియొక్క స్వభావాదికమును గ్రహించవచ్చును. స్థాయిభావముల తీవ్రత, చిరస్థాయిత్వము, ఇతరభావములను ప్రబోధింపజేయుట అనులక్షణముల ననుసరించి మానవుల స్వభావములలో భేదము లేర్పడుచున్నవి. ఈ వాటి సంకలనముద్వారా క్రోధము, దయ, నిరాశ, ఉత్సాహము, సోమరితనము, ధైర్యము, మొదలగు స్వభావములు సిద్ధములగును. రసములుగా పరిణమించు స్థాయిభావముల అధీనములోని వీ స్వభావములు

స్థాయిభావములు పరిపుష్టములై ఆస్వాద్యత్వ లక్షితములు కాగా రసములగుచున్నవని భరతుడనినాడు. పరిపోషణద్వారా కలుగు ఆస్వాద్యత్వము నిర్వేదాది సంచారిభావములకుగూడ గలదని లోల్లట, రుద్రటుల అభిప్రాయము. పరిపోషమును పొందిన ప్రతి చిత్తవృత్తియు రసము కాగలదని వమిసాధు వ్యాఖ్య. స్థాయి, సంచారిభావము లన్నియు రసములు కాగలవనియు, ప్రసిద్ధముగా నెనిమిది రసములే కన్పించుటచే భరతు డెనిమిదిరసములనే పేర్కొనినాడనియు లొల్లటుడు నిరూపించెను. అనగా ప్రతి సంచారిభావము స్థాయిభావము కాగలదు కావునచే భరతుడు స్థాయిభావము లెనిమిదేనని స్పష్టముగా వీటి సంఖ్యను చెప్పలేదని భావము.

రసశబ్దమునకు రెండర్థములు కలవని ప్రతీహారేందురాజు చెప్పినాడు. సమగ్రమైన అనుభూతియే రసమని అర్థమును చెప్పిన ఆస్వాద్యత్వముగల సంచారిభావములన్నియు స్థాయిభావములు కాగలవు. కేవలము సాహిత్యప్రపంచమునగల అనుభూతియే రసమని అర్థము చెప్పిన రసశబ్దము పారిభాషికమగును. ఉద్భటుడైదువిధముల రసములను గ్రహించినాడు—(1) శమముతో కలసి తొమ్మిది స్థాయిభావములు; (2) ముప్పది మూడు సంచారిభావములు, (3) రస[illegible] (4) రసముల అనుభావములు; (5) రసములు. [illegible] న్నియు రసములు కాగలవట. [illegible] వైలక్షణ్యము గ్రహింపబడకపోవుటచే నీ రసములు వచ్చినవని ప్రతీహారేందు రాజనినాడు. కాని స్థాయిని దీపింపజేయుచు, రసమున పర్యవసితమగు సంచారిభావములకుగూడ స్థాయిత్వము వచ్చునని భరతుడనినాడు. కాగా రస పరిపోషణమున నొక భావము సందర్భవశమున స్థాయిగాను, సంచారిభావముగాను కూడా ప్రవర్తింప వీలున్నది.

శృంగారరసమున త్రాసము, ఆలస్యము, ఉగ్రత, జుగుప్స అను సంచారిభావములు పనికిరావని భరతుడు నిషేధించినాడు. ఇచట సంచారిభావముగా చెప్పబడిన జుగుప్స స్థాయిభావమైనచో భీభత్సరసము వర్ణింపగలదు. ఒకేఒక భావము తత్తద్యోగ్యతా వశమున స్థాయిగను, సంచారిగను, సాత్త్వికముగను, అనుభావముగను ప్రవర్తింపవచ్చునని "వ్యభిచారిణ స్త్రాసాలస్యోగ్రజుగుప్సా వర్జ్యం" అను భరతవాక్యమువలన అభినవుడు చెప్పగలిగినాడు. ఇదేవాక్యము నాధారము చేసికొని వత్సల, మతి, గర్వములు స్థాయిభావములై వరుసగా ప్రేయస్, ఉదాత్త ఉద్ధత రసముల నీయగలవని భోజుడు వచించెను. రీత్యాదికముల వలనబడి తొమ్మిది భావములు వివిధానుభావ వ్యభిచారి సంయోగవశమున వలనబడి తొమ్మిది రసములు కాగలవని శృంగార ప్రకాశమున భోజుడనినాడు.

సంచారిభావము క్షణికము, తత్కాలానుభవయోగ్యము నగుటచే నిది స్థాయిభావమున కంగము. భయ, హాస, శోక, క్రోధములు స్థాయిభావములని యనుచున్నాము. కాని ఈ నాలుగు మనచే శాశ్వతముగా స్థాయిత్వముగా ననుభవించబడునవి కావు. ఇవి కొంచెము కాలమువరకే యనుభవించబడుచున్నవి. అందుచే నివి సంచారిభావములు కావచ్చునని తోచకమానదు. సంచారిణుల స్థాయిలైనచో భయ, హాస, శోక, క్రోధములుమాత్ర మెంతకాలముండుచున్నవని శృంగారప్రకాశమున భోజుడు ప్రశ్నించినాడు. ఈ నాల్గు స్థాయిభావములు సంచారిణులు కాదగినచో, మిగిలినవిమాత్ర మేల కారాదు?

స్థాయిభావములలోను, సంచారిభావములలోను [illegible] సత్యములు కలవు. ఇవి రెండును మానవులచే ననుభవింపబడుచున్నవి. [illegible]

వేశమున సంతర్గతములగు నీ రెండును ఉద్దీపితము లగు చున్నవి. సమగ్రపరిపోషణము, విషయము నిర్దేశించిన ప్రవృత్తి యనునవిగూడ వీటికి తుల్యములే యగుచున్నవి కాగా అలస్య, శ్రమ, జడతాది సంచారిభావములతో సంయోగమందిన గ్లాని సహితము రసము కాగలదని భోజుని అభిప్రాయము ఉద్ధత, స్వాతంత్ర్య, ఆనంద, ప్రశమ, పారవశ్య, సాధ్వస, విలాస, అనురాగ, సంగమ, అమర్ష, విషాదాది రసము లీ విధముగా సిద్ధించగలవు శృంగారతిలకమున రుద్రభట్టుగూడ ఈ వాదము నంగీకరించుచున్నాడు.

సంచారిభావము స్థాయి కావచ్చునని భరతుడు చెప్పిన వాక్యములను ప్రస్తావించితిమి ఈ వాక్యములను లెక్కచేయక, తన మాటలచే తాను విశ్వసించక, "స్థాయిభావము సంచారిభావము కావచ్చును గాని, సంచారిభావము స్థాయిభావము కాజాలదు" అని అభినవుడనినాడు రుయ్యకుడు మొదలుగాగల ఆలంకారికు లీ యభిప్రాయమునే స్వీకరించిరి "సంచారిభావములు శాశ్వతముగా సంచారిభావములు గానే ఉండును, ఇవి యెప్పుడును స్థాయిభావములు కాజాలవు" అని మహిమభట్టు నొక్కి చెప్పుచున్నాడు. కాని భూయిష్ఠమని భావజనులు రత్యాదులు స్థాయిభావములని, ఇవే స్వల్పభావములద్వారా ఉత్పన్నములైన సంచారిభావము లగునని కొందరు పల్కుచున్నారు

ఒక భావము స్థాయియగునా? సంచారియగునా? అను సంశయ నివృత్తికి ప్రవృత్తియొక్క స్వభావమును తెలిసికొనవలెను ప్రవృత్తినిష్ఠమైన భేదముతప్ప ఇతరభేద మిచట కన్పించదు కావున ప్రతి సంచారిభావమును స్వతంత్రమని, పరతంత్రమని స్వీకరింపవలెను స్వతంత్రమైనప్పుడది స్థాయి యగును పరతంత్రమైనప్పుడది సంచారియగును వేంకటనారాయణ దీక్షితుడీ యభిప్రాయము నంగీకరించుచున్నాడు మనుష్యులకు రాజా, శిష్యులకు గురువులున్నట్లు భావములకు స్థాయిభావములు కలవని భరతుడునుగూడ యభిప్రాయమునే గ్రహించినట్లు చూపట్టుచున్నది. యోగ్యతావశమున నొకే భావము స్థాయిగాని సంచారిగాని కావచ్చును.

ఈ సంచారిభావ మనుభవింపబడునప్పు డాంతరంగికానుభూతి బాహ్యముగా వ్యక్తమగును. ఈ వ్యక్తి కరణలో ఇయములచేతనని సాత్త్వికభావములు, అనుభావములు సాత్త్వికభావములను వేరొకతో విభజింతము. ఇక్కడ అనుభావములను గూర్చి తెలిసికొనవలెను

వాగంగసత్త్వకృతమగు అభినయము సమభావ్యమానముగా చేయునవి అనుభావములని భరతుని నిర్వచనము. వాచిక, ఆంగిక, సాత్త్వికాభినయములు తత్తత్ స్థాయిభూతములగు భావాదుల నభివ్యక్తము చేయునవి. శరీరజములగు కటాక్షాదికములవలె కార్యభూతమైన యనుభావము నభినయమునకు చెందినది ఆంతరంగిక ప్రవృత్తికి అనుగుణముగా శరీరము మెలగునప్పుడు శరీరమున కన్పించు ఉపచార్పుల ననుభావము లందురు. అనగా ప్రతి ప్రవృత్తిలోను ఆత్మాశాత్మలకో నియ్య సంకలితములై మెలగునని భావము. కావున ననుభావములను సంచారిభావములుగా స్వీకరించరాదు ఇవి సంచారిభావములవలన నుత్పన్నములగునవి సాత్త్వికాభినయాంతర్గతము లెూపిదలంకారములు కొన్ని గలవు ఆంతరంగిక సంచారిభావము నభివ్యక్తము చేయు వీటిని విశ్వనాథు డనుభావము లనినాడు వీటిలో కొన్ని దేశమునకు,మనస్సునకు గూడ చెందినవి భావ, హావ,హేలాదు లిట్టివి. యత్నజములగు శోభ, కాంతి, దీప్తి, మాధుర్యము, ప్రగల్భత, ఔదార్యము, ధైర్యము అను నే పలంకరణములు మానసికవృత్తుల నభివ్యక్తము చేయుటకు యోగ్యమైన ఉపాధియగు దేహమును సంబంధించినవి మనసుచే నియమితములగుటచే వీటిని యత్నములు, లేక స్వాభావికము లనివారు ఇవన్నియు సంచారిభావాభివ్యక్తిని తెలియచేయునవి

సంచారిభావము విభావముకంటె గూడ విలక్షణమైనది సంచారిభావమును పరిపోషకత్వమునకు తీసికొనిపోవునది విభావము వాచిక, ఆంగిక, సాత్త్వికాభినయముచేటి ద్వారా విభావ్యమానమగుచున్నదో అది విభావములు. స్థాయిభావమును రసముగా పరిణమింపచేయుటకు సహకారికారణములగు విభావములు బాహ్యజగత్తులోని విషయములు లేక భిన్నదేశములని భావము ఇవి చిత్తవృత్తులు గాకపోవుటచే వీటిని సంచారిభావములుగా గ్రహించరాదు విభావానుభావ సాత్త్వికభావము లన్నియు రసములు కాగలవను వాదమంతయు నిర్మూలితమగుచున్నది.

ఈ సంచారి భావములను పరిశీలించినచో వీటి స్వభావము కాంతే తెలియగలదు భరతుడిచ్చిన

మున్నది మాత్రము సంచారి భావములలో కొన్నిటిని పరిత్యజించవచ్చును. గ్లాని, శ్రమములనని రెంటను పర్యాయపదము లగుటచే వీటిని రెంటిని స్వీకరించ నక్కరలేదు గ్లానియనబడు శ్రమముయొక్క రూపాంతరమే ఆలస్యము ఈ మూటిని ఒకేఒక భావముగా గ్రహించవలెను

నిద్ర సుప్తి యనునవి మనస్సు విశ్రమించినపుడు గల దేహావస్థను తెలుపుపదములు ఇవి శారీరక స్థితులేగాని చిత్తవృత్తులు కావు కావున వీనిని సుప్తికబదులు శాంతమును సాగరనంది పఠించెను శాంతమును చిత్తవృత్తియని చెప్ప వీలగుట సాహసించలేను మరణాపస్మారములు గూడ ఇట్లే చిత్తవృత్తులు గావు కావున వీటికి బదులు తోర్బాల్యకమములను భోజుడు పేర్కొనినాడు కాని భరతుని అమాయలో ఈతని తర్కశక్తిగలదు ఒకవిధముగ నిర్వేదమున కిమున్నది మతి, స్మృతి, వ్యాధి, జడతయనునవి మానసికస్థితులు లేక శారీరకస్థితులు కాగలవు అంతే గాని ఇవి ప్రవృత్తిపరములైన చిత్తవృత్తులగు సంచారి భావములు కాజాలవు

ఆంతరంగికములు అనుభూతిని దాచుట అవహిత్థ యనబడును భావుదత్తుడు ఛలమును పఠించినాడు గాని ఛలమనగా నవహిత్థయే ఇందుగల గోపనము సంచారి భావముచే జనియించునదే గాన సంచారిభావము మాత్రము కాదు మదము, ఉన్మాదము, మోహము, విబోధము, చపలత, హర్షము అనునవి సందర్భానుకూలమున సంచారిభావము తన్మరచు గుణములేకాని వేరుగాదు వితర్క, శంక యనునవి పర్యాయపదము లగుటచే వీటిలో నొక దానిని తీసివేయవచ్చును ఆ వేగమున ఔత్సుక్యమున తుల్యానుభూతి కలదు

ఈవిధముగా భరతు డిచ్చిన ముప్పదిమూడు సంచారిభావములలో పందొమ్మిది పోగలవు ఇక మిగిలిన సంచారిభావములు పదునాలుగు గ్లాని, ఔత్సుక్యము, శంక, అమర్షము, అసూయ, ఉగ్రత, గర్వము, త్రాసము, దైన్యము, ధృతి, నిర్వేదము, వ్రీడ, చింత, విషాదము, అని వీటిని కలుపుకుని వీటిలో రతి, హాసము, శోకము, క్రోధము, భయము, ఉత్సాహము, విస్మయము, జుగుప్స అను స్థాయి భావము లున్నవి. అమర్ష, ఉగ్రత అను సంచారి భావములు క్రోధము స్థాయిభావముయొక్క రూపములు దైన్యవిషాదములు శోకముయొక్క రూపములు. ఉత్సాహముయొక్క రూపములు ధృతి, హర్షములు. భయానకరసమునకు త్రాసమును స్థాయిభావముగా సాగరనంది గ్రహించుచు భయత్రాసముల భిన్నములని జూపినాడు కాగా పదునాలుగు సంచారిభావములలో నారు తగ్గగలవు. ఏరీతిగానైనను మనము పరిత్యజించలేని సంచారిభావము లెనిమిదిగలవు.

శారీరకస్థితులను, మానసికస్థితులను, సంచారి భావములలో కన్పించు గుణములను భరతుడు సంచారి భావములుగా లెక్కించినాడు కొన్ని స్థాయిభావములను సంచారిణులనుగా పరిగణించినాడు అపస్మారము, నిద్ర, మరణము, సుప్తి, వ్యాధి అనునవి శారీరక స్థితులు జడత, మతి, స్మృతి యనునవి మానసిక స్థితులు అవహిత్థ, ఉన్మాదము, మదము, మోహము, విబోధము, హర్షము, చపలత యనునవి సంచారి భావగుణములు ఉగ్రతామర్షలు, దైన్యవిషాదములు, ధృతి, త్రాసము అనునవి స్థాయిభావములు శ్రమ, గ్లాని, ఆలస్యములలో నొక్కటే గ్రహించబడ వలెను ఇట్లే ఆవేగౌత్సుక్యములలో నొకటి, శంకా వితర్కములలో నొకటి సంచారిభావము లగును ఇట్లు చేయగా పదునెనిమిది సంచారిభావములే సిద్ధించగలవు ప్రధాన సంచారిభావము లెనిమిది రూపాంతర శ్లిష్టములై, స్థాయిభావతుల్యములైన సంచారిణులు అమర్ష, విషాద, ధృతి, త్రాసములు

ఒక సంచారిభావ మొకేయొక స్థాయిభావ ముతో సంబంధించియుండునని చెప్పుట కష్టము స్థాయిభావమును, తత్ప్రవృత్తిని ఆధారముగా చేసి కొనివచ్చునవి సంచారిభావములు ధృతి, ఔత్సుక్యము, దైన్యము అనునవి కోరికవలన వచ్చునవి ఈ భావము లభీష్టార్థమునకు సంబంధించియుండునవి కోరిక తీవ్రముగా నున్నకొలది సంచారిభావము గూడ తీవ్ర రూపమునందును ప్రాథమిక స్థాయిభావమునుండి ఉత్పాద్యములగు నివి మిగిలిన సంచారిణులకంటె విల క్షణములుగా కన్పించగలవు. ఇట్టి కరుణ స్థాయియగు శోకము సంశ్లిష్ట సంచారిభావముగా (***Blended Emotion***) ప్రతీయమాన మగుచున్నది

భావశబల్య ప్రాప్తికిగాక గతార్థవిషయమును గూర్చి కోరిక బయలుదేరినతో చింత, విషాదము లాగలవు వీటిద్వారా నిరాశ, వ్రీడ కల్గినతో తర్వా

శోకము రాగలదు. చిత్తప్రతీకారము గూడ యున్నచో క్రోధము వచ్చును. అసూయ తీవ్రరూపమును దాల్చగా నమర్షము ద్యోతించును. అమర్షానంతరములు కలసినచో శ్రమము, దైన్యము ఉత్పన్నములగును. వీరాళితో భయము కలసిన విషాదముగాని, నిర్వేదముగాని రాగలదు. నిర్వేదమున చింత, కన్నీరు, నిశ్వాసము, దీనత గలవని ప్రకాశవద్రీయము చెప్పుచున్నది. చింత అనుభూయమాన మగునప్పుడు మనస్సు భావశూన్యముగా భావించును. ఔత్సుక్యమున ప్రత్యేక ప్రతీతి తీవ్రరూపమును ధరించును. ఈ తీవ్రతవలన మనస్సు అస్థిరమై, తొట్రుపాటు కుదురును. ఈ చాపల్యము రాగద్వేషాదులవలన బయలుదేరుచు మనస్సున కవశస్థితిని తెచ్చును. అవశస్వరూపమును మనస్సు అనేక సంచారులకు హేతుభూతమగును. మనము ద్వేషించువారికి జయము కల్గినచో, వారి ప్రవృత్తికి భంగముచేయుటలో మన కపజయము వాటిల్లినను వీరాళితో కూడిన క్రోధము వచ్చును. ఈ స్థితిని అమర్షమనదగును. ఈ యమర్షలో ఉగ్రత తప్పనిసరిగా ఉండగలదు.

ఆకస్మిక భయమువలన కలుగు చిత్తక్షోభము సంభ్రమమగును. ఆకస్మికత్వమున నావేగాదులు రాగలవు. భయము కుతూహలముతో గూడిన విస్మయము వచ్చును. ఈ విస్మయమున హర్షము, విషాదము స్ఫురితిగలవు. హర్షవిషాదము లుద్దిష్టార్థప్రాప్త్యప్రాప్తుల నాశ్రయించుకొని వచ్చునవి. ఇట్టి స్థాయి సంచారులతో సమాహారమై మానసికస్థితులను తెల్పునవి జడత, మతి, స్మృతి యనునవి. ఉన్మాదము, మదము, మోహము, చపలత యనునవి సంచారి భావముల తీవ్రత్వాదుల నాధారముగా చేసికొని వచ్చు విశిష్టగుణములు.

పై విచారణవలన ఒక సంచారిభావము మరియొక సంచారిభావముతో సంకలితమై యుండవచ్చునని, ఒక సంచారిభావము మరియొక సంచారికి హేతువు కావచ్చునని, సిద్ధమగుచున్నది. ప్రియా వియోగ దశయందు విక్రమోర్వశీయములో పురూరవున కున్మాదస్థితి వచ్చినది. దీనివలన వితర్కము, చింత బయలుదేరినవి. ఇవన్నియు రతి స్థాయిభావమునకు గల సంచారులని అభినవుడనినాడు. రతివలన ఉన్మాదము కలుగుచున్నది. కాని వితర్కము, చింత అనునవి ఉన్మాదమువలననే వచ్చుచున్నవి. ఇట్టిచో వీటికిగల అన్యోన్య సంబంధ మెట్టిది? భరతుని సంచారిభావముల నిర్వచనములను గమనించినచో నీ ప్రశ్నకు సమాధానము రాగలదు.

దారిద్ర్యము, ఇష్టవియోగము మొదలగువాని వలన నిర్వేదము కలుగును. తద్ద్వారాత్మదయావితర్కోద్గతమగు చింతవచ్చును. చింత, ఔత్సుక్యము అను సంచారులవలన పుట్టునది దైన్యము. గర్వము యొక్క అనుభావములలో అసూయ, అవజ్ఞ మొదలగునవి గలవు. ఆలస్యభావమున నిద్రగలదు. నిద్రయనగా సుప్తి ప్రీతి, విషాదము అనువానిలో చింతను చెప్పినాడు. ఔత్సుక్యమున చింతను, నిద్రను ప్రస్తావించినాడు. ఈవిధముగా సంచారి భావాంతర్గతములగు ఇతర సంచారులనేకములు గలవు. వాస్తవముగా సంచారులు కానివానిని క్రోడీకరించిన ఇట్టి ఫలితము రాగలదు.

ఒకటికన్న ఎక్కువ స్థాయి భావము లుద్దీపితములైన వాటికి సంఘర్షణ కలుగును. ఈ సంఘర్షణలో స్థాయి నాశ్రయించుకొనిన సంచారులలో గూడ సంఘర్షణ రాగలదు. ఈ సంఘర్షణలో బలీయమగు సంచారి భావమున కితర సంచారులు లంగములగుచున్నవి. కొన్ని సంచారులు లక్షణత విరుద్ధములైనను వీటికొకచో సమావేశము కుదురుచున్నది. హాస్య శృంగారముల సంచారులు కలియగలవు. ఉత్సాహ, విస్మయములు శృంగారమున నంగములుగా కన్పించుచున్నవి. ఈరీతిగా నన్ని సంచారి భావముల మేళనముద్వారా విశిష్ట సంచారులు వచ్చుచున్నవి. క్రోధ, జుగుప్సలు కలిసినచో విశిష్ట సంచారిభావము రాగలదు. దీనిలో ననేకభావములు లంతర్గతములుగా నున్నవి. భయ, జుగుప్సల మేళనమున జుగుప్స తీవ్రరూపమును ధరించగా విశిష్టరూపము నందిన భయానకమునకు హేతువగును. ఉత్సాహ విస్మయము లనేక సంచారులతో మేళవింపగలవు. క్రీడా విస్మయములు కలసిన అత్యంత ప్రహ్వీభావ పూర్వకమైన పరప్రకర్షావగతియై స్తుత్యాది రూపములోనికి పరిణమించును. అప్పు డుద్దిష్టవిషయ మత్యున్నతముగా దేవతాత్మకముగా భావించగలదు. తద్ద్వారా వినయ విధేయత లావిర్భవించగలవు. వినయ విధేయతలు తీవ్రతమములైన దైన్యమును తీసికొని రాగలవు. అసంగ రూపమున భావించినహాస్యమునకు క్రోడదీయగలవు. ఉద్దిష్ట విషయమునకు వైపరీత్యముగా, అమానుషముగా, ప్రతీయమానమైన భయమును గొల్పుచు మనల నాకర్షించగలదు. ఇట్టి భయాన్వితమగు ఆకర్షణచే అద్భుతమున ప్రధాన విషయము ఈయనుభూత మంత్రములకు నిర్వికల్పకానుభూతులలో సర్వదా ప్రతీయమానమగుటచే నుత్సాహ విస్మయములు సర్వరసములయందు సంచారి భావములు కాగలవని కార్జ్ఞ జెప్పినాడు.

వినయ విస్మయముల ద్వారా కలుగు పరప్రకర్షచే భయాన్వితమగు ఆకర్షణ కలుగును. ఏకం విధమగు ఆకర్షణ కృతజ్ఞతా పూర్వకమైన ఉద్దిష్ట విషయముపై గౌరవబుద్ధి ఉదయించును. ఈ విధమైన గౌరవముద్వారా విషయముతో నైకట్యము, విస్పం

గర్వముకూడా రాగలవు. ఇట్లు వివిధ భావసంశ్లిష్టము నిర్వేదము గాని, ధృతిగాని ఉత్పన్నములు కాగలవు. ఉభయాశ్రిత కృతజ్ఞతా పూర్వకమగు ఆత్మజ్ఞానముండును. వినయ మార్దవ భావముతో సంకలితమైన కృతజ్ఞత వచ్చును. వినయమునకుగల భక్తిశ్రద్ధలు తీవ్ర రూపమును దాల్చి ఆత్మ ప్రహ్వీభావ రూపమగు నిస్సంగత్వమును తెచ్చికొని రాగలవు. కాని, ఈ ఆర్ద్ర భావములు క్రోధముతో కలసిన అసూయ, అవమానము ప్రతీకార బుద్ధి వచ్చుచున్నవి.

ఈదృష్టాంత క్రింది శ్లోకమును గమనించిన విషయము విశదము కాగలదు.

“కార్యాకార్యం వికలతూష్ణీం క్వచపలం
భూయాత్సోఽపిద్య శ్రుతిభా
దోషాణాం ప్రశమాయనః శ్రుతమ వాగ్
భోపేఽపి కాంతంముఖమ్
కింవక్ష్యంత్యత పకల్మషాః కృతధియః
స్వప్నేఽపిసా దుర్లభా
చేతః స్వాస్థ్య ముపైహి కః ఖలుయువా
సన్యోఽధరం పాస్యతి”

ఈశ్లోకములో నాలుగుజాతుల సంచారిభావములు కల్పించగలవని వ్యాఖ్యాతలనినారు. వితర్కౌత్సుక్యములు, మతి స్మరణములు, శంకా దైన్యములు, ధృతి చింతనములు పరస్పరము శాబల్య బాధక భావముతో నున్నవి. ఇచట చింతయే ప్రధానమగు సంచారి భావమని అభినవగుప్తుని అభిప్రాయము. అట్టిచో మిగిలిన భావములు దీనితో సంకలితములై భిన్నభావ సంశ్లిష్టమగు విశిష్ట సంచారిభావము తీయగలుగుచున్నది. ఇటువి శ్లిష్టసంచారి భావములు *Blended Emotions* అని వ్యవహరించవలెను.

ఉద్దిష్టార్థ ప్రాప్తిని గురించిన కోరికతోగాని, తద్విషయము నుండి మరలి పోవలెనను భావముతో గాని, సంబంధించి యుండునవి శ్లిష్ట సంచారి భావములు. అనగా వీటికి విశిష్టస్థాయి భావములతో నవినాభావ సంబంధము లేదని భావము. ఇవి స్థాయి భావములవలె శక్తివంతములై ప్రవృత్తికి చోదకములు కాగలవు. కాని ఈశక్తి తీవ్రమైన ఇచ్ఛ నాశ్రయించుకొని వచ్చునది. ఒక సంచారి భావము తన సంచారిణులను తన విభావానుభావములుగా గ్రహించగా వచ్చునని శ్లిష్ట సంచారిణులనుట జగన్నాథునకు కూడ సమ్మతమే. నిర్వేదమునకు విభావము గాను, అసూయ కనుభావముగాను ఈర్ష్యగలదని నిద్రకు విభావముగాను, ఔత్సుక్యమునకనుభావము గాను చింతకలదని రసగంగాధరకారు డనినాడు.

ఈవిచారణవలన ఏమియిది ప్రాథమిక సంచారి భావములు, నాలుగు శ్లిష్ట సంచారిణులు కలవని శ్లిష్ట సంచారిణులు తుల్యములు స్థాయి తుల్యములని సిద్ధమగు చున్నది. ప్రతి స్థాయి భావమునకు తత్తద్విశిష్ట సంచారి భావములుగలవు. ఔత్సుక్య, చింతా హర్షాదులు రతిలోగలవు. హర్ష, నిర్వేదాదులు హాసమున గలవు. చింతా, దైన్య, గ్లాని, నిర్వేదాదులు శోకము లోనివి. గర్వామర్షామాయాలు క్రోధమున నున్నవి. అమర్ష, ధృతి, గర్వము లుత్సాహమున గలవు. త్రాస దైన్యాదులు భయమున నున్నవి. నిర్వేదాదులు జుగుప్సలో కనిపించును. వ్రీడా, శంకా, హర్ష, ధృత్యాదులు విస్మయమున నున్నవి.

సంచారిభావము లన్యోన్య సంబంధము కలిగి యున్నవి. హర్ష క్రోధములు ప్రవృత్తిని తీవ్రతరము దాల్చునట్లు చేయునని, త్రాస శోకములు ప్రవృత్తిని అరికట్టునని భయక్రోధము లాటంకముల వలన ఒయాలు దేరునని. రతిహాస సంకలితమగు హర్షము చిత్తవికాసమును, ఉత్సాహ విస్మయ సంకలితమగు విస్మయము చిత్తవిస్తృతిని, భయజుగుప్సా శోకవమగు భయము చిత్తక్షోభమును, క్రోధ శోకాన్వితమగు విషాదము చిత్తవిక్షేపమును తెచ్చికొని రాగలుగుచున్నవి.

ఈవిధముగ పరస్పర సంశ్లేష రూపమున సంచారి భావములున్నచో రసమునకు బాహ్యస్థితి వచ్చుచున్నది. ఇదియొక భావస్థితి. ఈ భావస్థితి స్థాయి రూపమున ప్రవర్తించుచు, విశిష్ట, విషయ దర్శనము కలుగగానే విశిష్ట రూపమున నుద్దీపితమగును. సంచారి భావమను స్థాయీరూపముగా నున్నను ఈ భావస్థితి రాగలదు. కొన్ని వస్తువులను గాని, కొందరు వ్యక్తులను గాని చూచిన వెంటనే నిష్కారణముగా మనము ప్రేమించుటగాని, ద్వేషించుటగాని ఈ ప్రక్రియ ననుసరించియే జరుగుచున్నది. దీనినే రాగద్వేషము లనుచున్నారు. ఈ రాగద్వేషములు సుఖదుఃఖాను గతములై యుండును. అనగా ఒక్క స్థాయి భావమునకు ఒకే ఒక సంచారి భావముండవలెనని చెప్పరాదు. ప్రధానముగా నుద్దీప్తమైన సంచారి భావ ముద్దిష్టార్థ ప్రాప్తికై వివిధస్థాయి భావముల సహకారమును గ్రహింపవచ్చును. ఒకే ఒక స్థాయి భావము భిన్న సంచారిణులతో సహకరించవచ్చు కూడ. ప్రతి ప్రవృత్తిలోను గలస్థితిని, సందర్భమును అనుసరించి ఒక భావము స్థాయియగునో, సంచారియగునో నిర్ణయించవలెను. ఇతర భావములను తన అంగములుగా చేసికొనునది మాత్రమే స్థాయి భావము.

వెన్నెల విన్నపాలు



శ్రీ బొడ్డు బాపిరాజు

[శ్రావణ బెళ్గోళలోని మహావీర జినమూర్తి అత్యంత మహోన్నతమైనది. నయనానందకరములగు తద్రూపరేఖలు శరద్యామినుల మరింత శోభాయమానములు. మనసులో నిలిచిన ఆ కొండా, కొండకొననున్న స్వామి మనోహరాకృతీ, దానిని వెలిగించే ఒక తియ్యని వెన్నెలరేయీ ఈకృతి కాకృతి నిచ్చినవి]

చదలేటి మొగిలి పొదలం
చెదరినపుప్పొడులా! కదలి చెంగుల తరగల్
ఒదిలిచిన పాల నురగలా!
పొదవిన జాండమును పొరలు పొరలై వెలుగుల్!

వికసించినవి మహావీరశిరోవీథి, మౌక్తికమకుట సామ్యమున కొన్ని;
పరిఢవించినవి తత్ప్రభు భుజాంతరసీమ, వైజయంతీ వైభవమున కొన్ని,
ప్రవహించినవి స్వామి పటుదీర్ఘ తనుయష్టి, క్షీరాభిషేక ప్రసిద్ధి కొన్ని,
ప్రసరించినవి దివ్య పాదాగ్రవేదిక, పూజాప్రసూన విస్ఫురణ కొన్ని;

వెన్నెలలు చిందె చిలువలై వెల్లివిరిసి
తళుకులొరసిన యా శారద త్రియామను
భావనా రమ్యరూపకల్పనల మెరసి
గోమటేశ్వరసేవా నిగూఢభక్తి

మిన్నుల రాయుస్వామి తలమీద శరచ్చరదభ్రమాలికల్
వన్నెను వెల్లువూల చలిపందిరి నిష్ఠుర తప్తసన్నము
త్పన్న మహాగ్ని గ్రాగు గిరివల్లభు నౌదల గందవు తగా
సన్నగిసాగ వెన్నెల తుషారము, కప్పురపుం దుమారమున్

హిమచేలాంచల చంచలాభ్రసరణిన్ హేలాపదన్యాస నృ
త్యములన్ స్వామి పదాబ్జసేవకు శరద్రాజేంద్ర కన్యాసహ
స్రము విచ్చేసెననంగ వెల్గినవి జ్యోత్స్నాధార లంతంత ను
త్తములై తద్గిరి సానుభాగముల ముక్తాశ్రేణి పండించుచున్

సకల దిగంతరాళములు చల్లని వెల్లవికాంతి కాంతిలో
నొక మధురానుభూతి కళకాస్త్ర, సుదీర్ఘ వినీలరేఖ వో
లిక నిలుచున్న స్వామి కనుగేవల చిందు దయారసామృతో
ర్మికలు జగమ్ములెల్ల ప్రసరించునటే మధుచంద్రికామిషన్

అవును వెన్నెల కాదు సత్యమ్ము! స్వామి
తరుణ కరుణాస్మితమ్ము! కాదన్న నెట్లు

వ్యధిత దుఃఖితజనమనోవ్యాధు లెల్ల
తుడిచివేయుచు నమృతమౌ సేవచరణ?

వినుడో కన్నులలార! స్వామి శ్రవణోర్వీన్ మీరు క్రీడించు నే
తను విన్పింపుడు శ్రద్ధ నిట్లని—తృణప్రాయమ్ముగా రాజ్యముం
దన యిల్లాలిని, కన్నబిడ్డని సమస్తం బుజ్జగించెన్, తపిం
చెను, సాధించె నతండు మున్ను భువనశ్రేయమ్మునుం దానుగా

"ఓయి ప్రభూ! తపించి విటు లుర్వీధరాగ్రము నెక్కి, ఎన్ని యు
పాయము లేని లోకకథ! సంశయమునుం దిలకించినావె? ఆ
ధ్యేయములయ్యె నేడు భవదీయ సగద్ధిత మార్గముల్! దయా
నోయధి వాచు కొండ దిగదో! ఒకగట్టుకు జేర్తువో భువిన్!

"మానవజాతియంధ, మపమార్గమునం బడె, లోభమగ్నమ
జ్ఞానవిదగ్ధమై యడుగు జారె; పరస్పరదుష్టచింతలో
దానవమయ్యె, హింసపశుధర్మము ప్రొక్కె, తదీయ బోధనా
ధ్యానములయ్యె నింతటి యధర్మము చూచి భరింతువే ప్రభూ?

"సత్యమహింస శాంతియను శబ్దపదార్థ మెరుంగరాదు పో!
నిత్యము పీటపెట్టకొని నిల్చెను దౌష్ట్యము తద్భయంకరా
పత్యములో దురాశయును స్వార్థము నేడు జగమ్ము నేలు ని
యత్యయ మోర్తువో తెలిసి యయ్య, తథాగత! మౌనముద్రలో

"లేదు పరార్థదృష్టి లవలేశము, పీడన దక్కెనన్, మతో
న్మాదముగాక తన్మహిత మార్గసమాదృతి లేదు, స్వార్థసం
పాదన తప్పినన్ మతిక్ పట్టదటే నిజభాగ్య బీజ మా
సోదర మానవస్థితియు, చూడు ప్రభూ! జగమెట్లు పోవునో!

"కదలి రావయ్య తండ్రి! నే డడను వచ్చి
దివ్య నవధర్మశంఖము ప్రతిష్ఠనలిపి
శాంతి చంద్రాతపమ్మున జగతి నడుప
సత్యము నహింస గద్రథాశ్వములు నేసి"

అని యల్లన వినిపింపుము
జననాథుని, లోకహితము నేయుడు;—మీ చ
ల్లని తన మది తొవలె వ
చ్చునయా! నవచంద్రికా కోకములారా!

పుట్టుమచ్చ



శ్రీ వెంపటి సచ్చిదానందశర్మ

మనిషికి మరపెందుకు వస్తుందో!—
ఎప్పుడు వస్తుందో!—

ఈ విషయాలు సరిగా ఊహించగలిగితే తను మరిచిపోయిన విషయమేదో ఇట్టే జ్ఞప్తికి తెచ్చుకో గలననుకున్నాడు రామ్మూర్తి చిట్టచివరికి!

మరిచిపోయిన విషయాన్ని వదిలి, తనకున్న సైకాలజీ పరిజ్ఞానాన్ని తిరగదోడుకోవటం మొదలు పెట్టాడు తనకు తెలీకుండానే!—అత్యంతాసక్తితో ఒకటి తరవాత ఒకటి సైకాలజీ పుస్తకాలు రాత్రిం బవళ్లూ అదేపనిగా చదవటం, ఒకనాడు అర్ధరాత్రి దాకా చదివి పుస్తకంలో విషయాలు తనకు అన్వ యించుకుంటుంటే తనకుతనే పరమ కిరాతకుడిగా తోచటం, లైటు ఆర్పివేయబోతూంటే అద్దంలో కనిపించిన తన బొమ్మను చూచుకుని కెవ్వుమని కేక వెయ్యబోవటం—ఇత్యాది ఘట్టాలన్నీ మనఃఫలకం మీద బొమ్మలు కడుతున్నై.

సిగరెట్టు ముట్టించి దమ్ములాగి ఫక్కుమని నవ్వాడు రామ్మూర్తి

ఒంటరిగా నిలబడి అంత నవ్వు నవ్వినందుకు పక్కనున్న వ్యక్తి భయపడుతూ రామ్మూర్తివైపు చూశాడు

రామ్మూర్తి స్పృహలోకి వచ్చాడు పేవ్ మెంటుమీద నిలబడ్డ మరెవ్వరూ తన నవ్వు పట్టించు కోనందుకు తృప్తిపడ్డాడు తనకు తెలీకుండా సైకా లజీ ఊబిలోపడి నవ్వుపాలయ్యానని నాలిక కరుచు కున్నాడు

తను మరిచిపోయిన విషయమేదో జ్ఞాపకం రాలేదు అదేదో తన బావమరిదికి చెప్పాలనుకున్న పరమరహస్యం!

మస్తిష్కంలో మసలుతున్న భావాలన్ని టినీ విశ్లేషించటానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. కాని, అంతుదొరికే సూచనలేమీ లేవు విసిగి 'లాభంలేదు, వాడితో కబుర్లాడటంలో అదే జ్ఞాపకం వస్తుందిలె' అనుకునే లోపల సుందర్రావు రామ్మూర్తి ముందునుంచి వెళ్ళటం, అది తను గమ నించకపోవటంగూడా జరిగిపోయినై

ఆ విషయం సుందర్రావు బాగాదూరం వెళ్ళిన తరవాత కాని రామ్మూర్తి గ్రహించలేదు

ఇవాళింత పరాకుగా ఉన్నానేమిట అను కున్నాడు అంతేగాని, అప్పుడైనా గ్రహించలేక పోయాడు మరపెందుకు వస్తుందో, ఎప్పుడు వస్తుందో!

'సుందరం! సుందరం!!' రామ్మూర్తి బొబ్బ లేసుకుంటూ పేవుమెంటుమీద నడక, పరుగుకాని వేగంగా అటువైపు బయలుదేరాడు.

ఈ పిలుపులేమీ వినపడ్డట్టు ఎరుగనట్టుగా ఆగి ఉన్న బస్సులో పడ్డాడు సుందర్రావు ఒక్క గంతులో అంగేశాగు, రామ్మూర్తి వచ్చేలోపల బస్సు కదిలిపోతే బాగుంటుందని కూడా అను కున్నాడు!

'ఒరే! బావా! నిన్నేగా!' రామ్మూర్తి నడకమాని పూర్తిగా పరుగు ప్రారంభించాడు నవ నాగరికతల కాలవాలమైన త్యాగరాయనగరు పేవు మెంటుమీద!

బస్సు కదులుతున్న దప్పుడైంది

సుందర్రావు 'అమ్మయ్య!' అనుకున్నాడు

ఇంతలో, వెనకనుంచి 'హోల్డాన్!' అన్న కంఠస్వరం గదమాయింపు ధాటితో వెన్నులో పొడిచి నట్టు వినిపించింది సుందర్రావుకి!

బస్సులో ఏమూలో ఎక్కడా దాక్కుందామని చూసేటప్పటికి! గుండె ఒక్కసారి వణికింది కంఠం జ్ఞాపకంలో అనుమానమేమీ లేదు—ఆ ఎక్కింది రామ్మూర్తే!

రొప్పుతుంటూ వచ్చి కిటికీపక్కన కూర్చున్నాడు రామ్మూర్తి!

సుందర్రావు మెడకేదో ఉచ్చు బిగిసినట్లనిపించింది. బాధపడుతున్నట్టు మెడ అటూ ఇటూ తిప్పి 'ఏరోయ్, బావా!' అంటూ పరామర్శించాడు

'చాల్లేరా! మరీ తెమలలేకపోతున్నావు! అల్లంత దూరాన్నుంచి గావుకేక పెట్టినా పలక్కుండావు.'

'అబ్బే, నిజంగా నన్ను చూశో లేదురా!' నమ్మించటానికి చెయ్యదగ్గ అభినయమంతా చేశాడు సుందర్రావు

'మూర్ఖా మొగమెరగని కండక్టరు నేను పిలుస్తున్నది నిన్నే నని బస్సు ఆపాడుగాని, నీకు తెలిసే లేదుట! సరిగ్గా అబద్ధాలాడటమైనా నేర్చుకోరా!'

సుందర్రావు రామ్మూర్తి మాటలు పట్టించుకోనట్టు పెనమొగం పెట్టి కూర్చున్నాడు. బావమరిది మాట కట్టించటానికి సుందర్రావు తరుచు ఆదరించే ప్రక్రియలో ఇది ఒకటి. తను సమాధానం చెప్పకుండా ఊరుకున్నాడంటే మరో నాలుగు పరవళ్ళ తరవాతైనా రామ్మూర్తి నోరుకట్టెయ్యకపోడని సుందర్రావు నమ్మకం.

రామ్మూర్తిది అదో తరహా—మెడ్రాస్ అయేది, ఆపైన లండన్ అయేది మన అలవాట్లు, మన ప్రవర్తన మారవలసిన అవసరం లేదు—అంటాడు. ఈ విషయంలో వాడితో ఇతరులు ఏకీభవించకపోయినా వాడికి చింతలేదు.

రామ్మూర్తి ప్రవర్తనలో ఉన్న ఈ మొరటుదనంవల్ల ఎక్కువ బాధకు గురిఅయింది సుందర్రావు. మన ప్రాంతపు అలవాట్లన్నీ మన ప్రాంతాల్లోనే వదిలి మరీ కలకత్తా మెయిల్లో అడుగుపెట్టేవాడు. కాని, రామ్మూర్తి మాత్రం ఆ మర్యాద దక్కనిచ్చేవాడు కాదు

అంతేకాదు—ఎదురైన మరుక్షణంలో తనకి తానుగా పెద్దరికం వహించి 'చిరంజీవ!' అని దీవిస్తున్నట్టు మాట్లాడేవాడు సుందర్రావుతో

మన ప్రవృత్తుల్లో ఉన్న ఏ విశేషంవల్ల రామ్మూర్తికి ఆ అధికారం వస్తోందో, ఏ లోపంవల్ల తనకి చిన్నరికం వస్తోందో బోధపడకపోయింది సుందర్రావుకి. అనేకసార్లు అనుకునేవాడు—తన కంటే ముందు ఆ పెద్దరికం అంది పుచ్చుకుందామని. కాని, సుందర్రావు కది సాధ్యంకాకపోయేది.

బస్సు కండక్టరు టిక్కెట్లు ఇచ్చుకుంటూ వస్తున్నాడు వెనకనుంచి

'చంద్రమౌళిని చూచిరావటానికి వస్తావని ఈ వేళకు నన్నిక్కడ ఉండమని ఇలా మొహం తప్పిస్తున్నావెక్కడికిరా?' రామ్మూర్తి మళ్ళీ అందుకున్నాడు

ఈ ప్రశ్న తనమీద విరుచుకుపడకపోదని, ఇందాకటినుంచీ సమాధానంకోసం సతమతమౌతున్నాడు సుందర్రావు కాని, సమాధానం తోచేలోపలే రామ్మూర్తి ఈ ప్రశ్న వెయ్యటంతో— ఏదో ఆసరా అందుకునే లోపల కాళ్ళకింది ఆధారం లాగివేసినట్లయింది సుందర్రావుకి

'క్షమించరా బావా! చంద్రమౌళి ఇంటికి వద్దామనే బయలుదేరాను కాని, అర్జెంటు పనొచ్చింది మరో చోటికి వెళ్లాలి'' అన్నాడు తడబడుతూ.

''ఎక్కడికిరా?''

సుందర్రావుకి వళ్లు మండింది. 'పారిస్‌కి!' అన్నాడు పడతిడుతున్నంత అసహ్యం గొంతులోకి తెచ్చుకుని

రామ్మూర్తి పకపకా నవ్వుతూ, ''బండతం ఖోట్టూ! నువ్వు పన్నెండో నెంబరు బస్సులో ఎక్కి పారిస్‌కి వెళుతున్నావట్రా!'' రామ్మూర్తి ఇంకా నవ్వుతున్నాడు.

అవతలివాళ్ళ ప్రాణాలతోడి, అడ్డమైన అవాకులూ, చెవాకులూ వాగించి తను సంతోషించే స్వభావం తన బావమరిదిది అనుకున్నాడు సుందర్రావు.

నిజానికి, తను బస్సులో ఎక్కేముందు అది ఎక్కడినుంచి ఎక్కడికి పోతుందో చూడలేదు. రామ్మూర్తి కంటపడకుండా ఉంటే చాలునని అక్క ఉన్న బస్సులో దూరాడు. మరి డిటెక్టివ్ నించి ఇలా ప్రాణాంతక్షేత్ర తోసేయి చెయ్యగలడు!

'ఇంత తక్కువగా ఆడిన అబద్ధాన్ని ఇప్పుడైనా కప్పిపుచ్చుకోరా—వెళ్ళవలసింది పారిస్‌కే... కాని, హైలాపూరుపోయి, సుబ్రహ్మణ్యంతో కలిసి అటునుంచి అటు పారిస్ పోదామనుకున్నాను—అని!'

ప్రాణం నిలువునా శిలా జనించింది సుందర్రావుకి—తనుపడ్డ ఈ ప్రమాదంనుంచి తప్పుకోవటానికి తను చెప్పాలనుకుంటున్న మాటకూడా అదే! అది కాస్తా రామ్మూర్తిముందే చెప్పేశాడాయె ఇప్పుడు తను మళ్ళీ దానినే పునశ్చరణచేస్తే ఏం అతికినట్టుయ్యి!

మరి వేరే ఆలోచనకూడా తోచటంలేదు

'నిజంగానా! నమ్మితే నమ్ము, లేకపోతే లేదు—సుబ్రహ్మణ్యం దగ్గిరికే నేను వెళుతున్నది ఆమైన పారిస్‌లో అర్జంటుపనుంది తలపోయే విషయం. ' ఎంత నొక్కిచెప్పినా ఎబ్బెట్టుగానే అనిపిస్తోంది సుందర్రావుకి కాళ్ళు, చేతులు కట్టివేసి లవ బావమరిదిని పరుగెత్తే బస్సునుంచి విసిరి అవతల పారేస్తే బాగుండు ననిపించింది!

సుందర్రావు పడుతున్న ఈ ఇరకాటమంతా గ్రహించి సంతోషిస్తున్నవాడిలాగా "అబద్ధాల ఊబిలో ఏం దిగబడిపోతున్నావురా! అబ్బీ! నాకు తెలుసురా—ఈ సుబ్రహ్మణ్యాలు, ఈ తలపోయే పనులూ—అన్నీను! క్షణం క్రితమే సుబ్రహ్మణ్యం కనిపించాడు నీతో మాట్లాడి వస్తున్నానన్నాడు! చెన్నపట్నంలో అనుకున్నారుట—మీ రిద్దరూ మిద్దాండుకి మాటిదీకి పోదామని! కాని, అనుకున్న వివిధాలా పోటంవల్ల వెళ్ళటం సంకోచించుకున్నారుట! —ఇదేనా సుబ్రహ్మణ్యాన్ని కలుసుకోవటమూ, తలపోయే పనీను!" అన్నాడు రామ్మూర్తి.

సుందర్రావు తెల్లబోయిచూస్తూ ఉండిపోయాడు చెప్పిన అబద్ధాన్నల్లా రామ్మూర్తి ఎగరేసి తెగనరుకుతూంటే తానేమి మాట్లాడగలడు?

'ఎంగ పోయింపార్!' అన్నాడు కండక్టరు, కబుర్లమూలాన టిక్కెట్టు ప్రసక్తి ఎంతసేపటికి ఎత్తకాలో చూదామని తనూ అంతసేపు కొనకుండా కూర్చున్నట్టుం.

'రెండు ట్రిప్లికేన్' రామ్మూర్తి జేబులోనుంచి డబ్బు తీస్తూన్నాడు

సుందర్రావు చిక్కగా కండక్టరువైపు చూస్తున్నాడు. 'ఇది ట్రిప్లికేన్ పోదామసార్! ఇది '12 A' హైలాపూర్ చిత్రకోళంవాడి పోను' కండక్టరు ఈ మాటలనేసరికి—సుందర్రావు తెరిపిని పడ్డాననుకున్నాడు

'ఐతే, రెండులక్ !'

టిక్కెట్టును గురించిన సంభాషణలో, పరుగెత్తుతున్న బస్సు రొదలో సుందర్రావు తను ట్రిప్లికేన్ రావటంలేదన్న మాటలు కుడిచిపెట్టుకుపోయినై.

'నాకు తెలుసులేరా నువ్వు ఎత్తిన ఎత్తేమిటో—నన్నిక్కడ పడిగాపులు పడమని నువ్వు ఒక్కడివి చంద్రమౌళి ఆతిథ్యం అందుకోటందుకు బయల్దేరావు!' రామ్మూర్తి ఆడిపోసుకుంటున్నాడు.

ఇలా కవ్విస్తూంటే నిజంగా వచ్చినట్టు నోరు మూసుకు కూర్చోటం ఎలా?

పైగా, చంద్రమౌళి తనకు ముఖ్య స్నేహితుడు తన్ని వాళ్లింటికి ఆహ్వానిస్తూ, బావమరది కదా అని మర్యాదకోసం పక్కనున్న రామ్మూర్తిని కూడా రమ్మన్నాడు అంతమాత్రానికే చంద్రమౌళి ఇంటికి వెళ్ళటానికి తనకంటెకూడ ఇంత ఆసక్తి చూపుతాడేమిటి? విపరీతం! ఇలాటి జెల్లితనం రామ్మూర్తికి కొత్తకాదని సుందర్రావుకి తెలుసు

'ఒక్కడ్నే వెళదామనుకుంటే వెళదామనుకున్నానులేరా ' అన్నాడు సుందర్రావు—బస్సు దిగిన తరవాత మాట్లాడుకుందాం ఆ గొడవలన్నీ—అనే మాటలు స్ఫురించేటంత విసుగ్గా

"ఇద్దర్నీ కాఫీకి రమ్మని పిల్చాడా లేదా చంద్రమౌళి?"

సుందర్రావు సమాధానం చెప్పకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాడు

'సరయితే అంతపట్టుదలెందుకు! అంతా మనిద్దే దాపుకోవాలేం. '

సుందర్రావు ఇంకా మౌనంగానే ఉన్నాడు మాటవరసకి రమ్మంటే ఎందుకు పిడికింత ఉబలాటం? తను అక్కడికి వెళ్ళటానికి ఇష్టంలేదని తెలియజెప్పే పిడింత తెచ్చిపోతున్నానేమోనని వడకట్టి తన

ప్రశ్నలకి లోలోపల విచారపడటం మొదలుపెట్టాడు సుందర్రావు

రామ్మూర్తి కూడా వాగ్ధోరణి కట్టిపెట్టాడు

రామ్మూర్తి మనసులో ఏదో లీలగా మెదలటం మొదలుపెట్టింది ఆలోచనలో పడ్డాడు ఆలోచించినకొద్దీ ఏదో చీకట్లో తడుముకొంటున్నట్లుంది తప్పితే విషయమేదో వెలుగులోకి రావటం లేదు.

అంతసేపూ రామ్మూర్తి ఊహల్లో చంద్రమౌళి మెదులుతున్నాడు ఏమిటి చంద్రమౌళిని గురించినది? ఏమో! ఉటుక్కున, అతడి ఆతిథ్యం జ్ఞాపకం వచ్చింది ఇలా ఆలోచిస్తుంటే విషయాన్నుంచి దూరమౌతున్నట్లు కూడా అనిపించింది, మళ్లీ—

చంద్రమౌళి చాలా కలుపుగోలుతనంగల మనిషి. ఒకనాడు మాటలసందర్భంలో సుందర్రావుకి ఎగుస్తై పట్టరాని ఆవేశంతో పరామర్శించాడు. మజ్జా హోటల్లో కూర్చుని పూర్వస్నేహాన్ని అదేపనిగా నెమరువేశాడు

'చాలా మారిపోయావ్' అన్నాడు సుందర్రావు మాట్లాడుతున్నంతసేపూ చంద్రమౌళిని అదేపనిగా చూస్తూ

చంద్రమౌళి వస్తుతః స్ఫురద్రూపి మిగతా ఆకారం తెల్లగా ఊహించుకోవచ్చు—కవి, అందులోనూ భావకవి కూడాను! పూర్వంనుంచీ చంద్రమౌళికి కవిత్వధోరణి ఉండేది నాడు రాసిన పద్యాలు సుందర్రావు చదవటమైతే చదవలేదుగాని, చాలా పత్రికల్లో అచ్చవటం మెరుస్తున్నాడు! ఉచ్చుపట్టలేక వాడి గొంతులెన్నో వాడు పత్రికలనిండా చెపరాడుతుంటుంటే అవన్నీ చదవవలసిన పని మనకేమిటని పించేది సుందర్రావు ఇత్యాదులకి!

మొత్తానికి పిడి కవో ప్రేమగోపకలుంది ఉంటై లేకపోతే ఇంతచేటు గోలెత్తడు పత్రికల్లో—అనుకునేవాళ్లు చంద్రమౌళినిగురించి సుందర్రావు దగ్గరా మిత్రులు కొందరైతే, వారుగూడి నుంచి వచ్చి కాలేజీలో చదువు చలిగిస్తున్నా చంద్రమౌళి సుట్టూమట్టూ తెలిసేదికాదు వాళ్ళకి ఇంతలో, ఉద్యోగంలో చేరినవాడు కొన్నాళ్ళు, హఠాత్తుగా చదువుకి స్వస్తిచెప్పి యుద్ధంలో చేరి అటుకెళ్ళపులమీద తాంబూలం విసరంటంతో పాటు ఆంధ్రదేశంమీద విరహగేయాలు కూడా వదలటం ప్రారంభించాడు

మళ్ళీ ఈ నాడు మద్రాసులో ప్రత్యక్షమయాడు చంద్రమౌళి! 'ఎప్పుడొచ్చావ్?' అన్నాడు సుందర్రావు, 'ఎన్నాళ్ళకు కనిపించావు!' అన్నంత పరామర్శగా

చంద్రమౌళి చాలా కులాసాగా ఉన్నాడు 'రావటమేమిటి? ఇక్కడే ఉంటున్నాను!' అన్నాడు

'ఏం చేస్తున్నావ్?' అన్నాడు రామ్మూర్తి కేవలం పరామర్శిస్తున్నట్టు

'పత్రికా సంపాదకుడుగా కాలం గడుపుతున్నాను' అని ఒక చిరునవ్వు నవ్వాడు ఇంతవరకు తన జీవితం ఎన్ని విపరీతమైన దారులు తొక్కిందీ జ్ఞాపకం వచ్చి తనకి తనే నవ్వుకుంటున్నాడేమోనని పించింది సుందర్రావుకి

'వివాహమయిందా?' అని అడుగుదామని నోటిదాకా వచ్చింది సుందర్రావుకి కాని, అన్ని విరహగేయాలు వ్రాసిన వాణ్ణి అంత సూటిగా ఆ విషయం అడిగితే ఎటు పోయి ఎటు వస్తుందోనని విరమించుకున్నాడు

కాని, చంద్రమౌళి ఇప్పు పిద్దుకవలతున్నాడు!

మిత్రులిద్దరూ ఇంత చేటు సరామర్శించుకుంటుంటే రామ్మూర్తి కదలకుండా కూర్చున్నాడు, వాళ్ళతో పాటు ఒకటి తరవాత ఒకటిగా సిగరెట్లు మాత్రం తగలేస్తున్నాడు నిజానికి, తను కూడా మాట కలప తగ్గ విషయం ఒక్కటి కూడా లేదు వాళ్ళ సంభాషణలో

చంద్రమౌళి బిల్లు చెల్లించి బైటికివస్తూ 'రేపు ఆదివారం మా ఇంటికి రారా కాఫీవేళ కల్లారా భోజనాలు కూడా మా ఇంట్లోనే మరిచిపోకు' అని రామ్మూర్తితో 'మాష్టారూ! మీరు కూడా రావాలి.' అని వంట పెట్టుకునవచ్చే బాధ్యత సుందర్రావుకి పురమాయించాడు తన ఎడ్రస్ చెప్పి ట్రిప్లికేన్ బస్ స్టాప్ కి నడుస్తాడు చంద్రమౌళి

చంద్రమౌళికి పెళ్లి అయివుంటుందనుకున్నాడు సుందర్రావు అతిగాడు చేసిన బహుళవచన ప్రయోగం చెవుల్లో రింగురింగుమంటోంది.

'ఎక్కడా కనబడరాట్టు!' అన్నాడు రామ్మూర్తి చంద్రమౌళి కారెక్కి దూరం పోగానే. సుందర్రావుకి తనకు తెలిసిన వివరాలన్నీ చెప్పాడు

'ఐతే, ఈ మహాకవి కావ్యవస్తువు మనం చూడ తగ్గదే! మన ప్రయాణం మరిచిపోకు!' చంద్రమౌళి భార్యను చూడాలని తనకూడా వివాహానికి వెళుతూవుల వస్తున్నా, ఆ విషయాన్ని రామ్మూర్తి బైటికి అనేసినందుకు పట్టరానికోపం వచ్చింది వాడిమీద

తరవాత, సుందర్రావు కనిపించినప్పుడల్లా రామ్మూర్తి జ్ఞాపకంచేశాడు ఆదివారంనాటి తమ కార్యక్రమం మాటవరసకి రామ్మూర్తిని పిలవగా వాడింత ఆసక్తి చూపించటం సుందర్రావుకి చాలా చికాకనిపించింది

రామ్మూర్తి నిజంగానే అనుకున్నాడు—తను బాధపడి, చంద్రమౌళిని బాధపెట్టి, నాడి గేయాలవల్ల ముక్కోటి ఆంధ్రుల్లో అతురజ్ఞానమున్న చాలా మందినికూడా బాధపెట్టిన ఆ యువతిలోని కల సౌందర్యాలు ఏమ తెలుసుకోవాలని! ఇలా భావించటం తప్పేమోనని అప్పుడప్పుడు ఆత్మపరీక్ష చేసుకోకనూ పోలేదు! ఆ మాటకొస్తే—చంద్రమౌళికి ఆ అమ్మాయిమీద మోజుఉంటే ఉండిఉండవచ్చును. గాని, ఆ మోజుతో తన గేయాలద్వారా అశేష జనాన్ని ఉద్విగ్నపూరించగా లేనిది తను కేవలం జిజ్ఞాసువుగా ఆవిణ్ణి చూడాలనుకోవటంలో తప్పేగా లేదనుకొని ఊరటపొందాడు!

కాని, రామ్మూర్తికున్న ఇంత ఉత్సాహం మరునాటికల్లా దిగజారిపోయింది—ఆ వ్యక్తి ఎవరో తెలిసేసరికి ఐనా, తన బావమరిదితో హాస్యమాడటానికైనా ఈ ప్రయాణం పనికివస్తుంది లెమ్మని తృప్తిపడ్డాడు!

—రామ్మూర్తి పరాకుగా, సుందర్రావుతో మైలాపూరుకి బస్సులో ప్రయాణంచేస్తున్నా నన్న విషయం మరిచి, చంద్రమౌళిని కలుసుకుని ఇంటికి తిరిగి వస్తున్నామన్న భ్రాంతిలో పడ్డాడు! లేకపోతే సుందర్రావు మౌనంతో పాడిచేదాకా లక్ష వచ్చిందన్న తలంపే లేదు. రామ్మూర్తి మాట, పలుకు లేకుండా అంతసేపు ఆలోచించుకుంటూనే ప్రయాణం చెయ్యటం సుందర్రావుకికూడా ఆశ్చర్యంగా తోచింది

బస్సు దిగంగానే సుందర్రావు రోడ్డు దాటి కాఫీహోటలువైపు దారితీశాడు 'ఇదెక్కడికో?' అన్నాడు రామ్మూర్తి వెనకనుంచి.

'కనిపించటంలేదా హోటలు!'

'ఒరే అబ్బీ! మద్రాసులో మళ్ళీ హోటలు తలంగం పెట్టకు నా మాట విను. వాళ్ళు ఈ పాటికి కనిపెట్టుకుని ఉంటారు' ముఖ్యంగా తనకోసమే వాళ్ళు కాచుకుని ఉంటా రన్నట్టు అన్నాడు రామ్మూర్తి ఈ మాటలు! దాదాపు ఈ పిలకని పేరంటానికి రామ్మూర్తి ఇలా ఎగబెట్టటం సుందర్రావుకి విపరీతమైన చికాకు కల్గిస్తోంది

ఎలాగో హోటలుచేరి సాధ్యమైనంత పైకు అక్కడ గడపటానికి వీలుగా రెండు స్పెషల్ మసాలా దోసెలు కాగా కాల్చి తీసుకురమ్మని పురమాయించాడు!

"వాడు తెలీక అడుగుతాను ఏమిట్రా ఇదంతా?" అన్నాడు రామ్మూర్తి కుర్చీలో కూలబడుతూ, చంద్రమౌళి ఇంటికి సుందర్రావు రావటానికున్న అభ్యంతరమేమో తనకు తెలియనట్టు!

"నేను అక్కడికి రాను!" అన్నాడు సుందర్రావు మొండిగా

'ఎందుకని?'

'అదంతా అనవసరం'

'ఏమిటో ఆ పరమ రహస్యం నాకు చెప్పటానికేం?' అన్నాడు రామ్మూర్తి తెలియనివాడిలాగె

'నా రహస్యాలెన్నో నాకు లక్ష ఉంటై అవన్నీ బైటికి ఎందుకు చెప్పాలేమిటి?'

'పోనీ చెప్పకద్దులే, దాచి ఉంచుకో నాకు తెలిసిన రహస్యాలెన్నో నేనే చెప్తాను బైటికి—మీనాక్షితో నువ్వు ప్రణయం అఘోరించబోతే జరిగిన రసాభాసమంతా చంద్రమౌళి ముందు కడిగి వేస్తాను,'

సుందర్రావు గుండె గుభేలుమంది. ఇప్పుడు ఆ మీనాక్షే చంద్రమౌళి భార్య అని రామ్మూర్తికి తెలిసి అంటున్నాడో తెలీక అంటున్నాడో సుందర్రావుకి బోధపడకపోయింది. అందులో రామ్మూర్తి గట్టిగా దుర్బుద్ధి పుట్టాలే గాని అనుకున్నంత చేసి తీరగల సమర్థుడు!

అవతలి తీర సంధు సోకలాగున్న చలిపించింది తన పరిస్థితి సుందర్రావుకి. ఎదురుగా కూర్చున్న బావ మరిది తన కళ్ళకి యమదూతలా కనిపిస్తున్నాడు.

ఒకవిధంగా ఆలోచిస్తే చంద్రయ్యకి ఇంటికి వెళ్ళకపోవటంకూడా తప్పే. రమ్మని మరీమరీ ఆహ్వానించాడు తన గోడకలేని అతనికి తెలిసినట్లు లేవు వెళ్ళకపోవటమే అనుమానాలకు దారి తీయవచ్చు వసలు! అంతకంటె బలీయమైన విషయం—మీనాక్షిని చూడాలని అతని హృదయం ఆరాటపడుతోంది—ఇంకా! ద్వేషం అనురాగానికి ప్రతిరూపమే అన్న సత్యం తెలుసుకోలేని అమాయకుడైన సుందర్రావుకి ఇలాటి కోర్కె ఎందుకు కలుగుతోందో అర్థం గాకపోయింది!

అర్థరిచ్చిన మసాలవాసనల మాట, కూర్చున్న చోటలు మాటా మరిచి చాలరోజుల నాక్కె దొర్లుకుపోయినై వాళ్ళ ఊహలు.

'నీ జీవితమంతా ఒక పెద్ద తెల్ల మతాబా దీపావళిరా, బావా!' అన్నాడు రామ్మూర్తి విరగబడి నవ్వుతూ

నిజంగా అంతే నేమో అనిపించింది సుందర్రావుకి!

పూర్వంనుంచీ కూడా అంతే!—

క్షణంసేపు కునుకుగా కూర్చుని పుస్తకం తెరిచిన పాపాన పోకుండానే బియ్యే మొదటి సంవత్సరమంతా గడిచిపోయిందని విచారించిననాటి సుందర్రావంత బుద్ధిమంతుడు మరొకడుండి ఉండడు బడి, ఇల్లు—తప్పితే వేరే వ్యాపకం పెట్టుకుంటే మాట దక్కదు సుమా—అని ఒకటికి పదిసార్లు బుద్ధికి బుద్ధి చెప్పాడు కాలేజీనుంచి ఇంటికి రావటమే తడవుగా రెండు మెతుకులు గొంతులో వేసుకుని మేడమీది తన గదిలో చేరి తలుపులు బిడాయించేవాడు తరవాత చదివేవాడో లేదో కాని, పుస్తకం మాత్రం చేతికంటుకుపోయేది!

తన చదువు సవ్యంగా సాగటానికి సుందర్రావు ఇంకా ఆలోచించిన ముఖ్యమైన మార్పుల్లో ఒకటి—తన భార్య సరస్వతిని పుట్టింటికి పంపటం! తొలుత ఉత్సాహంగా అందంచేసరికే 'ఇది మరీ బాగుంది! మీ చదువుకి నే నడ్డమా ఏమిటి? ఉండుము [illegible] ముంగలంమీద పడిందట. అట్లా ఉండి మీ తరపు ఇంతకీ అన్నాయిగారికి చదువు ఉంటపట్టక?'

వినవ ఎక్కడాలు ఇదేమ!—అనుకున్నాడు సుందర్రావు అరాంగి ఆయుద్ధంది తను పడుతున్న బాధ గుర్తించదేం? 'అ! నువ్విక్కడుండటం నా చదువుకి అడ్డమే' అన్నాడు సుందర్రావు చేతనైనంత కోపంగా.

"సరే ఐతే, ఇంకనుంచీ ఈ మేడమెట్లెక్కి తొంగి మాస్తే ఒట్టు! ఏం చదివి వెళ్ళపెడతారో అదీ చూస్తాను!" అంటూ గోముగా చూచింది భర్తవైపు

తరతరాలుగా పురుషుల్ని పాలకుల్ని చేసుకుంటూవచ్చిన స్త్రీజాతి బలమేదో ఆ చూపుల్లో ఉన్నట్లనిపించింది సుందర్రావుకి

'ఏమైనా నువ్విక్కడ ఉండటానికి వీల్లేదు!' అన్నాడు మొండిగా

"ఏమైనా నే నిక్కడినుంచి కదలటానికి అంతకంటె వీల్లేదు!" అంది మరింత మొండిగా

భార్యకు తనంటే భయభక్తులు లేవందుకు విచారించాడు సుందర్రావు!

ఇంతలో చెల్లెలు సుశీలకూడా తయారైంది అక్కడ! వదిన—మరదళ్లిద్దరూ కూడారంటే ఇక వాళ్ళను పట్టుకొక్కలేము కాదు ఎంత వద్దనుకుంటున్నా తను హాస్యగాడై తీరేవాడు!

ఆసివాళ్ళకు సహజమైన నవ్వు, చిన్నెలన్నీ చేర్చి విషయమంతా సరస్వతి చెప్పగా విని, " మరి కాదా ఏమిటి? వదినే! నువ్విక్కడికి రాకపూర్వం అన్నయ్య చదువు ఎంత గొప్పగా ఉండేదని? నీ మూలాన అన్నయ్యిప్పుడిలా అయిపోయాడు కాని, పూర్వం వాడు చదువులో విధరే! "

వదినా — మరదళ్లిద్దరూ విరగబడి నవ్వటం మొదలుపెట్టారు

"బాగా చెప్పావు! అసలు మంగళంగారం నుంచి దైతే ' నవ్వుతో సరస్వతి వాక్యం పూర్తిచేయలేకపోయింది.

సుందర్రావుకి పట్టరాని కోప మొచ్చింది తను చెయ్యగలిగింది లేదు—అక్కడినుంచి కదిలిపోవడం! అక్క [illegible] పాలు తాగుతుంటే. తను విశ్రాంతిలో ఎప్పుడు కోరినట్టే,

ఎప్పుడు గట్టెక్కింది తిథి వార, నక్షత్రాలతో సహా కలిసి కోడకపోయి!

సుశీలకు చాలా గర్వం బలిసింది అనుకున్నాడు సుందర్రావు. అది స్కూల్ ఫైనల్ సవ్యంగా పరీక్ష అవటంవల్ల వచ్చిన ప్రమాదమిది అనికూడా అనుకున్నాడు! నిన్నగాక మొన్న ఇంటర్మీడియెట్ లో చేరిందో లేదో ఎమ్మెడిగ్రీ పుచ్చుకోబోతున్నట్లుంది దాని ఉబలాటం!

సుందర్రావు ఇంటికి వచ్చేసరికి ఇల్లంతా చాలా నిశ్శబ్దంగా వుంది. సరస్వతి, సుశీల ఇద్దరిలోనూ పూర్వపు నవ్వులాట ధోరణేమీ లేదు. తన కోపాన్ని వాళ్లు కొంతవరకైనా సాధించారని సంతృప్తిపొందాడు సుందర్రావు.

తదేకదీక్షగా విద్యార్థిసంగం రెండురోజుల పాటు జరిగింది.

మర్నాడు మూడోనాడు పూర్వపు కేరింతలతో ఇల్లంతా దద్దరిల్లిపోతోంది. గది తలుపులు ఎంత బిగించినా సుందర్రావుకి చిత్తైకాగ్రత కుదరటంలేదు. పుస్తకాలతో సాంగోపాంగంగా పోరాడుతోంది అతని మనస్సు.

‘‘అన్నయ్యా! అన్నయ్యా!!’’ సుశీల దబ్బులకి తలుపు పగిలిపోతుందేమో ననుకున్నాడు.

దఢాల్న తలుపుతీసి, ‘ఏమిటే? అంత కొంప మునిగిపోయినట్టు తలుపు బాదుతున్నావ్?’ కొట్టినంత కోపంలో అన్నాడు సుందర్రావు.

‘డిక్షనరీ కావాలి. అస్తమానం నీ దగ్గిర పెట్టుక్కూచుంటే ఎలా? మాకుమాత్రం అవసరముండదా?’

‘అహా! నిఘంటువుల అవసరం మీకు కాక పోతే మాకా? మాకేముంది నానాకాలం చదువులు!’ అని, ఈ ఎద్దేవా చాలనట్టు, ‘ఇంతోటి తట్టు బళ్ళ ఇంటర్మీడియెట్ కే ఇంత హడావిడి చేస్తోంది ముందుమున్ముందు మాపాట్లు! అసలు దీన్ని స్కూల్ ఫైనల్ పరీక్ష చేసినవాడెవడో కాని ఆ దుర్మార్గుడు మా ప్రాణాలు నిలువునా తీశాడు! ..’

ఇంతలో ఒక అపరిచిత స్త్రీ కంఠం అవతలి నుంచి ‘సుశీలా! రావోయ్! ఒకమాటకి అర్థం తెలీక పోతే మునిగిపోయింది లేదు.’ అంటూ వినవచ్చింది.

సుందర్రావు గొంతు తడి ఆరిపోయింది! ఒక్క క్షణానికి తెప్పరిల్లి డిక్షనరీకోసం వెతకటం ప్రారంభించాడు. గదిలో ఎక్కడా లేదు.

వసారాలోకి వచ్చాడు.

మీనాక్షి కూర్చుని ఉంది.

ఇద్దరూ ఒక లిప్తపాటు తొట్రుపాటు పడ్డారు, తమకు తెలియకుండానే!

సుందర్రావు వెంటనే చూపు మరల్చుకున్నాడు. మళ్లీ ఒకసారి మీనాక్షిని చూడామనుకున్నాడు. కాని మాటలేకపోయాడు. తడబడుతూ బిగ్గరగా ఏదేదో గాలించటం మొదలుపెట్టాడు, డిక్షనరీకోసం! తన్నితాను సంబాళించుకుని, ఈ అర్థంలేని తన పను పను చూచి ఆ అమ్మాయి లోలోపల నవ్వుకుంటూ ఉండివుంటుం దనుకున్నాడు. ఎలాగో అక్కడి నుంచి బైటపడ్డాడు.

తన గదిలోకి వచ్చి కూర్చున్న తరవాతకూడా ఒళ్లు చిన్నగా వణుకుతున్నది. తన కెందుకిలా ఉందో అర్థంగాకపోయింది సుందర్రావుకి, స్త్రీలతో పరిచయం లేనివాడుగాదే తను!

ఆరోజుల్లో చదువుమీద ధ్యాసపోలేదు. సుందర్రావునరాలు పట్లు తప్పి పనిచేస్తున్నై. మీనాక్షి బొమ్మనే చిత్రించుకుంటోంది అతని మనస్సు—ఆ బొమ్మ చాలా అలుక్కుపోయినట్టుంది. మీనాక్షిని మరోకసారి బాగా చూచివుంటే బాగుండే దనుకున్నాడు సుందర్రావు.

మరునాడు మీనాక్షి కాలేజీలో కనిపించింది. తను, సుశీల క్లాసు వదిలిపెట్టగానే వాళ్ల వెయిటింగ్ రూములోకి వెళుతున్నారు.

సుందర్రావు మనసుదీర తేరిపార జూచాడు. మీనాక్షేమీ కన్ను చెదిరేటంత అందగత్తె కాదనుకున్నాడు. చాలా నిరాడంబరంగా వుంది. కాని, వయసుని మించిన వర్చస్సేదో ఆ అమ్మాయిలో దాగి ఉన్నట్టనుకున్నాడు సుందర్రావు.

ఆరోజల్లా సుందర్రావు పరాకుగా ఉంటున్నాడు. తరగతుల్ని మరిచి అతని మనసు మీనాక్షినే చిత్రించుకుంటోంది. ఆనాడు తను సుశీలని చేసిన ఎద్దేవా అన్నీ తనకు అన్వయించుకుంటుందేమోనని బాధపడ్డాడు.

సరస్వతి గదిలో ప్రవేశించటంతో అతని ఊహ లన్నీ చెల్లాచెదరైపోయాయి. భార్యమీద పట్టరాని కోపమొచ్చింది.

రెండురోజుల తరవాత సుశీలతో పాటు మీనాక్షి ఇంటికి వచ్చింది. మేథావు లిద్దరూ చేరి $S=UT+\frac{1}{2}(AT)^2$ అనే ప్రాబ్లం సాల్వ్ చెయ్యటానికి పూనుకున్నారు. అవాళ్ళ మాష్టరు చెప్పిన పాఠమూ, అచ్చుపుస్తకమూ రెండూ కూడా వాళ్ళకేమీ సహాయకారులు కాకపోయాయి.

మీనాక్షి వస్తుంటున్నా? సుశీల అన్నయ్యని పిల్చింది. తనకు జ్ఞాపకమున్న ప్రాబ్లం అడిగినందుకు తన అదృష్టానికి తనే సంతోషిస్తూ తన తెలివితేటలు సార్థకమైనంతవరకు కొల్లడయ్యేట్టు ఆ ప్రాబ్లం సాల్వ్ చేశాడు.

తరవాత వీలు కల్పించుకుని కాలేజీ విషయాలు మాట్లాడాడు కొంతసేపు. మధ్య మధ్య మీనాక్షిని గమనిస్తూనే ఉన్నాడు. కాని, మీనాక్షి ముఖం ఏ భావాలనీ వ్యక్తంచెయ్యటం లేదు! తను ఇవతలకు వచ్చిన తరువాత పూర్వపు హడావిడిలో వాళ్లిద్దరూ మాట్లాడుకుంటున్నారు. మీనాక్షి తనముందు సిగ్గుపడి ఉంటుందనుకున్నాడు సుందర్రావు.

ఈ సంఘటన జరుగుతున్నంతసేపు సరస్వతి ఏదో పని కల్పించుకుని వచ్చిపోతూ తనవైపు కోపంగా చూపులుచూస్తూ తెలిసీ తెలియని హైరానా పడటం సుందర్రావు గమనిస్తూనే ఉన్నాడు.

సరస్వతి గదిలో ప్రవేశించి 'అమ్మాయిల చొరవ తప్పితే అసలు చొరవలేదు అబ్బాయిగారికి! నిజమే, నేను పుట్టింటికి వెళ్ళక ఇక్కడెందుకు? పావకంలో పురుగులాగ!' అంది అటు తిరిగి.

సుందర్రావుకి పట్టరాని కోపమొచ్చింది. స్త్రీ హృదయం ఎంత పరిమితం అనుకున్నాడు! దానితో పాటు తన భావాలు హద్దులు లేకుండా విస్తరించటం మొదలుపెట్టినై. ఇలాటప్పుడు తను తప్పు చేస్తే ఏమి?—అనుకున్నాడు తప్పెరగని సుందర్రావు!

మీనాక్షిలాటి విద్యాగంధం తన భార్యకు లేకపోవటమే దీనికంతటికీ కారణం. వీళ్ళ నందరినీమించిన అందం ఉండొచ్చుగాక! దానికితోడు నవనాగరిక లక్షణాలన్నీ అలవర్చుకుంది సరస్వతి—శరీరపు వంపుసొంపులన్నీ ఊరివాళ్ళ కళ్ళబడేట్టు విస్తారైన బ్లౌజు తొడుగుతుంది. చీర లోపలి పరికిణీ ఎపుడో వాడికన్ను చెదిరేలిస్పష్టంగా కనబడేలాగ అలంకరించుకుంటుంది. కాని, సరస్వతి సౌందర్యార్చన అంతవరకే—హైహీల్డుజోళ్లు వేసుకు తిరిగేవాళ్లని లిప్‌స్టిక్ రాసుకునే వాళ్లనీ చూచి వల్లదనపు మనుష్యులని ధిక్కరిస్తుంది కూడాను. ఈ సమత, ఈ పోకులు మనసాయిస్తే పాటలోని కంచుకాగడాలు పెట్టి వెతికినా అక్షరమ్ముక్క కనిపించదే!

మీనాక్షిని తల్చుకున్న కొద్దీ సరస్వతిలో అన్నీ లోపాలు గానే కనిపిస్తున్నవి! కేవలం తనలో ఉన్న పసుత్వంతప్ప ఇవ్వాళైనా ఆమెతో ఎలా కాపరం చెయ్యగలిగానని ఆశ్చర్యపోవటం మొదలుపెట్టాడు!

ప్రేమ—మామయ్య ఇచ్చిన కట్నం, సరస్వతి బాహ్యసౌందర్యం తనలో కలిగించే తాత్కాలిక ఉద్రేకానికి సరస్వతివల్ల తను పొందే ఉపశమనం—వీటి మాయలోపడి ఈనాటికి అర్థమే గ్రహించలేకపోయాననుకున్నాడు. ఈ ప్రేమవాదంతో, మీనాక్షిపై తన ఊహలు పొంగటంలో తప్పేమాత్రమూ లేదని అంతరాత్మ కు క్రింకోర్టులో వాదించుకుని సుందర్రావు దావా గెల్చాననుకున్నాడు కూడా!

మీనాక్షి ఎదురైనప్పుడల్లా తనలో వచ్చిన ఈ మార్పు వ్యక్తం చెయ్యటానికి ప్రయత్నించాడు.

ఒకనాడు సుందర్రావు మేడమీద తన గదికిటికీముందు నిలబడి వీధిలోకి చూస్తున్నాడు. ఆలోచనా రహితంగా ఎదురుగుండా ఉన్న ఇంట్లో ఎవరో కాపురానికి ప్రవేశిస్తున్నారు. మీనాక్షివాళ్లు ఆ ఇంట్లో ఉండామనుకుంటున్నారని సుశీల చెప్పటం జ్ఞాపకం వచ్చింది సుందర్రావుకి! ఇంతలో సుశీల, మీనాక్షి ఆ ఇంట్లోనుంచి బైటి గుమ్మంలోకి వచ్చారు. సుందర్రావు చాలాసేపు చూస్తూ నిలబడ్డాడు.

అప్పటినుంచి—ఆ ఇంటికి, ఈ ఇంటికి రాకపోకలు మరింత ఎక్కువైనై. మీనాక్షితో తన పరిచయం స్నేహంగా మారింది—సరస్వతి అసూయా ద్వేషంగా మారింది. ఈ మార్పుక్రమం ఎటునుంచి ఎటో సుందర్రావు గ్రహించలేదు ఆ తొందరలో.

ఉన్నట్టుండి, మీనాక్షి ఈ ఇంటికిరావటం మానేసింది. కాలేజీలో కనిపించటం తప్ప మీనాక్షి బైట కనిపించటమే లేదు.

ఈ మార్పుకి కారణం తన ప్రవర్తనపై ఆమెకు కలిగిన వైముఖ్యమేనని బాధపడ్డాడు సుందర్రావు! కాని, నిజం తెలిస్తే బాగుండునని ఆరాటపడ్డాడు కూడా

మీనాక్షికి, సుశీలకీ కూడా జోస్తీ తగ్గిపోయినట్లుంది. అంత ప్రాణస్నేహం, ఇంత బద్ధవైరంగా ఎందుకు మారిందో వాళ్ళిద్దరికీ తప్ప బ్రహ్మకుకూడా తెలీదు—సుశీలని అడిగినా చెప్పదనిపించింది సుందర్రావుకి!

ఐనా, ఒకనాడు ధైర్యంచేసి 'మీనాక్షితో పచ్చి కొట్లాటేమిటి?' అన్నాడు పరిహాసం మాటున ఔత్సుక్యం కప్పిపుచ్చుకుంటూ

''అంత శ్రద్ధగా అడిగావేరోయ్!' అని తరవాత నెమ్మదిగా 'ఆ అమ్మాయికో పిల్లాడు పుట్టి పోయాట్ట పెళ్ళికాకుండానే' అంది సుశీల మీనాక్షిమీద తన కసి తీర్చుకుంటున్నట్టు

సుందర్రావు తలమీద పిడుగుపడ్డట్టయింది ఒక క్షణానికిగాని తెప్పరిల్లలేకపోయాడు ఒకవేళ ఈ విషయం నిజమే ఐనా, ఇలా చెప్పినందుకు సుశీలమీద పట్టరాని అసహ్యం వేసింది సుశీల మీనాక్షితో మాట్లాడకపోవటానికి ఇదిమాత్రం కారణం గావనిపించింది మరేదో కారణంగావచ్చిన ఆ వైరంలో తన పగ సాధించటానికి మీనాక్షి ఈ రహస్యాన్ని సుశీల బట్టబయలు చేస్తోం దనుకున్నాడు సుందర్రావు

'ఇది నీ కెలా తెలుసు?' అన్నాడు

'వదినకి రామ్మూర్తిబావ చెప్పాట్ట! ఈ అమ్మాయిది వాళ్ళ ఊరేట!' అంది సుశీల.

సుందర్రావు మరేమీ మాట్లాడలేకపోయాడు ఈ మాటల్లో నిజానిజాలు ఇప్పట్లో తేలటానికి వీలు లేదని చెల్లెల్ని చూచివెళ్ళటానికి వచ్చిన ఆ పెద్దమనిషి దాచివుంచమని ఆవిడ చెవిలో ఊదివెళ్లాడు కాబోలు!

కాలేజీలో కొంచెం వాకబుచెయ్యగా ఈ రహస్యం ఇంతవరకు తెలియకుండా ఉన్నది తన ఒక్కడికేనని గ్రహించాడు సుందర్రావు. ఇంటి దగ్గరి అమ్మలక్కలకు ఈ శుభవార్త తన భార్య ఈ పాటికి ఎప్పుడో అందించివుంటుందనికూడా అనుకున్నాడు.

తనవాళ్లవల్ల మీనాక్షికి జరిగిన ఈ అన్యాయానికి తన సానుభూతి తెలియజెయ్యాలి అనుకున్నాడు! ఎలాగైనా మీనాక్షిని ఒకసారి కలుసుకోవా లనుకున్నాడు

ఒకనాటి సాయంత్రం వాళ్ల ఇంట్లోవాళ్లు ఎక్కడికో వెడుతున్నారు మీనాక్షి బండిలో ఎక్కలేదు ఇంట్లోనే ఉండి ఉంటుందనుకున్నాడు క్షణమాత్రంలో, ఒక్క అడుగులో ఆ ఇంట్లో ప్రవేశించాడు అంత ధైర్యం ఎలా వచ్చిందో తనకే తెలీదు

సుందర్రావు వచ్చిన అలికిడికి మీనాక్షి ముందు హాలులోకివచ్చి క్షణంమాత్రం తొట్రుపడి తేరుకుని 'కూర్చోండి' అంది తనుకూడా కూర్చుంటూ సుందర్రావు చాల ప్రమాదభరితమైన సంభాషణ సాగించటానికి వచ్చాడని పసికట్టినట్టు చాలా నిబ్బరంగా కూర్చుంది మీనాక్షి కాని, ఎంత దాచినా మనసులో పడుతున్న చికాకును ముఖం వ్యక్తం చేస్తూనేవుంది!

ఇక్కడికు బయలుదేరినప్పుడున్న చిత్తస్థైర్యం దిగజారిపోయింది సుందర్రావులో తను చెప్పాలనుకున్న మాటలు చాలవరకు మరిచిపోవటం మొదలుపెట్టాడు

'మీకు చాలా అన్యాయం జరిగింది మీనాక్షీ!' అన్నాడు తడబడుతూ

కడప్రాణంతోవున్న తనని పూర్తిగా హత్య చేసిపోవటానికి వచ్చాడు సుందర్రావు అనుకుంది మీనాక్షి! సరస్వతి, సుశీల ద్వేషభావాలతో తన హృదయాన్ని గాయపరుస్తే, సుందర్రావు సాంత్వన వచనాల పేరుతో తన వెన్నులో పొడవవచ్చాడు ఎవరికి కావాలీ సానుభూతి—అనికూడా అనుకుంది మీనాక్షి!

'ఫరవాలేదు లెండి' అంది తను అట్టే బాధపడనట్టు

వివేకం కోల్పోయి ఉద్రేకంలో తను గడిపిన ఒక క్షణాన్ని పురస్కరించుకుని తెలిసినవాళ్లంతా ఇంతశ్రద్ధగా ఇంత ఆక్కసు వెళ్ళబోయ్యాలా, ఇంత సానుభూతి చూపించాలా—అని మీనాక్షిలో ఒక పెద్ద తుపాను చెలరేగింది!

సుందర్రావు పడుతున్న తొట్రుపాటు గమనించి, అతనికి సుస్థిమితం చిక్కేందుకు వీలుగా

'ఇందులో అబద్ధమేమీ లేదు, అంతా నిజమే! అందు వల్ల ముందు తప్పు చేసింది నేను ' అంది తను చేసిన తప్పు ఇప్పుడు సుందర్రావు చెయ్యబోయే తప్పంత ఘోరమైనది కాదన్న ఆత్మవిశ్వాసాన్ని మరుగుపరు చుకుంటూ

నువ్వంత పతితురాలవు కాదు, మాలాంటి దానివే—అని అభయ మివ్వగల ఆధిక్యత మీనాక్షి తన కిచ్చిన ట్లనిపించింది సుందర్రావుకి 'ఏనా, భరవాలేదు మీనాక్షీ' అని కొంచెం తటపటాయించి 'అభ్యంతరం లేకపోతే నీ కొక విషయం చెప్పాలను కుంటున్నాను' అన్నాడు

'అనుమాన మెందుకు చెప్పండి'

'మన మెక్కడికైనా వెళ్ళిపోదాం వివాహం చేసుకుందాం నిన్ను గుళ్ళల్లో పెట్టి పూజిస్తాను ' అనర్హమైన మీనాక్షికి కావలసినంత గౌరవం కట్ట పెడతానన్నట్టు కవిత్వధోరణిలో చాలాసేపు మాట్లా డాడు సుందర్రావు

మీనాక్షి హృదయంలో ఒక అగ్నిపర్వతం పగిలినట్లయింది పరస్త్రీ, కులీన మెందలైనవాళ్ళ నందరినీ మించిన క్షుద్రుడు సుందర్రావు అనుకుంది కపటసానుభూతులమాటున తాను మర్యాదస్థులమన్న గర్వం సుందర్రావులో ఎంత దాగుందో!—అను కుంది

కట్టుకున్న భార్యతో కాపురం చేస్తూ, నిన్నటి దాకా అదే స్వర్గమని మురిసిపోయినవాడు ఇవ్వాళ్ళ తనని లేవదీసుకుపోయి ఉద్ధరిస్తాడట!—తను తప్పు చేసి ఉండవచ్చునుగాని, ఇలాటి ఉద్ధరింపులు తనేమీ ఎరగదే! ఈ నీతిపరుడికి నీతి గరపట మెలా?

'ఎందుకొచ్చిందిలెండి ఇదొక గొడవ అవు తుంది మళ్ళీ' అంది మీనాక్షి చాలా లాలనగా

తన కోర్కెను అంత సౌమ్యంగా తీసుకునేసరికి సుందర్రావుకి చాలా ధైర్యం వచ్చింది 'భయంలేదు మీనాక్షీ! నువ్వు దగ్గిరుంటే నేను నరకంలో కూడా సుఖంగా ఉండగలను, నే నెవళ్ళనీ లెక్క చెయ్యను.'

ఈ కవిత్వ ధోరణికి మీనాక్షి చిరునవ్వు నవ్వింది. సుందర్రావు మురిసిపోయాడు!

'కన్నతల్లిని, తండ్రిని కాదనవలసి వస్తుంది ఎందుకులెండి ' అంది గోముగా

'నా కేమీ విచారంలేదు మీనాక్షీ!' అన్నాడు సుందర్రావు!

''మీ భార్యను వదిలివేయవలసి వస్తుంది!'' అలా చేయించటం తన కిష్టంలేనట్టు!

''సరస్వతంటే అసలు నాకు మొదటినుంచీ ఇష్టంలేదు, మీనాక్షీ!'' అన్నాడు—అబద్ధమాడు తున్నావని అంతరాత్మ నుచ్చునుచ్చి చెపుతూనే వున్నా!

'ఈ మీ ప్రవర్తనవల్ల మీ చెల్లెలికి వివాహం కాకపోవచ్చు!'

'అది నా కనవసరం' అన్నాడు సుందర్రావు నిస్సంకోచంగా

'నే నేనా మీ కవసరం ?' అంది నవ్వుతూ

'ఔను! నన్ను నమ్ము మీనాక్షీ! ఏటికి ఎదు రీదుతాను!'

మీనాక్షి ఫక్కుమన్నది!

సుందర్రావు ఏటి కెదురీదాడు—చేతి కంది నన్ని నగలూ, నాణ్యాలూ సేకరించి మీనాక్షితో ఢిల్లీకిపోయే గ్రాండ్ ట్రంక్‌లో వస్తాడు రైలు ముందుకి సాగుతున్నకొద్దీ తను స్వర్గానికి ఎగబాకు తున్నట్లుంది

ఎంత ఆపుకుందామన్నా తెల్లవారుఝామున కునుకుపట్టింది తెల్లవారి నిద్రలేచి చూచేసరికి మీనాక్షి పక్కలేదు. తన కోటుజేబులో ఉత్తరం ఉంది—మీరు కట్టబెడదామనుకున్న గౌరవానికి నేను తగనిదానిని కాని, మీకు, మీవాళ్ళకి ఇంత గౌరవం ఉంచటంకూడా నాకు ఇష్టంలేదు. ఈపాటి మట్టు మీ వంశానికి అవసరమనే మిమ్మల్ని ఈ పనికి ప్రోత్సహించాను—అని!

పెట్టె పెటికే డబ్బుమాట లేదు!

సుందర్రావు ఇల్లుచేరుకున్నాడు చివరికి—అప్రతిష్ఠమాత్రం మిగిలింది!

ఆనాటి మీనాక్షి ఈనాడు మళ్ళీ చంద్ర మౌళి భార్యగా మద్రాసులో ఎదురైంది! ఇంత గ్రంథం నడిచినదాటు సుందర్రావుకి చంద్రమౌళి

ఇంటికి వెళ్ళటానికి తొందరగా ఉందంటే అక్కర్లే తపతలంచిన పనిలేదు!

'చంద్రమూర్తి భార్య మరెవరో కాదు. మీనాక్షిరా!' అన్నాడు సుందర్రావు, రామ్మూర్తితో, వినకటి గొడవలన్నీ చంద్రమూర్తి ముందు ఎత్తవద్దని ప్రాధేయపడుతున్నట్లు

ఇద్దరూ క్రిక్లబ్ బస్సెక్కి రోడ్డుదాటి పందుకులువు తిరిగారు. 'అయినా, చంద్రమూర్తి భార్య మీనాక్షేనని నీకెలా తెలుసురాబావా!' అన్నాడు రామ్మూర్తి

'నేను చూశానురా!' అన్నాడు సుందర్రావు

'ఎప్పుడు?'

'ఇప్పుడే!'

'మన ఇంకా అక్కడికి చేరనే లేదారా — అప్పుడే ఎట్లా పసిగట్టావురా' అని ఒక క్షణం సుందర్రావు వైపు చూసి 'నిజే వాళ్ళింటికి ముందువచ్చి ఈవిషయం తెలిసి భయపడి పారిపోయివస్తూ నా కెదురయ్యావా, ఏరాబావా!' అని రామ్మూర్తి విరగబడి నవ్వటం ప్రారంభించాడు

సుందర్రావు చెప్పిన సమాధానాన్ని రామ్మూర్తి నవ్వు మింగేసింది.

రామ్మూర్తి ఇంకా నవ్వుతున్నాడు

ఇతరులు కష్టాల్లో ఉంటే తను చూచి సంతోషించే నీచ స్వభావం రామ్మూర్తిది అని మళ్లీ ఒకసారి అనుకున్నాడు సుందర్రావు


'శ్రేకో! నవ్వొరాబాబా, గుండెలు తీసిన బంటువి!' అన్నాడు కడుపుపట్టుకుంటూ రామ్మూర్తి

సుందర్రావు ఆశ్చర్యాన్ని తెల్పుకుంటూ, చంద్రమూర్తిని అల్లంత దూరాన చూసిగానే — నవ్వుల మాటున ఇంతవరకు మనసులో మరుగుపడిపోయిన ఆ రహస్యం చంద్రమూర్తి సాహసం నీటిబుడగలాగ పగిలిపోతున్నట్లనిపించింది రామ్మూర్తికి ఒక పెద్ద బరువు దించినట్లయింది వాడి మనస్సుకి! — బావమరిది చెవి కొరికాడు, 'చంద్రమూర్తి మీనాక్షి వివాహం చేసుకోకుండే భార్యాభర్తలుగా వ్యవహరించారు' అని

ఇంత రహస్యం వాళ్లిద్దరిముందు బయటపడినవచ్చే సరికి కలవరపడ్డాడు సుందర్రావు 'ఇది నీకెలా తెలుసురా?' అందా మనుకున్నాడు కాని, ఇంతలో రహస్యంగానైనా ఈ ప్రశ్న వెయ్యటానికి వీలులేనంత దగ్గరకు వచ్చేశారు చంద్రమూర్తి, మీనాక్షి

విశేషమేమంటే — అన్ని విషయాలు తెలిసి కూడా అందరిని నగుబాటుపాలు చేసింది రామ్మూర్తేనని మీనాక్షి తనపై పనిపట్టేసాన్నదన్న విషయం నిజానికి బెడుతున్న గుండెలు తీసిన బంటు, రామ్మూర్తికి తెలీదు!

అతన్నెలా సత్కరించిందో వాళ్లు బైటికొస్తేకాని బైటపడదు కూడాను!



విజ్ఞాన శాస్త్రపరిశోధన సమీక్ష

★

శ్రీ వసంతరావు వెంకటరావు

రెండవ ప్రపంచ మహాసంగ్రామంలో విజ్ఞాన ప్రగతికి క్రొత్త ఒత్తిడి కలిగింది. ప్రతి దేశము విధ్వంసక సామర్థ్యాన్ని ఎక్కువ చేసికోడానికి, ప్రయాణసాధనాల వేగం హెచ్చించడానికి శత్రుమారణాస్త్రాల వాతపడ్డ స్వదేశీయులకు మంచి చికిత్స చేయడానికి అహమహమికతో ప్రయత్నాలు చేయ ప్రారంభించేయి. వస్తుతత్వ పరిశీలనాదక్షులు, విజ్ఞానులు కేవల జ్ఞానార్జనకోసం ఒకవంక శ్రమిస్తునే ఉన్నారు. మహోపయుక్తములై సాగుతూన్న విజ్ఞాన ప్రవంతిలో కొన్ని ఘట్టాలను చూపిద్దాము.

విజ్ఞాన పురోగమనంలో విచిత్రమైన ఘట్టాలు అనేకం తారసిల్లుతాయి. ఆర్జితజ్ఞానాన్ని ఆధారంగా చేసికొని విజ్ఞానమార్గాన్ని, కొంతవరకు, విజ్ఞాని ఊహిస్తాడు. సామాన్యంగా ఆ మార్గాన్నే విజ్ఞానం సాగిపోతుంది. కాని, విజ్ఞాని ఊహించని మార్గాలను సైతం, అప్పుడప్పుడు, విజ్ఞానం అనుసరించడం అరుదు కాదు. దానికి తార్కాణంగా అత్యల్పతాపక్రమాలలో ద్రవ్యం యొక్క ప్రవర్తనను పేర్కొనవచ్చును.

ఏ పదార్థమైనా ఘనం గానో, ద్రవం గానో, వాయువుగానో ఉండగలదు. సామాన్యంగా ఈ మూడింట ఏ స్థితిలో నుంటుందో నిర్ణయించేది తాపక్రమము, ఒత్తిడి. సామాన్యతాపక్రమంవద్ద ద్రవంగా నున్న నీరు సెంటిగ్రేడ్ మానంపై సున్నడిగ్రీల వద్ద ఘనీభవించి గట్టిగాను, నూరు డిగ్రీలవద్ద ఆవిరిరూపంలోను ఉంటుంది. గాలికూడా చల్లారినకొద్దీ ద్రవంగాను ఘనంగాను మారుతుంది. ఘనద్రవాల సందర్భంలో ఒత్తిడికెక్కువ ప్రశక్తి లేదు. అయితే, పదార్థాన్ని వేడిచేసినంత సులభంగా చల్లార్చడానికి అవకాశం లేకపోవడంచేత, అల్పతాపక్రమాల వద్ద పదార్థం ఎట్టి లక్షణాలను ప్రదర్శిస్తుందో తెలిసికొనడానికి చాలకాలం పట్టింది.

వస్తువులనెంతైనా వేడి చేయవచ్చును కాని, వాటిని చల్లార్చడానికి ఒక మితి ఉందని సులభంగా గ్రహించగలం. ఏమంటే, వస్తువులందలి అణువులు ఎల్లప్పుడూ స్పందిస్తూ చలనంలోనుంటాయి. చలనం వల్ల వాటికి ప్రాప్తించిన గతిజశక్తియే తాపక్రమంగా వ్యక్తమౌతుంది. వస్తువును చల్లార్చినప్పుడు అణువుల స్పందం మందగించి, వాటి గతిజశక్తి తగ్గుతుంది. అణువులన్నీ నిశ్చలంగానుండే అవస్థకంటె వాటి గతిజశక్తిని తగ్గించలేముకదా! అనగా, అణుచలనం శూన్యమైనంతవరకే పదార్థాన్ని చల్లార్చవచ్చును. ఆ స్థితిలో దాని తాపక్రమం శూన్యమౌతుంది. దానికే "పరమశూన్య తాపక్రమం" అన్నారు. అది సున్న డిగ్రీల సెంటిగ్రేడ్ కంటె 273 డిగ్రీలు తక్కువ. అంతకంటె తక్కువ తాపక్రమం జగత్తులో నుండదు. పరమశూన్యం వద్ద వస్తువులో నున్న అణువులన్నీ స్తంభించిపోతాయి.

ఒక వస్తువును చల్లార్చినకొద్దీ దాని తాపక్రమం తగ్గుతుంది. దానితోపాటు అందలి అణువులు దగ్గర దగ్గరగా కుదించబడి వాటి మధ్యనున్న దూరం తగ్గుతూ ఉంటుంది. సున్నడిగ్రీలకంటె 198 డిగ్రీలు తక్కువగా గాలిని చల్లారిస్తే అది ద్రవరూపం ధరిస్తుంది. ద్రవించిన వాయువు నీలంగా నీటివలె ఉంటుంది. ద్రవవాయుబిందువులు నేలమీద పడినప్పుడు తుప్పుతుప్పున త్రుళ్ళుతూ, చూస్తుండగానే అవి హరించిపోతాయి.

పచ్చిమిరపకాయలు, పచ్చిద్రాక్షపళ్లు, కమలాపండు తొనలు మొదలైన మెత్తటి వస్తువులను ద్రవవాయువులో పడవేసి పైకి తీస్తే అవి ఎంతో గట్టిపడతాయి. అట్టి పచ్చిమిరపకాయను సుత్తితో కొట్టినప్పుడు, లోహాన్ని కొట్టినట్లు ఖాంగ్ ఖాంగ్ మని శబ్దమౌతుంది. ద్రవవాయువులో ముంచి తీసిన దూది

సీసము అగ్గిపుల్లతో ముట్టిస్తే ఒక్కసారి భగ్గుమనుండి పోతుకొంటుంది రవ్వంతైనా మసి ఏర్పడదు

వాహకాలలో విద్యుత్తు ప్రవహించినప్పుడు దానికి కొంత నిరోధం కలుగుతుంది ఆ నిరోధం [resistance] వాహకాల తాపక్రమంతో తగ్గుతుందని, పరమశూన్య తాపక్రమంవద్ద నిరోధం కూడా శూన్యమౌతుందని అనుకొనేవారు కాని, అత్యల్ప తాపక్రమాలను కలిగించగల విధానాలు తెలిసిన తరువాత పరమశూన్యానికి పూర్వమే విద్యున్నిరోధం పూర్తిగా నశిస్తుందని కనుగొన్నారు అత్యల్ప తాపక్రమం వద్దనున్న ఒక వలయంలో విద్యుత్ ప్రవాహాన్ని పంపినప్పుడు అది అనవరతంగా ప్రవహిస్తూనే ఉంటుంది

అత్యల్ప తాపక్రమాలవద్ద ద్రవాల ప్రవర్తనం కూడా ఊహాతీతంగానే ఉంటుంది హీలియం అను వాయువు ద్రవీభవించడమే కష్టం పరమశూన్యతాపక్రమానికి నాలుగు డిగ్రీలపైన అది ద్రవీభవిస్తుంది, ఒక్క డిగ్రీపైన ఘనీభవిస్తుంది అయినప్పటికి పరమశూన్యానికి 2.19 డిగ్రీలవద్ద ద్రవంగానున్న హీలియం యొక్క లక్షణాలలో మార్పు కలుగుతుంది అంతకెక్కువ తాపక్రమంవద్దనున్న ద్రవానికి అంతకంటె తక్కువ తాపక్రమం వద్దనున్న ద్రవానికి వ్యత్యాసముంది అందుచేతనే రెండవ ద్రవాన్ని "హీలియం రెండు" అన్నారు ఈ హీలియం రెండు చాలా విచిత్రంగా ప్రవర్తిస్తుంది దానినొక పాత్రలో పోసి, ఖాళీ గాజుగ్లాసు నొకటి దానిలో సగానికి ముంచి ఉంచగా, కొంతసేపటికి గాజు గ్లాసులో సగం భాగం హీలియంద్రవంలో నిండి ఉంటుంది అప్పుడా గ్లాసును ద్రవంలోనుండి పైకెత్తి పట్టుకొంటే, గ్లాసులో నున్న హీలియంద్రవం చుక్క చుక్కలుగా కారి, గ్లాసు ఖాళీ అవుతుంది ఈ సంఘటనలో మొదట గ్లాసు గోడలపై కెగప్రాకి పాత్రలో నుండి గ్లాసులో హీలియం ప్రవేశించింది, తరువాత గ్లాసు లోపలిభాగం నుండి పైకెగప్రాకి పైకి వచ్చింది. గ్లాసులోనున్న చీమలు గోడలపై కెగప్రాకి పైకివచ్చినట్లే, ఈ హీలియం రెండు కూడా ప్రవర్తిస్తుంది. దీనిని ప్రయోగం రుజువు చేసింది అంటే ఆ ద్రవప్రవాహానికి ఎట్టి నిరోధం లేదు అందుచేత ఆ స్థితిని 'నాల్గవస్థితి' అన్నారు. సామాన్యమైన ఘనద్రవవాయు స్థితులకు భిన్నమైనది నాల్గవస్థితి.

వైద్యవిజ్ఞానం చేస్తున్న మానవసేవ దినదినాభివృద్ధి చెందుతూంది ఏడెనిమిదేండ్ల క్రింద తొలిసారి రోగుల కమృతప్రాయంగా "పెనిసిల్లిన్" అను మందు లభించింది అది సర్వరోగనివారిణి అన్నారు సూక్ష్మక్రిములచే కలుగు వ్యాధులకేమి, సెప్టిక్ అగు స్థలకేమి, అంటువ్యాధులకేమి, నులికడుపుకేమి, ఇట్టి అనేక వ్యాధులకు దానిని దివ్యౌషధంగా భావించేరు ఈ పెనిసిల్లిన్ బూజపదార్థం వంటిది పెనిసిల్లిన్ విషయమై ప్రచారమైన తరువాత అట్టి మందు లింకేమైనా లభ్యమౌతాయేమో అని విజ్ఞానులు తీవ్రంగా అన్వేషణ ప్రారంభించేరు ఫలితంగా "స్ట్రెప్టోమైసీన్" సిద్ధించింది కొన్ని రకాల క్షయ రోగాలలో అది అమోఘంగా పని చేస్తుంది

డాక్టర్ బర్క్‌హోల్డర్ అను విజ్ఞాని చేసిన కృషి వల్ల 1947వ సంవత్సరంలో "క్లోరోమైసిటిన్" లభ్యమైంది అది అనేక విధాలైన సూక్ష్మక్రిములను నాశనము చేయుటయే కాక, టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూన్న ఎలుకలను రక్షించినట్లు ప్రయోగాలవల్ల విశదమయింది అంతేకాక, అనేక వికారాల చే బాధపడు జీవులకు కూడా రక్షణ ఇచ్చినట్లు రుజువయింది దానితో వైద్యలోకంలో సంచలనం బయలుదేరింది అయితే, వికారాలను నాశనం చేసే ఈ మందుయొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించడానికై, అంటువ్యాధులను గురించి కొన్ని ముఖ్య విషయాలను తెలిసికోవాలి

అంటువ్యాధులలో స్థూలంగా రెండు జాతులున్నాయి అంటువ్యాధిని కలిగించే సూక్ష్మక్రిమి కీటాలు జీవుల శరీరంలో ప్రవేశించి అందలి రసాలలో పెరిగి, వృద్ధిచెంది, విషద్రవాలను తయారుచేసి విడుస్తాయి ముక్కులోను గొంతుకలోనుగల శ్లేష్మంలోనో, ప్రేగులందలి ద్రవాలలోనో, రక్తప్రవాహంలోనే అవి నివాస మేర్పరచుకొంటాయి కాని, జీవకణాలలోనికి మాత్రం పోరపడవు జీవకణాలకు వెలుపలనే ఉండి, అవి తయారుచేసే రసాయనిక ద్రవాలతోనే జీవకణాలకు అపాయం కలిగిస్తాయి. టైఫాయిడ్, నిమోనియా, డిఫ్తీరియా మొదలైనవి ఈ జాతికి చెందిన అంటువ్యాధులు.

రెండవజాతికి చెందిన అంటువ్యాధి కారకులు వికారాలు(*Viruses*) అవిలేకకణాలలోనే నివసించి వాటి నిర్మాణవిధానాకి అంతరాయం కలిగిస్తాయి. అవి కలిగించే వ్యాధులు జలుబు, శిశుపక్షవాతం, మశూచి మొదలైనవి అందుచేత, వికారాలను నాశనం చేయ డానికై ఔషధప్రయోగం చేస్తే, వికారాల కాశ్రయ మిచ్చిన జీవకణాలకే భంగం కలుగవచ్చును కాబట్టి సూక్ష్మజీవులను నాశనం చేయకలిగినంత సులభంగా వికారాలను మట్టిపెట్టే అవకాశం లేకపోయింది ఇంతవరకు మహోపయోగంగానున్న సల్ఫామందులు పెనిసిల్లిన్, స్ట్రెప్టొమైసిన్ మొదలైన మందులు జీవ కణాలకు వెలుపలనుండి శరీరంలో సంచరిస్తున్న సూక్ష్మక్రిములపై పనిచేయ కలిగినవే కాని, వికా రాల నెదుర్కొనేవి కావు అందుచేత, వికారాలను నాశనం చేయగల "క్లోరొమైసిటిన్" అను మందును కనుగొన్నారను తొలివార్త కొంత సంచలనాన్ని కలి గించిందంటే ఆశ్చర్యం లేదు

వార్కి డేవిస్ కంపెనీలో పనిచేస్తూన్న రసా యనశాస్త్రజ్ఞులీమందును పరిశుద్ధిచేసి, రసాయనిక రచ నను కనుగొనడానికై ప్రయత్నించేరు అదృష్టవశాత్తు ఆ మోల్డు సులభంగా పెరుగుతుందని, దానిలోనున్న క్లోరొమైసిటిన్‌ని సులభంగానే ఇచ్చివేస్తుందని కూడా వారుకనుగొన్నారు అంతేకాక, అది సాపే క్షంగా సులభమైన సేంద్రియ రసాయనిక పదార్థ మని, కృత్రిమ పద్ధతులలో బాహుళ్యంగా దానిని తయారుచేయవచ్చునని తెలిసింది

దాని సమర్థతను శోధించే అవకాశాలు కూడా వెంటనే లభించేయి మలయాదేశంలో "స్క్రబ్ టైఫస్" అనే జాడ్యం తీవ్రంగా వ్యాపించింది దాని వల్ల నూటికి సుమారు పదహారుమంది మరణించేవారు ఒక రబ్బరుఎస్టేటులో ఈ వ్యాధి విలయతాండవం చేస్తున్నప్పుడు ఒక పాను క్లోరొమైసిటిన్ వైద్యులు మలయా చేరుకొని రోగులపై దానిని ప్రయోగించేరు ఈ మందు పుచ్చుకున్న ఒక్కరోజులోనే చాలా మంది కోలుకొన్నారు ఈ మందు పుచ్చుకొన్న వలనే రోగులు ప్రమాదస్థితిని దాటిపోయేరు

సూక్ష్మక్రిములవల్ల కలిగే టైఫాయిడ్ జ్వరంలో కూడా క్లోరొమైసిటిన్ అద్భుతంగా పనిచేస్తున్నట్లు కొందరు వైద్యులు కనుగొన్నారు. దీనిని నోటితోనే సేవింపవచ్చును ఇంజక్షన్ మూలంగా పుచ్చుకో నక్కరలేదు. అయినప్పటికి, శరీరంలో ప్రవేశించిన వెంటనే పనిచేయ ప్రారంభిస్తుంది దీనివల్ల దుర్గు ణాలు అంతగా లేవు

సల్ఫా, సల్ఫోడ్ మందులలో కొన్ని రకాలు ఈ మన్య జాడ్యకలోనికి వచ్చేయి వాటిలో కొన్ని యూరోలుకోసిన్, లోడిలోన్, ఎసిటేట్, ప్రోమిన్ వీటిలో ప్రోమిన్ ముఖ్యంగా కుష్ఠరోగానికి తుంటుకు బాగా పనిచేస్తుంది

జ్వరాలలో మలేరియా జ్వరం చాలా మొండిది క్వినైన్‌కి పూర్తిగా లొంగదు దానికి 'పాలుడ్రిన్' అనే మందు క్రొత్తగా కనిపెట్టబడింది మలేరియా క్రిమిని నిర్మూలించేశక్తి దీనికున్నట్లు ప్రయోగాలు నిర్ధయించేయి క్వినైన్ వాడడాని కవకాశంలేని గర్భిణిస్త్రీలవంటివారి విషయంలో పాలుడ్రిన్ నిర పాయంగా వాడవచ్చును 'క్వినో-పేమక్విన్' అనేది కూడా ఇటువంటి మందే

పరమాణువుని భిన్నంచేయడానికై చేసిన ప్రయత్నాలు కొన్ని కృత్రిమమైన రేడియో ధార్మిక పదార్థాలను ఉత్పత్తిచేసేయి అవి స్వల్పకాలంలో విదళనంచెంది సామాన్యపదార్థాలుగా మారుతాయి ఆ సంఘటన వైద్యంలో మిక్కిలి ఉపయోగకరంగా నుంది కొన్నికొన్ని పదార్థాలు శరీరంలో ప్రవేశిం చినతరువాత ఏ మార్గాన్ని ప్రయాణంచేస్తాయో తెలిసి కొనవలెంవల్ల వైద్యంలో ఎంతో లాభముంది కాని, పదార్థగమనాన్ని తెలిసికొనే అవకాశం లేకపో యింది రేడియో ధార్మిక ఐసొటోపులు లభించిన తరువాత ఈ మార్గాన్వేషణం సులభసాధ్యమయింది ఉదాహరణకు శరీరంలో అయొడీన్ ఏవిధంగా శోషింపబడుతుందో కనుగొందామనుకున్న వైద్యుడు, ప్రత్యేకంగా తయారుచేసిన రేడియో ధార్మికపు అయొడీన్‌ను మొట్టమొదట ఆహారంలోకలిపి ఇస్తాడు ఆ అయొడీన్ పరమాణువులు క్రమంగా విచ్ఛిన్నమై గామా కిరణాలను ప్రసరిస్తాయి గైగర్-ముల్లర్ కౌంటర్ వంటి సున్నితమైన ఉపకరణంతో గామా కిరణాలను సూచిస్తూ, శరీరంలో అయొడీన్ ఏ మార్గాన్ని పయనిస్తుందో సులభంగా కనిపెట్టగలరు.

కృత్రిమంగా తయారుచేసిన ఇట్టి రేడియో

భౌతికపదార్థాలను ట్రేసర్ పదార్థాలంటారు వైద్యంలో మనముందివి ముఖ్యమైనపాత్రను వహిస్తాయనడానికి సందేహం లేదు.

వాయువేగాన్నే కాక శబ్దవేగాన్ని మించిన వేగంతో ప్రయాణం చేయడానికి విజ్ఞానులుచేస్తున్న ప్రయత్నాలు విజయవంతంగా సాగుతున్నాయి ఈ మధ్యనే ఇంగ్లండునుంచి మన దేశానికి సుమారు 470 మైళ్ళ వేగంతో ప్రయాణంచేసిన 'కామెట్' విమానం 14 గంటలలో సురక్షితంగా గమ్యస్థానం చేరుకొంది శబ్దంయొక్క వేగం గంటకు సుమారు 730 మైళ్లు సమారు వెయ్యిమైళ్ళ వేగంతో వైమానికులు ఆకాశయానం చేసినట్లు విశ్వసనీయమైన వార్తలు ప్రకటింపబడ్డాయి అంటే, శబ్దవేగాన్ని మించిన వేగంతో ప్రయాణం సాధ్యమైనట్లు స్పష్టమే

గంటకు వెయ్యిమైళ్ళవేగం సాధ్యమైనప్పుడు రెండువేలమైళ్ళ వేగం సాధ్యంకాకపోదు కొన్ని రాకెట్లు విపరీతవేగాలతో ఆకాశంలో దూసికొని పోయినట్లు తెలియవచ్చింది అయితే, గంటకు రెండు వేలమైళ్ళ వేగమే సాధ్యమైననాడు మన భావాలలో కొన్ని ఏవిధంగా మారుతాయో విచారించవలసి ఉంటుంది

కాలవాహినిలో ముందుకు సాగిపోవడమే కాని వెనుకకు ప్రయాణంచెయ్యడం దుస్సాధ్యమని, దుర్లభమని విజ్ఞానులు భావిస్తున్నారు కాని, దానిని కూడా మానవుడు సాధిస్తాడా అనిపిస్తుంది ఏమంటే, విమానయానంవల్ల కాలంలో తిరోగమించే అవకాశమున్నట్లు స్ఫురిస్తుంది

ఈ సమయంలో ఇక్కడ శుక్రవారం రాత్రి సుమారు ఎనిమిదిగంటలయింది ఇదే సమయమందు లండన్‌లో మధ్యాహ్నం రెండున్నరగంటలౌతుంది ఏమంటే, మనకు పశ్చిమంగానున్న దేశాలలో ప్రతి డిగ్రీ రేఖాంశ దూరంలోనున్నవి నాలుగు నిమిషాల కాలంలో వెనుకపడతాయి. ఇది భూభ్రమణంవల్ల సంభవిస్తుంది. మనదేశానికి, మనకు పశ్చిమంగానున్న లండన్‌కు రేఖాంశాలలోగల భేదం 81 డిగ్రీలు. అందుచేత లండన్‌లో కాలం మన కాలంకంటె 5½ గంటలు వెనుకఉంటుంది. అందుచేత, అచ్చటి స్థానికకాలం ప్రకారం ఇప్పుడు మధ్యాహ్నం రెండున్నర గంటలౌతుంది ఈ క్షణమందే బయలుదేరి, గంటకు రెండు వేలమైళ్ళ వేగంతో గమించగల విమానంమీద ప్రయాణంచేసి మూడుగంటలకాలంలో లండన్ చేరుకొన్నామనుకొంటే, లండన్ చేరుకొనేసరికి అచ్చటి స్థానిక కాలప్రమాణానుసారంగా 5½ గంటలవుతుంది దీని పర్యవసానమేమంటే, 1951 వ సంవత్సరం అక్టోబరు ఇరవైఆరవతేదీ శుక్రవారం రాత్రి ఎనిమిదిగంటలకు ఇండియాలో బయలుదేరి విమానంపై ప్రయాణంచేసిన వారు, అనాటి సాయంకాలం అయిదున్నరగంటలకు లండన్ చేరుకొంటారు సూర్యాస్తమయమైన తరువాత రెండుగంటలకు బయలుదేరి, అస్తమించిన సూర్యుని వెన్నాడి, దాటి, సూర్యునికంటె ముందుగా లండన్ చేరుకొనడమంటే కాలంలో తిరోగమించినట్లే కదూ? ఈ విధంగా, అత్యధికవేగాలతో ప్రయాణంచేయగల అవకాశాలను కల్పిస్తున్న విజ్ఞానం కాలవాహినిలో వెనుకకు ప్రయాణం చేయిస్తుందేమో!

విజ్ఞానానికి బహువిధ ప్రయోజనముందని గ్రహించాలి ఏ దృష్టితో పరిశోధనను ప్రారంభించినప్పటికి, విజ్ఞాని సంపాదించిన జ్ఞానాన్ని జనోపయోగానికై వినియోగించడానికే ఎక్కువగా ప్రయత్నిస్తున్నాడు బట్లర్ శాస్త్రజ్ఞుడు చెప్పినట్లు "ప్రకృతిని ఎక్కువగా అర్థంచేసికొంటూన్నకొద్దీ దానిని శాసించగల అవకాశాలుకూడా సహజంగా ఎక్కువౌతున్నాయన్నది సత్యమే కాని, ఈ విశేష జ్ఞానార్జనకు మానవుని పురికొల్పుతున్నది జ్ఞానాన్ని వృద్ధిచేసికొందామన్న సదాశయమే కాని వినియుక్త విజ్ఞానంవల్ల లాభంపొందుదామన్న ఆశమాత్రము కాదు అజ్ఞానాంధకారాన్ని జ్ఞానరశ్మిచే ఛేదించాలని, అభివ్యక్తంగానున్న అభావోదధిలో క్రమాన్ని అర్థాన్ని కనిపెట్టాలని ఆదిమ మానవునికి కాంక్ష జనించింది ఆ కాంక్షయే, నాగరికతయొక్క వివిధ అభివ్యక్తులైన భాషకు, తత్త్వానికి, వేదాంతానికి, కళకు, వాఙ్మయానికి దారితీసింది" అందుకే, క్రమబద్ధమై నిర్మాణాత్మకమైన విజ్ఞాన పురోగమనము సర్వదా వాంఛనీయము.

(విజయవాడ ఆలిండియా రేడియో సౌజన్యంతో)

కలగూరగంప

భారతీయ సంస్కృతి

"సమ్" ఉపసర్గగా "డు కృఞ్ కరణే" అను ధాతువునుండి ఉత్పన్నమైన కృదంత రూపము సంస్కృతి "సంస్క్రియతే అనయా ఇతి సంస్కృతిః" దీనిచే సంస్కరింపబడును అని దీనికి అర్థం

నేడు ప్రధాని మొదలు ఫారావానివరకూ అందరూ సంస్కృతి, సంస్కృతి అని చాల రేలి కగా యీ పదమును వాడుతున్నారు కాని దీని యర్థం గ్రహించికానీ, దీని పుట్టుపూర్వోత్తరాలు గానీ గుర్తించి వాడటమన్నవా రెందరో?

భారతీయ సంస్కృతిని ద్యలోపుఖంగా అభి వృద్ధిని పొందించి జాతికి చైతన్యంగూర్చిన కాలం అతి పురాతనం ఆర్షయుగంనుంచీ భారతీయ సంస్కృతి స్వయంసంపూర్ణమై, జాతికి నైతిక నూతనతా, తేజస్సూ, శాంతీ, సామరస్యం కలిగించి సాంఘిక జీవితానికి మార్గం చూపే ఉంది వాల్మీకి చేతిలో భారతీయసంస్కృతి చైతన్యవంతమైన సుందరమూర్తినిదాల్చి, అయోధ్యలో అంతఃపుర కాంతలతో, దశరథుని నిండుకొలువులో, మంథర కారుకూతలలో, రాజ్యంకోసం లక్ష్మణుకు చదివిన వారసత్వపు పద్యాల్లో స్వేచ్ఛావిహారంచేసి, అరణ్య కుల జీవితంతో చెలిమి సంపాదించి హనుమంతుని చేత పంపాసరస్తీరంలో, ఋశ్యమూక సుందర కందరాల్లో తపస్సు చేయించింది దాని ఫలం రాముని ధనుర్విద్యా ప్రదర్శనంలో ప్రతిబింబించి సుగ్రీవునికి కిష్కింధారాజ్య పట్టాభిషేకం చేసింది వాలి కేలకూలినప్పుడ, అతనికి శ్రీరాముడనుడు, తార కును జరిగిన వాదోపవాదాలలో వరసీమనంది అజే ఆధారమూగా హనుమంతునకు మంత్రిపదవి నిచ్చింది.

అప్పటికి భారతీయ సంస్కృతికి సంపూర్ణ యౌవ నంతోపాటు సహజమైన సౌందర్యసిద్ధి కలిగింది దాని సారమ్యతే రావణుని అంతఃపురం, పానశాల, అశోకవనం—

నైతికదృష్టిలో రాముని ఆదర్శపురుషునిగా చిత్రించిన ప్రధాన సూత్రసంస్కృతి రాజనీతిజ్ఞత తోడుగా విభీషణ పట్టాభిషేకంలో స్వచ్ఛందంగా ప్రవహించి రావణుడు కరణంటే ఆయోధ్య ఇస్తా నని పిస్తుంది రాముని చేత దానినే వివరించాడు వేనువ "చంపదగినయట్టి శత్రువు లవచేతచిక్కి నేని కీడు సేయరాదు, పొసగ మేలుచేసి పొమ్మనుటే చాలు" అని గురువాక్యం వేదవాక్యం, పితృశాసనం దైవశాసనం, సవతులేని సోదరప్రేమ, రాజ్య పరా ఙ్ముఖత, శరణాగతసంరక్షణ, భూతదయ, శత్రు సంహారదీక్ష, పనిలోపట్టుదల, లోకకళ్యాణం కోసం తన కష్టసుఖాలు గణింపకపోవడం రాము పాత్ర ద్వారా వాల్మీకి చేతిలో పరకోటి నధిరోహిం చింది కాకపోతే అది సలక్షణమైన కావ్యమే కాదు అందు భారతీయ సంస్కృతికి స్థానమే లేదు వాల్మీకి లోకదృష్టి కలవాడే కాడు రాముడు విధి తాత్కుడే కాడు

సారస్వతసృష్టిని బట్టే భారతీయ కవులు పెట్టి నదే సంస్కృతి భిక్ష. సంస్కృతి అంటే యేమిటో గ్రహించాలంటే భారతీయ వాఙ్మయాన్ని తత్వ దృష్టితో పరికించాలి అంతే గాని ఉపన్యాసాల్లో రామనామం లాగు సంస్కృతిసంస్కృతి అని జపిస్తే ఫలం లేదు

మన కవులు సామాన్య కవితా రచనలో ప్రపం చాన్ని తమ ఖండించారూ చేయలేని మహాత్మత్తు చేసి విడిచిపెట్టేరు. వాల్మీకి చూపిన సంస్కృతి శాఖా రంగా ఉపాసించి కాళిదాసు మహాత్ములూ గురు

భుతో సమాన దనిపించుకొన్నాడు. ప్రార్థనా రూపంగా రఘువంశం ఆరంభించి జగజ్జననీ జనకులను వాగర్థములతో పోల్చి చెప్పేడు

"వాగర్థా వివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే
జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ" అని

ప్రయోజనం లేని పనిని యెంత సోమరియైనా ఆరంభించడు సూర్యవంశపు రాజులచరిత్ర తాను రచించ నారంభించి అందుకు కావలసిన పరికరం వాక్కు, అర్థమూ అంటాడు. పరిశుద్ధమైన వాక్కు రచయిత ప్రయోజనమును సాధిస్తూ లక్ష్యమును ప్రజాసమూహానికి సులభంగా అందిస్తుంది దానికే మనస్సులో ఉంచుకొని తెలుగులో ఆదికవి నన్నయ కావ్యాను విశ్వశ్రేయమునకే అనీ, దోషరహితములూ, సంస్కృతియుక్తములూ అయిన వాగర్థాలే కావ్యమనీ "విశ్వశ్రేయః కావ్యం| తదదోషౌ పరిష్కృతౌ చ వాగర్థౌ" అంటాడు పాత్రల ననసరించి అవస్థాభేదముతో రసమును పోషించడమే వాక్కుయొక్క పరమార్థం దీనికే "సా వాక్ యా రసవృత్తిః" అన్నాడు ప్రభవాచార్యుడు

ఈ విధంగా పవిత్రమైన వాక్కును ఉపాసించి వశము చేసుకొంటే దానితో అర్థం దానంతట అదే లభ్యమవుతుందని ఆ రెంటికీ యెడబాటు లేదనీ "వాగర్థావివ సంపృక్తౌ" అన్నాడు కవిసమ్రాట్టు

ఈ వాగర్థములు సాంఘికంగా ప్రపంచానికి తల్లిదండ్రులని కవికులపతి ఉద్దేశం వాక్కు ఎంత నిర్మలమైతే ఆ వ్యక్తి ప్రవృత్తి అంత నిర్మలమన్న మాట వాక్కుమూలమే వ్యక్తికి గౌరవాగౌరవాలు. దీనికే తెలుగులో ఒక చిన్న సామెత ఉంది "తల విలువ నోరు చెప్తుంది" అని వ్యక్తియందున్న గొప్పతనం, కుంటరితనం, సభ్యత, అసభ్యత తెలియజేసేది వాక్కు "ఈయూరు మంచిదేనా?" అని ఒక బాటసారి పొలిమేరలో కనపడిన అమ్మని అడిగితే "నాయనా! నీ నోరు మంచిదేనా?" అని ఆమె జవాబుగా ప్రశ్నించింది దీని తత్వం పాఠకులు గ్రహిస్తారు.

వాక్కునుగూర్చి తిక్కయజ్వ "పలుకు ప్రల్లదనము" అని చల్లగా వేదంలాగు ఉద్ఘాటించాడు ఈ మహాకవు లంతా వాగర్థావివ సంపృక్తౌ అనకుండా భారతీయసంస్కృతిని తెలిసికొన్నవారూ కారు, తెలియనివారూ కారు ప్రతి భారతీయుడూ వాగర్థావివ అనే రఘువంశ ప్రారంభ శ్లోకంలో కాళిదాసు వ్యక్తిస్వాతంత్ర్యంలో ఎంత మహోత్కృష్ట ధర్మాన్ని బోధించి యెంత ఉత్తమసంస్కృతిని ప్రపంచానికి ప్రకటించేడో తెలిసికోవలసి ఉంది

స్వాతంత్ర్యంతో వ్యక్తిగతంగా వాక్స్వాతంత్ర్యం ఎంతో ప్రధానం దానిని స్వేచ్ఛావాహిగా కాక సాంఘికంగా, సామరస్యంతోనూ వినియోగించాలని కవిసార్వభౌముని శాసనం. వాక్కు శీలమును కాపాడే మహాశక్తి బుద్ధిని వికసింపజేసి సుగుణ సాంఘికంగా గౌరవం కలిగించేది వాక్కు జీవితానికి పవిత్రతనిచ్చేది వాక్కు. వాక్కు దైవశక్తి పరోక్షంగా ఉండి మానవజీవితాన్ని బహుముఖాల పరిశీలిస్తూ, మానావమానాలనూ, గౌరవాగౌరవాలనూ కలిగించడంలో ప్రధానపాత్రను వహించేది వాక్కు కనుకనే వాక్కునొక దేవతగా భారతీయులు "బ్రాహ్మి" అన్నారు పరతత్వానికి శైలపాటలూ పాడాలన్నా, మేలుకొలుపులు పాడాలన్నా వాక్స్వాతంత్ర్యం కలిగి ఉండాలి పవిత్రమైన, నిస్సందిగ్ధమైన, పరిష్కృతమైన వాక్శుద్ధి సర్వకార్యాలూ ఫలించే విధానం చూపించి మానవుణ్ణి మానవుణ్ణిగా చేస్తుంది వాగ్రూపమైన సంస్కృతి పాఠంతో కాళిదాసమహాకవి ఖండాంతరాల్లో కూడా తన ప్రతిభకు నీరాజనా లందుకొన్నాడు అతని పరమోపాసనాఫలితమే వాగర్థావివ సంపృక్తౌ"

మన దృష్టిలో ఎంతో తేలికగా కనిపిస్తున్న సురుతిరికం వాక్కున కెంత ప్రాధాన్యమిచ్చిందో విద్యావంతులకు తెల్లమే "ఎప్పటికయ్యది ప్రస్తుత మప్పటి కా మాటలాడి అన్యుల మనముల్ నొప్పింపక తానొవ్వక తప్పించుక తిరుగువాడె ధన్యుడు సుమతీ!"

భారతజాతికి ఆస్తికదృష్టి పరమావధి దానికి ఆస్తికత్వం అంగరక్ష అందుకనే వాక్కును "శబ్దబ్రహ్మమయి" అన్నారు తాత్వికులు అన్ని మంత్రాలకూ వాక్కు మాతృస్వరూపం నిరవధికమైన ఆనంద బ్రహ్మతత్త్వమును ప్రతిపాదించే ఓంకారమే ప్రణవము అదే శబ్దబ్రహ్మమయి అన్నమాట

ఈ విధంగా వాక్కును నిర్వ్యాజనీయమైన సంస్కృతితో ఉపాసించి అందున్న ఫలమును సాధించవలె నంటాడు కవిచక్రవర్తి

పవిత్రమైన వాక్కును ఆధారంగా తీసికొని ఆరంభించాను రఘువంశరచన అందులో కాళిదాసు చూపిన సంస్కృతి ఐహికంగా ఆముష్మికంగాకూడా ప్రకృతిని ప్రబోధించింది తా నెంత సమర్థుడైనా మానవుడు వచోవిధేయుడై ఉండడం అవసరం వాక్కునకు విధేయుడైయున్నపుడే ప్రపంచానికి తాను బోధకుడు కాగలడు ఈ వినయ విధేయతల కెంత ప్రాధాన్య మిచ్చాడో మన కవికులపతి పరిశీలించండి.

కాళిదాసుభారతి యొన్నికప్రశులకలకో విశదీకరించాలంటే అల్పజ్ఞుడనైన నా తరం కాదు. ప్రాంభావ సరస్వతియైన కాళిదాసు తన రచనలనుగురించి అందరి పండితులు అణుచొచ్చినట్లు తన ప్రయత్నం ఉందంటాడు. "ప్రాంశులభ్యే ఫలే లోభా దుద్బాహురివ వామనః" ఎంత ప్రయత్నించినా వామనునకు లోభం విచారమునూ, హాస్యమునే సాధించి పెట్టుతుంది గాని కార్యమును నెరవేర్చి ఇంచదు కారణం? తన తలకు తగనిపని చేయడానికి పూనుకోవడమే. విమర్శనస్థి కాళిదాసుచేతకాని బహ్మాణమానం పండితాతులకే కాదు. తన సమగ్రకీర్తికి ప్రతిబింబమైన రఘువంశానికి పునర్వ్యాఖ్యలేనట్లు రచించిన కవిసామ్రాట్టు కాని అతనంగా సంఘానికి బోధించవలెనే ఆదీ పరమార్థం ఇది యే సంస్కృతి అవుతుందో లోకసోదరులే నిర్ణయిస్తారు

లోకానికి కావ్యం చమత్కృతితో కాంతవలె యుక్తాయుక్త బోధ కావించాలంటారు ఆలంకారికులు "కావ్యం—కాంతా సమ్మితతయా ఉపదేశయుజే" అని వారి ఉద్ఘాటన ఈ విషయాలన్నీ కాళిదాసరచనలలో మూర్తీభవించి సాంఘికంగా రాజకీయంగా భారతజాతికి ఉత్తమసంస్కృతిని సాధించి యిచ్చేయి

శ్రీ యామిజాల పద్మనాభస్వామి

గన్నేరు—పేరంటం

డిసెంబర్ '61 భారతిలో శ్రీకోట సుందర రామ శర్మగారు వ్రాసిన వ్యాస శీర్షిక ఇది—ఆ వ్యాసమే దీనికికూడా మాతృక కావడంతలన అక్కడే దీనికి పెట్టి దానితో దీన్ని కలిపి వేస్తున్నాను—రచయిత అందులో పేరంటము, గన్నేరు, చైత్ర, ఎం. అనే నాలుగు పదాలను గ్రహించి, అవి ప్రాకృత భవాలుగా నిరూపించారు ఈ సంస్కృత ప్రాకృత సమస్య తెలుగుకు కొంతగాని విషయంగా అమరిపోయింది తెలుగు తజ్జన్యమనే వాదన దారిన అది ఉంటే, ద్రావిడ భాషా జన్యమనే వాదన పుట్టి, పెరిగి, పెట్లాని, సర్వత్రా వ్యాపించి, రాణించింది అయినా ఈనాడూ సంస్కృత ప్రాకృత సంబంధి తెలుగు అనేవారున్నారు అంటే అది ఆశ్చర్యకర వృత్తాంతంకాదు ఎవరి ఉద్దేశ్యాలు వారివి మార్పు కోవలసిన అగత్యమూ, అవసరమూ ఈ విజ్ఞాన ప్రపంచంలో ఎందుకు?—కాగా విషయ విమర్శనా జిజ్ఞాస, వాదనాసక్తి కౌతుకమూ, చిన్నవాళ్ళను ఉంపెడం నేరం కాదేమో! ఈ వాదనలూ విమర్శనలూ సత్యాలుగా గ్రహించాలని నా ఉద్దేశం కాదు—నేనోదో నా ఊహ చెప్తానంటే అది పూర్తిగా ఒప్పు అని మీరందరూ అంగీకరించవలెనా? అందరూ ఏక మతంతో ప్రవర్తించేరా ఈ ప్రపంచంలో రాదు అట్లా వచ్చినా అది సుందరమూ కాదు—కాగా ఈనాడు ఏ వాదనలూ, విమర్శనమన్నాయూ కొంత కాలక్షేపం కోరకూ, మరికొంత విషయ ప్రదర్శనకూ! సహృదయత కలవాళ్ళకు అంతా మంచిగానే కనపడుతుంది—ఏదో ఆతృతతో, సాహసంగా సంగతులు చేస్తున్న నా కలంలో మెలుకు లేమైనా ఉంటే ఆదరణ చేసుకుని ఆశీర్వదించండి! లేకపోతే, ఈ ఉత్సాహాన్ని అపార్థంచూత్రం చేయకోరని అర్థిస్తాను

నాకుమాత్రం ఈ నాలుగు శబ్దాలనూ దేశ్యాలంటే బాగుంటుందని పిస్తున్నది—ప్రతిపదానికీ మూలాన్వేషణ వ్యాసం మంచిదే! అది దొరికేవరకూ సరే, దొరకకపోతే సారూప్యంకల ఏదో విషయానికి ముడిపెట్టి తృప్తిపడటమూ సహజమే!—కాని వలుగురిలో ఉన్న ప్రసిద్ధ సిద్ధాంతానికీ, సత్యానికీ, దూరంగా పోయి అతికష్టంపైన కొత్త సిద్ధాంతాలు స్థాపిస్తే అందరూ ఆమోదించలేరేమో! అదయినా సహజ వర్గానికి సన్నిహిత్యం కనిపిస్తూ ఉంటే, దానిని చూడక, దూచి నిరాకరించి దూరంగాపోయి శ్రమపడటం అవసరమని అంచటం అసహజం కాదు

పేరంట మనే శబ్దాన్ని మొదట విమర్శించారు వ్యాసకర్త ఆయన దృక్కులలో, ఇది "పర్యంతి" శబ్దభవమైన 'పజ్జంతో' నుండి జన్మను పొందినది—'పేరంటము' అనే దాని అర్థాన్ని "వివాహాది శుభ కార్యములు నడుపటకు ముత్తయిదువులు చుట్టు పొరుగు ముత్తయిదువులను రమ్మని పిలుచుట!" అని, ముత్తయిదువులు వచ్చి చేయు తత్సంబంధమైన కార్యం" మనిన్నీ, నిర్వచించారు—చుట్టుపక్కలనుండి ముత్తైదువులు వస్తున్నారు కాబట్టి ఆ 'చుట్టుపక్క' లే ప్రముఖత గడించి, 'పర్యంతము' నుండి 'పేరంటము' వచ్చినదని ఆశయం ఆయన ఉద్దేశ్యం ఇట్లా ఇది ప్రాకృతభవం —ఇక దీన్ని నిఘంటువులు పేర్కొన్న దేశ్యమనే సత్యాన్ని దృష్టిలో పెట్టుకుని విమర్శిద్దాము.

పేరంటమునకు 'పేరటము,' అనే రూపం ఉన్నది దీనిమీదనుంచే వచ్చి పుణ్యస్త్రీకి స్థిరపడిపోయిన "పేరటాలు, పేరంటాలు" అనే రూపాలూ ఉన్నవి!—పేరంటమనగానే, ఒకస్త్రీ, అవిడ చేతులో తళతళ మెరిసే వెండి కుంకుమ భరిణా మన కన్నులకు కట్టినట్లు ఎదురుగా ప్రత్యక్షత మవుతుంది

కేవలం "ఇరుగు పొరుగువారు మన యింటికిరావలె," అని ఇచ్చింది, బొట్టు పెట్టకుండా పంపిస్తే, అది 'పేరంటము' కాదేమో!—లేదా మగవారిని మగవారు పిలిచే పిలుపుకూడా పేరంటమనిపించుకోవదు—కాబట్టి ఈ పదంలో ప్రముఖంగా నిలచి గర్వపడే వస్తువు 'పసుపు కుంకుమ'—దానిని కలిగిన భాగ్యవతి పేరంటాలయి పోవడంకూడా దీని ప్రాబల్యాన్ని బట్టే అనిపిస్తుంది—కాగా శర్మగారు చెప్పిన 'పర్యంతి' శబ్దాన్నే మూలంగా అంగీకరించి నట్లయితే, "నిలయ పర్యంతమా, గ్రామ పర్యంతమా?" అనే ప్రశ్న రాక తప్పదు—అదీకాక ఈ పర్యంతంనుంచి రావలసి వచ్చిన 'పేరంటాలు' పదానికి చుట్టుపక్కల నుంచి వచ్చే ఏ స్త్రీ అయినా ఉద్దేశాలు కాక తప్పదు!—మరి దీనిని ఒప్పుకోవడం ఎట్లా?—

కాగా దీనికి ద్రావిడ భాషలలో మూలం లేదా ఉన్నదా, అనేది ప్రశ్న!—"పేరంటము" అనే పదంకాని, దానికి పోలే మరొక పదంకాని, సరిగ్గా అదే అర్థాన్నిచ్చే తమిళాది ద్రావిడ భాషలలో లేకపోవడం సత్యమే!—అంతమాత్రాన ఒక భాషయొక్క పుట్టుకను సంశయించ నవసరించి, ఒకపదం, అదే అర్థంలో సోదర భాషలన్నిటిలోనూ ఉండాలి అన్న నియమమెక్కడా లేదు!—కొన్ని పదాలు ఒకభాషలో క్రియలుగా వ్యవహృతాలు అవుతూవచ్చి, మరొకభాషలో అసలే కనిపించవు లేదా ఏ అస్పష్ట నామరూపాలుగానో మాటునపడి అస్తినాస్తి భావాన్ని చాటుతూ ఉంటవి—దీనికి ఉదాహరణంగా ద్రావిడధాతువు 'ఉక్' అనేదాన్ని చూద్దాం దీనికి 'తిను' అని అర్థం అయితే ఈరూపంతో పోలగలరూపం అదే అర్థంతో తెలుగులో లేదు కాని తమిళ కన్నడ, తుళు భాషలలో ఉన్నది—దీనిబట్టి 'ఉణ్' అనే రూపం తెలుగుకు అసహజము అనే తీర్మానానికి మనం వచ్చేలోపల, చటుక్కున కొన్ని నామరూపాలు మెఱుపు కొట్టినట్టుగా ప్రత్యక్షంకాక తప్పవు వాటిని పైపైన పరిశీలిస్తే ఈ ధాతువునుంచి వచ్చినవనే విషయం చప్పున తట్టదు దానికి కాస్తసూక్ష్మత అవసరం పరిశీలనలో!—ఆ ధాతువునుంచి పుట్టిన రూపాలే "ఉండ్రాళ్లు, ఉగ్గు" మొదలైనవి—ఉణ్—రాళ్ళు—అని విభజించి "తిండి, గుండ్రనివి" అని అర్థం చెప్పుకోవచ్చును. అట్లాగే చిన్న పిల్లల తిండి 'ఉగ్గు' ఇదంతా చెప్పడంలో నా ఉద్దేశ్యం, కేవలం అదేరూపం ఇతర భాషలలో లేకపోయినంత మాత్రాన త్వరపడి దాని జన్మను అన్యథాస్థిరం చెయ్యరాదని! పేరంటమనే పదం లేకపోయినా, ఇతర భాషలలో, అతడంతో ఉన్న మూలాలు మాత్రం ఉన్నవని మనం గమనించవచ్చు

చూడండి, 'పేర్' అనేది తమిళంలో ఉన్న ఉన్న ధాతువు తమిళం ద్రావిడభాషలన్నిటిలో మొదట సాహిత్య స్థితికి వచ్చిన కారణంవల్లా, దానికి సంస్కృతాది ఇతర భాషల సంపర్కం చాలా స్వల్పం అవడంవల్లా మూలద్రావిడ ధాతువులకూ, తమిళంలో ఉన్న ధాతువులకూ మార్పులు చాలా కొద్ది అని మనం గ్రహించవచ్చు—అదీకాక మూల ద్రావిడ స్వరూపం కేవలం ఊహామీద ఆధారపడి ఉన్నది కాబట్టి తమిళధాతువులనే తీసుకుని మన చర్చను సాగించడం సమంజసమనిపిస్తున్నది నాకు

ఇంతకూ ఈ 'పేర్' కు సంబంధించి చాలా రూపాలున్నవి

పేర్—నామము.

పెరియ—పెద్ద

పెరిదు—పెద్దది.

పెరుమై—పెద్దతనము—దీనిబట్టి పెద్దతనమనీ, 'పేర'నీ పేరుపెట్టి మనుష్యుడనీ అర్థాలున్నవి "రెండుపేర్"—అంటే ఇద్దరు మనుష్యులని అర్థం వస్తూఉంటుంది ఈ 'పేర్' అనేది సమాసాల్లో కలిపి వాడడంకూడా కద్దు—ఉదా—పేర్ ఓలక్కమ్—పేరోలగము—అనగా పెద్దసభ అని అర్థం—ఇటువంటి సమాసాలలో వచ్చిన 'పేరు'కు పెద్ద లేక గొప్ప అనే అర్థము రూఢమైపోయింది—దీనివిషయం ఇట్లా ఉంచుదాం

'ఆటు' అనే మరొక ధాతువును చూస్తే దానికి "కదులు, కూగు" అనే అర్థాలున్నవి ఆ ధాతువుతో సమానంగా తెలుగులోనికి వచ్చిన రూపం 'ఆసు,' దాని నామం తమిళంలో 'ఆట్టం' అనీ తెలుగులో 'ఆట' అనీ! 'ఆట్టం'లో సరిపోయే 'ఆటము' అనే రూపం తెలుగులో విడిగా ప్రయోగంలో లేకపోయినా సంయుక్త పదాల్లో కనపడుతూ ఉంటుంది ఉదాహరణకు

త—　　తె—

కోలాట్టమ్—కోలాటము

పోరాట్టమ్—పోరాటము—అనే రూపాలను చూపించవచ్చు—వీటితో సమానంగా రాదగిన 'పేరాట్టమ్' అనేరూపం తమిళంలో ఏకారణం వల్లనో కనిపించకపోయినా, అటువంటి రూపం ఏర్పడడంలో అసమంజసత ఏమీలేదు—కొన్ని భాషలలోనే ఉండి సామ్యరూపాలు మిగిలిన వాటిలో జారిపోవడంకూడా కద్దని చెప్పుకున్నాం—దీన్నిబట్టి, తెలుగులో పై నిర్ణయం ప్రకారం పేరటము, పేరంటము అనే రూపాలు ఏర్పడినవంటే విప్రతిపత్తి ఏమీలేదు దీని అర్థం ఏమిటి అని చర్చిస్తే "ఒక గుంపు మనుష్యులు ఒక స్థలం

నుండి మరొక స్థలానికి కదిలే కదలిక" అని తెలు స్తుంది. అటువంటి కదలికకు కారణమైన 'పిలుపు' చివరకు 'పేరంటము'గా స్థిరపడి, ఆ పిలుపుకు చిహ్నమైన కుంకుమకు ప్రాముఖ్యం కలిగింది!— కావునంతే పేరంటాలు అనే పదనిర్మితికూడా కలి గిందనటంలో అసంభవంలేదు అదీకాక, "పేరంట ము" అనే పదం వినిన వెంటనే, పచ్చపచ్చగా ఒంటి నిండా నగలు పెట్టుకుని, మెడకు గంధపుపూతా, కాళ్ళకి పసుపుపూతా మెరుస్తూ, పట్టుచీరల పరపర శబ్దాలతో ఇండ్లల్లో అటూ ఇటూ గునగున తిరిగే ముత్తైదువులను చూస్తే, ఆ 'అట్టం' కున్న అర్థం సరిగ్గా అతుకుతున్నదని పిస్తుంటుంది నా మన స్సుకు—

పోతే, రెండవపదం 'గన్నేరు'—ఇది 'కర్ణి కార' శబ్దభవంగా నిరూపించారు వ్యాసకర్త— ఇట్లా నిరూపించేముందు "గోగుపూవు" అనే అర్థాన్ని ఇచ్చే 'కర్ణికార' నుంచి పుష్పభేదమైన 'గన్నేరు' ఎట్లా వస్తుందా అనే అనుమానం ఆయ నకూ కలిగింది అది దృష్టిలో పెట్టుకుని ఆయన చాలాసేపు సమర్థించినా, ఆ సమర్థనయొక్క ఔచిత్యం చివరవరకూ సరిగా స్పష్టంకాలేదు — కొండగోగుపూవు పసుపు పచ్చగా ఉంటుంది 'గన్నేరు'లో రచయిత గ్రహించిన ఒక రకపు గన్నేరూ పసుపు పచ్చగా ఉంటుంది రంగుకున్న సామ్యంవలన కొండగోగును వ్యవహరించే కర్ణికార పదాన్నుంచి గన్నేరు వచ్చిందని ఆయన ఊహ!— కాని ఇక్కడ నాకు చిన్న అనుమానం— 'గన్నేరు' అనేపేరు ఒక్క పసుపురంగు పువ్వుకే కాదు ఎరుపురంగు పూవుకూ, తెల్లరంగుపూవుకూ కూడా ఉన్నది—మరి వర్ణసామ్యంవలన గన్నేరు అనే పదం 'కర్ణికార' నుంచి ఏర్పడితే వర్ణ విభిన్నత కలిగిన, మిగిలిన పూవులకెట్లా అన్వయిస్తుంది?—

కాగా అసలు నేననుకున్న విషయాన్ని మనస్సులో ఉంచుకుని పరిశీలిద్దాం—'గన్నేరు' కు 'అరళి' అని తమిళంలోని పేరు. సర్వ గన్నేరులకు "తెంకరళి" అనే ప్రత్యేకనామంకూడా ఉన్నది అయితే ఈ గన్నేరుకూ అరళికీ ఎట్లా పొసగుతుందా అన్న ఆలోచన మొదట కలుగక తప్పదు— ఇక, శ్రీ శర్మగారు రంగును వివరించి నట్లుగా నేను పువ్వుయొక్క ఆకారాన్ని చర్చి స్తాను—ఈ జాతి పూవు అంతా, రంగులో భేదాన్ని పాటించకుండా, ఆకారంలో ఒక 'గిన్నె' వలె ఉంటుంది—ఈ గిన్నెకు ద్రావిడ ధాతు రూపం, కిణ్ణి—తెలుగులో అదే గిన్నె— కన్న డంలో 'గిణ్ణల్' అనీ, మళయాళంలో కిణ్ణం, అనీ గోచరిస్తవి పూవు యొక్క ఆకారాన్ని మన స్సులో ఉంచుకుని, వర్ణసామ్యంగా కాకుండా ఆకారా లను ఏర్పరచుకునే పద్ధతి భాషలలో ఉన్నది గనుక, 'కిణ్ణరళి' లేదా 'గిణ్ణరళి' అనే రూపాల ఏర్పాటు జరిగి ఉంటవచ్చు—ఇట్లా ఆకారాన్ని పేరులో తెలియజేసే పూవులు మనకు చాలా ఉన్నవి ముద్దబంతి, ఒంటిరెక్క బంతి—కారబ్బంతి—రేకు బంతి మొదలైన 'బంతి' జాతిలోని భేదాలు—గ్రామ ఫోను పూవులు— కాగితపు పూవులు— ఇత్యాది వేర్వేరు జాతి పూవుల పేర్లూ ఇటువంటివే! ఇదే విధంగా నిర్మితమైన "కిణ్ణరళి" లో నుండి 'గన్నేరు' అనే పదం ఉద్భూతమైనదంటే అందులో విప్రతిపత్తి లేదు—గిన్నెవంటి ఆకారం ఈ జాతికి చెందిన అన్ని రంగుల పూవులకూ ఉన్నది ఆ జాతి పూవు పేరు అరళి కాగా గన్నేరు అనే పేరు సాధారణ నామమై రంగు భేదాలను బట్టి, పచ్చ గన్నేరనీ, తెల్ల గన్నేరనీ, ఎఱ్ఱ గన్నేరనీ, రంగును బట్టిన విభా గాలను ఏర్పరించుకున్నది!—ఇట్లా వచ్చిన జనన వృత్తాంతం ఈ పదానిది!—

ఇక, మూడవ పదం, ఎండ— 'ఆతపము' అనే సూర్యకాంతికి తెలుగు పదమిది శ్రీ శర్మగారి అంచనా ప్రకారం దీనికి మూలం 'ప్రచండ' అనే సంస్కృత పదంలోని ఉపసర్గ విరహితమైన 'చండ' అని విదితం—'ప్రచండ' ప్రాకృతంలో 'పయండ' గా మారి ఉపసర్గ జారి ఆ 'యండ' 'ఎండ'గా మారిం దంట రు ఆయన

ఇంత డొంక తిరుగుడుగా చెప్పడం కంటే సంస్కృతపు 'చండ' 'ఎండ'గా మారింది అనకూ డదా అని ప్రశ్నిస్తే, "కూడదు" అనే సమాధానం మనకే స్ఫురిస్తుంది పదంలో తొలి అక్షరం మీద ఊనిక ఉంటుంది అట్టి ఊనిక గల అక్షరంలోని హల్లుకు గాని, అచ్చుకు గాని సాధారణంగా మార్పు అంటూ కలుగదు కాబట్టి 'చ' లోని చ కారం జారి పోవడం గాని, మిగిలిన 'అ' 'య' గా మారడం గాని అసంభవమని రచయితకు కూడా తెలుసు అందుకనే తన ఊహకు అనుకూలంగా ఆయన మొదట 'ప్ర' అనే ఉపసర్గను చేర్చుకోవలసి, తరు వాత అవసరంలేక దాన్ని జార్చుకోవలసివచ్చింది— అట్లా 'ప్రచండ', 'పయండ'గా మారుతుంది మారిన తరువాత అక్కడి 'ప' ఉపసర్గ అనే దృష్టి ఉండడం అసంభవం —అదొక ఏకపదంగా ఆ భాషలో అమరి పోతుంది అటువంటప్పుడు, 'ప' అనే వర్ణాన్ని కేవలం సంస్కృత పదంలోని ఉపసర్గను దృష్టిలో పెట్టుకుని వదిలేయడం ఎట్లా అనే ప్రశ్నకు అవకాశ మున్నది కాగా, 'పయండ' అనేది మరి పరిభ్రష్టమై తెలుగులోనికి ప్రాకృత భవంగా రావలసివస్తే

'వెండి' అనో 'వండి' అనో రాసిరేనేగాని, పై విధంగా రాదేమో అని నా అనుమానం!—

ఇక ద్రావిడ జన్యమేనని తీర్మానించ బూనుకుంటే, తద్ధాతువులు, వెళ్, వెన్ అనే రెంటిని గ్రహించవలసి ఉంటుంది! మొదట ఈ ధాతువుల నుండి వచ్చిన రూపాలను చూద్దాం

వెణ్ణిరమ్ (వెణ్ + నిరమ్)—తెల్లరంగు

వెళ్ళై — తెలుపు.

వెణ్ణిల (వెణ్ + నిల)—వెన్నెల

వెళ్ళి — వెండి.

వెళి — బయల

వళ్ళై — తెల్లదనమూ—ఈ పదాలు నిరూపించే ప్రతి వస్తువుకూ తెల్లదనమో, ప్రకాశమో ఉండటం చేత ఉన్నది అసలు వెళ్, వెన్ అనేవి రెండూ ప్రకాశించు అనే అర్థాన్నిచ్చే ధాతువులు— ఈ 'ఎండకు తమిళంలో '-యిల్' అనే పదం ఉన్నది— మరి యీ ధాతువులకూ 'ఎండ'కూ ఉన్న సంబంధమేమిటి అనేది చర్చ—ధాతువులు ఉన్నవి ఉన్నట్లుగానే నామ వాచకాలుగా వాడవచ్చును—ఉదాహరణకు, "పలుకు",—"ఉలుకు", ఇత్యాదులు— ఇటువంటి ఉదాహరణాలను కేవలం ద్రావిడ ధాతువులను తీసుకుని కూడా చూపించవచ్చును—కాని చాలా వరకు ధాతువులు నామ రూపాలుగా మారాలంటే కొన్ని ప్రత్యయాలు కలపటం అవసరం ఇవే కృత్ప్రత్యయాలని వ్యాకరణంలో వ్యవహారాలు— క, గ, చ, త, ంప మొదలైనవి కొన్ని యీ జాతికి చెందినవి—'ఎండ'లో ప్రకాశత,— సరిగా చెప్పాలనంటే,—తీక్ష్ణత (Brightness) ఉన్నది 'వెళ్' అనే ధాతువుకున్న అర్థమదే వెళ్ళి అనే తమిళ రూపాన్ని తీసుకుందాం—అది తెల్లని రేఖలోహాన్ని చెప్తుంది—అదే తెలుగులో 'వెండి'గా మారింది—అట్లాగే త వళ్ళై, మ వెళ్ళ అనే 'ప్రకాశా'ర్థాన్నిచ్చే ధాతువులు—'వెంప'గా మారి ఉండటంలో విప్రతిపత్తిలేదు—లేదా 'ఎమ్' అనే ధాతువు కూడా ఒకటి ఉన్నది—దానికి 'వేడి' అనే అర్థం ఉన్నది దీనికి కృత్ప్రత్యయం 'ప' చేరి 'ఎండ' అయినదన్నా అనవచ్చును—అదీ కాక, పైన చెప్పిన ప్రకాశతను వెలువరించే వస్తువులన్నీ ఆ వెళ్ ధాతువుకు సంబంధిగా ఎట్లా ఉన్నవో, అట్లాగే, వేడి, వెలుపల, వెచ్చన, వెట్ట మొదలైనవన్నీ ఒకే ధాతువునుండి వచ్చినవి అనడం సమంజసంగా కనిపిస్తుంది—ఇట్లా ఏర్పడిన 'వెంప' ఎండగా మారవచ్చు తెలుగు మాటల మొదటు యకారమూ, వు వూ వొ వోలా వికల్పసంభవించిత్తు ఆ అలవాటు చొప్పుననే, ఈ పొల్లులను అచ్చులుగా మార్చుకుని వ్యవహరించడం సహజమై పోయింది. ఈ మార్పుకున్న ప్రాబల్యం జానపదుల వ్యవహారంలో బాగా కనబడుతుంది— 'వెలుగు'ను 'ఎలుగు' అనీ, 'వెన్నను' 'ఎన్న' అనీ, 'వెచ్చగా'ను 'ఎచ్చగా' అనీ ఇత్యాది రూపాలు మనం వింటూనే ఉంటాము నాగరకత తెలిసిన జనులకి మార్పులు నవ్వు పుట్టించవచ్చు కాని వాళ్ళకూ తెలియని 'ఎండ' వంటి పదాలు అంతగా మారి వాడుకలో మాటలాడుతూ ఉన్నవని నా ఊహ— ఇది దీని వృత్తాంతము

ఇక మిగిలినది 'చెత్త'— ఇది 'త్యక్త' శబ్దభవమని రచయిత అభిప్రాయం, 'చెత్త' అనేది తెలుగులో ఎట్లా ఉన్నదో, 'చెత్తై' అని తమిళంలో కూడా అట్లానే ఉన్నది నాట్ర మళయాళంలోనూ, 'చెత్తి' అని కన్నడంలోనూ దీనికి సమాన రూపాలున్నవి నిజానికి ఇది త్యక్త శబ్దభవమే అయితే సంస్కృతి ప్రాబల్యం లేని తమిళంలో కూడా చాంచెపం విచిత్రం—ఎట్లాగో వచ్చినది అని చెప్పుకుంటే అన్నిటిలోనూ 'చెత్త' అనే తద్భవరూపమే కనపడి ఉండవలె!—ద్రావిడ భాషలకు సహజమైన సూక్ష్మ విభేదాలతో ఈ రూపం అన్నిటా కనపడుతూ ఉన్నదంటే దీన్ని తద్భవమనడానికి నా మనస్సు సంకోచిస్తున్నది—ఒక పదం తత్సమం కానీ, తద్భవం కానీ, ఒక భాషలో జొరబడిన తరువాత, ఆ భాషా సాంప్రదాయములతో అలవరచుకుంటుంది గదా, అటువంటప్పుడు 'త్యక్త' 'చెత్తై'గా 'చెత్త'గా, 'చెత్తి'గా మారిందంటే అసందర్భమేమిటి అని ప్రశ్న రావచ్చును—ఇదీ ఆలోచించవలసిన విషయమే!—అయితే ఈ పదానికి దగ్గరగా ఉన్న ధాతురూపమేమీ ద్రావిడములో కన్పించదా అని పరిశీలించవలె!

'కడు' 'కేడు' అనే ధాతువులకు చెడిన, పనికి రాలిన అనే అర్థాలున్నవి వీని మూలకంగా వచ్చిన తెలుగు రూపాలు, చెడు, చెడ్డ ఇత్యాదులు తమిళంలోని 'కెట్టు' అనే నామ రూపానికి తెలుగులోని సరియైన రూపం "చెట్టు" అని—భాషా నియమకాల ననుసరించి "క, చ"లు రెండూ పరస్పర వినిమయం చెందే వర్ణాలు ఒక భాషలో 'క' వర్ణయుత రూపం మరొక భాషలో 'చ'కార యుతంగా మారుతుంది.

చెయ్ — కెయ్

చిలుక — కిళి

చెట్టు — గిడ

కెట్ట — చెట్ట ఇత్యాదులు

ఈ 'చొట్టు'కు 'చెదురు' అనే అర్థం ఉన్నది కాగా దీనికి మూలమైన 'కొట్టు'కు, పనికి మాలినది, చెడినది, అనే అర్థాలు రెండూ ఉన్నవి—"ఏది చెడ్డదో అది పనికి మాలినది" అనే వ్యాఖ్యానాన్ని చెప్పుకుంటే, చొట్టుకు, 'పనికిమాలిన' అనే అర్థాన్ని కూడా సరిపెట్టవచ్చు—చెట్ట, చెత్తగా మారుతుంది అనుకున్నా, లేదా 'కట్ట' నుంచే 'చెత్త' ఏర్పడిన దన్నా ఇందులో అసమంజసత ఏమీ ఉన్నదనిపించదు!—ఈ విధంగా ఇదీ ద్రావిడ భాషాజన్యమే అని నా ఊహ

ఇట్లా నాలుగు పదాలను చర్చించాం. ఇక ఆ చర్చలోని యుక్తాయుక్తాలను పరిశీలించి నిలబెట్టే శ్రమ విజ్ఞులకే వదిలి వేస్తున్నాను ఇదంతా కేవలం నా ఊహా మాత్రం!—ఇట్లా వ్రాయడం పెద్దల ఉద్దేశ్యాలను ఖండించాలనే ఊహతో కాక, మనస్సులో ఉన్న సందేహాలను అందరికీ చెప్పుకోవాలనే జిజ్ఞాసతో—దీనిని సహృదయతతో మన్నిస్తారనీ, అన్యథా భావించరనీ ఆశిస్తున్నాను

శ్రీమతి నాయని కృష్ణకుమారి



గ్రంథవిమర్శనము

మహిష శతకము

[పద్యకావ్యము]

కావ్యతీర్థ, కవితావతంస, శ్రీ గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి సాహితీసమితి, తెనాలి, వెల ఒక రూపాయి.

సంస్కృత వాఙ్మయంలో అవహేళన (*satire*) కావ్యాలు చాలా తక్కువ. ఒక్క కలికాలాభ్యుదయంలో కొన్ని అవహేళన శతకాలు కనిపిస్తున్నాయి జగన్నాథపండితరాయలు రచించిన అన్యాపదేశశతకము మొదలైన వీ జాతిలో చేరతాయి. ఇవన్నీ చేర్పుమీద లెక్కపెట్టవచ్చును. అటు ఆంగ్ల వాఙ్మయంతో పోల్చిచూచినా, ఇటు తెలుగు వాఙ్మయంతో పోల్చిచూచినా సంస్కృత సారస్వతావహేళనలో అంత తీవ్రతగాని, బాహుళ్యంగాని కనిపించదు. కుట్టికవి రచించిన ఒక్క మహిషశతకమే ఈ లోటు చాలావరకు భర్తీ చేస్తుంది.

ఇతను తంజావూరు ప్రభువు ప్రతాపసింహుని (1732—1769) సమకాలికుడు. బహుశః ప్రభువు అజ్ఞతవల్లనో, ఆ స్థానంలో చేరుకున్న అల్పజ్ఞుల గూడుపుఠాణీలవల్లనో ఈ కవి కవితాగోష్ఠికి, శాస్త్రవ్యాసంగానికి నీళ్లు వదులుకొని కేవలం హాలం చేపట్టవలసినవాడైనాడు. అయితే సహజకవి అయిన ఇతని ఉత్సాహానికి కొరడింపు కలగలేదు—దాని ఫలితమే ఈ మహిషశతకము. ఈ శతకం కర్ణాకర్ణిగా విన్న ప్రతాపసింహునికి చిట్టచివరికి పశ్చాత్తాపం కలిగించిందని మహిషశతక వ్యాఖ్యాత ఒకడు వ్రాస్తున్నాడు కాని ఇది చరిత్ర పరిశోధకుల రగడకు వదిలి పెట్టవలసిన విషయం.

చివరికి కవి నూరునిష్కలు ఖర్చుపెట్టి కొన్న దున్నలనుకొని వ్యవసాయం చేస్తూ 'మహిషప్రభువు'ను ఉద్దేశించి వ్యాజస్తుతి పూర్వకంగా సుమారు నూరు శార్దూలవిక్రీడితాలు వ్రాశాడు. వీటితో కవి—తన ధాన్యం అపహరించుకుపోయిన ప్రతాపుని మచేదారులు మొదలుకొని రాజస్థానంలో తిష్ఠవేసుకుని కూర్చున్న ప్రభువుదాకా—అందరినీ గట్టిదెబ్బలు కొట్టాడు. ఈ సందర్భంలో కవి తన ప్రభువును నికరంగా అధిక్షేపించిన అనువాద పద్యం ఇక్కడ ఉదాహరిస్తున్నాను

"కాలం దున్నయయు దున్న,
కేదాలు స్థాణుం నుదంగాకేల! దూ
కాలం విప్పటి సభ్యకోటి
గొలువంగా సెప్ప గొల్వుంచుమా!
పాలిం చెల్వియయు చేటవేదని
వగర్వంబోవు నీకంటెనుం
గూళల్ వీరు లులాయ!
గీర్వృతిస్ఫుటిం గొంది న యివ్వారిలోకా!"

అయితే మూల శ్లోకంలోని "త్వత్తో మూఢతమా ఇమే, భవని హి త్వం శేషు వాదన్వతి" అన్న పాదం అనువాదం తిన్నగా రాలేదు. మూలంలో "నీకంటె వీరు మూఢతములు" అనే అర్థం వస్తుంది దీనికి అనువాదకులు "నీకంటెం గూళలు వీరు" అని వ్రాశారు. కూళ అనే పదానికి మూఢుడు అనే అర్థం లేదు. పైగా ఈ పదంవల్ల కుత్సితులు, దుర్మార్గులు అనే అర్థం స్ఫురిస్తున్నది. ఇందుచేత, ఈ పాదంలో మూలార్థం బాగా కుంటుపడిపోయింది.

ఈ క్రింది శ్లోకంలో మూలంలో ప్రశ్నార్థకంగా ఉన్న వాక్యం అనువాదంలో కేవలం ఒక విషయం చెప్పే వాక్యంగా మార్చివేశారు. దీనివల్ల మూలంలో వచ్చిన తీవ్రత బాగా తగ్గిపోయింది. ఈ మూలము, అనువాదము ఇక్కడ ఉదాహరిస్తున్నాను.

"భూమౌ భూపతిభిః కిమన్యమగతా
జాతిర్ఘటత్వాదివత్
భూమాతత్త్వయదివర్తతే మహాన్
రాజా స ఏవ స్వయమ్
కింనూరీపతయః శరారవ ఇమే
క్రూరాః కిరాతా ఇవ,
ప్రాయః సార్వజనీన కాసరపతే!
రాజా త్వమేవాసినః"

ఈ శ్లోకానికి వీరి అనువాదం ఇది

"భువిలో రాజపదంబు జాతిపరమై
పొల్చున్ ఘటత్వాది జా
తి వలెన్, తెల్ల జనావనక్షముడె వ్రీతి
రాజనంగా; కరా
ళవృకంబుం గ్రూరులౌ కిరాతులవలెన్
రూపొందిరీ రాజులో
మహిష, నన్ సార్వజనీన! కాసరవరా!
మారాజువే సుమ్మా!"

ఘటత్వాదిజాతివలె భూపపదానికి జాతి అనుగతమై వస్తుందా?" అని ప్రశ్నార్థకంగా రచించిన

మొదటి పాదానికి "భువిలో రాజపదంబు జాతిపరమై పొల్పొంది భుటశ్వాది జాతివరెన్" అనే అనువాదం సరికాదు.

అయితే ఇల్లాంటి దోసగుల అనువాదంలో ఎక్కడో సకృత్తుగా గాని కనబడవు. తెలుగు యతిప్రాసలవంటివి సంస్కృతంలో లేనే లేవు. మూలశ్లోకాలు తెలుగులోకి దించేటప్పుడీ యతిప్రాసల నిర్బంధాలు జాగ్రత్తగా చూసుకోవాలి. నరసింహశాస్త్రిగారి అనువాదం ఇవన్నీ గడిచి, గట్టిపాకంలో పడింది. ఈ క్రింది పద్యాలు ఈ ధారాశైరచన కుదాహరణగా తీసుకోవచ్చును

"తనువున్ దుత్తునియల్ పొనర్చుకొని,
త్యక్తంపాదితంబైన యా
,సనున్ ధాన్యము దొంగిలేయగ
నుపేదారుల్ కతంబేమొ, నా
మన గూహించినదానినిన్ వినుము,
ప్రేమకా బల్మినిం దార్మినిం
వనయుల్ తంత్రీసనంబు గొందురుగదా!
ధాత్రిన్ ఉటాయాధిపా!
"జనిపోయింబినవో క్తి పేర దల్పడుం
జేయుంత శాసంబు సే
యవు, నీ వెల్ల యవస్థలం దలవి నే
శ్చాకారమున్ బూని యుం
దువు, దుర్వ్యంచరు లక్ష్యవస్థ వివయుల్
దుష్టుల్ నృపుల్ చా, లిపీ!
భువి ద్వ్యాప్యధులై గడింతురు
ముదంబుం గాపరా ధీశ్వరా!"

మహిమ శతకము ఆంధ్రకవితాభిమాను లందరు తప్పక పఠింపదగిన అనువాదకావ్యము

కావడికుండలు

[కథల సంపుటి]

బలివాడ కాంతరావు ప్రచురణ— తెలుగు నాడు ప్రచురణలు 11, 97, మెయిన్ రోడ్డు విశాఖపట్నం వెల ఒకరూపాయి ఈ సంపుటిలో 'కావడికుండలు' 'అర్ధభాగాలలో భిన్నహృదయాలు' అనే రెండు పెద్దకథ లున్నాయి.

సుందరం అనే యువకుడు ఒక డాక్టరు ఇంట్లో ఉంటూ ఆయన ఆసరాతో చదువుసంధ్యలు సాగిస్తూ ఉంటాడు. ఈ డాక్టరు చిన్నప్పటినుంచీ బాగా కష్టపడి పైకి వచ్చినవ్యక్తి, ఈయన కుమార్తెల్లో కాంత అనే అమ్మాయి ఇతన్ని ప్రేమిస్తుంది. కాంత తల్లికి అంతగా ఇష్టంలేకపోయినా చివరికి సుందరానికీ, కాంతకు వివాహం జరుగుతుంది. సంగ్రహంగా ఇదే 'కావడికుండల'లో కథ.

ఈ కథకులు సామాన్యంగా విశాఖపట్టణ ప్రాంతంలో ఉన్న కొన్ని మధ్యతరగతి కుటుంబాలను తీసుకుని వాటిచుట్టూ కథలల్లుతూంటారు. కావడానికి 'కావడికుండల'లో ప్రేమే కథావస్తువు. ఈ రోజుల్లో ఈ 'ప్రేమకథలు' వందలకొద్దీ వచ్చి పడుతున్నాయి. వీటిలో ప్రేమస్వభావ వివేచనగల మంచి కథలు వేళ్ళతో లెక్కపెట్టవచ్చును. బలివాడ కాంతారావుగారిలాంటి ఉత్తమకథలు వ్రాసే యువకకథకుల్లో ముఖ్యులు

ఈ పెద్దకథలో అల్లిక జిగిబిగించి అంతగా చెప్పదలచిందేమీ లేదు గాని, వ్యక్తుల స్వభావపరిశీలన మాత్రం చాలా సూక్ష్మంగా నడిచింది. సామాన్యంగా ఈయన కథలలో ఈ దృష్టి ఎక్కువ. ఇందులో కాంత మొట్టమొదట సుందరం అంటే అంతగా ఇష్టంలేనిదానిగా కనబడుతుంది. కాని కథ చివరికి వచ్చేసరికి మాత్రం ఇది ఆమెలో లోపలి స్వభావం కాదని తేలిపోతుంది. ఇలాంటి వ్యక్తిస్వభావోన్మీలనలో ఈయన బాగా జాగ్రత్త పడతారు.

అయితే ఇంచుమించుగా ఇలాంటి కథే తీసుకుని వీరు ఇటీవల 'బూచి' అనే పెద్దకథ భారతిలో ప్రచురించారు. ఈ రెండిటిలో ముఖ్యసమస్య ఒక్కటే. 'బూచి'తో పోల్చినప్పుడిది రంగుమాసిన బొమ్మలా కనబడుతుంది. ఇలా ఒకే ఇతివృత్తం రెండు కథలలో వస్తువవుతూ రావడంవల్ల ప్రస్తుత కథ బాగా దెబ్బతిన్నది.

ఈ సంపుటిలోని రెండో కథ ఆకారంలో చిన్నదయినా మొదటిదానికంటె బాగా పాకంలో పడింది. ఇందులో కిష్టయ్య లేమివల్ల నానా ఇబ్బందులు పడుతూ సంసారం ఈదలేక చివరికి సన్యాసం పుచ్చుకుంటాడు. కాని ఇతని భార్య గుండెనిబ్బరంతో కష్టాలన్నీ దాటుకుంటూ సంసారయాత్ర సాగిస్తూంటుంది. సన్యాసంమీద విరక్తిపుట్టిన కిష్టయ్య చివరికి మళ్లీ సంసారంలో ప్రవేశిస్తాడు. ఇదే ఇందులో కథ. అల్లిక మొదటిదానికంటె బాగా నడిచింది. కథావ్యక్తులను కళ్ళకుకట్టినట్టు చూపించడం కోసం ఈయన చాలా జాగ్రత్త తీసుకుంటారు. ఈ కథలో వీరి పాత్రలు మరింత సజీవంగా కదులుతూంటాయి. వారి సంభాషణలు, ఛలోక్తులు చదువుతూంటే మనం తెలుగుదేశంలో తిరుగుతూ ఆయా వ్యక్తులతో మాట్లాడుతున్నట్లే ఉంటుంది.

ఈయన చిన్నతరంవారిలో బాగా ముందుకు వస్తున్న కథకులు. కథకుని కుండవలసిన ఉత్తమగుణాలెన్నో ఈయన దగ్గిర కనబడతాయి.

అయితే వ్యావహారిక రచనలో ఈయన అంతగా జాగ్రత్త తీసుకుంటున్నట్లు కనబడదు ఉదాహరణకు కావలసియుండలలో ఒక వేళలో "ఏమైనం దేంటి" అనే మాట తీసుకుందాము మిగిలిన వ్యావహారిక సంభాషణలకి ఈ మాటకి పొత్తుకుదరక పోగా ఎబ్బెట్టుగా వినిపిస్తూంది ఇల్లాంటి చిన్న చిన్న దొసగులు వారణీయకుండా ఇకనింపైనా వీరు జాగ్రత్తపడగలరని ఆశిస్తున్నాను

పాలతరగలు

[కథాసంపుటి]

కోట శ్రీరాములు ప్రకాశకులు ప్రకృతి కార్యాలయం ట్రస్టు, విజయవాడ వెల రెండు రూపాయలు

ఇందులో పదమూడు కథలున్నాయి వీటి అన్నింటిలోను వరకట్నాలు, భార్యాభర్తల కలహాలు, కోడంటికాలు, అల్లుళ్ళ అలకలు మొదలైన సాంప్రదాయిక సంఘవ్యవహారాలన్నీ కథావస్తువులుగా వస్తాయి అనగనగా ఒకరాజు ఆరాజుకేడుగురు కొడుకులు అన్నట్టుగా ఈ కథలన్నీ సాఫీగా నడిచి పోతూంటాయి అయితే అనగనగా అని మొదలు పెట్టిన కథ చివరికి వచ్చేసరికి చాలా చమత్కారంగా ఆఖరవుతుంది అయితే ఈ కథల్లో చివర ఇల్లాంటి చమత్కారాలేవీ కనబడవు కథలన్నీ ఒక పత్రికా విలేకరి జరిగిన సంగతులు వరసగా వ్రాసుకు పోతూన్నట్లుగా పొడిపొడిగా నడుస్తాయి ఇందులో కొన్ని కథలు మరీ ప్రకృతి వైద్యం పథ్యంలాగ పాఠకులకు ఆరోగ్యకరంగా ఉంటే ఉండవచ్చును గాని అంత రుచిగామాత్రం ఉండవు

ఈ కథలన్నిటిలోను 'కమ్మని కలవు' అనే చివరి కథే కొంత సంతృప్తికరంగా ఉంది

మొత్తంమీద ఈ కథలన్నిటిలోను కథ చెప్పడంలో పెద్దలోపాలు కనిపిస్తున్నాయి కథకులీ విషయంలో ఇంకా బాగా జాగ్రత్తపడాలి

జీవనగమన ప్రసూనము

[కవిత]

చదలవాడ పిచ్చయ్య, కావ్యసాహిత్య పరిషత్తు, గుంటూరు కాపీలకు సెంట్రల్ బుక్ షాపు, మెయిన్ రోడ్, విజయవాడ 1 వెల ఒక రూపాయి

ఈ రచయిత మొదట కొంతకాలం సాంప్రదాయికమైన హైందవ ధర్మసూత్రాల నమ్మకం [illegible] తీవ్రాచరణలో [illegible] పాటుపడ్డారు. తద నంతరం అవి విడిచిపెట్టి పూర్తిగా మార్క్సిస్టుగా మారిపోయారు. కొంతకాలం ఆ మార్క్సిస్టు సంఘా గాంధ్రగోళంలో కిందామీదా పడి, ఉక్కిరిబిక్కిరై, దానిమీద తిరుగుబాటుచేసి మళ్ళి మొదటికివచ్చి ఈ "జీవనగమన ప్రసూన" రచన కుపక్రమించారు హైందవ ధార్మికదృక్పథానికీ, మార్క్సిస్టు దృక్పథానికీ ఉత్తరదక్షిణ ధ్రువాలకున్నంత తేడా ఉంది. చాలావరకు సాంఘిక విషయాలలో ఈ దృక్పథాల లక్ష్యాలు ఒకటేకావచ్చును కాని ఈ లక్ష్యసాధన కోసం చేసే ఆచరణలోనే పెద్ద తగాదా వస్తుంది ఈ దృక్పథాల యోగ్యతా యోగ్యతల విషయంలో ఇంకా—ఈవేళదాకా—తీవ్రంగా వాదోపవాదాలు సాగుతూనే ఉన్నాయి చదల పిచ్చయ్యగారీ గ్రంథానికి వ్రాసిన నాంది చదివితే ఆయనలో జరిగిన పరివర్తన—సూచనలు కనిపిస్తాయి. కొందరికి కొన్ని విషయాలలో కొన్ని ఇష్టానిష్టా లేర్పడతాయి ఆ ఇష్టానిష్టాలు సర్వథా ఆచరింపదగినవే అని నిరూపించడానికి తరచో మనుష్యులు తమతమ మేథాసంపత్తి ననుసరించి కొన్నికొన్ని సిద్ధాంత గోపురాలు కట్టుకుంటారు చాలామంది జీవితాంతం వరకు అలాంటి గోపురాలలోనే హాయిగా కాలక్షేపం చేస్తుంటారు ఆ గోపురాలు కూలినపుడు కొందరు మళ్లీ కొత్తకట్టడాలు ప్రారంభిస్తారు పిచ్చయ్యగారీ రెండో వర్గానికి చెందిన వ్యక్తిలా కనిపిస్తారు

ఇక వీరి కవితవిషయం దీనిలో గీతపద్యాల్లాంటి రచనలు మొదలుకొని ఆవేశమైన మాత్రాచ్ఛందస్సులు గోర్లుకొంటాయి అలాగే "రాగ అనురాగ" లాంటి వ్యాకరణ విరుద్ధసంధులు, ప్రయోగాలు అక్కడక్కడ దొర్లుతుంటాయి

ఈయన రచనలో తపన, నిజాయితీ కనిపిస్తాయిగాని, ఈ రెండూ కవిత్వంగా మారిన ఘట్టాలు చాలాస్వల్పం అసలు పిచ్చయ్యగారిలో ఉన్న కవితాశక్తి చాలా స్వల్పం మొత్తం 32 పుటల రచనలోను కవిత్వస్థాయికివచ్చిన పంక్తుల సంఖ్య ఇరవైముప్పై కన్న ఎక్కువ ఉండదు 'జ్ఞాన జిజ్ఞాస'తో తమ 'ఆదర్శమయిని' అన్వేషించడంలో రచయిత పడిన తపనే ఈ కావ్యవస్తువని పాఠకులకు స్ఫురిస్తుంది కాని ఈ వ్యంగ్యం మొట్టమొదట కొంచెం క్లిష్టంగా కనబడి, తరవాత తరవాత స్పష్టపడుతుంది.

ఈ క్రింద ఉదాహరించిన ఒకటి రెండు ఘట్టాలనుబట్టి వీరి రచనాస్వభావం గ్రహించవచ్చును

"ఈ నిశిథ తెలియరాని విధాన ఎవరికొరకు?
ఎవరికొరకు? గాలించి తిరిగితాను
ఆ [illegible]
కటిక కటిక చీకాటి విరిగితాను

ఆగ్రహావేశపరవశనై అలసినాను
పొంగినాను కంపితమతినయి పోయినాను
విడిచినాను చేతి నిట్టూర్పులు విడిచినాను
కంట వడియారగా వెక్కి ఏగినాను
గొంతు విసరాని వేగాన గోడు పెట్టి
ఎన్ని నోములు నోచిన దీక్షలమొక్క
ఆగిఆగి విచారించి వీక్షించి అర్థమునకు
అరయగా నేను జ్ఞాన జిజ్ఞాసినయితి"

ఈ రచన చివరిభాగంలో ఈ చివరి పంక్తులు కూడా పరిశీలింపదగినవే.

"కన్నవన్నీ కలసి
విన్నవన్నీ తెలసి
జ్ఞాన జిజ్ఞాసలో
కలసి వసివోయగా
కరుణామనసారయనూ
కరగి కడలైపోయెనూ."

రచయిత తాను చెప్పదలచుకున్నదంతా పై నాలుగు పంక్తులలోను స్పష్టంగా స్ఫురిస్తున్నది

ఈ కావ్యానికి తెలికిచర్ల వెంకటరత్నం, శ్రీవాత్స వెంకటేశ్వరరావు, పి. వి. రాజమన్నారు, మల్లంపల్లి సోమశేఖరశర్మ, విశ్వనాథ సత్యనారాయణ మొదలైన ప్రముఖులంతా పీఠికలు వ్రాశారు. వీరిలో చాలామంది ప్రశంసించినంత గొప్పదనం దీనిలో కనపడదు అయితే కొంత మొహమాట పడి వీరివిధంగా వ్రాసిఉంటారని తోస్తుంది ఇలా మొహమాటపడడం ఈనాటి పీఠికాకర్తలలో చాలామందిలో కనిపిస్తోంది నేటి తెలుగు వాఙ్మయంలో ఇది ఎంత తొందరగా పోతే అంత మంచిది

ఎచ్చటికోయ్
[కవిత]

చదలవాడ పిచ్చయ్య సంస్కృతి ప్రచురణలు, విజయవాడ వెల నాలుగు అణాలు ఇందులో పిచ్చయ్యగారు ప్రత్యేకంగా చెప్పదలుచుకున్నదేమీ లేదు శ్రీ శ్రీ "మరో ప్రపంచం"లో జనాన్ని 'పదండి ముందుకు' అని ప్రబోధిస్తే ఇందులో వీరు అంత కంగారుగా ముందుకు పరుగెత్తడం చాలా తప్పనీ, తొందర పడకూడదనీ, కాస్త తమాయించాలనీ ప్రబోధిస్తారు. శ్రీ శ్రీ రచన ప్రచారమార్గం దాటి కవిత్వపు స్థాయిలో పడిపోయిందని - పిచ్చయ్యగారి కేవలమ్మాటల-చివర కూడా ప్రచారంగానే సాగిపోతుంది. ఇందులో వీరు తికమక లేవీ లేకుండా స్పష్టంగా తమ అభిప్రాయాలన్నీ చెప్పేస్తారు—కవితాభినివేశం ఉన్నవారిది చదవక్కరలేదుగాని చదలవాడవారి అభిప్రాయాలు తెలుసుకోవాలనుకుంటే ఇది చదవవచ్చును—తమభావం పాఠకులకు స్పష్టంగా తెలియాలని గాబోలు—వీరి పుస్తకంమీద "ఒరులకు దా నెరవక తిన, కొరులు వెలితకుండునట్టి యొప్పెడు సమతం, దిరమైన నడువడిం గల, పరిణతచిత్తుండు మాప బ్రాహ్మణు డనఘా!" అనే భారతపద్యం ఉదాహరించారు. ఇంకా కుతూహలం ఉన్నవారీ రచనలోని ఈ చిన్న ఘట్టం చదివితే చాలుననుకుంటాను

"పోటీపడడం యెందుకురా?
గొప్పలు గొప్పలు పలుకకురా!
ఉన్నయథార్థం చూడుమురా!
కన్నది భావన చేయుమురా
జీవనగమనము తెలియుమురా
ఎచ్చటినుండీ యెచ్చటికో
విశ్వేదిశ్వే దెచ్చటికో

అందలందలుగ మార్గమురా
అందరందరికీ తెలుపుమురా
ఎప్పటికోయ్! మన మెప్పటికోయ్
ఎల్లెడల్లే దప్పటికోయ్

మేడ మెట్లు

[కథల సంపుటి]

బుచ్చిబాబు దేశి కవితామండలి, గవర్నర్ పేట, విజయవాడ వెల లేదు

దీనిలో 'మేడ మెట్లు' 'నన్ను గురించి కథ వ్రాయవూ' 'దేశం నాకిచ్చిన సందేశం' అనే మూడు కథలున్నాయి

'మేడమెట్లలో' 'కొండయ్య' అనే వ్యక్తికీ, ధనం అనే యువతికీ మధ్య నడిచిన ప్రేమగాథ కథా వస్తువు అయితే ఈ ప్రేమ 'అరుణ' అనే ఆ పిల్లతల్లి అసూయవల్ల భగ్నమైపోతుంది 'ధన' మే చివరికి కళ్యాణి అవుతుంది కొండయ్య ఆమెను సమీపించ బోతూ మేడమెట్ల జారి కింద పడిపోతాడు. కథ దుఃఖాంతంగా ముగిసిపోతుంది

అయితే ఈ కథలో చివర జరిగిన దుఃఖాంత సంఘటనకు తగినంత పూర్వరంగం కనిపించటంలేదు కథ మలిచి చెప్పడంలోన, చివరిదాకా పాఠకునికి ఉత్కంఠ కలిగించటంలోను రచయిత కనబరచిన నైపుణి చివరికి ఘట్టంలోకి వచ్చేసరికి నిష్ఫలమై కథ అస్పష్టంగా ముగిసిపోతుంది.

ఈ సంపుటిలోని మిగిలిన రెండుకథలు నేటి కాలపు కథలలో పరిగణింపదగిన ఉత్తమ కథలు

'నన్ను గురించి కథ వ్రాయవూ' అనే శీర్షిక దగ్గరనించీ పాఠకునికి ఈ కథలో ఔత్సుక్యం కలుగుతూ ఉంటుంది ఇది సామాన్య సంసారంలో కష్ట సుఖాలు అనుభవిస్తూ మౌనంగా తన మనోభావం ప్రకటించకుండానే ఆత్మార్పణ చేసిన 'కుముదం' జీవిత కథ కథ ఏమీ చెప్పవలసింది లేదంటూనే కథకుడీ కథ చెప్పుకుంటూ వెళ్ళిపోతాడు కథా కథనంలోను, సున్నితమైన స్వభావ చిత్రణంలోను, కథకుడు చూపించిన కౌశలం ప్రశంసనీయమైనది

ఇక 'దేశం నాకిచ్చిన సందేశం'లోని వ్యంగ్య పూరితమైన అపహాస్యం చాలా నిశితంగా నడిచింది ధన సంపాదనమే కేవల పరమార్థంగా కొలిచే పాంకేక వృత్తం కథావస్తువుగా తీసుకుని దానిని అపహాస్యం చెయ్యడంలోను, ఆ విషయం పాఠకుల హృదయాలకు హత్తించడంలోను, రచయిత చక్కని నైపుణి చూపించాడు.

కథా రచనలో ఎన్నదగిన సామర్థ్యం కల ఈ రచయిత కథలలో అక్కడక్కడ తెలుగు నుడికారం కుంటుపడిపోవటం ఒక లోపం దీనికి 'నన్ను గురించి కథ వ్రాయవూ'లోని కొన్ని వాక్యాలిక్కడ ఉదాహరిస్తున్నాను "తన వ్యక్తిత్వాన్ని గుర్తించుకుని, దాని ప్రభావాన్ని ఇతరులకి తెలియజెయ్యాలన్న హిందూ స్త్రీని మొట్టమొదటగా కుముదంలో చూడగలిగాను ఆమె నొక జీవి, ప్రత్యేకమైన వునికి గలది ఆమెను తొలిగిస్తే ప్రపంచంలో కొంత పవిత్రమైన ఖాళీ ఏర్పడుతుంది నేను చూసిన స్త్రీలు వివాహం జరిగినరోజునే జన్మించినవాళ్ళు భర్తను పొడిగిస్తే స్త్రీ పోతుంది ఇంకా పొడిగిస్తే భర్త సంతానంగా మారతాను, అతను గతించగానే ఆమె స్థూలజీవితం సమాప్తమౌతుంది స్వప్నిని ఆహ్వానిస్తూ తెరుచుకున్న తలుపులు భారత స్త్రీలు తెరుచుకోని తలుపులు లేవు ఏదైనా నొక తలుపు పాడై తెరుచుకోనివాడు దాన్ని గురించి చెప్పుకుని మరమ్మతు సంకల్పించాలి"—అని ఇలా ఈ రచన సాగిపోతుంది ఈ వాక్యాలలో చాలాభాగం రచయిత ఆంగ్లంలో భావించి తెలుగులో వ్రాసినవి

ఈ రోజుల్లో ఆంగ్ల విద్యార్థులు ఆంగ్లభాషా కొరకాలతోను, సంస్కృత విద్యార్థులు సంస్కృత

శాస్త్రవిజ్ఞానాలతో వ్యావహారిక భాషారచన చెయ్యడం ఒక పరిపాటిగా కనిపిస్తున్నది.

వ్యావహారిక భాషా రచయితలు తెలుగు నుడికారం విషయంలో జాగ్రత్త వహించడం చాలా అవసరం. ఈ రచయిత భాషావిషయంలో ఇంకా కొంత శ్రద్ధ పట్టగలరని ఆశిస్తున్నాను.

౧ భార్యలోనే వుంది.

౨ దేశం ఏమయ్యేటట్టు?

3 గీతా పారాయణం

ఈ మూడు పుస్తకాలు రచించినవారు [illegible] చిరునామా: శ్రీకళా మంజరి, విజయవాడ 1. ఈ మూడింటికీ కూడా ఈ పుస్తకాల్లో [illegible] కనబడటం లేదు.

ఇవి కథలు అని పుస్తకాలమీద ఉన్నది గాని ఈ మూడింటిలోను ఉన్నవి [illegible] చిత్రణాలే.

'భార్యలోనే ఉంది' అనే కథాసంపుటిలోని కథలన్నిటికీ [illegible] స్త్రీ సమస్యలతో సంబంధం ఉండటంవల్లనే రచయిత దీనికి ఆ పేరు పెట్టారు.

ఈ కథా సంపుటిలోని 'భార్యాభర్తలు' '[illegible]' అనే రెండుమాత్రమే కథలనడానికి తగినవిగా ఉన్నాయి.

'దేశం ఏమయ్యేట్టు?' అనే సంపుటిలో ఈ పేరుగల కథ ఒకటే చిన్నవాటిల్లోకల్లా బాగుంది. దీనిలో ఆయా రాజకీయ పక్షాలు తమతమ ఎత్తు[illegible]ర్గాలు మాత్రమే లక్ష్యంగా పెట్టుకుని మొత్తం దేశం [illegible] మరిచిపోయిన విషయం రచయిత చక్కగా స్ఫురింపచేశారు. ఇక ఈ సంపుటిలోని మిగిలిన రచనలలో '[illegible]' ఒకటే [illegible] కథగా కనిపిస్తుంది.

ఇక మిగిలిన 'గీతా పారాయణం' లో '[illegible]' ఒక్కటే ఎన్నదగిన మంచికథ.

మొత్తం మూడు పుస్తకాలలోను రచయిత చాలా [illegible] దృక్పథంతో జీవితము [illegible] తన అభిప్రాయాలు వెల్లడిస్తున్నట్టు కనిపిస్తుంది. ఆయన [illegible] దృక్పథాన్ని [illegible] చేస్తున్నట్టే కనిపిస్తారు. ముఖ్యంగా ఈ కథలన్నిటిలోను రచయిత తన అభిప్రాయ వ్యక్తీకరణకే పాత్రలను ఉపయోగించుకున్నారు. పోనీ ఇలాగ చూసినా ఈ రచయితకు నిర్దిష్టమైన జీవితదృక్పథం ఏదీ ఉన్నట్టు తోచదు. [illegible] దృక్పథం ఏదీ లేకపోవడంవల్లనే ఈ రచనలో నిజాయితీ బాగా లోపించిపోయింది. ఈ రచయిత ప్రస్తుత సాంఘిక పరిస్థితులమీద కొంత తిరుగుబాటు [illegible] చినా — ఈ తిరుగుబాటు బలంగా ఏ కథల [illegible] లేదు. మొత్తంమీద ఈ రచనలన్నీ [illegible] చదువుకోదగినవే [illegible] కథలనిపించుకోదగినవి చాలా తక్కువ.

మంచి మధురమైన జాతీయ వ్యావహారిక భాష ఒక్కటే ఈ కథా సంపుటాలలో ప్రశంసనీయంగా ఎన్నదగిన గుణం.



Printed & published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, Madras. Editor S. Sambhu Prasad.

